ఉపదేశరత్తినమాలై

యతివరపునరవతారః శ్రీమత్సుందరవరో ముని ర్జయతు ।
దేశికసన్మణిమాలా పూర్ణా హృద్యా విరాజతే యేన ॥

శ్రీతెన్నాచార్యసంప్రదాయానికిచెందిన ఆచార్యపరంపరలో చివరి వారైన మణవాళమహాములు అనుగ్రహించిన కృతులలో ఉపదేశరత్తినమాలై తలమానికం అనదగినది. తాము తమ ఆచార్యులవల్ల గ్రహించిన సన్మార్గాన్ని తరువాతివారికి ఉపదేశించడంకోసంగా ఈ ప్రబంధాన్ని రచిస్తున్నట్లు శ్రీమణవాళమహాములు ప్రారంభపాశురంలో తెలియజేశారు. ఇందులో మణవాళమహాములు అనుగ్రహించిన పాశురాలు 73, చివరిలో గల (ఎఱుమ్బి అప్పా రచించినట్లుగా చెప్పబడే) **"మన్నుయిర్ కాళ్"** అనే పాశురం- మొత్తం 74 పాశురాలున్నాయి. పదిమంది ఆళ్వార్ల అవతార క్రమం, వారు అవతరించిన నక్షత్రాలు, దివ్యదేశాలు, చరమపర్వనిష్ఠాగరిష్ఠులైన ఆణ్డాళ్, మధురకవి, భగవద్రామానుజుల అవతార నక్షత్రాలు, వీరు అవతరించిన దివ్యదేశాలు, ఆళ్వార్ల ప్రబంధాలకు పూర్వాచార్యులు అనుగ్రహించిన వ్యాఖ్యల వైభవం, తిరువాయ్మొళికి తిరుక్కురుకైప్పిరాన్ పిళ్ళాన్, నఞ్జీయర్, నమ్బిళ్ళై, పెరియవాచ్చాన్ పిళ్ళై, అళగియమణవాళచ్చీయర్- అనే అయిదుగురు ఆచార్యులు అనుగ్రహించిన వ్యాఖ్యల వైశిష్ట్యం, మిగిలిన ప్రబంధాలకు పెరియవాచ్చాన్ పిళ్ళైమొదలైనవారు రచించిన వ్యాఖ్యలు, ఈడు వ్యాఖ్యానం ప్రచారంలోకి వచ్చిన వైనం, నమ్బెరుమాళ్, నమ్మాళ్వార్, నఞ్జీయర్, నమ్బిళ్ళై- అనే తిరునామాల గొప్పతనం, శ్రీపిళ్ళైలోకాచార్యులవారి గ్రంథాలలో శ్రీవచనభూషణదివ్యగ్రంథానికి గల అనన్యాదృశమైన వైభవం, తత్ప్రతిపాద్యార్థం అయిన చరమపర్వనిష్ఠ యొక్క వైభవం - (అంటే ఆచార్యుడే ఉపాయోపేయాలనే నిష్ఠకు గల గొప్పతనం), శిష్యాచార్యలక్షణం, అనుగతంగా ఆచరింపబడే సత్సంప్రదాయంయొక్క వైలక్షణ్యం, స్వైరంగా చేసే ఉపదేశాల అనుపాదేయత్వం-మొదలైన పలు జ్ఞాతవ్యాంశాలు ఇందులో తెలుపబడ్డాయి.

ఇక, ఈ ప్రబంధంలోని ప్రతిపాద్యార్థం ఏది? అని ప్రశ్నిస్తే, శ్రీపిళ్ళైలోకమ్ జీయర్ ఈ ప్రబంధంలోని **"ఞాన మనుట్టానమ్"** అనే 61వ పాశురాన్ని వ్యాఖ్యానిస్తూ- **"ఇప్పాట్టుతాన్ ఇప్ప్రబంధత్తుక్కెల్లామ్ ఉయిర్పాట్టిత్తే. ఆక, ఇత్తాల్ ఆచార్యాభిమానమే ఉత్తారకమ్ ఎన్ఱ మర్థమ్ శొల్లిన్ఱ్ఱాయిన్ఱ్ఱు"** అని అన్నందున ఆచార్యాభిమాన మనబడే చరమపర్వనిష్ఠను ఈ ప్రబంధం ప్రతిపాదిస్తున్నదని చెప్పాలి. శ్రీపిళ్ళైలోకమ్‌జీయర్ ఉపదేశరత్తినమాలై వ్యాఖ్యానారంభంలో అవతారికలోకూడా ఈ విషయాన్ని గూర్చి

ప్రస్తావిస్తూ – **"ఇతిల్ ప్రతిపాదిక్కిఱ అర్థన్దాన్– తిరుమంత్రత్తిల్ ప్రతిపాదిక్కిఱ అనన్యార్హశేషత్వాద్యాకారత్రయయుక్తరుడైయ వైభవమాయ్త్తు. ఆకైయాల్, ఇదుక్కడి తిరుమంత్రమాయిరుక్కుమ్. తిరుమంత్రార్థనిష్ఠరుడైయపడియిఱే– "పయిలుమ్ శుడరొళి, నెడుమాఱ్కడిమైయి"లే పరక్కవుమ్ ఉపపాదిప్పతు. అత్తై అడియొత్తినతాయిఱే కణ్ణినుణ్శిఱుత్తామ్బు ఇరుప్పదు. అదిన్ పడియిఱే నూఱ్ఱన్దాది. అవైయిరణ్డిన్ పడియైయుమ్ ప్రతిపాదిత్త ప్రబంధమాయిఱ్ఱు ఇదు – ఆళ్వార్కళ్ వైభవత్తైయుమ్, ఎమ్బెరుమానార్ వైభవత్తైయుమ్ ఉపపాదిక్కైయాలే. ఆకైయాల్ ఇదు చరమత్తిల్ చరమమాయిరుక్కుమ్"** (ఇందులో ప్రతిపాదించే అర్థం– తిరుమంత్రంలో ప్రతిపాదించే అనన్యార్హశేషత్వాది ఆకారత్రయాన్ని కలవారి వైభవం. అందువల్ల దీనికి (ఈ ఉపదేశరత్తినమాలైకు) మూలం తిరుమంత్రం. తిరుమంత్రార్థంలో నిష్ఠను కలవారి తీరేకదా **"పయిలుమ్ శుడరొళి, నెడుమాఱ్కడిమై"** అనే దశకాలలో విస్తృతంగా ప్రతిపాదింప బడింది. దానిని అనుసరించి కదా **"కణ్ణినుణ్శిఱుత్తామ్బు"** ఉన్నది. అందులో చెప్పబడ్డ ప్రకారమేకదా ఇరామానుశనూఱ్ఱన్దాది. ఈ రెండు ప్రబంధాలలో చెప్పబడ్డ సద్గతిని ఇది ప్రతిపాదిస్తున్నది– ఎందుకంటే – ఇందులో ఆళ్వార్ల వైభవాన్ని, ఎమ్బెరుమానార్ వైభవాన్ని ప్రతిపాదిస్తున్నది కనుక. అందువల్ల ఇది చరమప్రబంధాలలో చరమప్రబంధమై ఉన్నది) అని అనడం ఈ విషయాన్ని తెలుతున్నవి.

అష్టాక్షరి **"యచ్చాన్య దపి వాఙ్మయమ్, సర్వ మష్టాక్షరాంతస్థమ్"** ఇత్యాదిగా సకలవేదసారంగా కీర్తింపబడుతున్నది. ఈ అష్టాక్షరిలోని మూడు పదాలు అంటే– ప్రణవం, మనస్సు, నారాయణాయ– అనే పదాలు మూడు క్రమంగా– జీవుడు భగవానుని ఒక్కనికే శేషమై ఉన్నాడని, భగవానుని ఒక్కనిమాత్రమే ఉపాయంగా కల్గి ఉన్నాడని, భగవానునకు ఒక్కనికే భోగ్యమై ఉన్నాడని తెల్పుతున్నాయి. అష్టాక్షరిలోని ఈ అనన్యార్హశేషత్వ– అనన్యశరణత్వ – అనన్యభోగ్యత్వాది ఆకారత్రయంయొక్క తాత్పర్యాన్ని తిరుమఙ్గైమన్నన్– **"నిన్ తిరువెట్టెఴుత్తుమ్ కఱ్ఱు నాన్ ఉఱ్ఱతు ఉన్నడియార్క్కడిమై"** (నీ అష్టాక్షరిని అభ్యసించి నేను గ్రహించినది ఏమంటే నీ దాసుల కైంకర్యం) అని విశదీకరించారు. శ్రీపిళ్ళైలోకాచార్యులవారుకూడా ముముక్షుప్పడిలో జీవుని భగవచ్ఛేషత్వాన్నిగూర్చి పరిష్కారం చేస్తూ **"ఇదిలే భాగవతసంబంధమ్ అనుసంధేయమ్"** అని అన్నారు. జీవుని భగవచ్ఛేషత్వం భాగవతపర్యంతం అనుసంధించినపుడు, అనన్య శరణత్వ, అనన్యభోగ్యత్వరూపంలోని మిగిలిన రెండు ఆకారాలనుకూడా భాగవతపర్యంతం అనుసంధించవలసిఉన్నదికదా ! ఇక, **"ఉన్ అడియార్క్కడిమై"**గా చెప్పబడే భాగవతకైంకర్యమంటే ఏమి ? అనే అంశాన్ని **"భాగవతకైంకర్యమావదు–ఆచార్యపరనెన్ఱు**

ఉకక్కుమవర్కళాయ్, ఆచార్యవైభవజ్ఞాపకరాయ్, ఆచార్యకైంకర్యత్తిన్ ఏఱ్ఱమ్ అఱియుమవర్కళాన భాగవతర్కళెల్లార్క్కుమ్ ఉకప్పాక పణ్ణుమ్ ఆచార్యకైంకర్యమ్" (భాగవతకైంకర్యం అంటే– ఇతడు ఆచార్యులకు పరతంత్రుడని సంతోషించేవారై, ఆచార్యవైభవాన్ని తెలిపేవారై, ఆచార్యకైంకర్యం యొక్క గొప్పతనాన్ని తెలిసినవారైన భాగవతులందఱి సంతోషం కలిగేటట్లు చేసే ఆచార్యకైంకర్యం) అనే శ్రీమణవాళ మహామునుల శ్రీసూక్తి నిర్వచిస్తున్నది. ఈ అరుదైన, శ్రుతిపురాణేతిహాససిద్ధమైన అర్థమే. ఈ ప్రబంధంలో ప్రతిపాదింపబడింది. ఇదే శ్రీవచనభూషణ దివ్యగ్రంథతాత్పర్యార్థం కూడా. అష్టాక్షరిలో చెప్పబడ్డ చేతనుని ఆకారత్రయం ఆచార్యాభిమానంవల్ల ఏవిధంగా పల్లవితమై, పుష్పితమై, ఫలపర్యవసాయి అవుతుందో శ్రీవచనభూషణం లోని చివరి సూత్రాన్ని వ్యాఖ్యానిస్తూ శ్రీవరవరమునులు చేసిన వివరణం ప్రకృతంలో స్మరణీయం. విస్తరభీతిచేత ఆ వివరాలను ఇక్కడ తెలుపడం లేదు.

ఇంకో రీతిలో కూడా ఈ ప్రబంధానికి, శ్రీవచనభూషణానికి స్పష్టమైన సామ్యం ఉన్నది. శ్రీవచనభూషణరహస్య గ్రంథానికి ఆ తిరునామం రావడానికి గల కారణాన్ని శ్రీవరవరమునులు తెలుపుతూ – **"రత్నప్రచురమాన భూషణత్తుక్కు రత్నభూషణ మెన్ఱు పేరామాప్పోలే, పూర్వాచార్యర్కళుడైయ వచనప్రచురమాయ్, అనుసంధాతాక్కళుక్కు ఔజ్జ్వల్యకరమా యిరుక్కైయాలే ఇతుక్కు వచనభూషణమ్– ఎన్ఱు తిరునామమాయిఱ్ఱు"** అని అన్నారు. ఈరీతిలోనే ఉపదేశరత్తినమాలై ప్రబంధానికి ఆ పేరు పెట్టడానికిగల కారణాన్ని శ్రీపిళ్ళైలోకమ్ జీయర్ వివరిస్తూ– **"ఆచార్యర్కళుడైయ ఉపదేశపరంపరా ప్రాప్తమాన అర్థఙ్గళై ఉపదేశరత్తినమాలైయాకిఱ ఇప్ప్రబంధముఖేన ప్రతిపాదిత్తరుళు కిఱార్. ఆకైయిఱే ఇతుక్కు ఉపదేశరత్తినమాలై ఎన్ఱు తిరునామమాయిఱ్ఱు"** అని అన్నారు. పైరెండు వివరణలనుబట్టి ఈ రెండు దివ్యగ్రంథాల శబ్దసామ్యం, అర్థం, నామసామ్యం స్ఫుటపడుతున్నది. **"ఇదుతాన్ ఉపదేశార్థఙ్గళాన రత్నఙ్గళాలే శెయ్యప్పట్టదాయిరుక్కై, మాణిక్కమాలై, నవరత్నమాలై–ఎన్ఱు మాప్పోలే ఇతుక్కు ఉపదేశ రత్తినమాలై– ఎన్ఱు నిరూపకమాయిరుక్కిఱదు"** అని చివరలో కూడా ఇదే వివరణాన్ని శ్రీపిళ్ళైలోకమ్ జీయర్ చేశారు.

ఇక ఈ ప్రబంధం పేరులోని **"మాలై"**అనే పదప్రయోగంలోని సార్థక్యంకూడా గమనించదగినది. **"ఇన్ద ఉపదేశరత్తినమాలైతన్నై"** అనే చివరి పాశురాన్ని వ్యాఖ్యానిస్తూ శ్రీపిళ్ళైలోకమ్ జీయర్ – **"మాలైతాన్ తుదై యుణ్గిఅవైత్తిల్ ఒన్ఱు కుఱైన్దాలుమ్ పేరిళ్ వాయిరుక్కుమ్. అప్పడియే ఇదువుమ్". "కురుమామణి" యాన పురుషరత్నఙ్గళినాలే కోప్పుణ్దాయిరుక్కుమ్. అతావదు– నమ్బెరుమాళ్ నమ్మళ్వార్–**

ఎన్ను తొడజ్గి తిరువాయ్మొళ్ళిప్పిళ్ళై అళవాక సంప్రదాయత్తిల్ ఒన్ఱుమ్ నళువుతల్ ఇన్ఱిక్కే నన్ఱాక నడన్దుపోన్దతాయిరుక్కై..... ఇతుతాన్ మూలాలక్షణజ్ఞళై యుడైత్తాయిరుక్కు మెన్ఱుమతు ఇవర్ శేర్త్తరుళిన శేర్వైయిలే కాణలాయిరుక్కుమిఱే. అతుతాన్– ఆళ్వార్కళ్ పదిన్ మరైయుమ్ ఒరు కైయాకవుమ్, ఆణ్డాళ్ మదురకవి యాళ్వార్ ఎతిరాశరా మివర్కళై నడునాయకమాకవుమ్, నాదముని ముతలాన నమ్దేశికర్ ఎన్ఱు తమక్కు మున్బిణ్డాన ఆచార్యర్కళ్ ఎల్లారైయుమ్ ఒరు కైయాకవుమ్– ఇప్పడి ఎల్లారైయుమ్ శేర్త్తు పిడిత్తు ఒరుమాలైయామ్బడియిఱే శెయ్దరుళిన్ఱార్" అనే వివరణాన్ని చేయడం స్మరణార్హం. ఇంకా ఇచటి విశేషాలు వ్యాఖ్యానగమ్యాలు. **"మాలై"** శబ్దప్రయోగసార్థక్యాన్ని శ్రీపిళ్ళైలోకమ్‌జీయర్ వివరించిన తీరు– తిరుప్పావైలోని **"శెఙ్గత్తమిళ్మాలై"** అనే ప్రయోగాన్ని వ్యాఖ్యానిస్తూ ఆఱాయిరప్పడివ్యాఖ్యలోని **"విలైయిల్లాద రత్నఙ్గళాలే శెయ్ద ఏకావళియిలే ఒరు రత్నమ్ కుఱైన్దాలుమ్ నెడుమ్ పాడా యిరుక్కుమిఱే. అప్పడియే ఒరు పాట్టు క్కుఱై యిలుమ్ పేరిళవాయిరుక్కుమ్"** అనే నాయనార్ వివరణాన్ని స్మరింపజేస్తుంది.

"తస్మా న్న్యాస మేషాం తపసా మతిరిక్త మాహుః" అని అంటూ ఉపనిషత్తులు న్యాసశబ్దవాచ్యమైన ప్రపత్తి మిగిలిన వేదోక్తాలైన కర్మజ్ఞానభక్తియోగాఖ్యోపాయాలకంటే విలక్షణమైనదని పేర్కొన్నాయి. ఈ విశిష్టబ్రహ్మ విద్యను తెలిపే పలు శ్రుతివాక్యాలలో **"యో బ్రహ్మాణం విదధాతి పూర్వం యో వై వేదాంశ్చ ప్రహిణోతి తస్మై, తగ్ం దేవ మాత్మ బుద్ధిప్రసాదం ముముక్షుర్వై శరణ మహం ప్రపద్యే"** అని శ్రుతివాక్యం– సృష్ట్యాదిలో బ్రహ్మను సృష్టించి, ఆ బ్రహ్మకు వేదాలను ప్రదానం చేసిన పరమాత్మను శరణువేడు తున్నానని సాధారణంగా తెలుపగా, కఠవల్లీగతమైన ద్వయోపనిషత్తులోని **"శ్రీమన్నా రాయణచరణౌ శరణం ప్రపద్యే, శ్రీమతే నారాయణాయ నమః"** అని అంటూ ఆ పరమాత్మ లక్ష్మీవిశిష్టుడైన శ్రీమన్నారాయణుడే అని స్పష్టం చేసింది. ఈపరమార్థాన్నే ఇతిహాసద్వయం, పురాణాలు వివరించగా, ఆళ్వార్లు తమ దివ్యప్రబంధాలలో అనుసంధించారు. అయితే, ఈ భగవత్సమాశ్రయణం నిరపాయంగా ఫలపర్యవసాయి కావడం – అది సదాచార్యసమాశ్రయణ పూర్వకమైనపుడే– అనే రహస్యాన్ని **"ఆచార్యవాన్ పురుషో వేద", "వేదమ్వల్లార్కళై క్కొణ్డు విణ్ణోర్పెరుమాన్ తిరుప్పాదమ్ పణిన్దు"** అనుమొదలైన ప్రమాణాలు విశదీకరిస్తున్నాయి. ఈ అర్థాన్నే శ్రీవచనభూషణం సమగ్రంగా ప్రతిపాదించింది. శ్రీవరవరమునులు తమ శ్రీవచనభూషణవాఖ్యను **"ఇత్తాల్ వాక్యద్వయోక్తోపాయోపేయచరమావధియై అరుళిచ్చెయ్దారాయిన్ఱు"** అని అంటూ నిగమించినందువల్ల సదాచార్యాభిమానమనే చరమావధివల్ల ద్వయమంత్రోక్తమైన

ఉపాయోపేయసిద్ధి కల్గుతుందన్నది శ్రీవచనభూషణప్రతిపాద్యార్థమని స్పష్టపడుతున్నది. ఈ అంశమే ఉపదేశరత్తినమాలైలో **"ఞాన మనుట్టానమ్"**, అనే (61) పాశురంలో అన్వయ ముఖంగా, **"తన్కురువిన్ తాళిణైకళ్"** అనే (60) పాశురంలో వ్యతిరేఖముఖంగా తెలుపబడింది. ఈ విధంగా ఈ రెండు ప్రబంధాలలో గల అర్థైక్యం స్పష్టం. శ్రీ పిళ్ళైలోకమ్ జీయర్ తమ వాఖ్యలో ఈ విషయాన్ని పలుచోట్ల సోదాహరణంగా నిరూపించారు కూడా. ఈ వివరాలు విస్తరభీతిచేత ప్రస్తావింపబడలేదు.

ఇక, శ్రీవచనభూషణమనే పేరును ఆ గ్రంథానికి తత్ప్రణీతలైన శ్రీపిళ్ళైలోకా చార్యులవారే పెట్టారు. ఈ విషయం – **"మిన్నణి యాచ్చుమైత్తవరే శీర్వశనబూడణ మెన్నుమ్ పేర్ ఇక్కలైక్కు ఇట్టార్ పిన్"** అనే సూక్తివల్ల తెలుస్తున్నది. ఇదేవిధంగా ఉపదేశరత్తి నమాలైకు ఆ పేరును దానిని అనుగ్రహించిన శ్రీవరవరమునులే పెట్టారనే సంగతి **"ఇన్ద వుపదేశరత్తినమాలైతన్నై"** అనే సూక్తిద్వారా స్పష్టమవుతున్నది. ఇక్కడ విశేషం ఏమంటే శ్రీవచనభూషణమనే పేరులో భూషణశబ్దం భూషణసామాన్యవాచకంకాగా, ఉపదేశరత్తినమాలై అనే పేరులోని **"రత్తినమాలై"** అనే శబ్దం భూషణవిశేషవాచి కావడం. అంతేకాదు. హారం హృదయప్రదేశాన్ని భూషించేటట్లే, ఈ ఉపదేశరత్తినమాలైకూడా ప్రపన్నుల హృదయాన్ని భూషిస్తున్నది. **"ఇన్ద వుపదేశరత్తినమాలై తన్నై శిన్నైతన్నిల్ నాళుమ్ శిన్దిప్పార్"** అనే సూక్తి దీనిని తెలుపుతున్నది కూడా. ఈ విధంగా ఈ రెండు దివ్యగ్రంథాల మధ్య పలు సామ్యాలు ఉపదేశగమ్యాలు.

ఉపదశరత్తినమాలైలోని పాశురాల సంఖ్య కావడం 74 కూడా సాభిప్రాయకమేనని, భగవద్రామానుజులచేత సింహాసనాధిపతులుగా నియమింపబడ్డ ఆచార్యపురుషుల సంఖ్యను ఇది స్మరింపజేస్తున్నదని పెద్దలసూక్తి. వీటిలో మొదటి 73 పాశురాలను శ్రీమద్వరవరమునులు అనుగ్రహించగా, **"మన్నుయిర్కాళ్"** అనే 74వ పాశురాన్ని వారి శిష్యులైన ఎఱుమ్బియప్పా శ్రీవరవరమునుల అనుజ్ఞతో ప్రసాదించారనికూడా పెద్దలంటారు. శ్రీపిళ్ళైలోకమ్ జీయర్ మొదటి 73 పాశురాలను మాత్రమే వ్యాఖ్యానించడం, 74వ పాశురాన్ని వ్యాఖ్యానించక పోవడం గమనార్హం.

ఈ సందర్భంలో వక్తవ్యాంశం ఒకటి ఉన్నది. **"ఉపాయోపేయత్వే తదిహ తత్త్వమ్"** అని భట్టర్ పల్కిన రీతిలో భగవానుడే ప్రపన్నునకు ఉపాయం, ఉపేయం కూడా అన్నది శ్రుతిసిద్ధమైన అర్థం అయినపుడు, ప్రకృతంలో ఆచార్యుడే ఉపాయం, ఉపేయం కూడా, అని అనడం, ఆ ఆచార్యసమాశ్రయణం లేనిదే భగవానుడుసైతం పరమపురుషార్థాన్ని అనుగ్రహించడని అనడం ఏవిధంగా పొసగుతుంది? అనే ప్రశ్న ఇక్కడ కల్గడం సహజం.

నిజానికి ఇక్కడ ఈ సందేహం విషయాన్ని పైపైన చూచినపుడు మాత్రమే కల్గుతుంది. లోతుగా పరిశీలించి చూస్తే, అర్థంలో వైరుధ్యం ఏమాత్రం లేదని ఏర్పడుతుంది. వస్తుతః ఇక్కడ ఉపాయోపేయాలలో ద్వైవిధ్యం లేదు. చరమపర్వశబ్దంచేత ఈ విషయం సూచించబడిందికూడా. పర్వమంటే చెఱకుగడలోని కణుపు, చెఱకుగడలో పలుకణువులు (పర్వాలు) ఉన్నా, అవి అన్నీ ఒకే గడకు చెందినవి అయినట్లే, ఇక్కడ వేర్వేరుగా పైకి భాసించే భగవచ్ఛేషత్వ, భాగవతశేషత్వ, ఆచార్యశేషత్వాలు మూడు ఒకే ప్రాపాక్యానికి చెందిన మూడు కణుపులు – దశలవంటివితప్ప పరస్పరవిరుద్ధాలు కావు. తిరువాయ్‌మొళిలోని **"పయిలుమ్ శుడరొళి"** (10-7) దశక ప్రవేశంలో ఈ విషయాన్ని నమ్బిళ్ళై ప్రస్తావిస్తూ- **"ఎమ్మావీట్టిలే ప్రాప్యనిషర్షమ్ పణ్ణినార్ – తనక్కేయాక ఎనై క్కొళ్ళుమ్ ఈతే" ఎన్నుమ్, ఇజ్గే భాగవతశేషత్వ ముద్దేశ్య మెన్దార్. ప్రాప్య మిరణ్డా యిరుక్కిఱదో పిన్నై"** అని అశంకించి, **"అన్ను. తనక్కేయాక ఎనై క్కొళ్ళుమీదే" ఎన్ని అతినుళ్ళేయాయిరుక్కిఱదు ఇతువుమ్. భగవచ్ఛేష్వత్తిన్ ఎల్లై యాకిఱతు భాగవత శేషత్వత్తళవుమ్వరుకైయితే"** అని దానిని సమాధానించి, **"నమక్కు జ్ఞాతవ్యమాన అర్థఙ్గళిల్ తిరుమంత్రత్తిల్ శొల్లాతతు ఒన్ఱిలైయిఱే. అత్తై అఱియుమ్, తిరుమజ్గైయాళ్వారుమ్ ఇత్తై అతుక్కర్థమాక అరుళిచ్చెయ్‌దారిఱే. "నిన్ తిరువెట్టెళుత్తుమ్ నానుగ్రహతు ఉన్నుడియార్‌క్కుడిమై "ఎన్దారిఱే"** ఇత్యాదిగా ఈ అర్థం శ్రుతిసిద్ధమని, ఆళ్వార్లకు అభిమతమని తెలిపారు. ఈ సందర్భంలో ప్రమాణంగా **"కదాచిత్ కేశవే భక్తిః తద్భక్తై ర్వా సమాగమః"** అనే ప్రమాణశ్లోకంలోని వాశబ్దాన్ని భగవద్రామానుజులు అవధారణార్థకంగా చెప్పారని, **"ఉద్దేశ్యన్దానే యిజ్గే సిద్ధిక్కుమ్ కాణ్" ఎన్ఱు ఎమ్బెరుమానార్ వార్తై"** అని వారి సూక్తిని ఉదాహరించి, ఈ సిద్ధాంతం పూర్వాచార్యాభిమతంకూడా అని తెలియజేశారు. దీనినే పిళ్ళై లోకాచార్యులవారు శ్రీవచనభూషణ దివ్యగ్రంథంలో విశదీకరించగా, శ్రీమద్వరవరమునులు ఉపదేశరత్తినమాలైలో ప్రధానప్రతిపాద్యార్థంగా అనుగ్రహించారు. ఈ విధంగా శ్రుతులనుండి, మహర్షులనుండి పూర్వాచార్యులవరకు అందఱు ముక్తకంఠంగా ఆంగీకరించిన సిద్ధాంతం ఇది.

శ్రీపిళ్ళైలోకమ్‌జీయర్ ఉపదేశరత్తినమాలైలో ప్రాణస్థానీయం అనదగిన **"ఞాన మనుట్టానమ్"** అనే 54వ పాశురాన్ని వ్యాఖ్యానిస్తూ – **"తిరుమాల్ వన్దు ఎన్నెఞ్ఞు నిత్తై య పుకున్దాన్" ఎన్నుమ్, "అరవిన్దప్పావైయుమ్ తానుమ్ అకమ్బుడి వన్దు పుకున్దు" ఎన్నుమ్ శొల్లుకిఱపడియే ఇవనిడత్తిలే "ఎన్నుళ్ళుమ్ మాలుక్కిడమ్" ఎన్నుమ్బుడి విశిష్టాధిష్ఠానమాక ఎళున్దరుళి యిరుక్కైయాలే అవనే ఎన్ఱు శొల్లలామిఱే"** అని అనడంకూడా గమనించాలి. సదాచార్యుడు సాక్షాత్తు భగవత్స్వరూపుడని **"ఆచార్య స్స**

హరి స్సాక్షాత్" ఇత్యాది ప్రమాణాలు తెలుపుతున్నాయి. ఈ విషయాన్ని అభిజ్ఞులైన పూర్వాచార్యులు తప్తాయఃపిండదృష్టాంతంతో వివరించారుకూడా. ఇక్కడ విశేష్యమైన అయఃపిండం ఆచార్యుడు, దానిలో విశేషణ స్థానీయుడు అయిన అగ్ని భగవానుడు. అందువల్ల, ప్రకృతంలో ఆచార్యునకు ప్రాధాన్యాన్ని చెప్పడంలో లోటు లేదు. సదాచార్యునికి ఆశ్రయిస్తే, ఆ సదాచార్యుని విశిష్టాధిష్ఠానంగా వేంచేసి ఉండే భగవానుడు తప్పక పరమపురుషార్థాన్ని ఇస్తాడని ఇక్కడి సారార్థం. ఇక, ఉపదేశరత్తినమాలైను మధురంగా వ్యాఖ్యానించిన శ్రీపిళ్ళైలోకంజీయర్ వైభవం సంగ్రహంగా నివేధించబడుతున్నది.

శ్రీపిళ్ళైలోకమ్ జీయర్‌వైభవ సంగ్రహం

"సంసేవిత స్సంయమిసప్తశత్యా పీఠైః చతుస్సప్తతిభి స్సమేతః" అని పొగడబడ్డ రీతిలో విశిష్టాద్వైతసిద్ధాంతప్రవర్తకాగ్రేసరులైన భగవద్రామానుజులచే సిద్ధాంతప్రచారం కోసం నియమింపబడ్డ డెబ్భై నాల్గుమంది సింహాసనాధిపతులలో **"నడువిల్ ఆళ్వాన్"** అనే మహనీయులొకరు. వీరి వంశంలో జన్మించినవారే శ్రీపిళ్ళైలోకమ్‌జీయర్. ఆఱాయిరప్పడి గురుపరంపరాప్రభావంలో కన్పించే **"యేన ప్రోల్లసతే నిత్యం గార్గ్యవంశమహాంబుధిః, మన్మహే తం సదా చిత్తే మధ్యమార్యం కలానిధిమ్"** (నిత్యం ఎవరివల్ల గార్గ్యవంశమనే మహాసముద్రం ఉప్పొంగుతున్నదో, అటువంటి, కలానిధి (చంద్రుడు, అన్ని కళలలో నిధి) అయిన నడువిల్ ఆళ్వాన్‌ను సదా మనస్సులో స్మరిస్తున్నాను) అనే ఈశ్లోకం నడువిల్ ఆళ్వాన్ తనియన్. దీనివల్ల నడువిల్ ఆళ్వాన్‌కు గల అభిజాత్యం, పాండిత్యం వ్యక్తమవుతున్నాయి. అష్టదిగ్గజాలుగా కీర్తింపబడే శ్రీమణవాళమహామునుల ఎనిమిదిమంది శిష్యులలో ఒకరైన పరవస్తు పట్టర్‌పిరాన్ జీయర్ ఈ నడువిల్ ఆళ్వాన్ వంశంలోనివారే. నడువిల్ ఆళ్వాన్‌నుండి పట్టర్ వరకుగల పన్నెండుతరాల క్రమాన్ని శ్రీమాన్ ఎం.ఎన్. వేంకటాచారిగారు ఈవిధంగా తెలుపుతున్నారు. 1. నడువిల్ ఆళ్వాన్, 2.ఆళ్వాన్, 3.వైత్తమానిది, 4. అళగియ మణవాళర్, 5. వరదార్యర్ 6. వేఙ్గడత్తుత్తైవార్, 7.శడకోపాచారియర్, 8.పోరేట్టు నాయనార్, 9. గోవిందాచార్యర్, 10. కృష్ణమా చార్యర్, 11. రామానుజాచార్యర్, 12. పరవస్తు పట్టర్ పిరాన్ జీయర్.

పరవస్తు పట్టర్‌పిరాన్ జీయర్ కుమారులు అళగియమణవాళన్ అని, అళగియమణవాళన్ మనుమలు వరదాచార్యులని, వీరే సన్యాసాశ్రమస్వీకారం తరువాత శ్రీపిళ్ళైలోకమ్ జీయర్‌గా ప్రసిద్ధి చెందారని తమిళసాహిత్యపరిశోధకులు శ్రీ ఎం. అరుణా

చలమ్ తెలిపారు. శ్రీపిళ్ళైలోకమ్ జీయర్ వంశం స్వయమాచార్య పురుషవంశం కనుక, శ్రీపిళ్ళైలోకమ్‌జీయర్ తనియన్‌లో **"శ్రీశఠారిగురో ర్దివ్యశ్రీపాదాబ్జమధువ్రతమ్"** అని ఉన్నందున, శ్రీపిళ్ళైలోకమ్‌జీయర్ తండ్రి తిరునామం శఠకోపాచార్యులని ఊహించవచ్చు. శ్రీవరవరమునులే సర్వస్వంగా భావించే శ్రీపట్టర్‌పిరాన్ జీయర్ **"అంతిమోపాయనిష్ఠై"** అనే గ్రంథాన్ని రచించారు. శ్రీపిళ్ళైలోకమ్ జీయర్ ఈ గ్రంథాన్ని గూర్చి తమ ఉపదేశరత్తినమాలై వ్యాఖ్యలో పలుమార్లు ప్రస్తావించడాన్ని గమనించవచ్చు. ఈ పరవస్తు పట్టరపిరాన్ వంశీయులకు ఈనాటికీ తిరుమల తిరుపతి క్షేత్రాలలో ఆచార్యపురుష మర్యాదలు ఇవ్వబడుతున్నాయి.

భగవద్రామానుజులను ఒక క్షణం కూడా విడువకుండా ఉండే **"ఎమ్బార్"** (గోవిందభట్టర్)వలె, శ్రీమణవాళమహాములనులను ఎల్లప్పుడూ వెన్నంటి ఉండేవారు పరవస్తుపట్టర్‌పిరాన్ జీయర్. వీరి పూర్వాశ్రమంలోని నామం శ్రీగోవిందదాసర్. తమ విషయంలో అత్యంత భక్తిప్రపత్తులను కల వీరిపట్ల వరవరమునులు చాలా ప్రీతిని కలవారై, తమ తిరువారాధనలోని అర్చామూర్తి అయిన శ్రీరంగనాథుణ్ణి అనుగ్రహించారు. వీరికి **"పరవస్తు పట్టర్ పిరాన్"** అనే తిరునామం ప్రసిద్ధం కావడానికి గల కారణాలు కూడా చాలా విలక్షణాలు. శ్రీగోవిందదాసర్ తిరువాడిప్పూరం (ఆణ్డాళ్ అవతారదివసం) నాడు ఆణ్డాళ్ తీర్థప్రసాదాలను కోవెలలో నుండి తీసికొనివచ్చి ఆదరంతో శ్రీమణవాళ మహాములకు సమర్పించారు. మామునులు వాటిని స్వీకరించి చాలా సంతోషంతో, గోదాదేవికి సంతోషం కలిగేటట్లుగా శ్రీగోవిందదాసర్‌కు **"పట్టర్‌పిరాన్ దాసర్"** అనే పేరును పెట్టారు. పట్టర్‌పిరాన్ దాసర్ మహావిరక్తుడై, సన్న్యాసాశ్రమాన్ని స్వీకరించినపుడు శ్రీవరవరమునులు వారిని **"శ్రీపట్టర్ పిరాన్ జీయర్"** అని పొగడుతూ మంగళాశాసనం చేశారు. ఈ పేరే వీరికి క్రమంగా ప్రచారాన్ని పొందింది. ఆచార్యులను పరవస్తువుగా–పరతత్త్వంగా విశ్వసించి, గొప్ప చరమపర్వనిష్ఠను కల్గి ఉన్నందువల్ల, వీరిని **"పరవస్తు పట్టర్ పిరాన్ జీయర్"** – అనే తిరునామంతో తరువాతివారు కీర్తించారు. పెరియ తిరుముడి యడైవు అనే సంప్రదాయచరిత్రగ్రంథంలో పరవస్తు పట్టర్ పిరాన్ జీయర్ తనియన్ ఈవిధంగా ఉన్నది. **"రమ్యజామాతృయోగీంద్రపాదసేవైకధారకమ్, భట్టనాథమునిం వందే వాత్సల్యాదిగుణార్ణవమ్".**

ఇక, వీరికి మునిమనుమలుగా చెప్పబడే శ్రీపిళ్ళైలోకమ్ జీయర్ వైభవం సంగ్రహంగా నివేదింపబడుతున్నది. సముద్రతీరాన ఉండే **"తిరుక్కడల్ మల్లై"** (మహాబలిపురం) అనే దివ్యదేశంలోని **"స్థలశయనత్తుఱైవార్"** అనే అర్చామూర్తి వేంచేసి ఉన్న

ఆలయం సముద్రకెరటాల తాకిడివల్ల జీర్ణమైనపుడు, ఆ ఆలయజీర్ణోద్ధరణను శ్రీపిళ్ళైలోకమ్ జీయర్ విజయనగరప్రభువు శ్రీవీరనరసింహ రాయల సహాయంతో నిర్వహించి, చిత్తిరమాసం పునర్వసు నక్షత్రంలో ధ్వజారోహణాన్ని, విశాఖానక్షత్రంలో చక్రస్నానోత్స వాన్ని జరిపించారు. అప్పటి విజయనగరప్రభువు వీరిని ఆశ్రయించి, వీరికి తిరుక్కడల్ మల్లైలో మొదటి తీర్థాన్ని ఇచ్చే గౌరవాన్ని, శేషవస్త్రం, పూమాలిక, శఠారి వంటి మర్యాదలు జరిగేటట్లు తామ్రశాసనం వ్రాయించాడు. ఈ తామ్రశాసనం తెలుగులిపిలో శాలివాహనశకం 1236 వ్రాయబడింది. ఇది క్రీ.శ. 1614 వ సంతో సమానం. అందులో శ్రీపిళ్ళైలోకమ్ జీయర్ **"యతీంద్రప్రవణ ప్రభావమ్"** అనే విశేషణంతో విశేషింపబడ్డారు. అందువల్ల క్రీ.శ. 1614 వ సంవత్సరానికి ముందు వీరు రచించిన యతీంద్రప్రవణప్రభావమనే శ్రీవరవరమునుల చరిత్రను తెలిపే గ్రంథం ప్రశస్తిని పొంది ఉండాలి – అని తెలుస్తున్నది. శ్రీవరవరమునులు 15వ శతాబ్దం పూర్వార్ధంలో క్రీ.శ. 1443వ సం॥లో అవతార సమాప్తిని చేశారు. వీరికి సమకాలీనులైన పట్టర్ పిరాన్ జీయర్ మునిమనుమలే శ్రీపిళ్ళైలోకమ్ జీయర్. వీటినిబట్టి శ్రీపిళ్ళైలోకమ్‌జీయర్ కాలాన్ని క్రీ.శ. 1525–50 మధ్యలో నిర్ణయించవచ్చు. అని శ్రీఎమ్. అరుణాచలం అభిప్రాయ పడ్డారు.

శ్రీపిళ్ళైలోకమ్ జీయర్ కాంచీపురంలో చిరకాలం నివసించి ఉండి, శ్రీభాష్య–భగవద్విషయాది సంప్రదాయగ్రంథాలను పలువురకు ప్రవచనం చేశారు. ఈ సమయంలోనే విజయనగరప్రభువు వీరిని ఆశ్రయించాడు. ఈ ఆచార్యవర్యులకు సంబంధించిన చారిత్రక వివరాలు ఇంతకంటే విశేషంగా తెలియడంలేదు. వీరు రచించిన గ్రంథాల వివరాన్ని గూర్చి ఈ క్రిందివిధంగా చెప్పవచ్చు. 1. శ్రీరామానుజార్యదివ్యచరిత్, 2. యతీంద్రప్రవణ ప్రభావమ్, 3. శ్రీవైష్ణవసమయాచారనిష్కర్ష, 4. ఇరామానుశ నూఱ్ఱన్దాది వ్యాఖ్యానమ్, 5. పొదుత్తనియన్‌ల, నాలాయిర దివ్యప్రబంధతనియన్‌ల వ్యాఖ్యానం, 6. ఉపదేశరత్తినమాలైవ్యాఖ్యానమ్, 7. తిరువాయ్‌మొళినూఱ్ఱన్దాది వ్యాఖ్యానమ్, 8. ఆర్తిప్రబంధ వ్యాఖ్యానమ్, 9. సప్తగాథై వ్యాఖ్యానమ్, 10. యతిరాజ వింశతి వ్యాఖ్యానమ్, 11. అర్థపంచకవ్యాఖ్యానమ్, 12. తిరుమంత్రార్థవ్యాఖ్యాన అరుమ్పదమ్, 13. ఉపదేశత్తిరునామమ్, 14. శెయ్యతామరైత్తాళిణై వాళ్ త్తిరునామ వ్యాఖ్యానమ్, 15. శ్రీపరాంకుశ దివ్యచరితమ్, 16. శ్రీపరకాల దివ్యచరితమ్.

తాము రచించిన గ్రంథాలను శ్రీపిళ్ళైలోకమ్‌జీయర్ శ్రీరంగంలోని ఆలయంలో గరుడమండపంలో స్వామికి విన్నపించారని పెద్దలంటారు. ఈ కృతుల్లోకొన్ని

చరిత్రగ్రంథాలు, కొన్ని ఇతర కృతులపై వ్యాఖ్యలు, మఱికొన్ని అరుంబదకృతులు (వ్యాఖ్యానాలలోని విశేషాల వివరణలు). **"లోకాచార్యపంచాశత్"** అనే స్తుతి కూడా వీరిచే రచింపబడిందని కొందఱు భావిస్తున్నా, ఈ వాదాన్ని మఱికొందరు అంగీకరించడం లేదు.

ద్రావిడవాఙ్మయానికి, విశేషించి శ్రీవైష్ణవసంప్రదాయసాహిత్యానికి శ్రీపిళ్ళైలోకమ్ జీయర్ చేసిన యోగదానం చాలా గొప్పది. శ్రీవరవరమునులే సర్వస్వంగా భావించిన వీరిని **"యతీంద్రప్రవణప్రవణు"**అని కీర్తించడం సముచితమని పెద్దలంటారు. వీరికి శ్రీవేంకటేశ్వరునిపై విశేషమైన భక్తిప్రపత్తులున్నాయి. తిరువాయ్‌మొళి ప్రబంధంలోని ప్రమేయానికి శ్రీరంగనాథుడే విషయమని అంటూ భట్టర్ **"వాన్ తికళుమ్ శోలై మదిళరఙ్గర్ వణ్ పుకళ్ మేల్ ఆన్ట తమిళ్ మఱైకళ్ ఆయిరముమ్ ఈన్ట ముదల్ తాయ్ శడకోపన్"** అనే తనియన్ పాశురంలో పలికారు. ఇదే రీతిలో శ్రీపిళ్ళైలోకమ్‌జీయర్ తమ భగవద్విషయ తనియన్‌ల వ్యాఖ్యానం చివరలో తిరువాయ్‌మొళి ప్రబంధ ప్రతిపాద్యానికి శ్రీవేంకటేశ్వరుడే విషయమని అంటూ పల్కిన **"తిలదములకుక్కాన తిరువేఙ్గడత్తానై ఉలకిల్ పుకళ్ అన్దాది ఆయిరముమ్ – ఉలకిల్ ఉరైత్తాన్ శడకోపన్ ఉత్తమర్‌కళ్ నెఞ్జిల్ విరిత్తాన్ పెరుమ్మూదూర్ వేన్దు"** అనే పాశురం ఒక ఉదాహరణ. కంచి వరదరాజస్వామికి జరిగే గరుడసేవను ప్రస్తుతిస్తూ ఈ ఆచార్యులు అనుగ్రహించిన ఈ క్రింది పాశురం వారి ద్రావిడభాషాకవితా సామర్థ్యానికి గీటురాయి.

తాళముత్తు మణి తివళ నళ్ళువళమ్ అరుణరత్తినవకై శాత్తియే
శఙ్కుమణి శక్కరముమ్ అజ్రైయిల్ తికళ్ మఱైపాక నర నేత్తవే
నరరు మొత్తమరర్ తిరళు మేత్తు నరవాకనన్ వరుణనిన్దిరన్
నడువుళ్ నాన్ మఱైకళ్ మునివర్ వానవర్ కుణాల మిట్టు నడమాడవే
వరైకళిల్ పెరియ వడకిరి క్కుమిశై మరకత క్కువడుపోలవే
వరదర్ కచ్చినకర్ వరుదని త్తెరువిల్ తెన్ కలైక్కళుకు పొళియవే
అర వుదిర్న్ద మణిమకుడ ముఱ్ఱ వొరు పణి పిణఙ్గుడన్ మిళుఱ్ఱవే
కనక మొత్త దొరు వడివ మొత్తు వరుమ్ కరుడనిల్ పవని వరువరే

శ్రీపిళ్ళైలోకమ్‌జీయర్ రచించిన యతీంద్రప్రవణ ప్రభావమనే గ్రంథం మొదట, చివర వారి తనియన్ ఈక్రిందివిధంగా కన్పిస్తున్నది.

శ్రీశఠారాతిగురోర్దివ్యశ్రీపాదాబ్జమధువ్రతమ్ ।
శ్రీమద్యతీంద్రప్రవణం శ్రీలోకార్యమునిం భజే ॥

శ్రియఃపతినుండి శ్రీపిళ్ళైలోకమ్‌జీయర్‌వరకు గల పరంపరను స్తుతించే ఈక్రింది తనియన్‌శ్లోకం శ్రీవైష్ణవసమయాచారనిష్కర్ష అనే గ్రంథంలో ఉన్నది.

శ్రీశం పద్మాం చమూరాట్ వకుళధరమునిం నాథపంకేరుహాక్ష-
శ్రీరామాన్ యామునార్యం తదనుచరమహాపూర్ణరామానుజార్యౌ ।
ధ్యాయన్ గోవిందభట్టారకనిగమశిరోయోగిలోకార్యకృష్ణాన్
తత్పుత్రశ్రీనగేశౌ వరముని మపి తం భాతి లోకార్యవర్యః ॥

చిత్తిరమాసంలోని శ్రవణానక్షత్రంలో వీరు అవతరించారనే విషయం. **"చైత్రే మాసి శ్రవణభే గార్గ్యవంశాబుధేః విధుమ్, అవతీర్ణం లోకగురుం శఠారిసుత మాశ్రయే"** అనే తనియన్ శ్లోకం తెల్పుతున్నది వీరికి సంబంధించిన ఈ క్రిందితనియన్ పాశురం యతీంద్రప్రవణప్రభావంలో గోచరిస్తున్నది.

కులతాత నెఙ్గళ్ మణవాళయోకి కుణక్కడలై
ప్పలనాళు మణ్డి ప్పురుకి క్కళిత్తిన్ద ప్పారినుళ్ళే
ఉలకారియ ముునిమేకమ్ ముున్నాళ్ ఎన్నుళ్కుమ్ కులిర
నలమాన నీర్మళై నాళుమ్ పొళియు మిన్నాళిలత్తే

శ్రీపిళ్ళైలోకమ్‌జీయర్ వాళిత్తిరునామం

శీరారుమ్ కచ్చినకర్ శిఱక్క వన్దోన్ వాళియే
శిత్తిరైయిల్ ఓణత్తిల్ ఉదిత్త శెల్వన్ వాళియే
ఏరారుమ్ కుళల్ మడవార్ ఇన్బఱుత్తోన్ వాళియే
యతీంద్రప్రవణప్రభావమ్ ఎడుత్తురైత్తోన్ వాళియే
నీరారుమ్ అరఙ్గత్తిల్ నిత్తివేర్ర్నినాన్ వాళియే
నీరే లోకారియ నెన్ను నియమనమ్ పెర్ర్రాన్ వాళియే
తారారుమ్ మాఱనడి తినమ్ తొళువోన్ వాళియే
తారణియిల్ లోకముని తాళ్‌కళ్ ఎన్టుమ్ వాళియే

జీయర్ నాయనార్ వైభవసంగ్రహం

ఉపదేశరత్తినమాలై ప్రబంధంలోని పాశురాలకు వసంతతిలకవృత్తంలో సంస్కృతశ్లోకరూపంగా అనువదించినవారు శ్రీమణవాళమహాముునుల పౌత్రులు.

అళగియ మణవాళప్పెరుమాళ్ నాయనార్ అని వీరి పేరు. శ్రీరంగంలో శ్రీమణవాళ మహామునులు వేంచేసి ఉన్న సమయంలో వారి కుమారులు శ్రీరామానుజ అయ్యన్‌కు మొదటి సంతానంగా వీరు ఆళ్వార్ తిరునగరిలో అవతరించారు. **"జీయర్ నాయర్ నాయనార్"** అని వీరి ప్రసిద్ధనామం. వీరిని శ్రీవరవరమునులు విశేషంగా కటాక్షించి అనుగ్రహించారు. వీరి మహిమను చూచిన శ్రీవరవరమునుల శిష్యులు వీరిని శ్రీవరవరమునుల అవతారవిశేషంగా సంభావించేవారని యతీంద్రప్రణవప్రభావం పేర్కొంటున్నది. వీరు వరవరమునుల సన్నిధిలో పంచసంస్కారాలను పొంది, ప్రతివాది భయంకరమ్ అణ్ణన్ సన్నిధిలో శ్రీభాష్యాన్ని, కోయిల్‌కన్దాై అణ్ణన్ సన్నిధిలో ఈడును అధికరించారు. శ్రీమణవాళమహామునులు పరమపదించినపుడు చరమకైంకర్యాలను వీరే నిర్వహించారు. శ్రీనమ్మాళ్వార్ల విషయంగా **"నక్షత్రమాలికా"** అనే అద్భుతమైన 27 విభిన్నవృత్తాలలో రచింపబడ్డ శ్లోకాలను కల స్తోత్రాన్నే కాక, శ్రీరామానుజుల దినచర్యాస్తోత్రాన్ని కూడా వీరు అనుగ్రహించారు. ఈ దినచర్యాస్తోత్రం. **"పూర్వదినచర్య, ఉత్తరదినచర్య"**లను పలు రీతుల్లో పోలి ఉంటుంది. **"యతివరదినచర్యాం యశ్చకారాతిభోగ్యాం, వరవరమునిపౌత్రో సౌమ్యజామాతృనామా"** అనే శ్లోకం వీరు యతివరదినచర్యాస్తోత్రాన్ని రచించినట్లు తెలుపుతున్నది. **"సౌమ్యజామాతృయోగీంద్ర పాదపంకేరుహాశ్రయమ్, శ్రీశైలనరసింహార్యం వందే సద్గుణసాగరమ్"** అని పెరియతిరుముడియడైవు వీరి తనియన్ శ్లోకాన్ని తెలుపుతున్నది. **"అస్మాసు వత్సలతయా కృపయా చ భూయః స్వేచ్ఛావతీర్ణ మిహ సౌమ్యవరం మునీంద్రమ్, ఆచార్యపౌత్ర మభిరామవరాభిధానమ్ అస్మద్గురుం పరమకారుణికమ్ నమామి"** అనే ప్రసిద్ధమైన వీరి తనియన్ వీరి వైభవాన్ని సంగ్రహంగా తెలియజేస్తున్నది. వీరి అనుజులకు **"పెరియాళ్వారరైయన్"** అని పేరు.

ఉపదేశరత్తినమాలై వ్యాఖ్యానం

అసమానమైన ఈ ప్రబంధానికి శ్రీపిళ్ళైలోకమ్‌జీయర్ రచించిన వ్యాఖ్యానం తప్ప ఇంకొక పూర్వాచార్యకృత వ్యాఖ్యానం ఏదీ కన్పించడం లేదు. పిళ్ళైలోకమ్‌జీయర్ రచించిన మిగిలిన వ్యాఖ్యానాలవలెనే ఇదికూడా సుమధురమైన, సరళమైనశైలిలో రచింపబడింది. ఎన్నో విశేషాలను సంతరించుకొన్న ఈ వ్యాఖ్య ఈడువ్యాఖ్యాన క్రమాన్ని అనుసరిస్తున్నది. అంటే –పాశురంలోని పదాల క్రమానుసారంగానే వ్యాఖ్యానం చేయబడింది. ఈ వ్యాఖ్యానాన్ని నిశితంగా గమనిస్తే, ఎన్నో సాంప్రదాయిక, చారిత్రక, భాషాదివిశేషాలు గోచరిస్తాయి. ఉదాహరణగా కొన్ని విశేషాలు మాత్రం ఇక్కడ సంగ్రహంగా

ప్రస్తుతింపబడుతున్నాయి. **"పిఱ్ఱాయ్ పఱ్ఱుత్తాళై ఆణ్డాళై"** అనే సూక్తిని (24వ పాశురం) వివరిస్తూ **"అఱివుక్కు అళవిల్లాద అఞ్ఞప్రాయత్తిలే ఆయ్‌గ్గ్రు తిరుప్పావై ముకమ్ శెయ్‌దదు"** అని వివరించడంవల్ల ఆణ్డాళ్ తిరుప్పావై అనుగ్రహించే సమయానికి ఆమెకు అయిదేళ్ళ వయస్సు అని తెలుస్తున్నది. **"నమ్పెరుమాళ్ నమ్మాళ్వార్ నఞ్జీయర్ నమ్పిళ్ళై"** అనే తిరునామాలు ఏర్పడడానికి గల ఐతిహ్యాలను వీరు ప్రస్తుతించిన తీరు చాలా హృదయంగమం. తమకు ముందున్న పూర్వాచార్యగ్రంథాలనుండి, శ్రీవరవరమునుల వ్యాఖ్యానాలనుండి పలు వాక్యాలను ప్రమాణాలుగా ఉదాహరించారు తమకు ప్రపితామహులైన పరవస్తుపట్టర్‌పిరాన్ జీయర్ రచించిన అంతిమోపాయ నిష్ఠనుండి కూడా కొన్ని వాక్యాలను ప్రమాణంగా (66వ పాశురవ్యాఖ్య చివరలో) ఉదాహరించారు. అదే పాశురవ్యాఖ్యలో అప్పిళ్ళై రచించిన యతిరాజవింశతి వ్యాఖ్యనుండి ఒక వాక్యాన్ని ప్రమాణంగా గ్రహించినందువల్ల అప్పిళ్ళై యతిరాజవింశతికి ఒక వ్యాఖ్యానం రచించినట్లు తెలుస్తున్నది. ఇదే మొట్టమొదటి యతిరాజవింశతి వాఖ్యగా చెప్పవచ్చు. అప్పిళ్ళై వరవరమునులకు సమకాలీనులు కదా. **"తేశాన్తరత్తిల్ ఇరుక్క మనన్దాన్ పొరున్ద మాట్టాదు"** అనే సూక్తిలో –ఆచార్యులు చేసిన ఉపకారాన్ని గుర్తిస్తే, ప్రాప్తమైన ఆచార్య సేవను వదలి దేశాంతరంలో ఉండడానికి మనస్సు అంగీకరించదని చెప్పబడ్డ విషయానికి ఉదాహరణంగా దెయ్‌వవారి ఆణ్డాన్‌ను, నఞ్జీయర్‌ను ఉట్టంకించడమేకాక, ఒక అపూర్వమైన ఐతిహ్యాన్నికూడా ప్రస్తావించారు. ఉపదేశరత్తినమాలై పాశురాలకు, జీయర్ నాయనార్ అనే శ్రీవరవరమునుల పౌత్రులు వసంతతిలకవృత్తంలో సంస్కృతరూపంలో అనువాదం చేసిన శ్లోకాలను ప్రమాణంగా ఉట్టంకించారు. ఉదాహరణకు, **"అఞ్ఞుకుడిక్కు"** అనే పాశురానికి అనువాదం అయిన **"భగవత్యజస్రమస్థానరక్షణభయాకులపంశజాతా"** అనే శ్లోకాన్ని గమనించవచ్చు. పిళ్ళైలోకమ్‌జీయర్ వ్యాఖ్యలో సరసమైన వివరణలను చాలా చోట్ల కనిపిస్తాయి. 62వ పాశురంలోని **"మానిలత్తీర్ మెయ్యురైక్కేన్"** అనేసూక్తిని వివరిస్తూ– **"రామేణ హి ప్రతిజ్ఞాతం హర్యృక్షగణసన్నిధౌ" ఎన్ను అన్న మహాపరిషత్తిలే సత్యవాక్యరాన పెరుమాళ్ శపథమ్ కూతినాప్పోలే ఆయ్‌త్తు, ఇవరుమ్ ఇవర్‌కళ్‌నడువే శపథమ్ కూతినపడి"** అని పల్కడం, అదే పాశురంలోని **"వైయు మున్బుతన్నై"** అనే ప్రయోగాన్ని వివరిస్తూ– **"నిధియై అడియిలే యిట్టు వైక్కుమాప్పోలే అన్నైయుమ్ అడియిలే యిట్టు వైయ్యుజ్గోళ్. పాదమూలత్తై ప్పఱ్ఱియిరుక్కై ప్రాప్తమ్"** అని పల్కడం కొన్ని నిదర్శనాలు. తిరువాయ్‌మొళికి రచింపబడ్డ ఆఱాయిరప్పడి, ఒన్బదినాయిరప్పడి, ఇరుపత్తునాలాయిరప్పడి, ఈడు ముప్పత్తాఱాయిరప్పడి వ్యాఖ్యల గ్రంథసంఖ్యల ఔచిత్యాన్ని శ్రీవిష్ణుపురాణ, శ్రీభాష్య, శ్రీరామాయణ, శ్రుతప్రకాశికాగ్రంథసంఖ్యలతో పోలుస్తూ చేసిన

సమన్వయం చాలా మనోహరం. మధురకవి ఆళ్వార్ల అవతారాన్నిగూర్చి 25వ పాశురంలో **"ఆదిత్యోదయిత్తుక్కు అరుణోదయమ్పోలే వకుళభూషణభాస్కరోదయత్తుక్కు మున్నే వన్దవతరిత్త"** అని వివరించడం ఇంకొక రసఘన సూక్తి. కమ్బనాట్టాళ్వాన్ రచించిన శడకోపర్ అన్దాదిలోని **"నమ్ శడకోపనై పాడినైయో"** అనే పాశురాన్ని శ్రీపిళ్ళైలోకమ్ జీయర్ ప్రమాణంగా ఉట్టంకించడం ఆ గ్రంథప్రామాణ్యాన్ని ఋజువు చేస్తున్నది. జాతీయాలను, కఠినపదాలను వివరించడంకూడా గమనించవచ్చు. **"నజ్జీయర్ శెయ్ద వియాక్కియకళ్ నాలిరణ్డుక్కుమ్"** అనే ప్రయోగంలో **"నాలిరణ్డు"** అనే దానికి ఎనిమిది అని అర్థం కాదని, అత్యల్పసంఖ్యను తెలిపే జాతీయమని వివరించడం దీనికొక తార్కాణం. అంతేకాక, శ్రీపిళ్ళైలోకమ్ జీయర్ వ్యాఖ్యలో ముఖ్యంగా గమనించవలసిన అంశం ఇంకొకటి ఉన్నది. **"ఞాన మనుట్టానమ్ ఇవై"** అనే పాశుర (61) వ్యాఖ్యలో, ఇంకా మఱికొన్ని సందర్భాలలో, శ్రీమద్వేదాంతదేశికుల శ్రీసూక్తులను, శ్రీవరవరమునుల శ్రీసూక్తులను ప్రమాణాలుగా ఉట్టంకిస్తూ, ఈ ఇద్దఱు మహాచార్యుల ఐకరస్యాన్ని మనకు అందించడం చాలా ప్రశస్యం. ఈనాటికీ, పరస్పరం కలహించే, రెండు విధాలైన సంప్రదాయాలకు చెందినవారికి ఇది ఒక ప్రబోధం– అని చెప్పవలసి ఉన్నది. ఈ మహనీయులు చూపిన రీతిలోనే మహాచార్యులిద్దరి సూక్తులలో ఐకరస్యాన్ని, ఐకమత్యాన్ని దర్శించడం మనకు చాలా ఆవశ్యకం, శ్రేయోదాయకం.

వాఖ్యాతలు తమ వాఖ్యలలో శ్లోక (పాశుర) సంగతిని, ప్రకరణసంగతిని, పేటికా సంగతిని, ప్రబంధసంగతిని వివరించడం ప్రసిద్ధమే. ఈరీతిని శ్రీపిళ్ళైలోకమ్ జీయర్ పలుచోట్ల అనుసరించారు. దీనికి ఉదాహరణంగా 3,21,60,53 మొదలైన పాశురాల వ్యాఖ్యలను గమనించవచ్చు.

ప్రకృతగ్రంథముద్రణ

శ్రీపిళ్ళైలోకమ్ జీయర్ వ్యాఖ్యానంతో ఉపదేశరత్తినమాలై గ్రంథం తెనుగులిపిలో ఈశ్వరవర్షంలో 1877వ సం॥లో "ఈయుణ్ణి శ్రీనివాసాచార్యులవారిచేత పరిశోధింప బడి, పత్తిరామానుజులు నాయకర్‌చేత తమ శ్రీనికేతనముద్రాక్షరశాల, చెన్నైనగరంలో ముద్రింపబడింది. ఇందులో చేయవలసిన సవరణలు– చాలా ఉన్నాయి. ప్రమాణాలకు ఆకరాలు లేవు. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే– ఈవ్యాఖ్య ముద్రింపబడి ఇన్ని సంవత్సరాలైనా మళ్ళీ ముద్రణకు నోచుకోకపోవడం. తమిళలిపిలో శ్రీమాన్ పుదుప్పేర్ ఇళైయవిల్లి విద్వాన్ వేంకటాచార్యస్వామివారు, శ్రీమాన్ పుదుప్పట్టు తిరువేఙ్కటాచార్య స్వామివార్ల చేత పరిశోధింపబడి శ్రీవైష్ణవ గ్రంథముద్రాపకసభద్వారా నలనామ

సంవత్సరంలో కాంచీనగరంలో 1916 ముద్రింపబడింది. ఇందులో ప్రమాణాలకు చాలావరకు ఆకరాలు చూపబడ్డాయి. ముద్రణదోషాలు కూడా తక్కువ. దీనికి ముందుగా ఒకమారు 1907లో చెంగల్వరాయుని చేత చెన్నైలో ముద్రింపబడింది. మళ్ళీ తమిళలిపిలో కూడా పునర్ముద్రింపబడినట్లు తెలియదు. ఇన్నాళ్ళ తరువాత మళ్ళీ ఈ మహోన్నతప్రబంధసవ్యాఖ్యానం ఆంధ్రీకరణతోపాటు ముద్రింపబడడం ఆంధ్రదేశంలో ప్రపన్నులు చేసికొన్న భాగ్యవిశేషం అనక తప్పదు. ఈముద్రణకూడా ఈ సంవత్సరం విజయనగరంలో జూలై నెలలో జరుగనున్న **కీర్తిమూర్తులు. ఉ.వే. శ్రీమాన్ కందాళవేంకటాచార్యస్వామివారి** తిరునక్షత్రోత్సవాల స్మారకంగా ముద్రింపబడి, అపుడు నిర్వహింపబడబోయే ఉభయవేదాంతసభలలో ఆవిష్కరింపబడడంకూడా ముదావహం. ఈ ముద్రణలో– పాశురం, దానికి ప్రతిపదార్థం, ఆ పాశురానికి జీయర్ నాయనార్ అనుగ్రహించిన సంస్కృతవివర్తరూపమైన శ్లోకం, శ్రీపిళ్ళైలోకమ్‌జీయర్ వ్యాఖ్యానం, దాని ఆంధ్రీకరణం– అనే క్రమం అనుసరింపబడింది. శ్రీపిళ్ళైలోకమ్‌జీయర్ వ్యాఖ్యానాంధ్రీకరణలో నాకు అన్నివిధాల మార్గదర్శనాన్ని చేసిన పితృపాదులు **న్యాయవేదాంతవిద్వాన్, ఉ.వే. శ్రీమాన్ ఈయుణ్ణిరంగాచార్యస్వామివారి** సన్నిధిలో సవినయంగా ప్రణమిల్లుతున్నాను. బహుద్రవ్యవ్యయసాధ్యమైన ఈ గ్రంథప్రచురణకు తమ పవిత్రద్రవ్యాన్ని సమర్పించి, తమ ఆచార్యభక్తిని నిరూపించుకొన్న విజయనగర వాస్తవ్యులు, చరమోపాయనిష్ఠులు, ఉ.వే. శ్రీమాన్ కందాళవేంకటాచార్యస్వామివారి శిష్యులు **శ్రీమాన్ మంచుకొండ రామానుజం, శ్రీమతి సుశీలమ్మ దంపతులకు** మనసారా మంగళాశాసనాలను చేస్తున్నాను. ఒకవిధంగా వారికి నేను ఋణపడి ఉన్నానుకూడా. శ్రీపిళ్ళైలోకమ్‌జీయర్ వ్యాఖ్యను అనువదించడం సాహసమైన కార్యం. అయినా, సహృదయమణి శ్రీమతి జానకమ్మగారు, శ్రీమాన్ శార్ఙ్గపాణి, శ్రీమాన్ సౌమిత్రి, శ్రీమతి హరిప్రియగార్లు, మిగిలినవారి కుటుంబసభ్యుల, త్రైవర్ణిక రామానుజ కూటం అధ్యక్షులు శ్రీమాన్ కృష్ణాజిగారి ప్రోత్సాహం, యథాశక్తి ఆచార్యవరివస్యను చేసికోవాలనే చాపలం– నన్ను ఈ సాహసానికి పురికొల్పాయి. శ్రీమతి జానకమ్మగారికి, మిగిలిన అందఱికీ నా హృదయ పూర్వక కృతజ్ఞతలను సమర్పించుకొంటున్నాను. వాత్సల్యంతో ఈ గ్రంథాన్ని సమీక్షించి, తమ అమూల్య, మంగళాశీస్సులను అందించిన **మహామహోపాధ్యాయ, శాస్త్రరత్నాకర, శాస్త్రవిద్వన్మణి, కవిశాబ్దికకేసరి, పండితరత్న డా.ఉ.వే. శ్రీమాన్ ఎన్.ఎన్.సి. రఘునాథాచార్యస్వామివారిసన్నిధిలో, ఉభయవేదాంతవాచస్పతి, ఉ.వే.శ్రీమాన్ కిడాంబి వేంకటాచార్యస్వామివారి సన్నిధిలో, శాస్త్రరత్నాకర, శాస్త్రవిద్వన్మణి, పండితరత్న, డా.ఎస్.వి. రంగరామానుజా చార్యస్వామి వారిసన్నిధిలో, వాచస్పతి, పండితరత్న, సువచః**

శ్రీవల్లభ, శాస్త్రవిద్వన్మణి, డా॥ ఉ.వే. శ్రీమాన్ టి.పి. శ్రీరామచంద్రాచార్యస్వామి వారిసన్నిధిలో, కార్తజ్ఞ పురస్సరంగా ప్రణమిల్లుతున్నాను. శ్రీపిళ్ళైలోకమ్‌జీయర్ వైభవానికి సంబంధించిన కొన్ని వివరాలు పిళ్ళైలోకమ్‌జీయర్ వంశం ట్రస్ట్ వారు 1996లో ప్రచురించిన "కడల్‌మల్లైక్కరుమ్బు" అనే స్మారకసంచిక నుండి కృతజ్ఞతాపూర్వకంగా గ్రహింపబడ్డాయి. ఈ గ్రంథాన్ని డి.టి.పి చేసి సహకరించిన మిత్రవర్యులు శ్రీచంద్రశేఖర్ గారికి, శ్రీమతి జయలక్ష్మిగారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. గ్రంథాన్ని చక్కగా అన్ని హంగులతో ముద్రించి, సకాలంలో అందించిన సి.ఎన్.ప్రింటర్స్ శ్రీహర్షవర్ధన్ గారికి ధన్యవాదాలు. అన్యకార్యవ్యగ్రతవల్ల, అజ్ఞానభ్రమప్రమాదాదులవల్ల ఈ గ్రంథంలో చోటుచేసుకొన్న పలుదోషాలను మన్నిస్తూ, నా ఈ వ్యాఖ్యానానువాద ప్రయత్నాన్ని విద్వన్మణులు, సహృదయ పాఠకులు వాత్సల్యంతో గ్రహిస్తారని, దోషాలను మన్నిస్తారని నమ్ముతూ- సెలవు.

కృతినోः శ్రీ సుశీలాంబారామానుజసమాఖ్యయోः ।
దిశేత్ స్వస్తి హరి ర్వ్యాఖ్యా ముద్గ్రంథోఽయం ప్రకాశ్యతే॥

తిరుపతి,
29-5-09

ఇట్లు నివేదించు
చరమావధిదాసుడు
ఈ.ఏ.శింగరాచార్యులు

శ్రీమతే రామానుజాయ నమః
శ్రీమద్వరవరమునయే నమః

పొదుత్తనియన్గళ్

నమ్మెరుమాళ్ అరుళిచ్చెయ్‌తతు

శ్రీశైలేశదయాపాత్రం ధీభక్త్యాదిగుణార్ణవమ్ ।
యతీన్ద్రప్రవణం వన్దే రమ్యజామాతరం మునిమ్ ॥

కూరత్తాళ్వాన్ అరుళిచ్చెయ్‌తతు

లక్ష్మీనాథసమారమ్భాం నాథయామునమధ్యమామ్ ।
అస్మదాచార్యపర్యన్తాం వన్దే గురుపరమ్పరామ్ ॥

కూరత్తాళ్వాన్ అరుళిచ్చెయ్‌తతు

యో నిత్య మచ్యుతపదామ్బుజయుగ్మరుక్మ -
వ్యామోహత స్తదితరాణి తృణాయ మేనే ।
అస్మద్గురో ర్భగవతోఽస్య దయైకసిన్ధోः
రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే ॥

శ్రీఆళవన్దార్ అరుళిచ్చెయ్‌తతు

మాతా పితా యువతయ స్తనయా విభూతిः
సర్వం య దేవ నియమేన మదన్వయానామ్ ।
ఆద్యస్య నः కులపతే ర్వకుళాభిరామం
శ్రీమత్తదఙ్ఘ్రియుగళం ప్రణమామి మూర్ధ్నా ॥

శ్రీపరాశరభట్టర్ అరుళిచ్చెయ్‌తతు

భూతం సర శ్చ మహదాహ్వయభట్టనాథ-
శ్రీభక్తిసారకులశేఖరయోగివాహాన్ ।
భక్తాంఘ్రిరేణుపరకాలయతీన్ద్రమిశ్రాన్
శ్రీమత్పరాఙ్కుశమునిం ప్రణతోఽస్మి నిత్యమ్ ॥

శ్రీమతే రామానుజాయ నమః
శ్రీమద్వరవరమునయే నమః

శ్రీమణవాళ మహామునులు అనుగ్రహించిన

ఉపదేశరత్తినమాలై

కోయిళ్ళన్దాై అణ్ణన్ అరుళిచ్చెయ్త తనియన్

మున్నిరువాయ్మొళిప్పిళ్ళై తా ముపదేశిత్త నేర్
తన్నిన్బడియై త్తణవాత శొల్ మణవాళముని
తన్నున్బడఞ్జెయ్ ఉపతేశరత్తినమాలైతన్నై
త్తన్నెఞ్ఞతన్నిల్ తరిప్పవర్తాళ్కళ్ శరణ్ నమక్కే

మున్నమ్ = పూర్వం, తిరువాయ్మొళిప్పిళ్ళై = తిరువాయ్మొళిప్పిళ్ళై అనే ఆచార్యులు, తామ్ ఉపదేశిత్త = తాము ఉపదేశించిన, నేర్‌తన్నిన్ పడియై = క్రమంయొక్క ప్రకారాలను, తణవాద = వినిన అంశంలో ఏ మాత్రం కొఱత లేని, శొల్ = శ్రీసూక్తులను కలవారైన, మణవాళముని = శ్రీమణవాళమహామునులు, తన్ = తమయొక్క, అన్బుడన్= లోకోజ్జీవనంకోసం అయిన ప్రీతితో, శెయ్ = అనుగ్రహించిన, ఉపదేశరత్తినమాలైతన్నై= ఉపదేశరత్తినమాలై అనే దివ్యప్రబంధాన్ని, తమ్ = తమయొక్క, నెఞ్ఞతన్నిల్ = మనస్సులో, తరిప్పవర్ = ధరించేవారి, తాళ్కళ్ = శ్రీపాదాలు, నమక్కు = మనక్కు, శరణ్ = శరణం.

శ్రీమణవాళ మహామునుల పౌత్రులు జీయర్ నాయనార్

అనుగ్రహించిన

ఉపదేశరత్తినమాలై – సంస్కృత శ్లోకానువాదం

జీయర్‌నాయనార్ తనియన్

అస్మాసు వత్సలతయా కృపయా చ భూయ స్స్వేచ్ఛావతీర్ణ మివ సౌమ్యవరం మునీన్ద్రమ్।
ఆచార్యపౌత్ర మభిరామవరాభిధాన మస్మద్గురుం పరమకారుణికం నమామి॥

ప్రాక్ శ్రీగిరీన్ద్రగిరిరాడుపదిష్టమార్గం కార్త్స్నేన సన్నిగదతా రుచిరోపయన్త్రా।
స్వప్రేమత స్సుకలితా ముపదేశరత్నమాలాం వహన్తి హృది యే మమ తే శరణ్యాః॥

--

శ్రీపిళ్ళైలోకమ్‌జీయర్ అరుళిచ్చెయ్‌ద

ఉపదేశరత్తినమాలై వ్యాఖ్యానమ్

ప్రబంధత్తిన్ అవతారికై

పెరియజీయరాకిఱార్ – "పిన్నానార్ వణఙ్గుఞ్ఞోతి" ఎన్గిఱపడియే పిన్బళ్ళారు మాశ్రయిక్కుమ్బడి అక్కరైయరాయ్, అహృతసహజదాస్యరాన నిత్యసూరికళిల్ ఒరువర్ వన్దు అవతరిత్తారెన్నుమ్బడియాన తరత్తైయుడైయరాయ్, తిరువాయ్మొళిప్పిళ్ళై తిరువడికళిలే ఆశ్రయిత్తు, "తేవు మఱ్ఱఱియే" ఎన్నుమ్బడి తదేకనిష్ఠరాయ్, అవరుప దేశత్తాలే తిరువాయ్మొళి తొడక్కమాన అశేషదివ్యప్రబన్ధజ్ఞనినుడైయవుమ్, అతిల్ తాత్పర్యమాన అశేషరహస్యజ్ఞనినుడైయవుమ్ అర్థత్తై యధికరిత్తు కృతార్థరాయిరుప్పారాయ్, అన్ద పిళ్ళై తామే "గురుపరమ్పరైయాకిఱ హారత్తుక్కు నడువే నాయకరత్న మెన్నుమ్బడి ఔజ్జ్వల్యత్తై యుణ్డాక్కు మ్బడియాన ఉడైయవర్ తిరువడికళైయే ఉమక్కొరు తుణైయాక ప్పెఱ్ఱిరుమ్ ఎన్ఱు ఉకప్పిన్మికుతియాలే కాట్టిక్కొడుక్క, అత్తాలే అవర్ తిరువడికళిల్ అతిప్రావణ్యత్తై యుడైయరాయ్, "ఇరామానుశన్తాళ్ పిడిత్తార్ పిడిత్తారై ప్పఱ్ఱి", "నన్నుమ్ తిరువుడైయోమ్" ఎన్నుమ్బడియే తమ్మై ఆశ్రయిత్తవర్‌కళుక్కు ఒరు కుఱైకళుమ్ ఇల్లైయామ్బడియాన గురుపరంపరాన్వయత్తాల్ వన్ద గౌరవ్యత్తైయై యుడైయవరాయ్, అఱ్ఱార్‌కళుడైయవుమ్, ఆచార్యర్‌కళుడైయవు మరుళే తమక్కు విళైనీరామ్బడియాక వర్ధిత్తుప్పోరుమవరాయ్, అత ఏవ పరాఙ్కుశపరకాలభట్టనాథాదికళుడైయవుమ్, నాథయామునయతివరాదికళుడైయవుమ్ భావత్తై తమక్కు ఓరోరాకారత్తాలే యుడైయరామ్బడి ఇరుప్పారాయ్, సకలజీవలోకసముజ్జీవనైకతత్పరరాయ్, తమ్ముడైయ పరసమృద్ధ్యైకప్రయోజనత్తైయాలే పరమరహస్యార్థజ్ఞళై ఎల్లామ్ స్వప్రబన్ధజ్ఞళిలే ప్రకాశిప్పిత్తరుళిన పెరుమైయైయుడైయరాయ్, "మణవాళమామునియై యిని యెప్పార్ కళిలై యులకేళ్ పిలుమ్బు రూరిలు" మెన్నుమ్బడి ఉభయవిభూతియిలుమ్ తమ్ముడైయ శేషత్వాదికుణఙ్గళు క్కుపమాన మిన్ఱియిలే ఇరుక్కిఱ ఉచ్ఛ్రాయత్తై యుడైయరాయి రుప్పారాయ్, "రఙ్గమఙ్గళ" సమ్పత్తాయ్‌క్కొణ్ణు "తిరువరఙ్గమ్ తిరుప్పతియే యిరుప్పాక" ఎఴున్దరుళియిరుప్పారాయ్, అత్తాలే "కోయిల్ మణవాళమాముని" ఎన్ఱు నిరూపక మామ్బడి ఇరుప్పారొరువరితే.

ఏవంవిధమాహాత్మ్యముడైయరాయిరుక్కుమ్ వరవరమునివర్యరాన జీయర్ తమ్ముడైయ పరమకృపైయాలే ఆళ్వార్‌కళుడైయవుమ్, ఆచార్యర్‌కళుడైయవుమ్, అవతారజ్ఞళ్ అతీతకాలమాకైయాలే "తెరుళుగ్గ వాళ్వార్‌కళ్ శీర్‌మై యతివారార్? అరుళిచ్చెయలై యతివారార్?" ఎన్నుమ్బడి అవర్‌కళుడైయ అవతారవైభవముమ్, ఉక్తనుష్ఠానజ్ఞళు మొరువర్‌క్కుమ్ తెతియాతపడి సజ్కుచితమాయ్ వరుకిఱపడియైయుమ్, తత్కాలత్తిలే చేతనరుడైయ జ్ఞానమాంద్యత్తైయుమ్ దర్శిత్తరుళి, ఇని ఇవర్‌కళ్ విషయమాక ఆళ్వార్‌కళుడైయ అవతారరహస్యాదికళెన్న, తత్సూక్తికళెన్న, తదుభయాభిజ్ఞరాన ఆచార్యర్‌కళుడైయ ఉక్తనుష్ఠానజ్ఞళెన్న, ఇవై తొడక్కమాన అర్థవిశేషజ్ఞళై ఎల్లామ్ ప్రకాశమాక్కి తదన్వయముఖత్తాలే ఇవర్‌కళై ఉజ్జీవిప్పోమెన్నఱుతియిట్టు, ఇవ్వర్థవిశేషజ్ఞళై కేవల ముపదేశమాత్రమాక ప్రకాశిప్పిత్తాల్ తత్కాలత్తిలవర్‌కళుక్కొళ్ళియ పిఱ్కాలత్తి లవర్‌కళుక్కుపజీవ్యమాకై అతితెన్ను తత్కాలత్తిలవర్‌కళోడు, పిఱ్కాలత్తిలవర్‌కళోడు వాశి యఱ ఎల్లారు మఱిన్దు ఉజ్జీవిక్కుమ్బడి ప్రబన్ధమామ్బడి పణ్ణవేణు మెన్ను తిరువుళ్ళమ్బగ్గ్రి, అతిన్ పిన్బు ఆచార్యర్‌కళుడైయ ఉపదేశపరమ్పరాప్రాప్తమాన అర్థజ్ఞళై ఉపదేశరత్తి నమాలైయాకిఱ ఇప్రబన్ధముళెన ప్రతిపాదిత్తరుళుకిఱార్. ఆకైయిత్తే – ఇతుక్కు ఉపదేశరత్తిన మాలై ఎన్ను తిరునామమాయ్‌గ్గ్రు.

ఇతుతాన్ ఆళ్వార్‌కళుడైయవుమ్, ఆచార్యర్‌కళుడైయవుమ్, తత్సూక్తికళి నుడైయవుమ్ వైభవత్తై ప్రతిపాదిక్కుమతాకైయాలే సకలప్రబన్ధవిలక్షణముమాయిరుక్కుమ్. ఇతిల్ ప్రతిపాదిక్కిఱ అర్థన్దాన్ తిరుమన్త్రత్తిల్ ప్రతిపాదిక్కిఱ అనన్యార్హశేషత్వాద్యాకార త్రయయుక్తరుడైయ వైభవమాయ్త్తు. ఆకైయాల్ ఇతుక్కడి తిరుమన్త్రమాయిరుక్కుమ్. తిరుమన్త్రార్థనిష్ఠరుడైయ పడియైయిత్తే "పయలుమ్ శుడరొళి, నెడుమాఱ్కడిమై" యిలే పరక్క ఉపపాదిప్పతు. అత్తై అడియొత్తినతాయిత్తే "కణ్ణినుణ్‌శిఱుత్తామ్బు" ఇరుప్పతు. అతిన్పడియిత్తే నూగ్గ్రన్దాది. అవై ఇరణ్డిన్బడియైయుమ్ ప్రతిపాదిత్త ప్రబన్ధమాయిగ్గ్రు ఇతు – ఆళ్వార్‌కళ్ వైభవత్తైయుమ్, ఎమ్బెరుమానార్ వైభవత్తైయు ముపపాదిక్కై యాలే. ఆకైయాల్ ఇతు చరమత్తిల్ చరమమాయిరుక్కుమ్. ఇని, ఇప్రబన్ధోక్తరానవర్‌కళిల్ ప్రధానరాన ఆళ్వార్‌కళ్ తిరునక్షత్రాదికళై ఆదరిక్కైక్కుడి ఎన్? ఎన్నిల్, ఆచార్యత్వత్తై ఆశైప్పట్టు శ్రీగీతైయుమ్, అభయప్రదానము మరుళిచ్చెయ్‌త ప్రథమగురువాన సర్వేశ్వరన్ సంసారికళ్‌సంరక్షణార్థమాక వితరసజాతీయనాయ్ వన్దవతరిత్త రోహిణిపునర్వస్వాది నక్షత్రజ్ఞళెన్న, చైత్రప్రోష్ఠపదాది మాసజ్ఞళెన్న, యమునాసరయూతీరజ్ఞాన మధురా యోధ్యాది నగరజ్ఞళెన్న – ఇవై తొడక్కమానవై ఇతిహాసాదికళిలే ప్రణీతమాయ్‌పోరుకై యాలుమ్, అవ్వోపాది ఇఙ్గుమ్ తత్ప్రతిపత్తియై ఉక్తనుష్ఠానజ్ఞళాలే ఉపదేశిత్తుజ్జీవిప్పిక్కైక్కాక

వన్దు సర్వేశ్వరనుడైయ ఆకస్మికకృపైయాలే అవతరిత్త ఇవర్‌కళుడైయ తిరునక్షత్ర మాసజ్ఞాన శ్రవణాది నక్షత్రజ్ఞళెన్న, ఆశ్వయుజాది మాసజ్ఞళెన్న, అయోధ్యామధురాది కళోడే సహపఠితమాన కాఞ్చ్యాదినగరజ్ఞళెన్న, అవగ్గ్రోడే శేర్న్ద కావేర్యాదినదికళెన్న– ఇవై యెల్లావగ్గ్రైయుమ్ అన్ద ఇతిహాసాదికళిలే "కలౌ ఖలు భవిష్యన్తి" ఎన్నుమ్, "క్వచి త్క్వచిత్" ఎన్ను మిప్పడి సూచిప్పిక్కైయాలుమ్, అతుక్కు మేలే "మయర్వఱ మతినల మరుళ" ప్పెగ్గ్ర మాహాత్మ్యత్తాలే భక్తిపారవశ్యప్రపన్నరెన్నుమ్ పేర్ పెగ్గ్రిరుక్కై యాలుమ్, అవనుడైయ పత్తినాయ తోగ్గ్రమ్‌పోలేయుమ్ పతిన్మరాయ్, భగవదవతార విశేషమాక భక్తాత్మనా అవతరిత్తవర్‌కళాకైయాలుమ్, అవనుకన్దు వర్త్తిక్కిఱ అర్చాస్థలజ్ఞాన అఖిలదివ్యదేశజ్ఞళిలుమ్, తాజ్ఞకుమ్ అతుక్కనురూపమాన అర్చారూపజ్ఞళై పరిగ్రహిత్తు సేవిత్తుక్కొణ్డు, అల్లాతార్‌క్కు సేవ్యరాయ్, త్తజ్ఞళోట్టై సమ్బన్ధత్తాలే సర్వాత్మాక్క కైయుమ్ ఉజ్జీవిప్పిక్కవల్లరా యిరుక్కైయాలుమ్, ఇవర్‌కళ్ తిరునక్షత్రాదికళుమ్, అవగ్గ్రోపాది ఆదరిత్తు ఉపలాలిక్క క్కుత్తై యిల్లై.

ఇని, "ఆళ్వార్ తిరుమకళారాణ్డాళ్" తొడక్కమాన ముగ్గ్రై మూవరుమ్ ఇవర్ కళుక్కు ప్పరతన్త్రరాయ్ ప్పోరుకైయాలుమ్, అవర్‌కళిల్ అతిశయితమాన వైభవత్తై యుడైయరాకైయాలుమ్, అవర్‌కళ్ అవతారగణనైయిల్ ఇవర్‌కళవతారాదిక్రమజ్ఞళుమ్ సహపఠితమాయ్త్తు. ఇవర్‌కళెల్లారుడైయవు మేగ్గ్రత్తైయు మఱిన్దు ఆదరిత్తుప్పోరుమవర్ కళాకైయాలే ఆచార్యర్‌కళు మాదరణీయరానార్‌కళ్.

ఇని, "వేఱొక వేత్తియిరుప్పారా" న ప్రథమపర్వనిష్ఠరుడైయ వైభవత్తైయుమ్ "మగ్గ్రవరై చ్చాగ్గ్రి యిరుప్పా" రాన చరమపర్వనిష్ఠరుడైయ వైభవత్తైయుమ్, తత్సూక్తికళినుడైయ వైభవత్తైయుమ్, తదుభయసారార్థసఙ్గ్రహమాన రహస్యత్తినుడైయ కృత్యత్తైయుమ్, తత్ప్రతిపాద్యానుష్ఠానచరమపర్వనిష్ఠాక్రమజ్ఞళైయుమే తత్ప్రబన్ధాన్వయ ముడైయవర్‌కళుక్కు ప్రపన్నజనకూటస్థప్రసాద మడియాక ప్రాప్యసిద్ధి యుణ్డాబ్బడియైయు జ్ఞొల్లి తలైక్కట్టువతాన అర్థవిశేషజ్ఞళై స్వనిష్ఠాకథనరూపేణవుమ్, పరోపదేశరూపేణవుమ్ అరుళిచ్చెయ్యానిన్ఱకొణ్డు, ఇన్ద గురుపరమ్పరావైభవకథనముఖత్తాలే గురుకులధుర్యరాన తామ్ సర్వర్‌క్కుమ్ గురుపరమ్పరాన్వయముణ్డాయ్ ఉజ్జీవిక్కుమ్బడి పణ్ణి ఉపకరిత్తరుళు కిఱార్.

ఉపదేశరత్తినమాలై వ్యాఖ్యానావతారికై ముగ్గ్రిగ్గ్రు.

శ్రీ పిళ్ళైలోకమ్ జీయర్ అనుగ్రహించిన

ఉపదేశరత్తినమాలై వ్యాఖ్యానము

అవతారిక – ఆంధ్రానువాదము

ఉపదేశరత్నమాలాం శ్రీవరవరయోగిసూక్తిసందర్భామ్ ।
వివృణోతి శింగరార్యో జగదార్యమునీంద్రవివృతి మనుసృత్య ॥

పెరియజీయర్ (శ్రీమణవాళమహామునులు) ఎటువంటివారంటే– **"పిన్నానార్ వణఙ్గుమ్ శోది"** (అవతారాలకు వెనుకబడినవారు నమస్కరించే జ్యోతిస్స్వరూపుడు) (తిరునెడు–10) అనే రీతిలో అవతారాలకు తరువాతివారుకూడా ఆశ్రయించేటట్లుగా ఆ తీరంలో ఉన్నవారై (పరమపదంలో ఉన్నవారై), అపహరింపబడని (కోల్పోని) దాస్యాన్ని కలవారైన నిత్యసూరులలో ఎవరో ఒకరు వచ్చి అవతరించారు – అనేటట్లున్న గొప్పతనాన్ని కలవారై, తిరువాయ్మొళిప్పిళ్ళై శ్రీపాదాలను ఆశ్రయించి, **"తేవు మఱ్ఱఱియేన్"** (కణ్ణినుణ్–2) (దైవం ఇంకొకటిని తెలియను) అనే రీతిలో ఆ తిరువాయ్మొళిప్పిళ్ళై విషయంలోనే స్థిరమైన భక్తిని కలవారై, వారి ఉపదేశంతో తిరువాయ్మొళి మొదలైన విశేషమైన అన్ని దివ్యప్రబంధాలయొక్క, వాటిలో తాత్పర్యం అయిన సకలరహస్యాలయొక్క అర్థాన్ని గ్రహించి కృతార్థులైనవారై, ఆ తిరువాయ్మొళిపిళ్ళై స్వయంగా **"గురుపరంపర"** అనే హారానికిమధ్య నాయకరత్నం అనేటట్లుగా ప్రకాశాన్ని కల్గించేట్లున్న ఉడైయవర్ యొక్క శ్రీపాదాలే మీకు అద్వితీయమైన రక్షకంగా పొంది ఉండండి" అని సంతోషాతి శయంతో చూపించి ప్రసాదించగా, అందువల్ల వారి (శ్రీరామానుజుల) శ్రీపాదాల్లో గొప్ప ప్రావణ్యాన్ని కలవారై, **"ఇరామానుశన్ తాళ్ పిడిత్తార్ పిడిత్తారైప్పఱ్ఱి"** (ఇయల్శాఱ్ఱు) (శ్రీరామానుజుల శ్రీచరణాలను ఆశ్రయించిన వారి ఆశ్రయించిన వారిని ఆశ్రయించి) అని, **"నన్నుమ్ తిరువుడైయోమ్"** (ఇయల్శాఱ్ఱు) (విలక్షణం అయిన దాస్యసంపదను కలవారం అయ్యాము) అనే రీతిలో తమను ఆశ్రయించినవారికి ఏ కొఱత లేకుండా ఉండేటట్లుండే గురుపరంపరాన్వయంతో కల్గిన గౌరవ్యతను కలవారై, ఆళ్వార్లయొక్క, ఆచార్యులయొక్క కరుణే తమకు అంకురింపజేసే (ఉజ్జీవింపజేసే) నీరుగా **("విళై నీర్")** అర్థించేవారై, అందువల్లనే పరాంకుశపరకాల భట్టనాథాదులయొక్క, నాథయామున యతివరాదులయొక్క స్వభావాలను తమలో ఒక్కొక్క ఆకారంద్వారా కల్గినవారుగా ఉన్నవారై, సకలజీవలోకాన్ని చక్కగా ఉజ్జీవింపజేయడంలో తాత్పర్యాన్ని కలవారై, తాము పర (భగవానుని) సమృద్ధి ఒక్కటే ప్రయోజనంగా కలవారు

కావడంవల్ల పరమరహస్యార్థాలను అన్నిటినీ తమ ప్రబంధాలలో ప్రకాశింపజేసిన గొప్పతనాన్ని కలవారై, **"మణవాళ మామునియై యిని యొప్పార్కళిలై యులకేఴిలు ముమ్బురారి లుమ్"** (మణవాళ మామునులతో సాటి వచ్చేవారు ఈ ఏడు లోకాల్లోను, మీ ఊరిలోనూ ఎవరూ లేరు) అనే రీతిలో ఉభయవిభూతులలోను తమ శేషత్వాదిగుణాలకు సాటి లేకుండా ఉండే గొప్పతనాన్ని కలవారై, **"రంగమంగళసంపత్తు"**గా (శ్రీరంగంలో మంగళస్వరూపుడైన రంగనాథుని సంపత్తుగా) **"తిరువరఙ్గమ్ తిరుప్పతియే యిరుప్పాక"** (శ్రీరంగక్షేత్రమే నివాసస్థలంగా) వేంచేసి ఉన్నవారై, అందువల్ల **"కోయిల్ మణవాళ మహాముని"** అనే పేరు నిరూపకంగా అయేటట్లుండే అద్వితీయులుకదా.

ఇటువంటి మాహాత్మ్యాన్ని కలవారై ఉన్న, వరవరమునులైన జీయర్ తమ గొప్ప కృపతో ఆళ్వార్ల యొక్క, ఆచార్యులయొక్క అవతారాలు గడచిన కాలంలో సంభవించినవి కాబట్టి, **"తెరుళుఱ్ఱ ఆళ్వార్కళ్ శీర్మై యఱివార్ ఆర్? అరుళిచ్చెయలై యఱివార్ ఆర్?** (నిర్దుష్టజ్ఞానాన్నికల ఆళ్వార్ల గొప్పతనాన్ని తెలిసినవారెవరు? వారి శ్రీసూక్తులను తెలిసినవారెవరు?) అనే రీతిలో వారి అవతారవైభవం, శ్రీసూక్తి, అనుష్ఠానాలూ ఎవరికీ తెలియని రీతిలో సంకుచితంగా అయిన తీరును, ఆ కాలంలోని చేతనుల జ్ఞానంలోని తక్కువదనాన్ని, దర్శించి, "ఇక వీరి విషయంగా ఆళ్వార్ల అవతారరహస్యాలు గాని, వారి శ్రీసూక్తులు గాని, ఆ రెండిటిని చక్కగా తెలిసిన ఆచార్యుల సూక్తులు – అనుష్ఠానాలు గాని– ఈ మొదలైన అర్థవిశేషాలను అన్నిటినీ ప్రకాశింపజేసి, వాటిని అన్వయించడం ద్వారా వీరిని ఉజ్జీవింపజేస్తాము"– అని నిశ్చయించుకొని, ఈ అర్థవిశేషాలను కేవలం (మాటతో) ఉపదేశమాత్రంగా ప్రకాశింపజేస్తే, ఆ కాలంలో ఉన్నవారికి తప్ప తరువాతి కాలానికి చెందినవారికి ఉపయోగపడడం అరుదు అని, ఆ కాలంలో ఉన్నవారితో, తరువాతి కాలంలోని వారితో భేదం లేకుండా అందఱు తెలిసి ఉజ్జీవించేటట్లు ప్రబంధంగా రచించాలి– అని నిశ్చయించుకొని, ఆ పిమ్మట ఆచార్యుల ఉపదేశపరంపరద్వారా (తమకు) లభించిన అర్థాలను **"ఉపదేశరత్తినమాలై"** అనే ఈ ప్రబంధంద్వారా ప్రతిపాదిస్తున్నారు. అందువల్లనేకదా!– దీనికి **"ఉపదేశరత్తినమాలై"** అనే తిరునామం వచ్చింది.

ఇది ఆళ్వార్లయొక్క, ఆచార్యులయొక్క, వారి శ్రీసూక్తులయొక్క వైభవాన్ని ప్రతిపాదించేది. కాబట్టి అన్ని ప్రబంధాలకంటే విలక్షణంగా ఉంటుంది. ఇందులో ప్రతిపాదించే అర్థం – తిరుమంత్రంలో ప్రతిపాదింపబడే అనన్యార్హశేషత్వాది ఆకారత్రయాన్ని కలవారి వైభవం (అయింది). అందువల్ల దీనికి మూలం తిరుమంత్రమై ఉంటుంది. తిరుమంత్రార్థంలో నిష్ఠను కలవారి తీరునే కదా **"పయిలుమ్ శుడరొళి"**

(తిరువాయ్-3-7), **"నెడుమాఱ్కడిమై"** (తిరువాయ్-8-10) అనే దశకాల్లో (తిరువాయ్‌మొళిలో) విస్తృతంగా ఉపపాదింపబడింది. దీన్ని అనుసరించినదిగా కదా **"కణ్ణినుణ్ శిఱుత్తాంబు"** ప్రబంధం ఉంటుంది. దాని పద్ధతేకదా ఇరామానుశ నూఱ్ఱన్దాది. ఆ రెండిటి రీతిని ప్రతిపాదించే ప్రబంధం ఇది – ఆళ్వార్ల వైభవాన్ని, భగవద్రామానుజుల వైభవాన్ని ఉపపాదించడంవల్ల. అందువల్ల ఇది చరమంలో చరమంగా ఉంటుంది. (చరమపర్వ నిష్ఠను తెలిపే ప్రబంధాలలో గొప్పప్రబంధంగా ఉంటుంది). ఇక, ఈ ప్రబంధంలో చెప్పబడ్డవారిలో ప్రధానులైన ఆళ్వార్లయొక్క తిరునక్షత్రాదులను ఆదరించడానికి మూలం ఏమి? అని అంటే, ఆచార్యత్వాన్ని ఆశపడి శ్రీగీతను, అభయప్రదానసారాన్ని అనుగ్రహించిన మొదటి ఆచార్యుడైన సర్వేశ్వరుడు సంసారుల సంరక్షణకోసం ఇతరసజాతీయుడై వచ్చి అవతరించిన రోహిణి, పునర్వసు మొదలైన నక్షత్రాలు కాని, చైత్రం, భాద్రపదం మొదలైన మాసాలు కాని, యమునాసరయూ నదీతీరాలు కాని, మధురా అయోధ్యా నగరాలు కాని – ఇవి అన్నీ ఇతిహాసాదులలో చెప్పబడినవై ఉండడం చేతను, ఆ రీతిలోనే ఇక్కడ కూడా ఆ గౌరవాన్ని ఉక్తి – అనుష్ఠానాలతో ఉపదేశించి, ఉజ్జీవింపజేయడంకోసం (ఈ లోకానికి) వచ్చి, సర్వేశ్వరుని సహజకృపవల్ల అవతరించిన వీరి తిరునక్షత్ర – మాసాలలో శ్రవణాది నక్షత్రాలు కాని, ఆశ్వయుజాదిమాసాలు కాని, అయోధ్య, మధుర మొదలైనవానితో కలిసి పఠింపబడ్డ కంచిమొదలైన నగరాలు కాని, వాటితో చేరిన కావేరీ మొదలైన నదులు కాని – వీనిని అన్నిటినీ ఆ ఇతిహాసాదులలో **"కలౌ ఖలు భవిష్యంతి"** (కలియుగంలో భగవద్భక్తులు అక్కడక్కడ అవతరిస్తారు) అని, **"క్వచిత్ క్వచిత్"** అని ఈవిధంగా సూచింపబడడంచేత, అంతకు మించి, **"మయఱ్వర మదినల మరుళ పెఱ్ఱ"** (తిరువాయ్-1-1-1) (భ్రమవిప్రలంభాదిదోషరహితంగా భక్తిరూపాపన్నజ్ఞానం అనుగ్రహింపబడ్డ) మాహాత్మ్యం చేత భక్తిపారవశ్యాన్ని కల ప్రపన్నులు – అని పేరు పొందడంచేత, అతని (భగవానుని) దశావతారాలుగా పదిమందియై, భగవదవతార విశేషంగా భక్తులరూపంలో అవతరించిన వారు కావడంచేతను, సంతోషించి, అనుసరించే అర్చాస్థలాలైన అన్ని దేశాలలోను తాముకూడా వానికి తగినవి అయిన అర్చారూపాలను అనుగ్రహించి సేవిస్తూ, మిగిలినవారికి సేవ్యులై, తమతో సంబంధంతో గల ఆత్మలను అందఱినీ ఉజ్జీవించగలవారై ఉండడంచేతను, వీరి తిరునక్షత్రాదులనుకూడా వాటితో పాటుగా ఆదరించి, పరిపాలించడంతో లోటు లేదు. ఇక, **"ఆళ్వార్ తిరుమకళార్ ఆణ్డాళ్"** (ఆళ్వార్ల కుమార్తె గోదాదేవి) మొదలుగా గల మిగిలిన ముగ్గురుకూడా (ఆణ్డాళ్, మధుర కవులు, శ్రీరామానుజులు) వీరికి (ఆళ్వార్లకు) పరతంత్రులై ఉండడం చేతను, వీరికి మించిన

వైభవాన్ని కలవారు కావడంచేతను, వీరి (ఆళ్వార్ల) అవతార గణనలో వారి (ఆణ్డాళ్ మొదలైనవారి) అవతారాది క్రమాలుగా సహపఠితాలయ్యాయి. వీరి (ఆళ్వార్ల) గొప్పతనాన్నికూడా గ్రహించి, ఆదరించేవారు కాబట్టి ఆచార్యులుకూడా ఆదరింపతగిన వారయ్యారు.

ఇక, **"వేఱొక ఏఱ్ఱి యిరుప్పార్"** అయిన ప్రథమపర్వనిష్ఠుల వైభవాన్ని, **"మఱ్ఱవరై చ్చార్ఱి యిరుప్పార్"** (నాన్ముకన్‌తిరు-18) (ఆ భాగవతులను కీర్తించేవారు) అయిన చరమపర్వనిష్ఠుల వైభవాన్ని, వారి సూక్తుల వైభవాన్ని, ఆ రెండిటి సారార్థ సంగ్రహం అయిన రహస్యాలయొక్క కృత్యాన్ని, వాటిలో ప్రతిపాదింపబడ్డ అనుష్ఠానం అయిన చరమపర్వనిష్ఠాక్రమాలనుకూడా వారి ప్రబంధాల్లో అన్వయం కలవారికి ప్రసన్నజనకూటస్థులైన నమ్మాళ్వార్ల అనుగ్రహం మూలంగా ప్రాప్యసిద్ధి కలిగే తీరునుగూర్చి పల్కి ముగించడం – అనే అర్థవిశేషాలను తమ నిష్ఠను తెలుపడంద్వారా, ఇతరులకు ఉపదేశించడంద్వారాను అనుగ్రహింపబోతూ, ఈ గురుపరంపరావైభవాన్ని చెప్పే క్రమంలో గురుకులధుర్యులమైన తాము అందఱికీ గురుపరంపరలో అన్వయం కల్గి, ఉజ్జీవించే టట్లుగా చేసి, ఉపకారం చేశారు.

అవతారిక అనువాదం సంపూర్ణం.

శ్రీమణవాళమహాములు అనుగ్రహించిన

ఉపదేశరత్తినమాలై

1) **ఎన్నై తిరువాయ్‌మొళిప్పిళ్ళై యిన్నరుళాల్**
వన్ద వుపదేశమార్క్కత్తై చ్చిన్నై శెయ్దు
పిన్నవరుమ్ కఱ్ఱు వుపదేశమాయ్ ప్పేశుకిన్ఱేన్
మన్నియ శీర్ వెణ్బావిల్ వైత్తు

ఎన్నై = మాకు స్వామి అయిన (తండ్రి అయిన), తిరువాయ్‌మొళిప్పిళ్ళై = తిరువాయ్ మొళిప్పిళ్ళైయొక్క, ఇన్ = తీయని, అరుళాల్= విశేషకటాక్షంతో, వన్ద = మాకు లభించిన, ఉపదేశ మార్క్కత్తై = ఉపదేశమార్గాన్ని, శిన్నై శెయ్దు = స్మరించి చింతించి, పిన్నవరుమ్= మాకు తరువాతివారు కూడ, కఱ్ఱు= అభ్యసించేటట్లు, మన్నియ = స్థిరమైన, శీర్ = గొప్పతనాన్ని కల, వెణ్బావిల్= వెణ్బా అనే ఛందస్సులో, వైత్తు = అమర్చి, ఉపదేశమాయ్= ఉపదేశంగా, పేశుకిన్ఱేన్ = పలుకుతున్నాను.

మద్దేశికద్రవిడవేదగురోఃప్రసాదా
ల్లబ్ధం విచిన్త్య సరసా దుపదేశమార్గమ్।
పశ్చాత్తనార్థ ముపదేశ మిమం బ్రవీమి
వృత్తే వసన్తతిలకే వినివేశ్య సౌమ్యే। 1

ఇతిల్ ముతల్‌పాట్టు – తమక్కు ఆచార్యరాన పిళ్ళైయుడైయ ప్రసాదత్తాలే క్రమాగతమాయ్ వన్ద అర్థవిశేషఙ్గళై పిన్బుళ్ళారు మఱిన్దు ఉజ్జీవిక్కుమ్బడి ప్రబన్ధరూపేణ ఉపదేశిత్తు ప్రకాశప్పిక్కిఱో మెన్ఱు శ్రోతృబుద్ధిసమాధానార్థమాక ప్రతిజ్ఞై పణ్ణి అరుళుకిఱార్–

(ఎన్నై తిరువాయ్ మొళిప్పిళ్ళై) ఎన్ఱు తొడఙ్గి. అతావతు – తిరుమలై యాళ్వారెన్ఱు తిరునామమాన ఇవర్క్కు తిరువాయ్‌మొళియిలుణ్డాన అత్యన్తాభినివేశ మడియాక త్తిరువాయ్‌మొళిప్పిళ్ళై ఎన్ఱు "తేశన్తికళు" మ్బడియాన తిరునామ మాయిర్ru –ఎన్నై. అతు తోన్ఱ "తిరుమలైయాళ్వార్ తిరువాయ్ మొళిప్పిళ్ళై" ఎన్ఱు తామే తిరువుళ్ళమ్బర్ri అరుళినారితే. ఇవరరుళిచ్చెయ్యు మర్థఙ్గళుక్కెల్లా మాప్తి ఇరుక్కిఱపడి.

(ఇన్నరుళాల్) ఎన్నుడైయ ఉజ్జీవనత్తుక్కు కృషిపణ్ణిక్కొణ్డు పోరుమ్బడియాన బన్ధవిశేషత్తై యుడైయరాన పిళ్ళై తమ్ముడైయ నిర్హేతుకకృపైయాలే.

(వన్ద ఉపదేశమార్క్కత్తై) ఉపదేశిక్క వన్ద అన్ద ఉపదేశత్తినుడైయ వరవార్ri. "ఉపదేశమాయ్ పేశుకిన్ఱేన్" ఎన్ఱు మేలే క్రియై. ఇత్తాల్– "తన్నెఞ్జిల్ తోన్ఱినతే శొల్లి ఇతు శుత్త వుపదేశ వరవార్ఱదెన్బర్" ఎన్గిఱతుక్కు ఎతిర్ తట్టాన శుద్ధసమ్ప్రదాయ మిరుక్కిఱపడి. ఆక, కీళ్‌చ్చొన్న పదత్రయత్తాలుమ్, తమ్మై విషయీకరిక్కైక్కుడియాన సమ్బన్ధముమ్, జ్ఞానపూర్తియుమ్, దయాపూర్తియుమ్ తమక్కు త్తఞ్జమాయిరుక్కిఱపడి.

(ఎన్నై తిరువాయ్‌మొళిపిళ్ళై ఇన్నరుళాల్ వన్ద) "తాయాయ్ తన్దైయాయ్ అన్నైయా యత్తనాయ్" ఎన్నుమాపోలే ఎనక్కున్నైయు, మత్తనుమాకి ఇరుక్కిఱవర్. ఎన్నై యాన ముత్తైయాలే ముళైక్కుమ్పోలే త్తత్తైయిలే పీచ్చువారైపోలేయితే ఎనక్కిన్నరుళ్ శురన్దతు. "ఎయిర్ri డై మణ్ కొణ్ద వెన్నై యిరాప్పకలోతువిత్తెన్నై" ఎన్నుమాపోలే. ఇప్పడి తమక్కు నిరుపాధికపితావాన పిళ్ళైయుడైయ ప్రసాదత్తాలే క్రమాగత మాయ్‌వన్ద వళ్ళియై ప్రతిపత్తిపణ్ణియాయ్త్తు ఇవరుపదేశిత్తరుళువతు. అతావతు– "వివస్వాన్ మనవే ప్రాహ మను రిక్ష్వాకవేఽబ్రవీత్, ఏవం పరమ్పరాప్రాప్తమ్" ఎన్గిఱపడియే పరమ్పరైయాయ్ వన్ద అన్ద పరిశుద్ధజ్ఞానమార్క్కత్తై మననమ్ పణ్ణి – ఎన్నై.

(మార్క్కత్తై చ్చిన్నైశెయ్తు) మార్క్కత్తై చిన్నై పణ్ణి. (పిన్నవరుమ్ కఱ్ఱు) తమ్ వళ్ళియై పిన్ శెన్ఱు పిళ్ళైక్క ఇరుక్కిఱ పిన్నవర్కళుమ్ సన్మార్గవర్తికళామ్బడి అభ్యసిక్క. "మున్నోర్ మొళిన్ద ముత్తై తప్పామల్ క్కోట్టు పిన్నోర్‌న్దు". పిన్నవరుమ్ కఱ్ఱు ఉపదేశమాయ్ పేశుకిఱపడి. అతావతు– "నెఱి యుళ్ళి యుయిత్త" ఎన్ను మాప్పోలే సర్వజ్ఞరాన

తామరుళిచ్చెయ్‌త తెల్లామ్ "శొల్లుమ్ విడు శురుతియామ్" ఎన్గిఱపడియే ప్రమాణతమమాయిరుక్క పిన్బుళ్ళార్‌క్కుమ్ ప్రతిపత్తి హేతువాయ్ అభ్యసిక్కైక్కుడలాక ఆరాయ్న్దరుళిచ్చెయ్‌తపడి – ఎన్నై.

(ఉపదేశమాయ్ పేశుకిన్ఱేన్) ఇవ్వర్థత్తిన్ శీర్మై యిరుక్కిఱపడి. ఇతుతాన్ ప్రపత్తినిష్ఠర్ వైభవమ్ తొడఙ్గి ఆచార్యాభిమాననిష్ఠర్‌వైభవ మిఱుతియాక ఉణ్డాన అర్థవిశేషఙ్గళైయితే ఉపదేశమాయ్ పేశుకిఱదు. ఇప్పడి గౌరవమాన అర్థవిశేఙ్గళై "పిన్నవరుమ్ కఱ్ఱు ఉపదేశమాయ్ పేశుకిన్ఱేన్" ఎన్ఱుపదేశిక్కుమిడత్తిల్ తమక్కు పిళ్ళై రహస్యమాక "ఓరాణ్ వళ్ళియా యుపదేశిత్తా" పోలన్టిక్కే అఖిలచేతనరు మభ్యసిత్తు అఱిన్దు ఉజ్జీవిక్కుమ్బడి ప్రబన్ధముఖేన ప్రకాశిప్పిక్కిఱో మెన్గిఱార్.

(శిన్నై శెయ్‌తు పేశుకిన్ఱేన్) ఇవరుడైయ "యద్ధి మనసా ధ్యాయతి తద్వాచా వదతి" ఇతువాయ్త్తు.

(పేశుకిన్ఱేన్ మన్నియ శీర్ వెణ్బావిల్ వైత్తు) అతు శెయ్యుమిడత్తు వెణ్బావిలే వైత్తాయ్త్తు ఇవరరుళిచ్చెయత్‌తతు. అతావతు – తమిళుక్కు వెణ్బా, కలిత్తుఱై – ఎన్ను మాప్పోలే అనేకమ్ పాక్కళుణ్డిఱే. అతిల్ కలిత్తుఱై యాలే ప్రవృత్తమాయ్త్తు – చరమప్రబన్ధమాన నూర్ri న్దాది. అతిలు మభ్యసిక్క ఎళితాయిరుక్కిఱ వెణ్బా ఎన్గిఱ ఛన్దస్సిలే వైత్తాయ్త్తు – "శతిరుడైయ తమిళ్ విరక" రాన తామరుళిచ్చెయ్‌తతు. "కఱ్ఱు" విఱే తాముపదేశిక్కిఱతు. "వెణ్బా విరుకాలిఱ్ఱుల్లానై" ఎన్టిఱే ఇతి నెళిమై ఇరుప్పతు. అతుక్కు చ్చీర్ మన్నుకై యావతు – ముచ్చీర్ నాఱ్చీరెన్ఱు శొల్లప్పడుకిఱ శీరోడే పొరున్దిరుక్కై. అన్టిక్కే, "పుకళ్ మలిన్ద పా" ఎన్నుమాపోలే ఇతువుమ్ శీర్ మన్నియిరుక్కిఱతెన్నవుమామ్. "ఎణ్ణరుఞ్జీర్ పొయ్‌క మున్నో" రుడైయ శీరిఱే ఇతిల్ పొరున్ది ఇరుక్కిఱతు. అతుక్కనుగుణమాక "మన్నియ శీరై వెణ్బావిల్ వైత్తు" ఎన్ను యోజిక్కక్కడవతు.

(పేశుకిన్ఱేన్) పేశుమళవన్టితు ఎన్ను మర్థత్తై ఎల్లారుడైయవుమ్ దుర్గతి కణ్డు పొరుక్క మాట్టామల్ సువ్యక్త మామ్బడి ముక్తకణ్ఠమాక చ్చొల్లానిన్ఱేన్. నీఙ్గళ్ కేట్కిలుమామ్; తవిరులుమామ్. నాఞ్జొల్ల యల్లతు తరియేన్. ఉపసన్నరానవర్‌కళుక్కు "ప్రోవాచ తాం తత్త్వతో బ్రహ్మవిద్యామ్." ఎన్ఱు శొల్లక్కడవ అర్థత్తై "పేశుకిన్ఱే" నెన్ఱు అపేక్షా నిరపేక్షమాక ఉపదేశిక్కై కృపాధిక్యమితే. ఇత్తాల్, ఆళ్వార్ ఒరువర్‌క్కు సర్వేశ్వరన్ "మయర్వఱ మతినల" మరుళ, త్తామ్ "ఊరుమ్ నాడు ముళకముమ్ తమ్మైప్పోల్" ఆక్కుమ్బడి "మయర్ వఱ మతినల మరుళి" వాళ్ri వ్విత్తా ఱ్పోలే ఇవరుమ్ తమక్కు పిళ్ళై యరుళాల్ వన్ద అర్థత్తై యడైయ ఉపదేశిత్తరుళి వాళ్ri విత్తరుళుకిఱారాయ్త్తు.

మొదటిపాశురం – తమకు ఆచార్యులైన తిరువాయ్‌మొళిప్పిళ్ళై అనుగ్రహంతో పరంపరాక్రమంగా వచ్చిన అర్థవిశేషాలను తరువాతివారుకూడా తెలిసి ఉజ్జీవించేటట్లుగా ప్రబంధరూపంలో ఉపదేశించి, ప్రకాశింపజేస్తాము – అని వినే వారి బుద్ధి సమాధానం కోసం ప్రతిజ్ఞచేస్తున్నారు–

(ఎన్నై తిరువాయ్‌మొళిప్పిళ్ళై) – అని ప్రారంభించి. అంటే, తిరుమలైయాళ్వార్ అనే తిరునామాన్ని కల వీరికి తిరువాయ్‌మొళిలో ఉన్న గొప్ప అభినివేశం కారణంగా తిరువాయ్‌మొళిప్పిళ్ళై అని **"తేశమ్ తికళుమ్"** (తిరువాయ్) (దేశంలో ప్రకాశించే) తిరునామం అయిందని భావం. అది వ్యక్తం అయేటట్లు **"తిరుమలైయాళ్వార్ తిరువాయ్‌మొళిప్పిళ్ళై"** (ఆర్తి–21) అని తామే మనసులో తలచి అనుగ్రహించారుకదా! (దీనివల్ల) వీరు అనుగ్రహించే అర్థాలకు అన్నిటికీ ఆప్తత అంటే– విశ్వసనీయత ఉన్నదని భావం.

(ఇన్నరుళాల్) – నా ఉజ్జీవనానికి కృషిచేస్తూ పోయేటట్లున్న (తండ్రి అనే) బంధవిశేషాన్ని కల పిళ్ళై తమ నిర్హేతుకకృపతో.

(వన్ద ఉపదేశమార్‌క్కత్తై) – ఉపదేశించాలని వచ్చిన ఆ ఉపదేశంయొక్క. **"వరవాఱ్ఱై ఉపదేశమాయ్ పేశుకిన్ఱేన్"** (శ్రేష్ఠమైన మార్గాన్ని ఉపదేశిస్తున్నాను) అని పైకి క్రియను అన్వయించాలి. ఇందువల్ల **"తన్నెజ్జిల్ తోఱ్ఱినదే శొల్లి ఇదు శుత్త ఉపదేశ వరవాఱ్ఱ దెన్బర్"** (తమ మనస్సులో స్ఫురించినదాన్నే చెప్పి ఇది శుద్ధమైన గొప్ప ఉపదేశక్రమం – అని అనేవారు) అనేదానికి విరుద్ధమైన శుద్ధసంప్రదాయం ఉన్న తీరు చెప్పబడింది. కాబట్టి పూర్వం చెప్పిన మూడు (**"ఎన్నై, తిరువాయ్‌మొళిప్పిళ్ళై, ఇన్నరుళాల్"** అనే) పదాలతో తమను అనుగ్రహించడానికి మూలం అయిన సంబంధం, జ్ఞానపూర్తి, దయాపూర్తి తమకు రక్షకంగా ఉన్నదని భావం.

(ఎన్నై తిరువాయ్‌మొళిప్పిళ్ళై ఇన్నరుళాల్ వన్ద) – "తాయాయ్ తన్నైయాయ్" (తిరువాయ్–7–8–1) (తల్లియై, తండ్రియై), **అన్నైయాయ్ అత్తనాయ్"** (కణ్ణినుణ్–4) (తల్లియై, తండ్రియై) అనే రీతిలో నాకు తల్లియై, భర్తయై ఉన్న వారు (అని అర్థం). తల్లి అనే వరుసచేత – స్తనవేదనవల్ల ధేనువు పాలను లేగదూడపై ప్రేమతో భూమిపైన వర్షించేటట్లుకదా నాకు తిరువాయ్‌మొళిప్పిళ్ళై అనుగ్రహాన్ని వర్షించారు. **"ఎయ్ఱ్ఱినై మణ్ కొణ్ట ఎన్నై యిరాప్పకల్ ఓతువిత్తెన్నై"** (పెరియా–5–2–3) (దంతాగ్రంతో భూమిని ఉద్ధరించిన తండ్రి రాత్రి పగలు నన్ను అభ్యసింపజేసి) అనే రీతిలో ఈవిధంగా తమకు సహజమైన తండ్రి అయిన తిరువాయ్‌మొళిప్పిళ్ళైయొక్క అనుగ్రహంతో క్రమానుగతంగా

వచ్చిన మార్గాన్ని గౌరవించి వీరు ఉపదేశించారు. అంటే– **"వివస్వాన్ మనవే ప్రాహ మను రిక్ష్వాకవేఽబ్రవీత్, ఏవం పరంపరాప్రాప్తమ్"** (సూర్యుడు మనువుకు చెప్పాడు, మనువు ఇక్ష్వాకువుకు చెప్పాడు. ఈవిధంగా పరంపరగా పొందబడిన)(గీత–4–1) అనే రీతిలో పరంపరగా వచ్చిన ఆ పరిశుద్ధజ్ఞాన మార్గాన్ని మననం చేసి – అని భావం.

(మార్‌క్కత్తై చ్చిన్ఱై శెయ్దు) – మార్గాన్ని చింతించి (స్మరించి).

(పిన్నవరుమ్ కళ్ళు) – నా దారిని వెంబడించి అనుసరించి బతకాలని ఉండే తరువాతివారుకూడా సన్మార్గంలో వర్తించేవారయ్యేటట్లు అభ్యసించడంకోసం. **"మున్నోర్ మొళిన్ద ముఱై తప్పామల్ కేట్టు పిన్నోర్‌న్దు"** (పూర్వులు పల్కిన క్రమాన్ని తప్పకుండా విని, తర్వాత మననం చేసి) తరువాతివారుకూడా అభ్యసించేటట్లు పల్కిన తీరు (ఇది). అంటే – **"నెఱి యుళ్ళి యుయిత్త"** (తిరువాయ్–1–3–5) (వేదమార్గాన్ని పరిశీలించి అనుగ్రహించిన) అనే రీతిలో సర్వజ్ఞులైన తాము అనుగ్రహించినది అంతా **"శొల్లుమ్ విదు శురుదియామ్"** (జ్ఞానసారం–40) ("చెప్పేదంతా వేదం") అనేటట్లు ప్రమాణతమంగా ఉండగా, తరువాతివారికి ప్రపత్తిహేతువై, అభ్యసించడానికి వీలుగా ఆలోచించి అనుగ్రహించారని భావం.

(ఉపదేశమాయ్ పేశుకిన్ఱేన్) – ఈ అర్థంలోని గొప్పతనం ఉన్న తీరు ఇది. ప్రపత్తినిష్ఠుల వైభవంతో (ఆళ్వార్ల) ప్రారంభమై, ఆచార్యాభిమాననిష్ఠుల వైభవంవరకుగల అర్థవిశేషాలను ఉపదేశంగా చెప్పబడుతున్నది. ఈ విధంగా గొప్ప అర్థవిశేషాలను. **"పిన్నవరుమ్ కళ్ళు ఉపదేశమాయ్ పేశుకిన్ఱేన్"** (తరువాతివారు అభ్యసించేటట్లు ఉపదేశిస్తున్నాను) అని ఉపదేశించేటపుడు తమకు పిళ్ళై రహస్యంగా **"ఓరాణ్ వళియాయ్ ఉపదేశిత్తార్"** అనే రీతిలో (ఉపదేశించినట్లు) కాకుండా, చేతను లందఱు అభ్యసించి తరించి జీవించేటట్లు ప్రబంధరూపంలో ప్రకాశింపజేస్తాము– అని అంటున్నారు.

(శిన్ఱై శెయ్దు పేశుకిన్ఱేన్) – వీరి **"యద్ధి మనసా ధ్యాయతి తద్వాచా వదతి"** (దేనిని మనస్సులో ధ్యానిస్తున్నాడో దానిని మాటతో పల్కుతున్నాడు) (మనస్సు – వాక్కుల ఋజుత్వం) ఇది.

(పేశుకిన్ఱేన్ మన్నియ శీర్ వెణ్బావిల్ వైత్తు) – ఆ ప్రబంధాన్ని రచించేటపుడు దానిని వెణ్బావృత్తనిబద్ధంగా చేసి వీరు అనుగ్రహించారు. అంటే – తమిళంలో వెణ్బా, కలిత్తుఱై అనే రీతిలో అనేక ఛందస్సులున్నాయికదా! వాటిలో, కలిత్తుఱైలో రచింపబడింది. ఇరామానుశనూఱ్ఱన్దాది. దానికంటేకూడా అభ్యసించడానికి సులభంగా ఉండే వెణ్బా అనే ఛందస్సులో **"శతిరుయై తమిళ్‌విరకన్"** (సామర్థ్యాన్ని కల తమిళచతురులు)

అయిన తాము అనుగ్రహించారు. **"కఱ్ఱు"**– అభ్యసించడానికి కదా తాము (దీనిని) ఉపదేశించినది. **"వెణ్ణావిరుకాలిఱ్ఱుల్లానై"** అనికదా దీని సౌలభ్యం ఉన్నది. దానికి **"శీర్ మన్నుగై"** అంటే– **"ముచ్చీర్"** (మూడు గణాలు), **"నాఱ్చీర్"**– (నాల్గు గణాలు) అని చెప్పబడే గణాలతో పొందికగా ఉండడం. లేక, **"పుకழ్ మలిన్ద పా"** (ఇరామానుశ–1) (కల్యాణగుణాలు నిండిన పాశురాలు) అనేటట్లే ఇది కూడా కల్యాణగుణాలను మన్నికగా కల్గి ఉన్నది – అనికూడా భావం. **"ఎణ్ణరుమ్ శీర్ పొయ్గై మున్నోర్"** (లెక్కకు మించిన కల్యాణగుణాలను కల పొయ్కై ఆழ్వార్లు మొదలైన ముగ్గురి) యొక్క కల్యాణగుణాలు కదా!– ఇందులో పొందికగా ఉన్నవి. దానికి అనుగుణంగా **"మన్నియ శీర్ వెణ్బావిల్ వైత్తు"** అని అన్వయించాలి.

(పేశుకిన్ఱేన్) "పేశుమళవన్ఱిదు" – (చెప్పడానికి ఇది వీలుకాదు) పూర్తిగా చెప్పడానికి వీలుకాదనే అర్థాన్ని అందఱి దుర్గతిని చూచి, సహించలేక సువ్యక్తం అయేటట్లు ముక్తకంఠంగా చెబుతున్నాను. మీరు విన్నా సరే, లేకపోయినా సరే. నేను చెప్పకుండా ఉండలేను. సమీపానికి వచ్చి, ప్రార్థించినవారికి **"ప్రోవాచ తాం తత్త్వతో బ్రహ్మవిద్యామ్"** (ఆ బ్రహ్మవిద్యను యథాతథంగా చెప్పాడు) (ముండక 1–1–12) అని చెప్పతగిన గొప్ప అర్థాన్ని **"పేశుకిన్ఱేన్"** (పల్కుతున్నాను) అని అంటూ అపేక్షించకుండానే ఉపదేశించడం కృపాధిక్యమే కదా! ఇందువల్ల! ఆழ్వార్లకు మాత్రమే భగవానుడు **"మయఱ్వర మది నలమ్ అరుళ"** (తిరువాయ్–1–1–1) (దోషరహితమైన, భక్తిరూపాపన్నజ్ఞానాన్ని అనుగ్రహించగా) తాము (ఆழ్వార్లు) **"ఊరుమ్ నాడుమ్ ఉలకముమ్"** (తిరువాయ్–6–7–2) (ఊరునాడు లోకానికి అంతటికి)కు అనుగ్రహించినట్లే, వీరుకూడా తమకు తిరువాయ్మొழிప్పిళ్ళై అనుగ్రహంవల్ల వచ్చిన అర్థాన్ని అంతటినీ అందఱికీ ఉపదేశించి, ఉజ్జీవింపచేసిన వారయ్యారు.

2. కన్ఱోర్కళ్ తాముకప్పర్ కల్వితన్నిలాశైయుళ్ళోర్
పెన్ఱో మెన వుకన్దు పిన్బు కఱ్పర్–మన్ఱోర్కళ్
మాచ్చరియత్తాల్ ఇకழ్విల్ వన్దదెన్నెఞ్జే! యికழ్వై
ఆచ్చరియమో దానవర్క్కు

నెఞ్జే = మనసా!, కన్ఱోర్కళ్ తామ్ = విద్యావంతులైనవారు, ఉకప్పర్= సంతోషిస్తారు, కల్వితన్నిల్ = విద్యను అభ్యసించడంలో, ఆశై ఉళ్ళోర్= ప్రీతిని కలవారు, పెన్ఱోమ్ ఎన = దీనిని పొందగలిగాము అని, ఉకన్దు= సంతోషించి, పిన్బు = తరువాత, కఱ్పర్= అభ్యసిస్తారు, మన్ఱోర్కళ్= పరులు (గిట్టనివారు), మాచ్చరియత్తాల్= మాత్సర్యం

వల్ల, ఇకழ్విల్ =నిందిస్తే, వన్దదు ఎన్= వచ్చే కొఱత ఏమి? దానవర్క్కు = ఆసుర(ప్రకృతిని కల వారికి, ఇకழ్వై =వేఱొకరిలో దోషాన్ని చెప్పడం, ఆచ్చరియమో = ఆశ్చర్యమా?

నన్దన్తి యే శ్రుతిధనాः సుకృతీప్సవోఽపి యత్నోఽయ మస్మదుపకార ఇతి ప్రహృష్టాः।
అన్యే తు మత్సరవశా దవధీరయేరన్ కిన్తే న తై రవమతిः కిము విస్మయాయ ॥ 2

ఇరణ్డామ్పాట్టు– "పిన్నవరుమ్ కఱ్ఱు ఉపదేశమాయ్ పేశుకిన్ఱేన్ మన్నియ శీర్ వెణ్బావిల్ వైత్తు" ఎన్ఱరుళిచ్చెయ్యానిన్ఱీర్. మత్సరగ్రస్తరానవర్కళ్ ఇతై ఇకழ్వార్కళో? ఎన్ను తయ్ తిరువుళ్ళత్తుక్కు క్కురుత్తాక, అత్తాలే వరువతోరవద్య మిలై. అతు అవర్కళ్ విషయత్తిల్ ఆశ్చర్యము మన్ఱెన్ను తన్ఱిరువుళ్ళతై త్తెన్ఱి యరుళుకిఱార్.

(కన్ఱోర్కళ్ తాముకప్పర్) "అతియ క్కన్ఱవల్లా" రాయిరుక్కిఱ ఆచార్యర్కళ్ తాఙ్గళ్ నాముపదేశిక్క వేణ్డి మర్థఙ్గళై ఇవరిప్పడి ప్రబన్ధముఖేన ఉపదేశిత్తుప్పోరువతే! ఎన్ఱుకప్పర్కళ్. అన్ఱిక్కే, ఆచార్యోచ్చారణముఖత్తాలే ఇన్ద ప్రబన్ధత్తై అభ్యసిత్తవర్ కళాకవుమామ్. ఇప్పడి జ్ఞాతాక్కళన్ఱిక్కే జ్ఞానబుభుత్సై యుడైయరాయిరుక్కుమవర్కళ్పడి శొల్లుకిఱతు.

(కల్వితన్నిలాశైయుళ్ళోర్ పెన్ఱో మెన ఉకన్దు పిన్బుకప్పర్) అతివుడైయార్! ఇప్పడి కన్ఱవర్కళిడఙ్గళిలే కేట్కవేణు మెన్గిఱ శ్రద్ధై యుడైయవర్కళ్ పెరు వరుత్తత్తోడే పెఱవేణ్డు మర్థత్తై ఇప్పడి ప్రబన్ధస్థ మాక్కువతే! ఎన్ను నిధి పెన్ఱాఱ్పోలే ఇతై ప్పెన్ఱు హర్షయుక్తరాయ్క్కొణ్ణు కన్ఱవర్కళిడఙ్గళిలే కన్ఱుక్కేట్టు కృతార్థరావర్కళ్.

(మన్ఱోర్కళ్ ఇత్యాది). ఏతదుభయవ్యతిరిక్తరాయిరుక్కిఱ మన్ఱోర్కళ్. అవర్కళా కిఱార్ – "అతిన్దవర్పాల్ శెన్ఱుశేరుతల్ శెయ్యాత తీమనత్తర్" పోల్వార్ అవర్కళ్.

(మాచ్చరియత్తాల్ ఇకழ్విల్) మాచ్చరియ మావతు – "పిఱర్ మిసుక్క మ్పెఱూమై"యై అనుష్ఠానపర్యన్తమాక్కుకై. అతావతు– పిఱరుడైయ ఉచ్చ్రాయత్తై క్కణ్డాల్ అసహిష్ణుక్కళాయ్, అతుక్కోరవద్యత్తై అరోపిత్తు ఇకழ్వరాకిల్ – ఎన్ఱపడి.

(వన్దతెన్ నెఞ్జే!) పిఱర్ మిసుక్కమ్ పొఱూమై ఇల్లా ప్పెరుమైయుమ్ పెన్ఱుడైయ ఎన్నోడు ఏకహృదయమాయిరుక్కిఱ మనస్సే! అత్తాల్ వన్దతెన్! "మనక్కున్ఱమాన్ద" రానవర్కళ్ "పழிక్కిల్ పుకழ్దా" యన్నో అతు ఇరుప్పతు. ఆనాలుమ్, ఇకழ్వర్కళాకిల్ తవిర్న్దాలో? ఎన్న.

(ఇకழ్వై యాచ్చరియమోతాన్ అవర్క్కు) పழிక్కిల్ పణైప్పర్కళాయిరుక్కుమవర్కళుక్కు ఇకழ్వై తాన్ ఆచ్చరియము మన్ఱే! ఎన్ఱె. ఆకైయాల్, అతు అవర్కళుక్కు

సహజమాయితే ఇరుప్పతు. ఇత్తాల్ అనుకూలప్రతికూలరుడైయ ఆదరానాదరఙ్గళ్ ప్రబన్ధత్తుక్కు అతిశయావహమ్ ఎన్ఱతాయ్త్తు.

రెండవ పాశురం :– "పిన్నవరుమ్ కఱ్ఱు ఉపదేశమాయ్ పేశుకిన్ఱేన్ మన్నియ శీర్ వెణ్బావిల్ వైత్తు" (తరువాతి వారు అభ్యసించేటట్లు స్థిరమైన గొప్పతనాన్ని కల వెణ్బావృత్తంలో కూర్చి పల్కుతున్నాను) అని మీరు అనుగ్రహిస్తున్నారు. మాత్సర్యాన్ని కలవారు దీన్ని నిందించరా? అని తమ మనస్సుకు భావంగా తలచి, "దానివల్ల ఏ దోషం లేదు, అది (మాత్సర్యం) వారి విషయంలో ఆశ్చర్యంకూడా కాదు"– అని తమ మనస్సును ఆశ్వాసపరుస్తూ అంటున్నారు.

(కఱ్ఱోర్కళ్ తాముకప్పర్) – "అఱియ కఱ్ఱవల్లార్" (తిరువాయ్–5–5–11) (తెలిసేటట్లు అభ్యసించగలవారు)గా ఉంటే ఆచార్యులు "మేము ఉపదేశింపవలసిన అర్థాలను వీరీవిధంగా ఉపదేశించడమా!" అని సంతోషిస్తారు లేక, ఆచార్యోచ్చారణ రూపంగా ఈప్రబంధాన్ని అభ్యసించినవారు – అని కూడా (దీనికి) భావం. ఈవిధంగా జ్ఞానులు కాకుండా, జ్ఞానాన్ని పొందాలనే ఆశను కలవారై ఉన్నవారి తీరు చెప్పబడు తున్నది.

(కల్వితన్నిల్ ఆశై యుళ్ళోర్ పెఱ్ఱోమెన ఉకన్ను పిన్ను కఱ్ఱార్) – జ్ఞానాన్ని కలవారై, ఈవిధంగా నేర్చినవారి వద్ద వినాలనే శ్రద్ధను కలవారు గొప్ప శ్రమతో పొందవలసిన అర్థాన్ని ఈవిధంగా (సులభంగా) ప్రబంధంగా చేయడమా! అని నిధిని పొందినట్లు దీన్ని పొంది హర్షాన్ని పొందినవారై, అభ్యసించినవారివద్ద నేర్చి, విని, కృతార్థులవుతారు.

(మఱ్ఱోర్కళ్ ఇత్యాది) – వీరిద్దరికంటే వేఱుగా ఉండేవారు **"మఱ్ఱోర్కళ్".** (ఇతరులు) వారు ఎవరంటే – **"అఱివర్పాల్ శెన్ఱు శేరుదల్ శెయ్యాత తీమనత్తర్"** (జ్ఞానులవద్దకు చేరని దుష్టబుద్ధులు) వంటివారు. వారు–

(మాచ్చరియత్తాల్ ఇకళ్వోర్) – మాత్సర్యం అంటే – **"పిఱర్ మినుక్కమ్ పొఱామై"** (ఇతరుల ఔన్నత్యాన్ని సహించలేకపోవడం). (ఆర్తి–55) (అనేగుణాన్ని) అనుష్ఠానపర్యంతం చేయడం. (ఆచరించడం) అంటే – ఇతరుల ఔన్నత్యాన్ని చూస్తే సహించలేని స్వభావం కలవారై, దానిలో ఏదో ఒక దోషాన్ని ఆరోపించి, దూషించేవారైతే – అని భావం.

(వన్దెన్ నెఞ్జే!) గొప్పతనాన్ని అంతటిని కల్గిన మాతో ఏకహృదయంగా ఉన్న మనస్సా! దానివల్ల వచ్చేదేమి? **"మనక్కుఱ్ఱమాన్దర్"** (మనస్సులో దోషం కల మంద

బుద్ధులు) అయినవారు **"పళ్ళిక్కిల్ పుకళ్వాయ్"** (ఇరామానుశ–5) (నిందిస్తే పొగడ్తగా) కదా ఉంటుంది. అయినా, వారు దూషించేవారైనపుడు విరమిస్తే ఏమి? అని అంటే–

(ఇకళ్వైకై యాచ్చరియమోతాన్ అవర్క్కు) ఇతరులను నిందిస్తే ఉప్పొంగేవారై ఉన్నవారికి దూషించడం అశ్చర్యం కాదని భావం. అందువల్ల అది వారికి సహజగుణంగా కదా ఉంటుంది! దీనిచేత అనుకూలర – ప్రతికూలర ఆదర – అనాదరాలు ప్రబంధానికి అతిశయాన్ని కల్గించేవి – అని భావం.

3. ఆళ్వార్కళ్ వాళి యరుళిచ్చెయల్ వాళి
తాళ్వాదు మిల్ కురవర్తామ్ వాళి– ఏళ్ పారుమ్
ఉయ్య వవర్కళురైత్తవైకళ్తామ్ వాళి
శెయ్య మఱై తన్నుడనే శేర్న్దు

ఆళ్వార్కళ్= పదిమంది దివ్యసూరులు, వాళి = వర్ధిల్లాలి, అరుళిచ్చెయల్ = వారు అనుగ్రహించిన దివ్యప్రబంధాలు, వాళి= వర్ధిల్లాలి, అదు తాళ్వుమ్ = ఏ తక్కువదనం, ఇల్=లేని, కురవర్తామ్= పూర్వాచార్యులు, వాళి=వర్ధిల్లాలి, ఏళ్ పారుమ్= ఏడు లోకాలలో ఉన్నవారు, ఉయ్య= ఉజ్జీవించేటట్లు, అవర్కళ్ = ఆ పూర్వాచార్యులు, ఉరైత్తవైకళ్తామ్ = అనుగ్రహించిన వ్యాఖ్యానరహస్యాలు, శెయ్య = ఋజువైన, మఱై తన్నుడనే = వేదంతోపాటు, శేర్న్దు = కూడి, వాళి= వర్ధిల్లాలి.

భద్రం శఠారిముఖభక్తజనస్య తత్తద్దివ్యప్రబన్ధనివహస్య చ దోషలేశాత్।
ముక్తస్య దేశికజనస్య తదుక్తిరాశే రుజ్జీవనస్య జగతాం సహితస్య వేదైః ॥ 3

మూన్ఱామ్బాట్టు – కీళ్విల్ పాట్టిలే. మఱ్ఱోర్కళుడైయ ఇకళ్వైతానే పుకళ్వుకై ఎన్ఱు సమాహితరాయ్ ప్రబన్ధనిర్మాణత్తిలే ప్రవృత్తరానవర్ ప్రబన్ధప్రతిపాద్యరానవర్ కళుక్కుమ్, తత్ప్రణీతఙ్గళాన ప్రబన్ధఙ్గళుక్కుమ్ ప్రతికూలరడియాక వరుమ్ అమఙ్గళఙ్గళ్ పోమ్బడి అనుకూలరాన తామ్ మంగళాశాసనమ్ పణ్ణి అరుళుకిఱార్–

(ఆళ్వార్కళ్ వాళి) ఎన్ఱు తొడఙ్గి. ఇప్పాట్టుత్తాన్ ప్రబన్ధప్రతిపాద్యార్థఙ్గళుక్కెల్లామ్ సఙ్గహమాయితే యిరుక్కిఱతు. అతావతు– ఆళ్వార్కళేఱ్ఱత్తైయుమ్, అరుళిచ్చెయల్ కళినుడైయ ఏఱ్ఱ త్తైయుమ్, అత్తై వళర్త్తు పోన్ద ఆచార్యర్కళ్ వైభవత్తైయుమ్, అరుళిచ్చెయల్కళుక్కు అవర్కళాల్ అరుళిచ్చెయ్యప్పట్ట వ్యాఖ్యానవిశేషఙ్గళైయుమితే ఇప్ప్రబన్ధత్తాలే ప్రతిపాదిక్కిఱతు. ఇప్పడి "ఉళ్ళతుక్కెల్లామ్ శురుక్కా"న ఇతు సర్వసఙ్గహమాక క్కుత్తై యిరై.

(ఆళ్వార్‌కళ్ వాళ్ఴి) అవర్‌కళాకిఱార్ – "మయర్ వఱ మతినల మరుళ" పెఱ్ఱిరుక్కైయాలే "తెరుళుఱ్ఱ వాళ్వార్‌క" ళెన్నుమ్బడియాన ఏఱ్ఱత్తై యుడైయరాన పరాఙ్ముశపరకాలాదికళ్. ఏవంవిధమాన ఇవర్‌కళుక్కు "ఇరుళ్ తరుమా ఞాలత్తిల్" దోషమ్ తట్టాతే ఎప్పోతుమ్ మొక్క వాళ్ఴ్‌న్దరుళవేణు మెన్ఱు మఙ్గళా శాసనమ్బణ్ణుకిఱార్. మఙ్గళాశాసనపరర్‌క్కు మఙ్గళాశాసనమ్ పణ్ణుకై మహాముని‌కళుక్కు ప్పణియిఱే! మణవాళ మామునియిఱే ఇవర్ తామ్. "వాళ్ఴి శడకోపన్ వాళ్ఴి పరకాలన్" ఎన్ఱిఱే ఇవర్‌కళ్ విషయత్తిల్ పరివరాయిరుప్పార్ పాశుర మిరుక్కుమ్బడి.

(అరుళిచ్చెయల్ వాళ్ఴి) అరుళిచ్చెయల్‌కళావన – సర్వేశ్వరన్ అరుళడియాక తఙ్గళరుళాలే శెయ్యప్పట్టతా కైయాలే అతువే నిరూపకమామ్బడి ఇరుప్పతాయిరుక్కిఱ ద్రావిడవేదచతుష్టయాఙ్గోపాఙ్గఙ్గాన దివ్యప్రబన్ధఙ్గళ్. ఇప్పడి విలక్షణమాన ఇప్రబన్ధఙ్గళుక్కు దేశకాలాధికారి దోషఙ్గళాల్ వరుమ్ సఙ్కోచమిన్ఱిక్కే, నిత్యమాక వర్ధిత్తు చ్చెల్లవేణు మెన్ఱు మఙ్గళాశాసనమ్ పణ్ణుకిఱార్. "వాళ్ఴి శడకోప నిట్ట తమిళ్ పావిశై" ఎన్ఱుమ్, "వాళ్ఴి పరకాల నెణ్ణిల్ తమిళ్‌పావిశై" ఎన్ఱుమ్ శొల్లక్కడవతిఱే.

(తాళ్ఴ్‌వాతు మిల్ కురవర్‌తామ్ వాళ్ఴి) అనన్తర మితుక్కు అర్థనిరూపణమ్ పణ్ణుమ్ అచార్యర్‌కళు మవర్‌కళోపాతి ఆశాస్యరాకైయాలే అవర్‌కళుక్కుమ్ మఙ్గళా శాసనమ్ పణ్ణి అరుళుకిఱార్. అవర్‌కళాకిఱార్ – "అరుళ్ పెఱ్ఱ నాతముని ముతలాన నమ్ దేశికరాన" – యామున – యతివరాదికళ్ తొడక్కమాన ఆచార్యర్‌కళ్. ఇని, ఇవర్‌వళుక్కు "తాళ్ఴ్‌వాతు మిల్లా" మైయావతు– తదేకపరరాయిరుక్కై. తాళ్ఴ్‌వావతు– భగవత్కథాగన్ధరహితమాన కావ్యాలాపాదికళిలే కాలక్షేపమ్ పణ్ణుకై. అతిల్లామైయావతు– భగవత్కథాయుక్తమాన పురాణాదికళిలే పోతుపోక్కుకై. అతు మిల్లామై యావతు – "తీతిలన్దాతి" ఎన్ఱిఱపడియే కథాన్తరప్రస్తావ మిల్లాతపడి భగవదేకపరమాన అరుళిచ్చెయలిలే స్వయప్రయోజనమాక క్కాలక్షేపమ్ పణ్ణుకై. "పోతుపోక్కు మరుళిచ్చెయలిలేయాయ్ యిరుక్కుమ్ పిళ్ళైప్పోలే ఇరుప్పానొరువన్" ఎన్ఱిఱే అరుళిచ్చెయ్‌తతు. ఏవంవిధమాన నిళైయై యుడైయవర్‌కళ్ వైభవత్తై క్కణ్డు ఇన్దళత్తిలే తామరై పూత్తాప్పోలే ఇన్ద విభూతియిలే ఇవర్‌కళుమ్ శిలరే! ఎన్ను మేఱ్ఱ మతిన్దు ఆదరిత్తు ప్పోవారొరువరిఱే ఇవర్‌తామ్. "వాళ్ఴి యెతిరాశ" నెన్ఱుమ్, "వాళ్ఴి యులకాశరియనె" న్ఱుమిఱే ఇవరుడైయ వాగ్వృత్తి ఇరుప్పతు.

(ఏళ్ఴ్ పారు ముయ్య అవర్‌కళురైత్తవైకళ్‌తామ్ వాళ్ఴి) అతావతు – సప్తద్వీప వతియాన భూమియిలుణ్డానవర్‌కళెల్లారుమ్ "ఉలకుయ్య వుమ్బర్‌కళుజ్కేట్టుయ్య" ఎన్గిఱపడియే సర్వలోకఙ్గళు ముజ్జీవిక్కుమ్బడియిఱే ఇవర్‌కళ్ వ్యాఖ్యానమ్ శెయ్ తరుళిఱ్ఱు. అతు శెయ్యుమిడత్తు.

(శెయ్య మణై తన్దనే శేర్న్దు) సకలశాస్త్రనిపుణ రాన తాఙ్గళ్ సకలవేదాన్తసారార్థఙ్గళై యుమ్, అరుళిచ్చెయల్‌కళినర్థమానతు అడి యొత్తిరుక్కుమ్బడియిఱే ఇతుక్కు వ్యాఖ్యానమ్ శెయ్‌తరుళిఱ్ఱు. అన్టిక్కే, అరియ అరుళిచ్చెయల్‌కళిన్ వ్యాఖ్యానఙ్గళై వేదతాత్పర్యఙ్గళ్ ప్పిన్ శెల్లుమ్బడియాయుమిఱే ఇవర్‌కళ్ వ్యాఖ్యానత్తిన్ వైభవ మిరుప్పదు. "విధయ శ్చ వైదికా స్త్వదీయగమ్భీరమనోఽనుసారిణఃా" ఎన్నక్కడవతిఱే.

(శెయ్య మణై తన్నుడనే శేర్న్దు అవర్‌కళురైత్తవైకళ్‌తామ్ వాళ్ఴి) ఎన్ఱు తద్విషయ మఙ్గళాశాసన మిరుక్కుమ్బడి.

(శెయ్య మణై) అనుకూలర్‌క్కు స్వార్థత్తై ప్రకాశిప్పిత్తుకొణ్డు ప్రతికూలర్‌క్కు ప్రకాశిప్పియాతిరుక్కై. అవర్‌కళురైత్తవైకళ్ తన్నుడనే శేరుకైయాలేయిఱే "శెయ్యమణై" యాయ్‌త్తు. అతావతు– "అల్పశ్రుతర్ కలక్కిన శ్రుతి నన్ఞానత్తుత్తై శేర్న్దు తెళివుఱ్ఱు ఆళ్ఴ్ పొరుళై యఱివిత్తతు" ఎన్గిఱపడియే అతినిర్మలమాన అరుళిచ్చెయల్‌కళిన్ వ్యాఖ్యాన ముఖేనవాయ్‌త్తు, అతిగహనమాన వేదఙ్గళిన్ అర్థదర్శనమ్ పణ్ణలావతు. ఆక, ఇత్తాల్ విలక్షణప్రమాణ – ప్రమాతాక్కళుక్కు క్కలిదోషమ్ తట్టాతపడి నిత్యనిరవద్య త్వాద్యాకారఙ్గళోడే శెల్లవేణు మెన్ఱు మఙ్గళాశాసనమ్బణ్ణి అరుళినారాయ్‌త్తు. "ప్రమాణం చ ప్రమేయం చ ప్రమాతార శ్చ సాత్వికాఃా, జయన్తు క్షపితారిష్టం సహ సర్వత్ర సర్వదా" ఎన్నక్కడవతిఱే.

మూడవ పాశురం :– పూర్వపాశురంలో అన్యుల (ద్వేషించేవారి) దూషణే పొగడ్త అని సమాధానపడినవారై, ప్రబంధరచనలో ప్రయత్నించిన మహామునులు, ప్రబంధంలో ప్రతిపాదింపబడే ఆళ్వార్లు మొదలైనవారికి, వారు రచించిన ప్రబంధాలకు, వారికి ప్రతికూలురమూలంగా వచ్చే అమంగళాలు పోయేటట్లుగా అనుకూలురైన తాము మంగళాశాసనాన్ని చేస్తున్నారు–

(ఆళ్వార్‌కళ్ వాళ్ఴి) – అని ప్రారంభించి. ఈ పాశురం ఈ ప్రబంధంలోని ప్రతిపాద్యార్థాలకు అన్నిటికీ సంగ్రహంగాకదా ఉన్నది. అంటే – ఆళ్వార్ల గొప్పతనాన్ని, శ్రీసూక్తుల గొప్పతనాన్ని, వాటిని పెంపొందించిన ఆచార్యుల వైభవాన్ని, (ఆళ్వార్ల) శ్రీసూక్తులకు వారికే అనుగ్రహింపబడిన వ్యాఖ్యానవిశేషాలనేకదా ఈ ప్రబంధంలో ప్రతిపాదిస్తున్నారు. ఈవిధంగా **"ఉళ్ళదుక్కెల్లామ్ శురుక్కు"** (ఉన్నదానికి అంతటికీ సంగ్రహం) అయిన ఇది (ఈ పాశురం) సర్వసంగ్రహం అనడంలో లోటు లేదు.

(ఆళ్వార్‌కళ్ వాళి) – వారు (ఆళ్వార్లు – అంటే) ఎవరు? అంటే, **"మయఱ్వర మది నలమ్"** (తిరువాయ్–1–1–1) (దోషరహితమైన భక్తిరూపాపన్న జ్ఞానం) పొందడంచేత **"తెరుళుఱ్ఱ ఆళ్వార్‌కళ్"** (జ్ఞానవైశద్యాన్ని పొందిన ఆళ్వార్లు) అనేటట్లున్న గొప్పతనాన్ని కల్గిన పరాంకుశ – పరకాలాదులు. ఇటువంటి వీరికి అజ్ఞానప్రదం అయిన ఈ విశాలభూమిలోని దోషం సోకకుండా ఎప్పుడూ వర్ధిల్లాలని మంగళాశాసనాన్ని చేస్తున్నారు. మంగళాశాసనపరులకు మంగళాశాసనాన్ని చేయడం మహామునులకు పనికదా! మణవాళమహాములు కదా! వీరు! **"వాళి శడకోపన్ వాళి పరకాలన్"** (ఆర్తి) అనికదా వీరి (ఆళ్వార్ల) విషయంలో అభినివేశాన్ని కలవారి పాశురం ఉండే తీరు.

(అరుళిచ్చెయల్ వాళి) – **"అరుళిచ్చెయల్"** (శ్రీసూకులు) అంటే ఏవి? అంటే– సర్వేశ్వరుని కృపామూలంగా తమ (ఆళ్వార్ల) అనుగ్రహంచేత చేయబడినవి కాబట్టి. అదే (కృపయే) నిరూపకం అయేటట్లుగా ఉండే ద్రావిడ వేదచతుష్టయం, వాటి అంగాలు, ఉపాబ్గాలు అయిన దివ్యప్రబంధాలు. ఈ రీతిలో విలక్షణాలు అయిన ఈ ప్రబంధాలకు, దేశ–కాల– అధికారి దోషాలవల్ల వచ్చే ఏ సంకోచం లేకుండా, నిత్యం వర్ధిల్లుతూ ఉండాలని, మంగళాశాసనాన్ని చేస్తున్నారు. **"వాళి శడకోప నిట్ట తమిళ్‌పావిశై"** (ఇయల్‌శాఱ్ఱు) (నమ్మాళ్వార్లు ప్రసాదించిన ద్రావిడ పాశురాల గానానికి మంగళం) అని, **"వాళి పరకాల నెణ్ణిల్ తమిళ్‌పావిశై"** (ఇయల్‌శాఱ్ఱు) (పరకాల సూరి అనుగ్రహించిన ద్రావిడపాశురాల గానానికి మంగళం) అని మంగళాశాసనం చేయబడుతున్నది కదా!

(తాళ్‌వాదు మిల్ కురవర్ తామ్ వాళి) – తరువాత దీనికి అర్థనిరూపణాన్ని చేసే ఆచార్యులుకూడా వారివలెనే ఆశాసింపతగినవారు కావడంవల్ల వారికికూడా మంగళాశాసనాన్ని చేస్తున్నారు. వారెవరు? అంటే, **"అరుళ్ పెఱ్ఱ నాదముని ముదలాన నమ్ దేశికర్"** (ఆళ్వార్ల అనుగ్రహాన్ని పొందిన నాథమునులు మొదలైన మన ఆచార్యులు) అయిన నాథ – యామున – యతివరాదులనుండి మొదలయ్యే ఆచార్యులు. ఇక, వీరికి **"తాళ్‌వాదు మిల్లామై"** (తక్కువదనం – దోషం ఏమీ లేకపోవడం). అంటే, తదేకప్రవణులై ఉండడం. **"తాళ్‌వు"** – (దోషం). అంటే భగవత్కథాగంధం లేని కావ్యాలాపాదులతో కాలక్షేపం చేయడం. అది లేకపోవడం అంటే – భగవత్కథలతో కూడిన పురాణాదులతో కాలక్షేపం చేయడం. **"ఆతు మిల్లామై"** – అంటే– **"తీదిలన్దాది"** (దోషం లేని అన్దాది) అనేటట్లు కథాంతరప్రస్తావం లేని రీతిలో భగవదేకపరం అయిన శ్రీసూక్తులతో స్వయంప్రయోజనంగా కాలక్షేపాన్ని చేయడం. **"పోతు పోక్కు మరుళిచ్చెయలి లేయాయ్ పిళ్ళైయైప్పోలే ఇరుప్పానొరువన్".** (కాలక్షేపం ఆళ్వార్ల శ్రీసూక్తులతో చేసే తిరువాయ్‌మొళిపిళ్ళైవలె ఉండే వారొకరు) అనికదా అనుగ్రహించినది. ఈవిధమైన నిష్ఠను కలవారి వైభవాన్ని చూచి **"ఇన్దళత్తిలే తామరై పూత్తాప్పోలే"** (తిరుప్పావై వ్యాఖ్య–2వపా) (కుంపటిలో తామర పూచినట్లు)గా ఈ విభూతిలో (ఇటువంటి) వీరు కూడా కొందఱున్నారా!" అని వారి అతిశయాన్ని తెలిసికొని ఆదరించే గొప్పవారుకదా వీరు! **"వాళి ఎతిరాశర్"** (ఆర్తి–1) అని, **"వాళి ఉలకాశిరియన్"** (తత్త్వత్రయం– శాస్త్రోత్తనియన్) అనికదా వీరి వాగ్వృత్తి ఉంటుంది.

(ఏళ్ పారు ముయ్య అవర్‌కళురైత్తవైకళ్‌తామ్ వాళి) – అవి (వారు అనుగ్రహించినవి) ఏమంటే – సప్తద్వీపవతి అయిన భూమిలో ఉన్నవారందఱు **"ఉలకుయ్య ఉమ్బర్‌కళుమ్ కేట్టుయ్య"** (ఇయల్ శాస్త్రం) (లోకం ఉజ్జీవించేటట్లుగా, నిత్యసూరులు విని ఉజ్జీవించేటట్లుగా) అనే రీతిలో లోకాలన్నీ ఉజ్జీవించేటట్లుగా కదా వీరు వ్యాఖ్యానం చేశారు. అది (వ్యాఖ్యానం) చేసేటపుడు.

(శెయ్యమైతన్నుడనే శేర్‌న్దు) – సకలశాస్త్రనిపుణులైన తాము సకలవేదాంత సారార్థాలను శ్రీసూక్తుల అర్థాలు అనుసరించేటట్లుకదా దీనికి (ఆళ్వార్ల ప్రబంధాలకు) వ్యాఖ్యానాన్ని చేశారు. లేక, అరుదైన శ్రీసూక్తుల వ్యాఖ్యానాలను వేదతాత్పర్యాలు అనుసరించేటట్లుకదా వీరి వ్యాఖ్యానవైభవం ఉంటుంది – అని భావం. **"విధయ శ్చ వైదికా స్త్వదీయగంభీరమనోఽనుసారిణః"** (స్తోత్రరత్నం) (వైదికవిధులుకూడా నీభక్తుల గంభీరాలైన మనస్సులను అనుసరించేవిగా ఉంటాయి) అని యామునులచే చెప్పబడింది కదా!

(శెయ్యమైతన్నుడనే శేర్‌న్దు అవర్‌కళురైత్తవైకళ్‌తామ్ వాళి) – అని వారి విషయంలో మంగళాశాసనం చేయబడింది.

(శెయ్య మైతై) – తమ అర్థాన్ని అనుకూలురకు ప్రకాశింపజేస్తూ, ప్రతికూలురకు ప్రకాశింపజేయకుండా ఉండడం, వారు అనుగ్రహించినవానితో (వ్యాఖ్యలతో) చేరడం వల్లనేకదా **"శెయ్య మైతై"** అయింది. అంటే – అల్పశ్రుతులు (అర్థంలో) మలినం అయేటట్లు వ్యాఖ్యానించిన శ్రుతి **"నన్ఞాన త్తుతై శేర్‌న్దు"** (తిరువిరు–) (మంచి జ్ఞానమనే రేవును చేరి), **"తెళివుఱ్ఱు** (తిరువాయ్–7–5–1) (తేటపడి), **"ఆళ్‌పొరుళై అతివిత్త"** (నాన్ముకన్–1) (గంభీరార్థాలను తెలిపిన) అనే రీతిలో అతినిర్మలం అయిన శ్రీసూక్తుల వ్యాఖ్యానాల ద్వారాకదా అతిగహనాలైన వేదాల అర్థాన్ని దర్శించడం వీలవుతుంది. ఈ విధంగా, దీనిచేత విలక్షణాలైన ప్రమాణ– ప్రమాతలకు కలిదోషం

సోకకుండేటట్లుగా నిత్యనిరవద్యత్వాది ఆకారాలతో కొనసాగాలని మంగళాశాసనం చేసి (అనుగ్రహించి) నట్లయింది. **"ప్రమాణం చ ప్రమేయం చ ప్రమాతార శ్చ సాత్త్వికాः, జయంతు క్షపితారిష్టం సహ సర్వత్ర సర్వదా"** (వేదార్థసంగ్రహం) (ప్రమాణం అయిన వేదం, ప్రమేయం అయిన శ్రీమన్నారాయణుడు, ప్రమాతలైన మహర్షులు, ఆళ్వార్లు, ఆచార్యులు ఏ అరిష్టంలేకుండా సదా సర్వత్ర మంగళంగా వర్ధిల్లాలి) అని మంగళం చేయబడుతున్నది కదా!

4. పొయ్‌కైయార్ పూదత్తార్ పేయార్ పుకழ్ మழిశై
ఐయ నరుళ్‌మాఱన్ శేరలర్‌కోన్– తుయ్య పట్ట
నాద నన్బర్‌తాళ్‌తూళి నఞ్ఞాణన్ నఙ్కలియన్
ఈదివర్ తోన్ఱ్రత్తైవా మిఞ్ఞు

పొయ్‌కైయార్ = పొయ్‌కై ఆళ్వార్లు, పూదత్తార్ = పూదత్తాళ్వార్లు, పేయార్ = పేయాళ్వార్లు, పుకழ్= కీర్తిని కల, మழిశై ఐయన్= తిరుమழిశైయాళ్వార్లు, అరుళ్= కృపను కల, మాఱన్ = నమ్మాళ్వార్లు, శేరలర్ కోన్ = కులశేఖరాళ్వార్లు, తుయ్య= పరిశుద్ధులైన, పట్టనాదన్= పెరియాళ్వార్లు, అన్బర్ తాళ్ తూళి = తొణ్డరడిప్పొడి యాళ్వార్లు, నల్= మంచిని కల, పాణన్= తిరుప్పాణాళ్వార్లు, నల్= మంచిని కల, కలియన్= తిరుమఙ్గైయాళ్వార్లు, ఈదు= ఈవిధంగా చెప్పబడిన ఇది, ఇఞ్ఞ = ఈ లోకంలో, ఇవర్= ఈ ఆళ్వార్లు, తోన్ఱ్రత్తు = అవతారాల, అడైవు ఆమ్ = క్రమం అవుతున్నది.

కాసారభూతమహద్వాయభక్తిసారశ్రీమచ్ఛరారికులశేఖరభట్టనాథాः ।
భక్త్యాశ్చిరేణుమునియానకలిద్రుహోఽపి భూమౌ వితేను రనుతత్క్రమతోఽవతారమ్॥4

నాలామ్ పాట్టు – "ఆళ్‌వార్‌కళ్ వాழி" ఎన్ఱ తొడఙ్గి అరుళిచ్చెయ్‌త ప్రబన్ధ ప్రతిపాద్యార్థఙ్గళై ఓరొన్ఱాక ఉపపాదిప్పతాక తిరువుళ్ళమ్బన్ఱి, అతిల్ పూర్వోక్తరాన ఆళ్వార్‌కళుడైయ అవతరణక్రమత్తై అరుళిచ్చెయ్‌కిఱార్.

(పొయ్‌కైయార్) ఎన్ఱ తొడఙ్గి. అతావతు– సరోజాతరాకైయాలే అతువే నిరూపకమామ్బడి ఇరుప్పారాయ్, "వరుత్తమ్ పుఱ విరుళ్ మాన్ఱ్రు" మ్బొయ్‌కైయార్. "మాధవన్పూతమ్" ఎన్నుమ్బడియాన మాహాత్మ్యత్తై యుడైయరాయ్, "ఞానచ్చుడర్ విళక్కేన్ఱ్రి"య పూతత్తార్. భగవదనుభవైకపరరాయ్ లోకయాత్రైయిల్ కణ్ వైయాతే, "యాను మోర్ పేయ" నెన్నుమ్బడి పిఱర్ కూఱ అతువే నిరూపకమాయ్, "కోవలుళ్ మామలరాళ్ తన్నొడు మాయనై క్కణ్ణమై కాట్టుమ్ తమిழ్‌తలైవరా" న పేయార్.

(పుకழ్ మழిశై ఐయన్) "ఇడఙ్కొణ్ణ కీర్త్తి మழிశై క్కిఱైవన్" ఎన్ఱిఱపడియే మహీసారక్షేత్ర మెన్ఱిఱ ప్రథైయైయుయుడైయ తిరుమழிశైక్కు నిర్వాహకరాన తిరుమழிశైప్పిరాన్.

(అరుళ్ మాఱన్) "పాడినా నరుళ్ కణ్డీర్ ఇవ్వులకినిల్ మిక్కతే" ఎన్ఱిఱపడియే కృపాధిక్యత్తై యుడైయరాకైయాలే అతువే నిరూపకమామ్బడియాన నమ్మాళ్వార్.

(శేరలర్‌కోన్) "శేరన్ కులశేకర" నెన్నుమ్బడి శేరకులశేఖరరాయ్, తిర్యక్ స్థావరజన్మఙ్గళై ఆశైప్పట్ట పెరుమాళ్.

(తుయ్య పట్టనాతన్) సర్వకాలత్తిలుమ్ సర్వేశ్వరనై మఙ్గళాశాసన మ్పణ్ణుకైయుమ్, గోపజన్మత్తై ఆస్థానమ్ పణ్ణుకైయుమ్ తొడక్కమాన తూయ్‌మైయై యుడైయరాయ్, "వేదాన్త విழుప్పొరుళిన్ మేలిరున్ద విళక్కై విట్టుశిత్తన్ విరిత్తన" ఎన్ఱిఱపడియే పరత్వస్థాపక రాకైయాలే "పట్టనాదర్" ఎన్ఱతువే నిరూపకమాన పెరియాళ్వార్.

(అన్బర్‌తాళ్‌త్తూళి) "తుళప త్తొణ్డాయ తొల్ శీర్ తొణ్డరడిప్పొడి" ఎన్నుమ్బడి అహఙ్కారయుక్తమాన అగ్రజన్మత్తై అనర్థావహ మెన్ఱెణ్ణి, తద్రహితజన్మాక్కళాన భాగవతర్‌కళుడైయ శ్రీపాదరేణు ఎన్ఱతువే నిరూపకమామ్బడియాన శ్రీతొణ్డరడిప్పొడియార్.

(నఞ్ఞాణన్) "అడియార్ క్కెన్నై యాట్పడుత్త విమల" నెన్ఱు తదీయదాస్యత్తు క్కనుగుణమాన జన్మసిద్ధమాన నైచ్యత్తై నన్మైయాక వుడైయరాయ్, "గాయకసార్వభౌమ"రాన పాణ్‌పెరుమాళ్.

(నమ్కలియన్) "నిన్ తిరువెట్టెழுత్తుమ్ కన్ఱు నానున్ఱ్రతు మున్నడియార్ క్కడిమై" ఎన్నుమ్బడి, "అడియవర్‌కళ్ తమ్మడియాన్" ఎన్ఱుజ్జోల్లుకిఱపడియే ఎల్లైయాన తదీయశేషత్వత్తిలే యూన్ఱి మన్ఱై యాళ్వార్‌కళ్ తిరువడికళిల్ శేషత్వమే తమక్కు నిరూపకమామ్బడియాక ఎణ్ణియిరుక్కిఱనన్మైయై యుడైయరాయ్, అరుకాழி యుళ్‌పడ అపహరిక్కైయాలే "కలియన్" ఎన్ఱ నిరూపిక్కుమ్బడి యాన తిరుమఙ్గైయాళ్వార్. ఏవంవిధ వైలక్షణ్యత్తైయుడైయరాన ఇవర్‌కళ్ ఇవ్విభూతియిలే ఆవిర్భవిత్తరుళిన క్రమ మితు వాయ్‌త్తు– "కాణ్ పెరుమ్ తోన్ఱ్రత" మెన్ఱుమ్, "ఆవిర్భూత" మెన్ఱు జ్ఞోల్లుమాప్పోలే.

నాల్గవ పాశురం :– "ఆళ్వార్‌కళ్ వాழி" అని ప్రారంభించి, అనుగ్రహించిన ప్రబంధప్రతిపాద్యార్థాలను ఒక్కొక్కటిగా ఉపపాదించాలని తలచి, అందులో ముందుగా చెప్పబడ్డ ఆళ్వార్ల అవతారక్రమాన్ని అనుగ్రహిస్తున్నారు–

(పొయ్‌కైయార్) – అని ప్రారంభించి. అనగా – సరస్సునుండి పుట్టినవారు కాబట్టి దాన్నే నిరూపకంగా అయేట్లున్నవారై, **"వరుత్తుమ్ పుఱ ఇరుళ్ మాన్ఱుమ్"**

(ఇరామానుశ-8) (చేతనులను బాధించే బాహ్యాంధకారాన్ని పోగొట్టే) పొయ్‌కైయార్, **"మాదవన్ పూతమ్"** (తిరువాయ్-5-2-2) (మాధవుని ప్రాణులు) అనేటట్లున్న మాహాత్మ్యాన్ని కలవారై, **"ఞానచ్చుడర్ విళక్కెన్రియ"** (ఇరణ్డామ్‌తిరు-1) (జ్ఞానమనే ప్రకాశించే దీపాన్ని వెల్గించిన) పూదత్తార్. భగవదనుభవైకపరులై, లోకయాత్రలో కన్నుపెట్టకుండా, **"యాను మోర్ పేయన్"** (పెరుమాళ్-3-8) (నేనుకూడా ఒక పిచ్చివాణ్ణి అని ఇతరులు చెప్పగా అదే నిరూపకమై), **"కోవలుళ్ మామలరాళ్‌తన్నొడు మాయనై క్కణ్డమై కాట్టుమ్ తమిళ్‌తలైవర్"** (ఇరామానుశ-10) (తిరుక్కోవలూర్‌లో గొప్ప కమలంలో నివసించే లక్ష్మితో కూడ ఆశ్చర్య చేష్టితుని తాము దర్శించ దానిని ప్రకాశింపజేసే ద్రావిడ భాషకు నిర్వాహకులు) అయిన పేయాళ్వార్లు,

(పుకళ్ మళిశై ఐయన్) – "ఇడమ్ కొణ్ట కీర్త్తి మళిశైక్కిఱవన్" (ఇరామానుశ-12) (విశాలమైన కీర్తిని కల తిరుమళిశైకు నాథులు) అనే రీతిలో మహీసారక్షేత్రమనే కీర్తిని కల తిరుమళిశైకి నిర్వాహకులైన తిరుమళిశైప్పిరాన్,

(అరుళ్ మాఱన్) – "పాడినాన్ అరుళ్ కణ్డీర్ ఇవ్వులకినిల్ మిక్కదే" (కణ్ణినుణ్-8) (వేయి ద్రావిడ పాశురాలను పాడినవారి కరుణను చూడండి. ఈలోకంలో అది చాలా గొప్పది కదా) అనే రీతిలో గొప్ప కృపను కలవారు అవడంచేత అదే నిరూపకం అయేటట్లున్న నమ్మాళ్వార్లు.

(శేరలర్‌కోన్) – "శేరన్ కులశేకరన్" (పెరుమాళ్ – తనియన్) అనేటట్లు చేరకులశేఖరులై, తిర్యక్‌స్థావర జన్మలను ఆశపడిన పెరుమాళ్.

(తుయ్య పట్టనాదన్) అన్ని కాలాలలోను సర్వేశ్వరునకు మంగళాశాసనం చేయడం, గోపికాభావాన్ని ఆరోపించుకోవడం- మొదలైన పవిత్రతలను కలవారై, **"వేదాన్తవిళుప్పొరుళిన్ మేలిరున్ద విళక్కై విట్టుశిత్తన్ విరిత్తన"** (పెరియా-4-3-11) (వేదాలలో చెప్పబడ్డ గొప్ప అర్థాలలో గొప్ప అర్థమై, స్వయంప్రకాశుండైన భగవానుని పెరియాళ్వార్లు వివరించారు) అనే రీతిలో పరత్వస్థాపకులు కావడంవల్ల భట్టనాథులనే పేరును నిరూపకంగా కల పెరియాళ్వార్.

(అన్బర్‌తాళ్ తూళి) – "తుళప తొణ్డాయ తొల్ శీర్ తొణ్డరడిప్పొడి" (తిరుమాలై-45) (తులసికి దాస్యం చేసేవారు, గొప్ప స్వాభావికమైన శేషత్వపరాకాష్ఠలో ఉన్నవారైన తొణ్డరడిప్పొడి) అనేటట్లు అహంకారంతో కూడిన అగ్రజన్మను అనర్థావహం అని తలచి, అది లేని జన్మను కల. భాగవతుల శ్రీపాదరణువు అన్నదే నిరూపకం అయేట్లున్న శ్రీతొణ్డరడిప్పొడి ఆళ్వార్లు.

(నఱ్పాణన్) – "అడియార్ క్కెన్నై ఆట్పడుత్త విమలన్" (అమల-1) (భగవద్భక్తులకు నన్ను దాసునిగా చేసిన విమలుడు) అని భాగవతదాస్యానికి అనుగుణం అయిన, జన్మసిద్ధం అయిన నైచ్యాన్ని గుణంగా కలవారై, **"గాయక సార్వభౌము"** (తిరుప్పాణాళ్వార్ తనియన్) లైన పాణ్‌పెరుమాళ్.

(నమ్మళియన్) "నిన్ తిరువెట్టెళుత్తుమ్ కఱ్ఱు నానుఱ్ఱదు ఉన్నడియార్క్కడిమై" (పెరియతిరు-8-10-3) (నీ అష్టాక్షరిని అభ్యసించి నేను తెలిసికొన్నది నీ దాసుల దాస్యాన్ని) అని, **"అడియవర్‌కళ్ తమ్మడియాన్"** (భగవద్భక్తులకు దాసుడు) అని చెప్పే రీతిలోనే ఎల్ల అయిన తదీయశేషత్వంలో ఊనికను కల్గి, మిగిలిన ఆళ్వార్ల శ్రీపాదాలలోని శేషత్వమే తమకు నిరూపకం అయేటట్లుగా తలచిన మంచితనాన్ని కలవారై, **"అరుకాళి"** (కాలి వేలి ఆభరణం)తో పాటు (అన్ని ఆభరణాలను) అపహరించడంచేత **"కలియన్"** అని నిరూపించే రీతిలోని తిరుమఙ్గైయాళ్వార్లు. ఇటువంటి వైలక్షణ్యాన్ని కలవారైన వీరు **"కాణ్ పెరుమ్ తోఱ్ఱమ్"** (తిరువాయ్-6-6-9) (దర్శించే గొప్ప ఆవిర్భావం) అని, **"ఆవిర్భూతమ్"** (విష్ణు పు-5-3-1) అని చెప్పే రీతిలో) ఈ విభూతిలో ఆవిర్భవించిన క్రమం ఇది.

5. అన్దమిళ్ నల్లైకళ్ ఆయ్న్దురైత్త వాళ్వార్‌కళ్
ఇన్ద వులకిరుళ్ నీఙ్గ -వన్దుదిత్త
మాదఙ్గళ్ నాళ్‌కళ్‌తమ్మై మణ్ణులకోర్ తామఱియ
ఈదెన్ఱు శొల్లువోమ్ యామ్

అమ్ = అందమైన, తమిళ్= తమిళభాషతో, నల్= మంచి, కలైకళ్ = వేదాలను, ఆయ్న్దు = పరిశోధించి, ఉరైత్త ఆళ్వార్‌కళ్ = అనుగ్రహించిన ఆళ్వార్లు, ఇన్ద ఉలకిల్= ఈ లోకంలోఉన్న, ఇరుళ్= అజ్ఞానాంధకారం, నీఙ్గ = నశించేటట్లు, వన్దు ఉదిత్త= వచ్చి అవతరించిన, మాతఙ్గళ్= మాసాలను, నాళ్‌కళ్‌తమ్మై = తిరునక్షత్రాలను, మణ్ ఉలకోర్ తామ్= ఈ భూలోకంలో ఉండేవారు, అఱియ = తెలిసేటట్లు, ఈదు ఎన్ఱు = ఇది అని, యామ్ = మేము, శొల్లువోమ్ = చెప్పగలము.

ఆవిద్య మన్ధతమసం పరిహర్తు మస్మిన్ లోకేవఽతీర్య సరసై ర్ద్రవిడప్రబన్ధైః ।
వేదాన్వివర్తితవతా మవతారమాసతారాః క్రమా దభిదధే శఠజిన్ముఖానామ్ ॥ 5

అజ్ఞామ్పాట్ట – అనన్తరమ్, ఇప్పుడి ఆళ్వార్‌కళ్ అవతరిత్తరుళిన మాసఙ్గళైయుమ్, తిరునక్షత్రఙ్గళైయుమ్, సర్వరు మఱియుమ్బుడి ఇన్నతెన్ఱు అరుళిచ్చెయ్‌కిఱోమ్ – ఎన్గిఱార్.

(అన్దమిళాల్ నఱ్కలైకళాయ్న్దురైత్త ఆళ్వార్కళ్) వేదమ్బోలే సంస్కృత రూపమాయ్, అధికృతాధికారముమాయ్, పరంతూ, కర్మబ్రహ్మప్రతిపాదకతయా అర్థనిర్ణయత్తిల్ అరుమైతట్టియిరుక్కైయన్టిక్కే, శెన్దమిళాన శెమ్మైయై యుడైత్తాకైయాలే సర్వసులభ ముమాయ్, శ్లాఘ్యముమాన ద్రావిడభాషైయాలేయాయ్త్తు సర్వవేదాన్త సారార్థజ్ఞై సఙ్గహిత్తు ఇవర్కళ్ "పణ్ణియ తమిళ్" ఎన్నుమ్బడి పణ్ణియరుళిన్ఱార్. "నఱ్మై" యాకిఱతు – నిర్దోషప్రమాణ వేదమ్. అత్తై ఆరాయ్న్దాయ్త్తు ఇవర్కళ్ తమిళాలే అరుళిచ్చెయ్తతు. ఆకైయాల్ ఇతుతాన్ "తిరుమాలవన్ కవి" ఎన్ఱ వాయోలై ప్పడియే శ్రియఃపతియాన పరబ్రహ్మైకప్రతిపాదకముమాయిరుక్కుమ్. అప్పృష్టసంసారగన్ధ రాన ఇవర్కళ్ ఇన్ద విభూతియిలే అవతరిత్తరుళినతు ఇన్న ప్రయోజనత్తై ప్పన్ఱ– ఎన్గిఱార్.

(ఇన్ద ఉలకిరుళ్ నీఙ్గ వన్దుతిత్త) ఇన్ద ఉలకిలేయిఱే ఇరుళుళ్ళతు. ఇతు తాన్ "ఇరుళ్ తరు మాఞాల" మిఱే. అన్ద ఉలకు "అత్యర్కానలదీప్త" మాయ్, "శుదరొళియాయ్ నిన్ఱ తన్నుడైచ్చోతి" ఎన్నుమ్బడి తెళివిశుమ్బాయిఱే ఇరుప్పతు. ఆకైయాలే అవ్విభూతియులుళ్ళార్ "సూర్యకోటిప్రతీకాశాః" ఎన్గిఱపడియే "ఒళి క్కొణ్ట శోతి" యై యుడైయరాయ్, "సర్వం హ పశ్యః పశ్యతి" ఎన్గిఱపడియై జ్ఞానవికాసత్తై యుడైయ రాయిరుప్పర్కళ్. ఆకైయాల్, అవ్విభూతియిల్ అజ్ఞానాన్ధకారప్రసఙ్గ మిలై. "పిన్నివులకినిల్ పేరిరుళ్" ఎన్నుమ్బడి ఇవ్విభూతి తమశ్శబ్దవాచ్యైయాన ప్రకృతికార్యమాయిఱే ఇరుప్పతు. ఆకైయాల్, ఇఙ్ఙళ్ళార్ భగవత్స్వరూపతిరోధానకరియాన అళుక్కుడమ్బై ప్పరిగ్రహిత్తు, "అతివిలా మనిశర్" ఎన్నుమ్బడి అజ్ఞరాయిరుప్పర్కళ్. ఇవర్కళుక్కేయిఱే వెళిచ్చిఱిప్పు వేణ్డి యిరుప్పతు. అన్ధకారాభిభూతర్క్కిఱే అదిత్యాదితేజస్సుక్కళ్ అపేక్షితమాయిరుక్కుమ్. అత్తాలే, "ఇన్ద వులకిరుళ్ నీఙ్గ వన్దుతిత్త" ఎన్గిఱార్. ఇన్ద ఉలకిరుళై పోక్కుమ్బోతు ఇవ్వాదిత్యర్కళ్ వేణ్డావో? "వన్దే పరాఙ్కుశాదిత్య" మెన్ఱుమ్, "కలయామి కలిధ్వంసం కవిం లోకదివాకర" మెన్ఱుమ్, "రామానుజదివాకరః" ఎన్ఱుమ్ శొల్లప్పడుకిఱ పరాఙ్కుశ పరకాల యతివరాదికళుడైయ ఉదయత్తిలేయాయ్త్తు, "అజ్ఞానధ్వాన్తనాశన" ముమ్, అవిద్యాతమస్సు నిహతమానతుమ్, "పాపధ్వాన్తక్షయమ్" పిఱన్దతుమ్. "విష్ణుభక్తార్క సన్నిధి" యిలేయిఱే, ఎఙ్గుమ్ వ్యాపిత్తిరుక్కిఱ ఇరుళానతు పోవతు. ఇతు మన్ఱై ఆళ్వార్కళుక్కుమ్ ఉపలక్షణమ్.

(వన్దుతిత్త మాతఙ్గళ్ నాళ్కళ్తన్నై మణ్ణులకోర్ తామఱియ యాతెన్ఱు శొల్లువోమ్ యామ్) అతావతు – ద్వాదశాదిత్యర్కళుమ్ చైత్రాదిమాసఙ్గళిలేయిఱే ఓరొరుత్తరాక సఞ్చరిప్పతు. ఇవర్కళుమప్పడియే అల్పిశిమాసమ్ తొడఙ్గి అడైవే అవతరిత్తార్కళ్.

"వన్దుతిత్త" ఎన్నైయాలే "విణ్ణిన్ తలై నిన్ఱు వీడళిప్పాన్ మణ్ణిన్ తలైత్తుతిన్ఱ"ను తోన్ఱినైయిరుక్కిఱతు. మాతఙ్గళావన – అల్పిశిమాసమ్ తొడఙ్గి అని ముడివాక ఉణ్డాన ఏఴు మాసముమ్. నాళ్కళావన – తిరునక్షత్రఙ్గళ్. "అత్తత్తిన్బత్తా నాళ్", "తిరునాళ్ తిరువోణ" మెన్నక్కుడవతిఱే. అతుతాన్ తిరువోణమ్ తొడఙ్గి కేట్టైయాఱాక అవతరిత్త నడువుణ్డాన పత్తు నక్షత్రముమ్. ఇప్పడి అతిశయావహఙ్గళాన ఇవన్ఱై అఱిన్దాలిఱే, చేతనర్క్కు ఉజ్జీవన ముళ్ళతు. జన్మ ర్షే శ్రవణేఽపి వా" – ఎన్గిఱే విధిత్తతుమ్. ఇవర్కళ్తామ్ భగవదవతారవిశేషఙ్గళాకైయాలే రోహిణీ పునర్వస్వాదికళో పాది ఇత్తిరు నక్షత్రఙ్గళుమ్ పూజ్యఙ్గళుమాయ్, ఆదరణీయఙ్గళుమాయ్ ఇరుక్కుమ్.

(మణ్ణులకోర్ తా మఱియ) "అకల్ ఞానత్తవర్ అఱియ" ఎన్నుమాపోలే విణ్ణులకోర్క్కు ఇప్పడి ఉపదేశిక్కవేణ్డావిఱే. "మణ్ణిఱ్పిఱన్దెణ్ణ మొణ్టిణ్టి యిరుక్కు మేళ్ళై మనిశర్క్కు" ఇఱే ఇప్పడి ఉపదేశిక్కవేణ్డువతు.

(మణ్ణులకోర్ తా మఱియ) భూమియిలుణ్డాన అజ్ఞరాన చేతనర్ అఱిన్దు ఉపలాలిత్తుజ్జీవిక్కుమ్బడి ఇన్నతెన్ఱు ఇతిలపేక్షై యన్ఱిరుక్కిఱవర్కళుక్కు అపేక్షా నిరపేక్షమాక ఇతిల్ అపేక్షైయుడైయ నా మిత్తై చ్చొల్లక్కుడవోమ్. ఇవరుడైయ ప్రతిజ్ఞై ఇరుక్కిఱపడి. ఇత్తాల్ – అజ్ఞాతజ్ఞాపనమ్ పణ్ణుకై ఆచార్యకృత్యమెన్ఱతాయ్త్తు.

అయిదవ పాశురం :– తరువాత, ఈవిధంగా ఆళ్వార్లు అవతరించిన మాసాలను, తిరునక్షత్రాలను, అందఱు తెలిసేటట్లుగా ఈవిధంగా అని తెలియజేస్తున్నామని ఇందులో అంటున్నారు.

(అన్దమిళాల్ నఱ్కలైకళ్ ఆయ్న్దురైత్త ఆళ్వార్కళ్) వేదంవలె సంస్కృత భాషారూపమై, అధికారం(యోగ్యత) కల్గినవారికి మాత్రమే అధికరించడానికి వీలయినవై, కర్మను, బ్రహ్మను ప్రతిపాదించేది కాబట్టి అర్థనిర్ణయంలో అరుదైనవిగా ఉండడం కాకుండా, **"శెన్దమిళ్"** (తిరువాయ్–తనియన్) (ఋజువైన తమిళం) అయినందువల్ల, **"శెమ్మై"** (ఋజుత్వాన్ని) కల్గినది కాబట్టి అందఱికీ సులభమై, శ్లాఘ్యమైన ద్రావిడభాషతో సకలవేదాంతసారార్థాలను సంగ్రహించి వీరు **"పణ్ణియ తమిళ్"** (తిరువాయ్–2–7–11) (రచించిన తమిళం) అనేటట్లుగా రచించారు. **"నఱ్మై"**– అంటే నిర్దుష్టప్రమాణ మైన వేదం. దానిని పరిశీలించి వీరు తమిళంతో అనుగ్రహించారు. కాబట్టే ఇది **"తిరుమాలవన్ కవి"** (తిరువిరు–48) (శ్రియఃపతినిగూర్చిన కవిత్వం) కావడంవల్ల ఈవిధంగానే శ్రియఃపతి అనే పరబ్రహ్మనుమాత్రం ప్రతిపాదించేదిగా ఉంటుంది. సంసారగంధస్పర్శ ఏమాత్రం లేని వీరు (దివ్యసూరులు) ఈ లోకంలో అవతరించడం ఈ ప్రయోజనం కోసమే – అని అంటున్నారు.

(ఇన్ద ఉలకిరుళ్ నీఴ్ఴ వన్దుదిత్త) – ఈలోకంలోనేకదా చీకటి ఉన్నది. ఇది **"ఇరుళ్ తరు మా ఞాలమ్"** (తిరువాయ్-10-1-1) (అజ్ఞానాన్ని కల్గించే గొప్ప విశాలమైన భూమి) కదా! ఆ లోకం **"అత్తుక్కానలదీప్త"** (భార-వన-163-19) (సూర్యుని, అగ్ని తేజస్సులను మించిన తేజస్సును కల్గినది) గా, **"శుడరొళియాయ్ నిన్ఱ తన్నుడైచ్చోది"** (తిరువాయ్-3-10-5) (ప్రకాశించే కాంతిని కల పరమపదం) అనేటట్లు **"తెళి విశుమ్బు"** (తిరువాయ్-9-7-5) (ప్రకాశవంతం అయిన పరమాకాశం) గా కదా ఉంటుంది. కాబట్టి ఆ విభూతిలో ఉండేవారు **"సూర్యకోటిప్రతీకాశాః"** (వేయి సూర్యుల ప్రకాశాన్ని కలవారు) అనే రీతిలో **"ఒళిక్కొణ్ణ శోది"** (తిరువాయ్-2-3-10) (ప్రకాశించే జ్యోతిస్సు)ని కలవారై, **"సర్వం హ పశ్యః పశ్యతి"** (ఛాందోగ్య-7-26-2) (బ్రహ్మ సాక్షాత్కారాన్ని పొందినవాడు అన్నిటిని చూస్తున్నాడు) అన్నట్లు జ్ఞానవికాసాన్ని కలవారై ఉంటారు. అందువల్ల ఆ విభూతిలో అజ్ఞానమనే అంధకారంయొక్క ప్రసక్తి లేదు. **"పిన్నివ్వులకినిల్ పేరిరుళ్"** (పెరియాళ్వా-1-8-10) (ఈలోకంలోని అజ్ఞానాంధకారం) అనేటట్లు ఈ విభూతి తమశ్శబ్దంచేత చెప్పబడే ప్రకృతియొక్క కార్యంగా కదా! ఉంటుంది. అందువల్ల ఇక్కడ ఉన్నవారు **"భగవత్స్వరూపతిరోధానకరి"** (శరణాగతి గద్య) (భగవత్స్వరూపాన్ని ఆవరించేది) అయిన **"అళుక్కుడమ్బు"** (తిరువిరు-1) (దోపభూయిష్ఠశరీరాన్ని) పరిగ్రహించి, **"అఱివిలా మనిశర్"** (తిరుమాలై-13) (జ్ఞానంలేని మానవులు) అనేటట్లు అజ్ఞులై ఉంటారు. వీరికేకదా జ్ఞానవైశద్యం ఆవశ్యకమై ఉంటుంది. అంధకారంచేత బాధపడేవారికేకదా ఆదిత్యాదుల తేజస్సులు అపేక్షితాలై ఉంటాయి. అందువల్ల **"ఇన్ద ఉలకిరుళ్ నీఴ్ఴ వన్దుదిత్త"** అని అంటున్నారు. ఈలోకంలోని అజ్ఞానాన్ని పొగొట్టేటపుడు ఈ ఆదిత్యులు అవసరం కదా! **"వన్దే పరాంకుశాదిత్యమ్"** (పరాంకుశులనే సూర్యున్ని నమస్కరిస్తున్నాను) **, "కలయామి కలిధ్వంసం కవిం లోకదివాకరమ్"** (పెరియ తిరు-తనియన్) (కలిని నశింపజేసేవారు, కవి, లోకానికి సూర్యుడు అయిన పరకాలసూరిని ధ్యానిస్తున్నాను), **"రామానుజదివాకరః"** (ముక్తకం) (రామానుజులనే సూర్యుడు) అని చెప్పబడే పరాంకుశ పరకాలయతివరాదుల ఉదయంవల్లనే అజ్ఞానమనే చీకటి నశించడం, అవిద్య అనే తమస్సు పూర్తిగా పోవడం, పాపధ్వాంతక్షయం కల్గడమును జరుగుతుంది. **"విష్ణుభక్తార్కసన్నిధి"**లోనే (విష్ణుభక్తులనే సూర్యుల సన్నిధిలోనే) అంతటా వ్యాపించి ఉన్న చీకటి అన్నది పోతుంది. ఇది మిగిలిన ఆళ్వార్లకుకూడా ఉపలక్షణం.

(వన్దుదిత్త మాతఙ్గళ్ నాళ్కళ్ తన్నై మణ్ణులకోర్ తా మఱియ యాతెన్ఱ శొల్లువోమ్ యామ్) – అంటే – ద్వాదశాదిత్యులు కూడా, చైత్రాదిమాసాదులలోనేకదా ఒక్కొక్కరుగా సంచరిస్తారు. వీరుకూడా ఆ విధంగానే అల్పిశిమాసంనుండి క్రమంగా అవతరించారు.

"వన్దుదిత్త" అని అన్నందువల్ల, **"విణ్ణిన్తలై నిన్ఱు వీడళిప్పాన్"** (ఇరామానుశ-95) (పరమపదంలో ఉండి మోక్షాన్ని ఇచ్చేభగవానుడు) **"మణ్ణిన్ తలత్తు ఉదిత్తు"** (ఇరామానుశ-95) (భూమిలో అవతరించడం) స్ఫురిస్తున్నది. మాసాలంటే- ఆణిమాసంవరకు గల ఏడు నెలలు. **"నాళ్కళ్"** అంటే తిరునక్షత్రాలు. **"అత్తత్తిన్ పత్తానాళ్"** (పెరియ-1-2-6) (హస్తనుండి పదినాళ్ళు), **"తిరునాళ్ తిరువోణమ్"** (పెరియా-3-3-9) (తిరునక్షత్రం అయిన శ్రవణం) అని అనబడుతున్నది కదా! అవికూడా శ్రవణంనుండి జ్యేష్ఠవరకు అవతరించిన మధ్యలో గల పది నక్షత్రాలు. ఈ విధంగా అతిశయాన్ని కల్గించే వీటిని తెలిస్తేనేకదా చేతనులకు ఉజ్జీవనం ఉన్నది. **"జన్మర్క్షే శ్రవణేఽపి వా"** (జన్మ నక్షత్రంలో కాని, శ్రవణంలో కాని) అనికదా విధింప బడింది. వీరు భగవదవతారవిశేషాలు కాబట్టి రోహిణి – పునర్వసువలె ఈ తిరునక్షత్రాలుకూడా పూజింపతగినవిగా, అదరణీయాలుగా ఉంటాయి.

(మణ్ణులకోర్ తా మఱియ) – **"అకల్ ఞానత్తవర్ అఱియ"** (తిరువాయ్-4-8-6) (విశాలభూమిలో ఉన్నవారు తెలిసేటట్లు) అనే రీతిలో, నిత్యసూరులకు ఈవిధంగా ఉపదేశించవలసిన అవసరం లేదుకదా! **"మణ్ణిఱ్పిఱన్ద ఎణ్ణ మొన్ఱిన్ఱి యిరుక్కుమేఴ్ మనిశర్క్కు"** (పెరియ-4-6-7) (మన్నులో పుట్టి), ఉజ్జీవించే ఏ ఆలోచన లేకుండా ఉండే దరిద్రులైన మానవుల) కే కదా ఈ విధంగా ఉపదేశించాలి.

(మణ్ణులకోర్ తామఱియ) – భూమిలో ఉన్న అజ్ఞులైన చేతనులు తెలిసికొని, ఉపలాలించి, ఉజ్జీవించేటట్లుగా "ఇటువంటిది" అని ఇందులో అపేక్ష నశించినవారికి వారు అడుగకుండానే దీనిలో అపేక్షను కల మేము దాన్ని చెప్పగలము. ఇది వీరి ప్రతిజ్ఞ ఉన్న తీరు. దీనివల్ల అజ్ఞాతజ్ఞాపనం (తెలియని విషయాన్ని తెలియజేయడం) ఆచార్యుల కర్తవ్యం అని అన్నట్లయింది.

6. ఐప్పశియి లోణ మవిట్టమ్ శదయ మివై
ఒప్పిలవానాళ్కళులకత్తీర్ – ఎప్పువియుమ్
పేశ పుకఴ్ పొయ్కైయార్ పూదత్తార్ పేయాళ్వార్
తేశుడనే తోన్ఱు పిఱప్పాల్

ఎప్పువియుమ్ = ఏలోకంలో ఉన్నవారు అయినా, పేశు = కీర్తించేటట్లున్న, పుకఴ్= వైభవాన్వికల, పొయ్కైయార్= పొయ్కైయాళ్వార్లు, పూదత్తార్ = పూదత్తాళ్వార్లు, పేయాళ్వార్ = పేయాళ్వార్లు, తేశుడనే = తేజస్సుతో, తోన్ఱు = ఈలోకంలో ఆవిర్భవించిన, పిఱప్పాల్ = అవతారాలచేత, ఐప్పశియిల్ = అల్పిశి (అశ్వయుజ

మాసంలో), ఓణమ్ = శ్రవణం, అవిట్టమ్ = ధనిష్ఠ, శదయమ్ = శతభిషం అనే, ఇవై = ఈ నక్షత్రాలు, ఒప్పు ఇల్ ఆమ్ = సాటి లేనివి అయిన, నాళ్‌కళ్= తిరునక్షత్రాలు.

సర్వత్ర గీతయశస స్సర ఆహ్వాయస్య భూతాభిధానమహదాహ్వాయయో శ్చ గురోఃI
దివ్యావతారదివసాని తులాఖ్యమాసి తిస్రఃక్రమా దభిదధే శ్రవణాదితారాఃII 6

ఆఱామ్పాట్టు :– కీழ్ ప్పణ్ణిన ప్రతిజ్ఞానురూపమాక అడైవే ఉపపాదిప్పతాక క్కోలి, అతిల్ ముతలాழ్వార్‌కళుడైయ అవతారక్రమత్తై మున్దుఱు అరుళిచ్చెయ్‌కిఱార్–

(ఐప్పశియిల్ ఓణ) మెన్నుతొడఙ్గి. అతావతు – ఆశ్వయుజమాసత్తిల్ విష్ణునక్షత్ర మాన శ్రవణాదినక్షత్రత్రయముమ్ అసదృశమానతాయిరుక్కుమ్. వైదికమర్యాదైయై అతియామల్ లోకయాత్రైయిలే కణ్‌వైత్తిరుక్కిఱవర్‌కళే! నాళ్ళొల్లుకిఱ "ఒప్పిలవా నాళ్‌కళై" ఉపలాలిత్తు ఉజ్జీవియుఙ్గోళ్. అప్పడి ఉపమానరాహిత్యత్తుక్కడి ఏతు? ఎన్న,

(ఎప్పువియుమ్) ఇత్యాది. సర్వలోకత్తిలుణ్డానవర్‌కళుమ్ "అతు అతు" ఎన్నువాయ్ పులత్తుమ్బడియాన పుష్పయోని జత్వత్తాల్ వన్ద జన్మవైభవత్తైయుమ్, జ్ఞానదీపప్రకాశత్తాలే భగవత్సాక్షాత్కారమ్ పణ్ణిన జ్ఞానవైభవత్తైయుమ్, "నాట్టారోడియల్ ఒழிన్దు" గ్రామైకరాత్రరాయ్, వ్యాపరిత్తు త్తిరిన్ద వృత్తవైభవత్తైయుమ్, అతుక్కుమేలే "తూవడివిల్ పార్‌మకళ్ పూమఙ్గైయోడు" ఇత్యాది ప్పడియే శ్రియఃపతియాన సర్వేశ్వరన్ ఇవర్‌కళుడైయ అఙ్గసఙ్గత్తై అపేక్షిత్తు, "పులవర్ నెరుక్క ఉకన్ద పెరుమాళ్" ఎన్నుమ్బడి తఙ్గళుడైయ సమ్మర్దత్తాలే అవనై ఉకప్పిక్కుమ్బడి పణ్ణవల్లరాయిరుక్కిఱ ఉత్కర్షత్తైయుమ్ ఉలకత్తార్ పుకழుమ్బడియా యిఱే ఇరుప్పదు. అవర్‌కళ్ ఆర్? ఎన్నిల్.

(పొయ్‌కైయార్ పూదత్తార్ పేయాழ్వార్) సరోభూతమహదాహ్వాయకళ్. ఇవర్‌కళ్ "తేశుడనే తోన్ఱుక్కై" యావతు– భగవత్ప్రసాదత్తనాలే సహజదాస్యత్తాల్ వన్ద ఔజ్జ్వల్యత్తోడే యాయ్‌త్తు వన్దవతరిత్తతు. అతడియాక వన్ద సమ్పత్తైయుడైత్తాత్తైయాలే "ఒప్పిల వానాళ్ కళా" యిరుక్కుమ్. 'ఆழி యఙ్గై పేరాయర్ క్కాళామ్బిఱప్పు విణ్ణాట్టుత్తేశిఱే". "కరువరఙ్గ త్తుళ్ కిడన్దు కైత్తొழుతేన్ కణ్డే" నెన్ఱుమ్, "కరుక్కొట్టియుళ్ కిడన్దు కై తొழుతేన్ కణ్డే" నెన్ఱుమ్, "కరువిరున్ద నాళ్‌ముతలా క్కాప్పు" ఎన్ఱుళ్ళొల్లుకిఱపడియే సహజదాస్యత్తై యుడైయ రాయిఱే ఇరుప్పతు. ఆకైయాల్, అత్యన్తవిలక్షణరానవర్‌కళ్ తిరునక్షత్రఙ్గళై నన్ఱాక ఆదరిత్తు, అవర్‌కళ్ అభిమానాన్తర్భూతరాకైయాలే వన్ద అతిశయత్తై యుడైయరాకుఙ్గోళ్. అతుక్కుమేలే, ఆశ్వయుజమాసత్తిల్ అ(ఇ)న్ద శ్రవణనక్షత్రన్దాన్ విష్ణునక్షత్రమాయ్, వైష్ణవోత్తమరాన కృష్ణపాదసూనురాన లోకాచార్యరుడైయ అవతారముమాకైయాలే ఇత్తై వరవరమునివర్యరాన జీయరుమ్ అత్యన్తాదరమ్బణ్ణి పురిపాలిత్తుక్కొణ్డు పోన్దరుళువరెన్ఱు

ప్రసిద్ధమిఱే. ఇన్ద తిరునక్షత్రముమ్ ముప్పిఱియూట్టినతాయిరుక్కుమ్. "క్రియాధికారే అష్టాదశాధ్యాయే" – "శ్రవణం చాశ్వయుజి మాసి సర్వపాపహరం పరమ్, మత్స్యకూర్మవ రాహోణా మావిర్భావదినం స్మృతమ్". హారీతః– "మాసే భాద్రపదే శుక్లే ద్వాదశ్యాం విష్ణుదైవతే, ఆదిత్యా ముదయా ద్విష్ణు రుపేన్ద్రో వామనోఽవ్యయఃI" ఎన్నుక్కడవతిఱే.

అఱవ పాశురం:– పూర్వం చేసిన ప్రతిజ్ఞకు అనురూపంగా క్రమానుసారంగా ఉపపాదించాలని ఆశించి, అందులో ముదలాழ్వార్ల అవతారక్రమాన్ని ముందుగా అనుగ్రహిస్తున్నారు – **(ఐప్పశియిలోణమ్)** అని ప్రారంభించి. అంటే – ఆశ్వయుజ మాసంలో విష్ణునక్షత్రం అయిన శ్రవణంమొదలు మూడు నక్షత్రాలు సాటి లేనివై ఉంటాయి. వైదికసంప్రదాయాన్ని తెలియకుండా లోకయాత్రలోనే దృష్టిని పెట్టిన వారలారా! నేను చెప్పే సాటి లేని దినాలను. **ఒప్పిల వానాళ్‌కళై** – (సాటిలేని గొప్పదినాలను) ఉపలాలించి ఉజ్జీవించండి. అటువంటి ఉపమానరాహిత్యానికి ఏం కారణం? అని అంటే–

(ఎప్పువియుమ్) – ఇత్యాది. అన్ని లోకాల్లో ఉన్నవారుకూడా **"అది అది"** అని పలవరించేటట్లుగా పుష్పంలో అవతరించినందువల్ల వచ్చిన జన్మవైభవాన్ని, జ్ఞానదీప ప్రకాశంచేత భగవత్సాక్షాత్కారాన్ని పొందిన జ్ఞానవైభవాన్ని, **"నాట్టారోడియల్ ఒழిన్దు"** (తిరువాయ్–10–6–3) (లోకులతోడి స్వభావాన్ని విడచి) గ్రామైకరాత్రంగా సంచరించే వృత్తవైభవాన్ని, అంతకు మించి **"తూ వడివిల్ పార్‌మకళ్ పూమఙ్గైయోడు"** (పెరియతిరు–2–10–9) (గొప్పరూపాన్ని కల భూదేవితో, లక్ష్మీదేవితోపాటు) ఇత్యాదిగా చెప్పబడిన రీతిలో శ్రియఃపతి అయిన సర్వేశ్వరుడు వీరి దేహసంబంధాన్ని అపేక్షించి, **"పులవర్ నెరుక్క ఉకన్ద పెరుమాన్"** (పండితులైన ముదలాழ్వార్లు సంమర్దించగా ఆనందించిన స్వామి) అనే రీతిలో తమ సమ్మర్దంతో ఇతనిని సంతోషింపజేసేటట్లు చేయగలవారై ఉండే గొప్పతనాన్ని లోకులంతా పొగిడేటట్లుగాకదా కలిగి ఉన్నారు. వారెవరు? అని అంటే,

(పొయ్‌కైయార్ పూదత్తార్ పేయాழ్వార్) – సరో–భూత– మహదాహ్వాయులు. వీరు తేజస్సుతో అవతరించడం అంటే – భగవానుని అనుగ్రహంవల్ల సహజదాస్యంతో కల్గిన ఔజ్జ్వల్యంతో వచ్చి అవతరించడం. దాని మూలంగా ఏర్పడ్డ సంపదను కల్గి ఉన్నందున **"ఒప్పిల వానాళ్"** (సాటిలోని గొప్పదినాలు)గా ఉంటాయి ఈ మూడు నక్షత్రాలు. **"ఆழియమ్ కై ప్పేరాయర్‌క్కు ఆళామ్ పిఱప్పు ఉణ్ణాట్ట త్తేశు"** (నాన్ముకన్ తిరువన్దాది–71) కదా (సుదర్శనంతో అందమైన బాహువును కలవానికి శేషభూతుడై

ఉండే జన్మ పరమపదంలోని తేజస్సు కదా). **"కరువరఙ్గత్తుళ్ కిడన్దు కైతొ౨్ళుతేన్ కణ్డేన్"** (ముదల్‌తిరు-6) (గర్భవాసంలో ఉండి నమస్కరించాను, దర్శించాను) అని, **"కరుక్కొట్టియుళ్ కిడన్దు కై తొ౨్ళుదేన్ కణ్డేన్"** (తల్లిగర్భంలో ఉండి చేతులను జోడించాను, దర్శించాను) అని, **"కరువిరున్ద నాళ్ ముదలా కాప్పు"** (ముదల్‌తిరు-74) (గర్భవాసంలో ఉన్ననాటి నుండి రక్ష) అని చెప్పే రీతిలో సహజదాస్యాన్ని కలవారైకదా ఉంటారు. అందువల్ల అత్యంతవిలక్షణులైన వీరి తిరునక్షత్రాలను చక్కగా ఆదరించి, వారి అభిమానంలో ఒదిగినవారు కావడంవల్ల వచ్చిన అతిశయాన్ని కల్గినవారు కండి. అంతకుమించి, ఆశ్వయుజమాసంలో ఆ శ్రవణానక్షత్రం విష్ణునక్షత్రంమై, వైష్ణవోత్తములైన, కృష్ణపాదుల కుమారులైన పిళ్ళైలోకాచార్యులవారి అవతారం జరిగింది. కాబట్టి దీన్ని వరవరమునివర్యులైన జీయర్‌కూడా చాలా ఆదరంతో పరిపాలించేవారనే విషయం ప్రసిద్ధంకదా! ఈ తిరునక్షత్రంకూడా **"ముప్పిరి యూట్టినదా యిరుక్కుమ్"** (మూడు విధాలైన గొప్పతనాన్ని – పొయ్‌కై ఆళ్వార్లు, భగవానుడు, పిళ్ళైలోకాచార్యులవారనే ముగ్గురి అవతారాల నక్షత్రం అయిన గొప్పతనాన్ని కల్గినదై ఉంటుంది) **"క్రియాధికారం అష్టాదశాధ్యాయం**లో– **"శ్రవణం చాశ్వయుజి మాసి సర్వపాపహరం వరమ్, మత్స్యకూర్మవరాహాణా మావిర్భావదినమ్ స్మృతమ్"** (ఆశ్వయుజ మాసంలోని శ్రవణానక్షత్రం అన్ని పాపాలను హరించేది, గొప్పది మత్స్యకూర్మవరాహావతార దినంగా చెప్పబడుతున్నది) అని, హారీతస్మృతిలో – **"మాసే భాద్రపదే శుక్లే ద్వాదశ్యాం విష్ణుదైవతే, ఆదిత్యా ముదయా ద్విష్ణు రుపేంద్రో వామనోఽవ్యయః"** (భాద్రపదమాసంలో శుక్లద్వాదశినాడు విష్ణుదేవతాకం అయిన శ్రవణానక్షత్రంలో అదితివల్ల అవ్యయుడైన విష్ణువు ఉపేంద్రుడుగా వామనరూపంలో అవతరించాడు) అని చెప్పబడుతున్నది కదా!

7. మన్ఱుళ్ వాళ్వార్కళుక్కు మున్నే వన్దుదిత్తు
నన్ఱమిళ్నూల్ నూల్ శెయ్దు నాట్టై యుయ్త్త-పెన్ఱిమైయోర్
ఎన్ఱు ముదలాళ్వార్కళెన్నుమ్ పెయరివర్క్కు
నిన్ఱదులకత్తే నికళ్న్దు

మన్ఱుళ్ళ ఆళ్వార్కళుక్కు = మిగిలిన ఏడుమంది ఆళ్వార్లకంటే, మున్నే = మునుముందుగా, వన్దు = భూమిలోనికి వచ్చి, ఉదిత్తు = అవతరించి, నల్ = గొప్ప, తమిళ్నూల్ = తమిళభాషతో, నూల్ = ముదల్ తిరువన్దాది, ఇరణ్డామ్ తిరువన్దాది, మూన్ఱామ్ తిరువన్దాది అనే దివ్యప్రబంధాలను, శెయ్దు = అనుగ్రహించి, నాట్టై = లోకంలో ఉండేవారిని, ఉయ్త్త = ఉజ్జీవించేటట్లు చేసిన, పెన్ఱిమైయోర్ ఎన్ఱు = గొప్పతనాన్ని కలవారు అని, ముదలాళ్వార్కళ్ ఎన్నుమ్ = (అందుచేత) ముదలాళ్వార్లు

అని చెప్పబడే, పెయర్ = తిరునామం, ఇవర్క్కు = వీరికి, ఉలకత్తు= లోకంలో, నికళ్న్దు= వ్యవహరింపబడి, నిన్ఱదు = స్థిరంగా ఉన్నది.

భక్తేష్వమీషు దశసు ప్రథమం పరేభ్య ఏతే త్రయ స్సముదితా ద్రవిడాగమై స్త్రయీ ।
యస్మా జ్జగన్తి సకలాన్యుపజీవయన్తో భక్తా స్తతః ప్రథమ మిత్యభిధాన మేషామ్ ॥ 7

ఏళామ్ పాట్టు :– ఇవర్కళుక్కు ముతలాళ్వార్కళెన్ఱ తిరునామమైక్కు హేతువై అరుళిచ్చెయ్‌కిఱార్–

(మన్ఱుళ్ళ వాళ్వార్కళెన్ఱు) తొడఙ్గి. ఆళ్వార్కళ్ పదిన్‌మరిల్ వైత్తుక్కొణ్డు తాఙ్గళ్ మూవరుమ్ మన్ఱై ఆళ్వార్కళుక్కు మున్నేయాయ్త్తు ఆవిర్భవిత్తతు. ఇవర్కళ్ మూవరుమ్ ప్రణవమ్బోలేయాయ్త్తు ప్రధానరాయిరుప్పతు. ఇవర్కళ్‌తాన్ ద్వాపరాన్తత్తుక్కుమ్ కలియుగాదిక్కుమ్ నడువుణ్డాన సన్ధియిలేయాయ్త్తు అవతీర్ణరానతు. అత్తై ప్పన్ఱ 'మున్నే' ఎన్ఱు ప్రథమజరాక పేశుకిఱతు. తిరుమళిశైప్పిరానుమ్ అవర్కళుక్కు తోళ్‌తీణ్డియాన కాలత్తిలేయాయిత్తు అవతరిత్తరుళినతు. మన్ఱుణ్డానవర్కళ్ కలియుగాదియే తొడఙ్గి అదైవిలే అవతరిత్తార్కళ్. ఇని, "నన్ఱ తమిళ్నూల్ నూల్ శెయ్‌కై" యావతు– విలక్షణమాన ద్రావిడభాషైయాలే మన్ఱుణ్డాన ప్రబన్ధఙ్గళుక్కుమ్ విలక్షణమామ్బడి ద్రావిడశాస్త్రరూపమాన దివ్యప్రబన్ధఙ్గళై నిర్మిత్తతు. అవైతాన్– "వైయమ్ తకళి", "అన్బే తకళి", "తిరు క్కణ్డేన్ "ఎన్గిఱ తిరువన్దాతికళెన్ఱపడి. "శెఞ్జొల్కవికాళ్" ఎన్ఱుమ్, "శెన్దమిళ్ పాడువార్" ఎన్ఱుమ్, "ఇన్‌కవిపాడుమ్ పరమకవికళా"లెన్ఱుమ్ కొణ్డాడుమ్బడియిఱే ఇతిన్ నన్మై ఇరుప్పతు. "పెరున్దమిళ్ నల్లేన్ పెరితు"న్ఱు తాఙ్గళు మిత్తై ఆదరిత్తార్కళిఱే. ఇప్పడి స్వపరవిభాగ మఱి కొణ్డాడు మ్బడియాయ్త్తు ఇవర్కళ్ సూక్తికళినేన్ఱ మిరుప్పతు. ఇప్పడి అతిశయావహమాన సూక్తివిశేషఙ్గళాలే జగత్తిలుణ్డాన అజ్ఞానాన్ధకారత్తై పోక్కి, ఉజ్జీవిప్పిత్త ప్రభావత్తై యుడైయవర్కళెన్ఱు, అత్తాలే ముతలాళ్వార్కళెన్గిఱ తిరునామమానతు లోకత్తిలే వర్తియానిన్ఱతు. పెత్తిమై– పెరుమై. ఇత్తాల్– ఇవర్కళుడైయ "జన్మనా విద్యయా చ" ఎన్గిఱతాన ప్రాథమ్యమానతు ప్రకాశిప్పిక్కప్పట్టదాయ్త్తు.

ఏదవ పాశురం :– వీరికి ముదలాళ్వార్లు అనిపేరు రావడానికి గల కారణాన్ని తెలుపుతున్నారు–

(మన్ఱుళ్ళ ఆళ్వార్కళ్) అని ప్రారంభించి. ఆళ్వార్లు పదిమందిలో తాము మిగిలిన ఏడుగురికంటే ముందుగానే అవతరించారు. ఈ ముగ్గురు ప్రణవంవలె ప్రధానులై ఉన్నారు. వీరు ద్వాపరయుగాంతానికి, కలియుగప్రారంభానికి మధ్యగల

సంధికాలంలో అవతరించారు. దానినిబట్టి **"మున్నే"** అని అంటూ మొదటివారుగా చెప్పబడ్డారు. తిరుమళిశైప్పిరాన్‌కూడా వీరికి సమీపకాలంలోనే అవతరించారు. మిగిలినవారు కలియుగాదిమొదలు క్రమంగా అవతరించారు. ఇక– **"నఱ్ఱమిళ్‌ాల్ నూఱ్ఱెయ్‌ికై"** అంటే – విలక్షణం అయిన ద్రావిడభాషలో మిగిలిన ప్రబంధాలకుకూడా విలక్షణం అయిన రీతిలో ద్రావిడశాస్త్రరూపాలైన దివ్యప్రబంధాలను రచించడం. అవి **"వైయమ్ తకళి"** (ముదల్‌తిరు–1), **"అన్బే తకళి"** (ఇరణ్డామ్‌తిరు–1), **"తిరు క్కణ్డేన్"** (మూన్డామ్ తిరు–1) అనే తిరువన్దాదులు (అందమైన వాక్కులను కల కవులార) అని భావం. **"శెఞ్ఞొళ్‌ఱ్‌వికాళ్"** (తిరువాయ్–10–7–1) అని, **"శెన్దమిళ్‌ పాడువార్"** (పెరియతిరు–2–8–2) (అందమైన ద్రావిడాన్ని పాడే కవులు) అని, **"ఇన్ కవి పాడుమ్ పరమకవికళ్"** (తిరువాయ్ 7–9–6) (తీయని కవిత్వాన్ని పాడే గొప్పకవులు) అని పొగడే రీతిలోకదా వీటి (ప్రబంధాల) గొప్పతనం ఉన్నది. **"పెరున్దమిళ్‌ నల్లేన్ పెరిదు"** (ఇరణ్డామ్ తిరు–74) (గొప్ప తమిళ పండితుడను, గొప్పవాడను) అని అంటూ తాముకూడా దీన్ని ఆదరించారుకదా! ఈవిధంగా స్వపరవిభాగం లేకుండా (అందఱు) కీర్తించే రీతిలో వీరి శ్రీసూక్తుల గౌరవం ఉన్నది. ఇట్లు అతిశయాన్ని కల్గించే మూర్తివిశేషాలతో లోకంలో ఉన్న అజ్ఞానాంధకారాన్ని పోగొట్టి ఉజ్జీవింపజేసిన ప్రభావాన్ని కలవారు – అనే కారణంచేత ముదలాళ్‌్వార్లు అనే తిరునామం లోకంలో (వీరికి) వ్యవహరింపబడుతున్నది. **పెఱ్ఱిమై** – గౌరవం. ఇందువల్ల వీరి (ముదలాళ్‌్వార్ల) **"జన్మనా విద్యయా చ"** అనే ప్రాథమ్యం ప్రకాశింపజేయబడింది.

8. పేదై నెఞ్జే! యిన్నై పెరుమై యఱిన్దిలైయో
ఏదు పెరుమై యిన్నైక్కెన్ఱియేల్ – ఓదుకిన్ఱేన్
వాయ్‌్త పుకళ్‌్ మజ్గైయర్‌కోన్ మానిలత్తిల్ వన్దుదిత్త
కార్‌్తికైయిల్ కార్‌్తికైనాళ్ కాణ్

పేదై = మూఢమైన, నెఞ్జే= మనసా!, ఇన్నై = ఈ దినంలోని, పెరుమై = వైభవాన్ని, అఱిన్దిలైయో = నీవు తెలియలేదా !, ఇన్నైక్కు = ఈ దినానికి, ఏదు పెరుమై = ఏమి గొప్పతనం!, ఎన్ఱియేల్= అని అడిగినావంటే, ఓదుకిన్ఱేన్ = దానిని నీకు చెబుతున్నాను (విను), అది ఏమంటే, వాయ్‌్త = పొందికగా ఉన్న, పుకళ్‌్ = వైభవాన్ని కల, మజ్గైయర్‌కోన్ = తిరుమజ్గైయాళ్‌్వార్లు, మా నిలత్తిల్ = ఈ విశాల లోకంలో, వన్దు ఉదిత్త = వచ్చి అవతరించిన, కార్‌్తికైయిల్ = కార్తికమాసంలో, కార్‌్తికై నాళ్ = కృత్తికానక్షత్రం, కాణ్ = సుమా! దీనిని నీవు తెలిసికో.

నావైషి వైభవ మముష్య దినస్య ముగ్ధచేతః! కిమేత దితి పృచ్ఛసి చేద్భవీమి ।
పశ్య త్వ మద్య పరకాలకవేః ప్రదీప్తా దివ్యోదయేన నను కార్తికకృత్తికా స్తాః ॥ 8

ఎట్టామ్ పాట్టు – అనన్తరమ్ తిరుమజ్గైయాళ్‌్వార్ అవతరిత్తరుళిన తిరుక్కార్‌్తికై తిరునక్షత్రత్తినుడైయ వైభవత్తై త్తమ్‌తిరువుళ్‌ళత్తై క్కుఱిత్తు ప్రశ్నోత్తరరూపేణ అరుళిచ్చెయ్‌్కిఱార్

(పేదై నెఞ్జే) ఎన్ఱ తొడఙ్గి. కీళ్‌్ "ఈతివర్ తోన్ఱ్‌ఱత్తైవా" మెన్ఱరుళిచ్చెయ్‌్త అదైవన్దిక్కే, ఇనిమేల్ మాసఙ్గళినుడైయ శేర్‌్తిక్కాక వన్ద క్రమత్తిలే అరుళిచ్చెయ్‌్కిఱార్. చేతనర్‌క్కు ఇతువుమ్ ఒరు బుద్ధ్యారోహణక్రమ మిరుక్కుమ్మబ్బిడి. మాసఙ్గళ్‌డైవే శొల్లిక్కొణ్డు పోకలావతొరు సౌకర్యముణ్డితే.

(పేదై నెఞ్జే! యిన్నై పెరుమై యఱిన్దిలైయో) అల్లాత నక్షత్రఙ్గళోడు ఇత్తైయుమ్ ఒన్ఱాక ఎణ్ణుకిఱ అఱివిలైయాన నెఞ్జే! ఉజ్జీవిక్కైక్కు హేతువాన ఇన్ఱ్‌ఱై ద్దివసత్తిన్ మహత్తైయుమ్, మననమ్పణ్ణుకైక్కు ప్పరికరమాన నీ అప్పడి అఱియ మాట్టున్ఱ్‌ఱిలైయో?

(ఏతు పెరుమై యిన్నైక్కెన్ఱియేల్) అల్లాత దివసఙ్గళై క్కాట్టిల్ ఇద్దివసత్తుక్కుణ్డాన పెరుమైతాన్ ఏతు? అత్తై అఱిన్ద నీరరుళిచ్చెయ్‌్యలాకాతో? ఎన్ఱు నీ శొన్నాయాకిల్,

(ఓదుకిన్ఱేన్) అప్పడియే అఱిన్ద నా నఱియాత. ఉనక్కుప్పదేశిక్కిఱేన్.

(ఎళిల్ కురుకై) నగరాలఙ్కారజ్గళై యుడైత్తాయిరుక్కై. అతావతు- "కున్ఱమ్బోల్ మణిమాడ" జ్గళైయుమ్, "మాడలర్ పొళిల్" కళైయుమ్, "శేర్ తడ" జ్గళైయుమ్, "ఏర్ వళ" జ్గళైయు ముడైత్తా యిరుక్కు మెన్ఱై. "కట్టెళిల్ తెన్కురుకూర్" ఎన్నుక్కడవతిఱే. అన్టిక్కే, "జగదాభరణ" రాన "వకుళాభరణర్" అవతరిక్కైయాలే వన్ద అళకాకవుమామ్. అన్టిక్కే "ఎళిల్" ఆళ్వార్క్కు విశేషణమాయ్, జ్ఞానభక్త్యాదికళాకిఱ వైష్ణవాలఙ్కారజ్గళాల్ వన్ద అళకై చ్చొల్లిగ్గళాకవుమామ్. (ఎళిల్ కురుకైనాథన్ అవతరిత్త నాళ్) "ఊరుమ్ నాడు ములకముమ్ తమ్మిప్పోలే" ఆక్కవల్లవర్ అవతరిత్త నాళ్. సంసారత్తినిడైయిలే తదుత్తారక రాన ఆళ్వార్ అవతరిత్తాప్పోలే యాయ్త్తు- ఇన్నాళ్కళిన్ ఇడైయిలే ఇన్నాళ్ నమక్కు నేర్పట్టతుమ్. ఆకైయాల్ ఇన్ద పరమరహస్యత్తై "పారోర్ అఱియ ప్పకర్కిన్ఱేన్" ఎన్ఱు తమ్ముడైయ పరమకృపైయాలే వెళియిట్టరుళినారాయ్త్తు.

పదునాల్గవ పాశురం :- మిగిలిన ఆళ్వార్లను అందఱినీ అవయవభూతులుగా కలవారై, వేదాంతార్థాలను అన్నిటినీ తిరువాయ్మొళిరూపంలో ప్రకాశింప జేసినవారు, తిరునగరికి నాథులై ఉండే నమ్మాళ్వార్లు అవతరించిన శ్రీవిశాఖానక్షత్రంయొక్క వైభవాన్ని భూమిలో ఉన్నవారు అందఱూ వినేటట్లు ప్రసిద్ధంగా చెబుతున్నాము – అని అంటున్నారు-

(ఏరార్) ఇత్యాదిగా. ఇంతకుముందు అంతా మాసాల వరుస చెడకుండా క్రమంలో చెప్పినవారు ఇపుడు ఫాల్గునమాసంలో ఆళ్వార్ల అవతారం లేనందువల్ల, చైత్రమాసంలో

మధురకవి యాళ్వార్ల, భగవద్రామానుజుల అవతారం ఉన్నా, ఆళ్వార్లు పదిమంది అవతారక్రమాన్ని చెప్పడానికి ప్రారంభించినవారు కాబట్టి, వానిని విడచి – **"ఏరార్ వైకాశి"** – అని ప్రారంభించి అనుగ్రహిస్తున్నారు. విశాఖకు అతిశయం నిండి ఉండడం అంటే – మాధవమాసం కాబట్టి పుష్పసమయంవల్ల కల్గిన అందాన్ని కల్గి ఉండడం. (ఆళ్వార్లు) అవతరించిన దేశం **"కొత్తలర్ పొళిల్"** (తిరువాయ్–) (గుత్తులు గుత్తులుగా పూలు వికసించే తోటలను), **"కుయిల్ నిన్దార్ పొళిల్"** (కణ్ణినుణ్–10) (కోయిలలు నిలచి శబ్దించే తోటలను) కల్గి ఉన్నట్లే, **"ఏరార్ వైకాశి విశాకమ్"** (అందం నిండిన వైశాఖంలోని విశాఖ) ఇది అయింది. **"ఏరార్"** అనేది **"వైకాశి విశాక"**కు విశేషణంగా చేయవచ్చు. అపుడు – **"శ్రీవిశాఖ త్తిరునాళ్"** అనే రీతిలో కదా దీని సౌందర్యాతిశయం ఉన్నది. అభిమాన స్థలాలు అన్నిటిలోను ఇది పాలు, పండ్లు ఆరగింపు చేసి, పరిపాలించతగిన దివసమై ఉంటుంది. అంటే– **"పాల్ మాఙ్గాయ్"** నివేదనచేయడం. ఇటువంటి దీని గౌరవాన్ని.

(పారోర్ అతియ పుకర్కిన్ఱేన్) – (ప్రసన్న) కులంలోనివారు అందఱు వీరి అవతారం అయిన వైశాఖమాసం విశాఖానక్షత్రంయొక్క వైభవాన్ని తెలిసి ఉజ్జీవించేటట్లు చెబుతున్నాను. దీన్ని అపేక్షించేవారు ఎవరూ లేకపోయినా, వీరి (వరవరమునుల) అభినివేశాతిశయం పల్కించగా పలుకుతున్నారు. ఇక, దీనికంతటికీ కారణం ఇది – అని చెబుతున్నారు.

(శీరారుమ్ ఇత్యాది) – వేదానికి **"శీర్"** (గొప్పతనం) నిండి ఉండడం. అంటే – అపౌరుషేయత్వాదులవల్ల కల్గిన ప్రామాణ్యాన్ని కల్గి ఉండడం. **"శుడర్ మికు శురుది"** (తిరువాయ్–1–1–7) (గొప్పగా ప్రకాశించే వేదాలలో) అనికదా ఆళ్వార్లు అనుగ్రహించారు. లేక, శ్రియఃపతియై, పరబ్రహ్మవాచ్యుడైన సర్వేశ్వరుని స్వరూపరూప గుణాలను ప్రతిపాదించే ఉత్తరభాగం – అని చెప్పవచ్చు. **"యః శ్రుతే రుత్తరం భాగం చక్రే ద్రావిడభాషయా"** (పరాంకుశాష్టకమ్) (ద్రావిడభాషతో ఉపనిషత్తులను అనువదించారు) అని అనదగినదికదా!

(వేదమ్ తమిళ్ శెయ్ద) – వేదాన్ని ద్రావిడంగా చేయడం అంటే – **"ఎయ్దఱ్కరియ మఱైకళై ఆయిరమిన్తమిళాల్ శెయ్దఱ్కులకిల్ వరుమ్ శడకోపనై"** (ఇరామానుశ–18) (తెలిసి కోవడానికి అరుదైన వేదాలను వేయి ద్రావిడ పాశురాలుగా చేయడంకోసం ఈలోకంలోకి వచ్చిన శఠకోపులు) అనేటట్లు వేదం అనేది అధికృతాధికారమై ఉంటుంది. కనుక జీవులందఱికీ అభ్యసించి, ఉజ్జీవించడం అరుదు– అని, సర్వాధికారమై, సర్వోపజీవ్యమై (అందఱికీ అభ్యసించడానికి వీలయినదై), అందఱినీ

ఉజ్జీవింపజేసేదై ఉండేటట్లు ద్రావిడభాషాపదాలతో వేదార్థాన్ని విశదీకరించారు – అని భావం. **"వేఱొన్ఱుమ్ నా నఱియేన్"** (కణ్ణినుణ్–తనియన్) (వేదాలను ద్రావిడీకరించిన నమ్మాళ్వార్లు తప్ప ఇంకొక దైవాన్ని తెలియను) అని, **"అరు మఱైకళ్ అన్దాది శెయ్దాన్"** (తిరువాయ్మొళి తనియన్) (అపూర్వాలైన వేదాలను అన్దాదిగా రచించారు) అని చెప్పబడతగినది కదా!

(మెయ్యన్) వీరు అనుగ్రహించినది అంతా వేదార్థం అనడానికి తగిన ఆప్తి (విశ్వాసం) ఉండే తీరు (ఇది). (ఇది "మెయ్యన్" అనే విశేషణంయొక్క స్వారస్యం.)

(ఎళిల్ కురుకైనాదన్) – **"కురుకూర్ శడకోపన్"** (కణ్ణినుణ్–తనియన్) (కురుకూర్లోని శఠకోపులు) అనే రీతిలో దీనికంతటికీ కారణం ఆ ఊరిలోని జన్మే. ఆ ఊరిలో **"అదిప్పిరాన్"** అయిన ఆదినాథుడు వేంచేసి ఉన్నా, వీరి నాయకత్వమే చెల్లుబాటు అవుతుంది. ఉభయప్రధానం అయిన వ్యవస్థ ఉన్నా, వీరి నాయకత్వాన్నే అతడు నడపించాడు. **"నలనిడై యూర్తి పణ్ణి వీడుమ్ పెఱుత్తి త్తన్ మూవులక్కుమ్ తరుమ్ ఒరు నాయకన్"** (3–10–11) (శేషత్వమనే సంపద నడుమ సంచరించేటట్లు చేసి మోక్షాన్ని ఇచ్చి, తన మూడులోకాలలో అద్వితీయమైన ప్రభుత్వాన్ని ఇస్తాడు) అని తామే అనుగ్రహించారు కదా.

(ఎళిల్ కురుకై) – నగరాలంకారాలను కల్గినదై ఉండడం. అంటే – **"కున్ఱమ్బోల్ మణిమాడఙ్గళ్"** (తిరువాయ్–4–10–1) (పర్వతాలవంటి మణిమయసౌధాల)ను, **"మాడలర్ పొళిల్"** (భవనాలతో ప్రకాశించే తోటల)ను, **"శేర్ తడఙ్గళ్"** సరస్సులతో కూడి ఉండడం, **"ఏర్వళమ్"**ను కల్గినదై ఉంటుందని భావం. **"కట్టెళిల్ తెన్ కురుకూర్"** (తిరువాయ్–6–6–11) (పూర్ణంగా అందంగా ఉండే కురుకూర్) అని అనదగినది కదా (కురుకూర్)! లేక, **"జగదాభరణు"** (పరాంకుశాష్టకం) లైన వకుళాభరణులు అవతరించడంచేత వచ్చిన సొగసు – అనికూడా చెప్పవచ్చు. లేక, **"ఎళిల్"** అన్నది ఆళ్వార్లకు విశేషణమై, జ్ఞానభక్త్యాదులనే శ్రీవైష్ణవాలంకారాలచే వచ్చిన అందాన్ని చెప్పినట్లుగాకూడా కావచ్చు.

(ఎళిల్ కురుకైనాదన్ అవతరిత్త నాళ్) –**"ఊరుమ్ నాడుమ్ ఉలకముమ్ తమ్మైప్పోల్"** (తిరువాయ్–6–7–2) (ఊరు, దేశం, లోకం అంతటిని తమవలె) చేయగల వారు అవతరించిన దినం. సంసారంమధ్యలో దానినుండి చేతనులను ఉద్ధరించేవారైన ఆళ్వార్లు అవతరించినట్లే అయింది – ఈ నక్షత్రాలమధ్యలో నక్షత్రం మనకు లభించడంకూడా. అందువల్ల ఈ పరమరహస్యాన్ని **"పారోర్ అతియ పుకర్కిన్ఱేన్"**

(భూమిలోనివారు అందరూ తెలిసేటట్లు చెబుతున్నాను) అని అంటూ తమ గొప్ప కృపతో అనుగ్రహించిన వారయ్యారు.

15. ఉణ్డో వైకాశి విశాకత్తుక్కొప్పారునాళ్
ఉణ్డో శడకోపర్ క్కొప్పారువర్–ఉణ్డో
తిరువాయ్మొళిక్కొప్పు తెన్కురుకై క్కుణ్డో
ఒరుపార్తని లొక్కు మూర్

వైకాశి విశాకత్తుక్కు = వైశాఖమాసంలోని విశాఖానక్షత్రానికి, ఒప్పు ఒరునాళ్ ఉణ్డో=సాటి అయిన వేఱొక దినం ఉన్నదా, శడకోపర్క్కు = నమ్మాళ్వార్లకు, ఒప్పు ఒరువర్ ఉణ్డో = సమానం అయినవారు ఒకరు ఉన్నారా!, తిరువాయ్మొళిక్కు= తిరువాయ్మొళి అనే దివ్యప్రబంధానికి, ఒప్పు ఉణ్డో = సమానమైన గ్రంథం ఉన్నదా?, తెన్ కురుకైక్కు= సుందరమైన తిరుక్కురుకూర్ నగరానికి, ఒక్కుమ్ = సాటి వచ్చే, ఒరు ఊర్ = ఒక ఊరు, పార్తనిల్ = భూమిలో, ఉణ్డో = ఉన్నదా?

తారం కి మస్తి బత! మాధవమాసి రాధాతుల్యం కి మస్తి శఠకోపసమాన ఏకః ।
కిం వాఽస్తి తద్విదవేదసమః ప్రబన్ధః కిం పత్తనం కురుకయా సమ మస్తి లోకే ॥ 15

పతి నజ్ఞామ్ పాట్టు :– కీళ్ ప్రస్తుతమాన ఆళ్వారుడైయవుమ్, అవతరిత్తరుళిన దేశకాలజ్ఞుడైయవుమ్, అవరరుళిచ్చెయ్త దివ్యప్రబన్ధజ్ఞనిడైయవుమ్ అప్రతిమవైభవత్తై స్వగతమాక ప్పేశి అనుభవిక్కిఱార్.

(ఉణ్డో వైకాశివిశాకత్తుక్కు ఒప్పారునాళ్) సర్వేశ్వరనుమ్ అవన్ విభూతియుమ్ సమృద్ధమాన్ద మజ్గళాశాసనప్పణ్ణ ప్పిఱన్ద తిరువిశాఖత్తిరు నాళుక్కు ఒప్పావతు ఒరు నాళుణ్డో? "నీ పిఱన్ద తిరునన్నాళ్" ఎన్నుమ్బడియాన అన్నాళుమ్ "కృష్ణతృష్ణాతత్వ" జన్మమాన ఇవరవతరిత్త ఇన్నాళుక్కొప్పాకవర్గ్రో? అజ్గ అవన్ పిఱవియిల్ అక్రూరాదికళాన నాల్ వర్ ఇరువరిఱే అనుకూలరాయ్ తిరున్దినతు. ఇజ్గు "తా నహం ద్విషతః క్రూరాన్" ఎన్ఱు తొడఙ్గి "క్షిపామి" ఎన్ఱు అవన్ కైవిట్టవర్కళైయుమ్ "నిన్కణ్ వేట్టై యెఙ్గువిప్పన్" ఎన్నుమ్బడి అవర్కళు క్కభినివేశత్తై ఉణ్డాక్కుమ్బడి అవతరిత్త దివసమిఱే ఇతు.

(ఉణ్డో శడకోపర్ క్కొప్పారువర్) అవతారమే తొడఙ్గి "శఠానాం బుద్ధిదూషక" రాయ్, "సుజ్ఞానఘనపూర్ణ"రాయిరుక్కిఱ ఇవరుడైయ జ్ఞానవైభవత్తుక్కు సదృశరామవర్కళై సర్వలోకత్తిలుమ్ తేడిప్పార్త్తాలు మొరువరై కిట్టువో? అన్నపానాది కళైన్న, పక్వఫలాదికళైన్న, "అప్పాల్ ముతలాయ్ నిన్ఱ అళప్పరియ అరముతె"న్న– ఇవర్గ్రాలే

ధారకాదికళామ్బడి ఇరుక్కిఱ సంసారికళ్ తొడక్కమానార్ "నాట్టారోడియల్ వాళ్గిన్ఱ నారణనై నణ్ణి" "ఎల్లామ్ కణ్ణనె" న్ఱు, "విణ్ణుళారిలు జ్ఞేరియరా" యిరుక్కిఱ ఇవర్క్కొప్పాకమాట్టార్కళిఱే. "నిత్యసూరికళై యెళ్ళిన్ఱ మగ్గ్రైయార్క్కు ఫలసాధన దేవతాన్తరజ్గళిల్ అవర్కళ్ నినైవు పేచ్చిలే తోన్ఱుమ్బడియాయిరుక్కుమ్" ఎన్ఱు ఆచార్యహృదయత్తిలే నాయనార్ అరుళిచ్చెయ్తారిఱే. ఆజ్గనన్ఱిక్కే, నిత్యసూరికళుక్కు "తెళి విశుమ్బు తిరునాడు" ఎన్నుమ్బడి భగవదనుభవత్తుక్కు ప్పాజ్గాయిఱే అద్దేశ మిరుప్పతు. ఇతు "విణ్ణుళార్ పెరుమాళ్కుడిమై శెయ్వారైయుమ్ శెఱు మైమ్బుల నివై" ఎన్నుమ్బడి "ఇరుళ్ తరు మాఞాల" మాకైయాలే భగవదనుభవత్తుక్కు మేట్టుమైడైయాయిఱే ఇరుప్పతు. ఇప్పడి ఇరుక్కిఱ ఇస్సంసారత్తిలే భగవదభవమే యాత్రైయా యిరుప్పార్ ఇవరొరు వరుమేయిఱే యుళ్ళతు. ఆకైయిఱే "సుదుర్లభ" మాయ్త్తు. "మాఱుళతో ఇమ్మణ్ణిన్ మిశైయే" ఎన్ఱుమ్, "ఇని యావర్ నికర్ నల్ వానత్తే" ఎన్ఱుమ్ ఉభయవిభూతియిలుమ్ తమక్కొప్పావర్ ఇల్లామైయై తమ్ తిరువాయాలే అరుళిచ్చెయ్తారిఱే. ఇప్పడి శడకోపనెన్నాల్ ఎల్లార్క్కుమ్ తలైమేలారాయ్ నాడడజ్గ క్కైయెడుక్కుమ్బడి మహాత్మావాన ఇవర్ అవతరిత్త ఇమ్మహానక్షత్రత్తుక్కుమ్, ఇవర్క్కుమ్ ఒప్పిల్లావిట్టాల్, ఇవరుడైయ "వాఙ్మయ" మాన తిరువాయ్మొళిక్కుమ్, ఇవర్ అవతరిత్త దేశత్తుక్కుమ్ ఒప్పు త్తానుణ్డో ఎన్న, అతువు మిలై ఎన్గిఱార్.

(ఉణ్డో తిరువాయ్మొళిక్కొప్పు తెన్కురుకైక్కుణ్డో ఒరుపార్తనిలొక్కుమూర్) ఎన్ఱు.

(ఉణ్డో తిరువాయ్మొళిక్కొప్పు) "తిరుమాలాల్ అరుళ" పెగ్గ్రవరాయ్, "తిరుమాలవన్ కవి" యాన ఇవర్ "మొళిపట్టోడు" మెన్నుమ్బడి అనుభవపరీవాహత్తాలే "అవావి లన్దాదికళా లివై యాయిరముమ్" ఎన్నవేణ్డుమ్బడి ఇవరుడైయ భక్తిబలాత్కారత్తాలే అవతరిత్త తిరువాయ్మొళిక్కు ధర్మవీర్యజ్ఞానాదికళ్ అడియాక ఉణ్డాన హర్షవచనజ్గళిల్, అరుళిచ్చెయలిల్ సారమా యిరుక్కిఱ ఇతుక్కొప్పాకవర్గ్రో? ఇతై ఒళ్గిన్ఱ అల్లాదవై ఎల్లామ్ కడలోశైయొపాతి ఎన్నుక్కుడవతిఱే. ఆకైయాలే "అరుళ్ కొణ్డు ఆయిరమిన్ఱమిళ్ పాడినాన్" ఎన్నుమ్బడి అవరరుళాలే అవతరిత్త ఇతు అసదృశమాయిరుక్కు మెన్ఱపడి.

(తెన్ కురుకై క్కుణ్డో ఒరుపార్తనిలొక్కు మూర్) ఆళ్వార్క్కు ఒప్పారువరు ముభయవిభూతియిలు మిల్లాతాప్పోలే ఇవ్వూర్క్కు ఒప్పావతు ఓరూరు మిలై యెన్నై. పతినెణ్భూమియిలుమ్ తేడిప్పార్త్తాలుమ్ కురుకైపళమ్బతిక్కు ఒప్పావతు ఓరూరుణ్డో? ఉణ్డాకిల్ "తిరునాడు వాళి తెన్కురుకై వాళి" ఎన్ఱు – అవన్ నాట్టై ఒప్పు చ్చొల్లు మిత్తనై. "తిరునగరిక్కు ఒప్పారియుణ్డో ఉలకిల్" ఎన్నక్కడవతిఱే. ఆగ్గ్రిల్ త్తుత్తైయిలూరిలుళ్ళ వైషమ్యమ్ వాచామగోచర" మెన్ఱిఱే అరుళిచ్చెయ్తతు.

(తెన్ కురుకై) సంసారత్తుక్కాభరణమాన ఊర్. "నల్లార్ పలర్ వాళ్ళుమ్ కురుకూర్" ఎన్నుమ్, "శయ పుకళ్ళార్ పలర్ వాళ్ళుమ్ తడఙ్కురుకూర్" ఎన్నుమ్ శొల్లుమ్బడి "పెరియ వణ్ కురుకూరా"న శ్రీనగరియిలే. అన్టిక్కే, తెఙ్కుదిక్కిలే యుణ్డానతెన్నవుమామ్. ఇత్తాల్– తిరునక్షత్రత్తినుడైయవుమ్, తిరువవతరిత్త ఆళ్వార్ వు డైయవుమ్, తిరువాయ్ మొళినుడైయవుమ్, తిరునగరినుడైయవుమ్ ఉపమాన రాహిత్యత్తాల్ వన్ద ఆధిక్యత్తై ఉపపాదిత్తరుళినారాయ్త్తు. ఇన్ద విశాఖనక్షత్రత్తాన్ రాజర్షికళాన ఇక్ష్వాకుక్కళుడైయ ముక్ష మెన్ను ఇక్ష్వాకువంశప్రభావజ్ఞరాలే వివక్షితమాకైయాలుమ్, "ముషిం జుషామహే" ఎన్నుమ్బడి ఇవ్వాళ్వార్క్కు మతువే జన్మర్క్షమాయ్త్తు.

పదిహేనవ పాశురం:– పూర్వం ప్రస్తుతింపబడ్డ ఆళ్వార్లయొక్క, వారు అవతరించిన దేశకాలాలయొక్క, వారు అనుగ్రహించిన దివ్యప్రబంధాలయొక్క సాటి లేని వైభవాన్ని (ఇపుడు) స్వగతంగా పల్కి అనుభవిస్తున్నారు.

(ఉణ్డో వైకాశి విశాకత్తుక్కు ఒప్పు ఒరునాళ్) – సర్వేశ్వరుడూ, అతని విభూతికూడా సమృద్ధికి పొందేటట్లు మంగళాశాసనాన్ని చేయడంకోసం (ఆళ్వార్లు) అవతరించిన శ్రీవిశాఖానక్షత్రానికి సాటి ఇంకొకటి ఉన్నదా? **"నీ పిఱన్ద తిరుననాళ్"** (పల్లాణ్డు) (నీవు అవతరించిన గొప్పదివసం) అనేటట్లున్న ఆ నక్షత్రంకూడా **"కృష్ణతృష్ణాతత్త్వ"** (శ్రీరంగరాజ స్తవం–పూర్వ) (శ్రీకృష్ణుని విషయంలోనే తృష్ణ మూర్తీభవించిన) స్వరూపులైన వీరు అవతరించిన ఈ నక్షత్రానికి సాటి అవుతుందా? అక్కడ అతని జన్మలో అక్రూరాదులైన నల్గురు, ఇద్దఱే కదా (కొద్దిమందే) అనుకూలురై సంచరించారు. ఇచట **"తా నహం ద్విషతః క్రూరాన్"** (గీత–16–19) (నన్ను ద్వేషించే క్రూరులను) అని ప్రారంభించి **"క్షిపామి"** (నరకాలలోకి తోస్తాను) అని అంటూ అతడు చేయివిడచినవారినికూడా **"నిన్ కణ్ వేట్టై ఎళ్ళువిప్పన్"** (తిరువిరు–96) (నీపట్ల భక్తిని కలుగజేస్తాను) అనేటట్లు వారికి గొప్ప అభినివేశం కలిగేటట్లుగా అవతరించిన దివసంకదా ఇది.

(ఉణ్డో శడకోపర్క్కొప్పురువర్) – అవతారం మొదలుకొని **"శఠానాం బుద్ధిదూషకు"** (పరాంకుశాష్టకం) (శఠుల వాదాలను నిరసించేవారై) లై **"సుజ్ఞానఘనపూర్ణులై"** ఉంటే వీరి జ్ఞానవైభవానికి సాటివచ్చేవారిని అన్ని లోకాలలోను వెదకిచూచినా ఎవరైనా ఒకరిని విన్నామా? అన్నపానాదులు కాని, పక్వాన్నపలాదులు కాని **"అప్పాల్ ముదలాయ్ నిన్ట అళప్పిఱ అరముతు"** (తిరునెడు–14) (పరమపదంలో ఉభయవిభూతులకు మూలభూతుడై ఉండేవాడు, స్వరూపగుణవిభూతులలో అంతులేనివాడు, అరుదైన అమృతంవంటివాడు) కాని– వీటిని ధారకంగా కల్గినవారై ఉన్న సంసారులు మొదలైన వారి– **"నాట్టారోడు ఇయల్ ఒళిన్ద నారణనై నణ్ణి"** (తిరువాయ్–10–6–2)

(లోకంలోనివారి స్వభావాన్ని వీడి, నారాయణుని ఆశ్రయించి), **"ఎల్లామ్ కణ్ణన్"** (తిరువాయ్–6–7–1) (అన్నీ శ్రీకృష్ణుడే) అనే వీరు, **"విణ్ణులారిలుమ్ శీరియర్"** (తిరువిరు–79) (నిత్యసూరులుకంటే అధికులు) కదా! నిత్యసూరుల కంటే మిగిలిన వారికి **"ఫలసాధన దేవతాన్తరజ్ఞళిల్ ఇవర్కళ్ నినైవు పేచ్చిలే తోన్ట్టుబ్బడియా యిరుక్కుమ్"** (ఫలం, సాధనం, అన్యదేవతలను గూర్చిన దివ్యసూరుల భావన వారి మాటలలో తెలుస్తుంది) అని ఆచార్యహృదయంలో (62) నాయనార్ అనుగ్రహించారుకదా. ఆవిధంగా కాకుండా, నిత్యసూరులకు **"తెళి విశుమ్బు తిరునాడు"** (తిరువాయ్– 9–7–6) (నిర్మలాకాశంలోని పరమపదం) అనేటట్లు భగవదనుభవానికి అనుకూలంగాకదా ఆ దేశం ఉంటుంది. ఇది **"విణ్ణుళార్ పెరుమాళ్కుడిమైశెయ్వారైయుమ్ శెఱు మైమ్బుల నివై"** (తిరువాయ్–7–1–6) (పరమదంలో ఉండే నిత్యసూరుల నాథునకు కైంకర్యం చేసేవారినికూడా బాధించే పంచేంద్రియాలివి) అనేటట్లు **"ఇరుళ్ తరు మా ఞాలమ్"** (తిరువాయ్–10–6–1) (అజ్ఞానాన్ని కల్గించే విశాలమైన భూమి) కాబట్టి భగవదను భవానికి మెట్టదేశంగాకదా ఉంటుంది. ఈ విధంగా ఉండే సంసారంలో భగవదనుభవమే జీవనయాత్రగా కలవారు ఒకరు ఇద్దరేకదా ఉన్నారు. అందువల్ల దుర్లభమైనది. **"మాఱుళదో ఇమ్మణ్మిశైయే"** (తిరువాయ్– 6–4–10) (ఈలోకంలో నాకు సాటి ఉన్నదా) అని, **"ఇని యావర్ నికర్ నల్వానత్తే"** (తిరువాయ్–4–5–8) (ఇక పరమపదంలోను నాకు ఎవరుసాటి?) అని, ఉభయవిభూతులలోను తమకు సాటి ఎవరు లేకపోవడాన్ని తమ నోటితోనే పలికారు కదా! ఈవిధంగా శఠకోపులు అంటే – అందఱికీ మించినవారై, లోకం అంతా చేతులెత్తి నమస్కరించేటట్లు మహాత్ములైన వీరు అవతరించిన ఈ మహానక్షత్రానికి, వీరికి ఒప్పు లేకపోతే, వీరి **"వాఙ్మయమ్"** (తిరువాయ్మొళి తనియన్) అనే తిరువాయ్మొళికీ, వీరు అవతరించిన దేశానికీ సాటిఉన్నదా? అంటే, అదికూడా లేదంటున్నారు–

(ఉణ్డో తిరువాయ్మొళిక్కు ఒప్పు తెన్గురుకైక్కుణ్డో ఒరుపార్తనిలొక్కుమూర్) అని అంటూ.

(ఉణ్డో తిరువాయ్మొళిక్కొప్పు)– "తిరుమాలాల్ అరుళ్" (తిరువాయ్–8–8–11) (శ్రియఃపతిచే అనుగ్రహింపబడ్డ) పొందినవారై, **"తిరుమాలవన్ కవి"** (తిరువిరు–48) (శ్రియఃపతి కవి) అయిన వీరు **"మొళిపట్టోడుమ్"** (తిరువాయ్–8–10–5) (శబ్ద స్వరూపమై ప్రవహించే తిరువాయ్మొళి అనే అమృతం) అనేటట్లు అనుభవపరీవాహంగా **"అవావి లన్దాదికళా వివై యాయిరమ్"** (తిరువాయ్–10–10–11) (పరభక్తి వల్ల అంతాదిరూపంగా ప్రవహించిన ఈ వేయిపాశురాలు)

అనేటట్లు వీరి భక్తి బలాత్కారంచేత అవతరించిన తిరువాయ్‌మొళికి. ధర్మవీర్యజ్ఞానాదుల మూలంగా ఏర్పడిన ఋషుల హర్షవచనాలు ఆళ్వార్ల శ్రీసూక్తుల సారంగా ఉండే దీనికి సాటి అవుతాయా? వీటికంటే వేఱయినవి అన్నీ సముద్రఘోషవంటివి – అని అనదగినవి కదా! అందుచేత, **"అరుళ్ కొణ్డాయిర మిన్తమిళ్ పాడినాన్"** (కణ్ణినుణ్–8) (కృపతో వేయి తీయని పాశురాలను పాడారు) అనేటట్లు వారి అనుగ్రహం చేత అవతరించిన ఇది సాటి లేనిదిగా ఉంటుందని భావం.

(తెన్గురుకైక్కుణ్డో ఒరు పార్తనిలొక్కుమూర్) – ఆళ్వార్లకు సాటి ఒక్కరుకూడా ఉభయవిభూతులలోను లేనట్లే, ఈ ఊరికి ఒప్పు అయిన ఊరు ఏదీ లేదని భావం. **"పదినెణ్ పూమియిలుమ్ తేడి ప్పార్త్తాలుమ్ కురుకై వళమ్బతి క్కొప్పావతు ఓరూరుణ్డో?** (భూమిలో వెదకి చూచినా సారవంతమైనకురుకాపురి అనే క్షేత్రానికి సాటి అయిన ఊరు ఉన్నదా?), ఉంటే, **"తిరునాడు వాళ్ది తెన్ కురుకూర్ వాళ్ది"** (ఇయల్ శార్ఙ్గ) (పరమపదానికి మంగళం, దక్షిణదేశంలోని అందమైన తిరుక్కురుకూర్‌కు మంగళం) అని అన్నట్లు అతని (పరమపదనాథుని) దేశం సాటివస్తుంది అంతే! ఈ తిరునగరి **"తిరునకరిక్కొప్పారి యుణ్డో వులకిల్"** (తిరునగరికి సాటి అయినది ఈ లోకంలో ఉన్నది) అనదగినదికదా! **"ఆర్ న్రిల్ తుత్తైయిల్ ఊరిలుళ్ళ వైషమ్యమ్ వాచామగోచరమ్"** (తామ్రవర్ణీ నదీతీరంలోని ఊరు అయిన తిరునగరిలోని వైలక్షణ్యం మాటకు అందనిది) అనికదా ఆచార్య హృదయంలో చెప్పబడింది.

(తెన్ కురుకై) – సంసారానికి ఆభరణం అయిన ఊరు ("తెన్" అనే విశేషణ స్వారస్యం ఇది). **"నల్లార్ పలర్ వాళ్వుమ్ కురుకూర్"** (తిరువాయ్–10–8–11) (సత్పురుషులు పలువురు నివసించే కురుకూర్) అని, **"శయ ప్పుకళ్వార్ పలర్ వాళ్వుమ్ తడమ్ కురుకూర్"** (తిరువాయ్–3–1–11) (జయకీర్తిని కల పలువురు శ్రీవైష్ణవులు గుణంగా వేంచేసి ఉంటే విశాలమైన కురుకాపురి) అని చెప్పే రీతిలో **"పెరియ వణ్ కురుకూర్"** (తిరువాయ్–8–1–11) (గొప్ప సంపదను కల కురుకూర్) అయిన శ్రీనగరం కదా! లేక, దక్షిణదిశలో ఉన్నది అని కూడా చెప్పవచ్చు. ఇందువల్ల తిరునక్షత్రంయొక్క, అవతరించిన ఆళ్వార్ల యొక్క, తిరువాయ్‌మొళియొక్క, తిరునగరియొక్క, సాటిలేనితనంవల్ల వచ్చిన గొప్పతనాన్ని ఉపపాదించినవారయ్యారు. ఈ విశాఖానక్షత్రం రాజర్షి అయిన ఇక్ష్వాకువులయొక్క నక్షత్రం కనుక ఇక్ష్వాకువంశప్రభావాన్ని తెలిసినవారికి వివక్షితం అయినందువల్ల **"ఋషిం ఋషామహే"** (పరాంకుశాష్టకం) (ఋషి అయిన నమ్మాళ్వార్లను ఉపాసిస్తున్నాను) అనే రీతిలో ఈ ఆళ్వార్లకు ఇదే జన్మనక్షత్రం అయినది.

16. ఇన్ఱై ప్పెరుమై యఱిన్దిలైయో యేళ్ ఏళై నెఞ్చే!
ఇన్ఱైక్కెన్ఱేన్ర మెనిలురైక్కేన్–నన్ఱిపునై
పల్లాణ్డు పాడియ నమ్ పట్టర్‌పిరాన్ వన్దుదిత్త
నల్లానియిఱ్ఱోదినాళ్

ఏళ్ ఏళై = చపలం అయిన, నెఞ్చే = మనసా!, ఇన్ఱై ప్పెరుమై = ఈ దినంయొక్క మహిమను, అఱిన్దిలైయో = తెలిసికోలేదా?, ఇన్ఱైక్కు =ఈదినానికి, ఏన్ర మెన్ ఎన్నిల్= మహిమేమి? అని అంటే, ఉరైక్కేన్= చెబుతున్నాను, నన్ఱి= మంచి అనేది, పునై = చేరి ఉన్న, పల్లాణ్డు= తిరుప్పల్లాణ్డు అనే దివ్యప్రబంధాన్ని, పాడియ= పాడినవారై, నమ్= మనలను ఉద్ధరించినవారైన, పట్టర్ పిరాన్= పెరియాళ్వార్లు అనేవారు, వన్దు= పరమపదం నుండివచ్చి, ఉదిత్త= ఉదయించిన, నల్= విలక్షణం అయిన, ఆనియిల్= ఆనిమాసంలోని, శోది నాళ్ = స్వాతీనక్షత్రంసుమా!

అద్య ప్రభావ మపి మానస! కిం న వేత్సి కోఽస్య ప్రభావ ఇతి చేత్ప్రతిపాదయామి।
పల్లాణ్డుగానపరభట్టపతేః ప్రసూతిః స్వాతీ కిలాద్య మిహిరే మిథునం ప్రపన్నే।। 16

పతినాఱామ్ పాట్టు :– ఇనిమేల్, "ఆళ్వార్‌కళెల్లారైయుమ్బొల్లర్ పెరియాళ్వార్" ఎన్నుమ్బడియాన ప్రభావత్తైయుడైయరాన పెరియాళ్వార్ వైభవత్తై ప్పెరుక్క అఞ్జుపాట్టాలే. అరుళిచ్చెయ్‌వతాక క్కోలి, అతిల్ ఇప్పాట్టిలే తిరుప్పల్లాణ్డుముఖత్తాలే జగత్తై ఉజ్జీవిప్పిత్తరు ళిన ఇవర్ అవతరిత్తరుళిన ఆనితనిల్ శోతియునుడైయ అతిశయత్తై తమ్ తిరువుళ్ళత్తైమ్ క్కుఱిత్తు అరుళిచ్చెయ్‌కిఱార్.

(ఇన్ఱై ప్పెరుమై అఱిన్దిలయో యేళ్ ఏళై నెఞ్చే) కీళ్ చ్చొన్న తిరునక్షత్రఙ్గళుక్కుమ్ ఇన్ద తిరునక్షత్రత్తుకుమ్ వాశి అఱియామల్ అవర్ న్రిలే చాపలమ్పణ్ణి ప్పోరుకిఱ మనస్సే? అవర్‌కళిలుమ్ ఇవర్‌క్కు "పర్వతపరోణుమోట్టై వాశి" యుణ్డానాల్, నాళిన్బెరుమైయై యుమ్ అవ్వోపాతి వాశి యుణ్డెన్ఱు అఱియవేణ్డావో? అఱియామైక్కు హేతు ఉన్ ఏళైత్తనమితే! ఆకిల్, ఇన్ఱైక్కు ఇదుక్కేన్ర మ్ ఎన్నెన్బాయాకిల్, ఇతిన్ నెదువాశి అఱిన్దిరుక్కిఱ నాఞ్జొల్ల క్కేళ్.

(నన్ఱి పునై ఇత్యాది). అతావతు – అకాలకాల్యమాన దేశత్తి అస్థానే భయశఙ్కికళాన "అయర్ వఱు మమరర్‌కళా"లే అనవరతమఙ్గళాశాసన మ్పణ్ణప్పడుకిఱ వస్తు కలిసామ్రాజ్యమ్పణ్ణుకిఱ సంసారత్తిలే ఎదిరమ్బు కోర్‌ప్పారాయిరుక్కిఱ ప్రతికూలర్‌నడువే అతిసుకుమారమాన దివ్యమఙ్గళవిగ్రహత్తుడనే చక్షుర్విషయమాక త్తోన్ది అరుళువతే! ఎన్ను వయిఱు పిడిత్తు, 'ఆనైమేల్ కిడన్ద మణికళై త్తాళమాక క్కొణ్డు' అత్తలైక్కు అతిశయమామ్బడి

త్తిరుప్పల్లాణ్డు పాడిన నమ్ముడైయ నాథరాన భట్టనాథర్ వన్దవతరిత్త విలక్షణమాన జ్యేష్ఠమాసత్తిల్ స్వాతినక్షత్రమాయ్త్తు. ఆకైయాల్, సర్వాతిశయమాన ఇతిన్ వైభవత్తై అఱిన్దు ఆతరిప్పాయాక. "నన్ని పునై" ఎన్ఱ నన్నియై పునైన్దిరుక్కిఱ పల్లాణ్డెన్ఱతల్. నన్నియై అవనుక్కు పునైకిఱ పల్లాణ్డెన్ఱతల్. "తాన్ మఙ్గలమాతలాల్" ఎన్ఱుమ్, "పల్లాణ్డెన్ఱ కాప్పిడు" మెన్ఱుమ్ శొల్లక్కడవతిఱే. పునైతల్–బన్ధిత్తల్. "పట్టర్పిరాన్" ఎన్ఱైయాలే పరస్వరూపత్తై ఇతరనిరసనపూర్వకమాక స్థాపిత్తపడి శొల్లిగ్గ్రన్ఱు. "పల్లాణ్డు పాడియ" ఎన్ఱైయాలే దివ్యమఙ్గళ విగ్రహత్తై ప్పరిన్దు నోక్కిన పడి శొల్లిగ్గ్రన్ఱు. ఇత్తాల్–ఈశ్వరనుడైయ స్వరూపరూపాదికళెల్లా మాళ్వారధీన మెన్ఱతాయ్త్తు.

పదహారవ పాశురం:– ఇకపై, **"ఆళ్వార్కళ్ ఎల్లారైయుమ్ పోలల్లర్ పెరియాళ్వార్"** (ఆళ్వార్ల అందఱివంటివారు కారు పెరియాళ్వార్లు) అనే రీతిలోని ప్రభావాన్ని కలవారైన పెరియాళ్వార్ వైభవాన్ని విస్తృతంగా అయిదు పాశురాలలో అనుగ్రహించదలచి, అందులో ఈ పాశురంలో తిరుప్పల్లాణ్డుద్వారా లోకాన్ని ఉజ్జీవింపజేసిన వీరు అతరించిన జ్యేష్ఠమాసంలోని స్వాతియొక్క అతిశయాన్ని తమ మనస్సును ఉద్దేశించి అనుగ్రహిస్తున్నారు.

(ఇన్నై ప్పెరుమై యఱిన్దిలయో ఏళ్గై నెఞ్జే) – పూర్వం పల్కిన తిరునక్షత్రాలకు, ఈ నక్షత్రానికి వ్యత్యాసం తెలియకుండా, వాటిలో చాపల్యాన్ని కల్గి ఉండే మనస్సా! వారికంటే (మిగిలిన ఆళ్వార్లకంటే) వీరికి **"పర్వతపరమాణు వోట్టై వాశి"** (పర్వత – పరమాణుల మధ్య ఉండే అంతరం వంటిది) ఉన్నట్లయితే, నక్షత్రాల గౌరవంలోకూడా అంతటి తారతమ్యం ఉన్నదని తెలియవద్దా! తెలియకపోవడానికి హేతువు మూఢత్వమే కదా! అయితే దీనికి గౌరవం ఏమి? అని అన్నావంటే, దీని గొప్ప తారతమ్యాన్ని తెలిసిన నేను చెబుతున్నాను విను.

(నన్ని పునై ఇత్యాది) – అంటే – కాలపరిణామం లేని దేశంలో అస్థానే భయశంకను కలవారైన **"అయర్వఱు మమరర్కళ్"** (తిరువాయ్–1–1–1) (మఱపులేని నిత్యసూరులు) చేత నిరంతరం మంగళాశాసనం చేయబడే వస్తువు (భగవానుడు) కలి సామ్రాజ్యాన్ని చేసే సంసారంలో ఎదురుబాణాన్ని సంధించే (వ్యతిరేకంగా ప్రవర్తించే) వారై ఉండే ప్రతికూలురమధ్య అతిసుకుమారం అయిన దివ్యమంగళవిగ్రహంతో కంటికి కనుపించేటట్లు అవతరించడమా! – అని కడుపు పట్టుకొని (భయపడి) **"అనైమేల్ కిడన్ద మణికళై తాళ మాకక్కొణ్డు"** (గజంపైన ఉన్న గంటలను తాళాలుగా చేసికొని) ఆ తలకు (భగవానునకు) అతిశయం (మంగళం) కల్గేటట్లు తిరుప్పల్లాణ్డుపాడిన మన నాథులైన భట్టనాథులు వచ్చి అవతరించిన, విలక్షణం అయిన జ్యేష్ఠమాసంలోని స్వాతీ

నక్షత్రం. అందువల్ల సర్వాతిశయం అయిన దీని వైభవాన్ని తెలిసి ఆదరించు. **"నన్ని పునై"**– అంటే శుభాన్ని కల్గిన పల్లాణ్డు – అని కాని, అతనికి మంగళాన్ని కల్గించే పల్లాణ్డు– అని కాని అర్థం. **"తాన్ మఙ్గలమాతలాల్"** అని, **"పల్లాణ్డెన్ఱ కాప్పిడుమ్"** అని చెప్పబడుతున్నది కదా! **"పునైతల్"** – బంధించడం. **"పట్టర్ పిరాన్"** అని అనడం చేత పరమాత్మస్వరూపాన్ని ఇతరమతనిరసనంచేయడం ద్వారా స్థాపించిన తీరు చెప్పబడింది. **'పల్లాణ్డు పాడియ'**– అని అనడంచేత దివ్యమంగళవిగ్రహాన్ని భక్త్యతిశయంతో కాపాడిన తీరు చెప్పబడింది. ఇందువల్ల ఈశ్వరుని స్వరూపరూపాదులన్నీ ఆళ్వార్ల అధీనమని చెప్పినట్లయింది.

17. మానిలత్తిల్ మున్నుమ్ పెరియాళ్వార్ వన్దుదిత్త
ఆనితన్నిల్ శోదియెన్ఱాలాదరిక్కుమ్ – ఞానియరు–
క్కొప్పొరువరిలై యివ్వులకుతనిలెన్ఱు నెఞ్జే!
ఎప్పొళుదుమ్ శిన్దిత్తిరు

నెఞ్జే = ఓమనసా!, మా=గొప్ప, నిలత్తిల్= భూమిలో, మున్= పూర్వమే, నమ్= మనకు స్వామి అయిన, పెరియాళ్వార్ = భట్టర్ పిరాన్ అనేవారు, వన్దు ఉదిత్త=వేంచేసి, అవతరించిన, ఆని తన్నిల్ = ఆనిమాసంలో వచ్చిన, శోది ఎన్ఱాల్ = స్వాతీ నక్షత్రం అని అంటే, ఆదరిక్కుమ్ = ఆదరించే, ఞానియరుక్కు = జ్ఞానులకు, ఒప్పు = సమానులైనవారు, ఇవ్వులకుతనిల్ = లోకంలో, ఒరువర్ ఇల్లై = ఒక్కరూ లేరు, ఎన్ఱు = అని ఈ విధంగా, ఎప్పొళుదుమ్ = ఎల్లప్పుడూ, శిన్దిత్తు ఇరు = వారినే అనుసంధిస్తూ ఉండు.

భట్టాధిపోదయ ఇహైత్యధిశుక్రమాసం స్వాతీం య ఆర్ద్రహృదయా ముహు రాద్రియన్తే।
తేషాం న సన్తి సదృశా జగతీతి చేత శ్చిన్తా మిమా మనుకలం పరిబృంహయేథాఃǁ 17

పతినేళామ్పాట్టు :– ఇని, ఇత్తిరునక్షత్రమెన్ఱాల్ ఇతినేగ్గ్రన్ఱ మఱిన్దు అతరిక్కుమ్ జ్ఞాతాక్కళినుడైయ అన్ద ఉపమానరాహిత్యముఖత్తాలే ఇతిన్ వైభవత్తై అరుళిచ్చెయ్కిఱార్.

(మానిలత్తిల్ మున్నుమ్పెరియాళ్వార్ వన్దుతిత్త) ఇమ్మహాపృథివిలే నమ్ముడైయ సత్తాదికళుక్కు కారణమామ్బడి పూర్వజరాయ్ వన్దవతరిత్త. అవతరిక్కుమవరుడైయ పెరుమైక్కు ఈడామ్బడియాయ్త్తు పడి – (భూమి) "నమ్ పెరియాళ్వా" రెన్ఱుమ్, "నమ్ పట్టర్ పిరా" నెన్ఱు మివర్క్కు ఇవ్విషయత్తిలుణ్డాన భావబన్ధ మిరుక్కిఱపడి.

(వన్దుతిత్త) తమ్ముడైయ సత్తాదిళేయన్దిక్కే, నమ్ముడైయ సత్తాదికళుమ్ మఙ్గళాశాసనత్తాలే యామ్బడి అత్తై త్తిరుప్పల్లాణ్డు ముఖేన వెళియిట్టు, తమ్ముడైయయాత్రైయే నమక్కెల్లార్క్కుమ్ యాత్రైయాక్కి నడత్తిప్పోరుమవర్ వన్దవతరిత్త.

(ఆనితన్నిల్ శోతి యెన్దాల్ ఆతరిక్కుమ్) ఇప్పుడి మఙ్గళాశాసనపరరాన ఇవరవతరిక్కై యాయ్త్తు. ఇత్తై ఆదరిక్కైక్కుడి. అల్లాత తిరునక్షత్రఙ్గళిల్వైత్తుక్కొణ్డు శ్రేష్ఠరాన ఇవరవతరిత్త జ్యేష్ఠమాసత్తిల్ స్వాతియాకిఱ తిరునక్షత్ర మెన్దాల్ మేల్ విళున్ద ఆదరిక్కుమ్ జ్ఞాతాక్కళుక్కు సదృశరావార్‌రిలై. (ఆదరిక్కుమ్ ఞానియర్‌క్కు) ఆతఱియాత అఞ్ఞరొప్పాకవల్లర్‌కళో? జ్ఞాతాక్కళ్ వైభవ మఱిన్దు ఆతరిక్కైయిఱే జ్ఞానఫలమ్.

(ఒప్పోరిలై ఇవ్వులకు తనిల్) పరన్ద ఉలకమాన ఇజ్జగత్తెల్లామ్ తేడిప్పార్‌త్తాలుమ్ మఙ్గళాశాసనపరర్ మాహాత్మ్య మఱిన్దు ఆతరిత్తు పోరుమ్ మహాత్మాక్కళు క్కుపమాన మావార్ ఒరువరు మిలై. ఉణ్డాకిల్ అవ్వులకిలేయాయ్త్తుళ్ళతు. అవర్‌కళ్ తామ్ దివ్యజ్ఞానోపపన్నరాయిఱే యిరుప్పతు. ఆకైయాల్, మఙ్గళాశాసనపరర్ వాశియఱియు మవర్‌కళై అఱిన్దు ఆతరిత్తుపోరువార్‌కళిఱే! ఇప్పుడి యాకైయాల్ ఇఙ్గివర్‌కళుక్కు సమానరిలై. ఎన్ఱు.

(నెఞ్జే! ఎప్పోత్తుమ్ శిన్దిత్తిరు) తదీయవైభవాభిజ్ఞమాన నెఞ్జే! ఇప్పోదు నాఞ్జొన్న అర్థమ్ కేట్టు, ఇతొన్ఱెన్ఱు సర్వకాలత్తిలుమ్ బుద్ధిపణ్ణిప్పోరు. కిట్టాతతొన్ఱు కిట్టుమెన్ఱు భ్రమిక్కవేణ్డా. ఇత్తాల్– ఆళ్వార్‌క్కు ఒప్పిల్లా తాప్పోలేయాయ్త్తు ఇవర్‌కళుక్కు మొప్పిల్లాతపడి. ఇవ్వాళ్వార్ తామ్ "జ్ఞానచ్చుడర్" విషయత్తిలే నీరాట్టి, పూచ్చూట్టి, కాప్పిట్టాఱ్పోలే, పెరియతిరుమలై నమ్బియుమ్, "శుమన్దు మామలర్ నీర్ శుడర్ తూపజ్కొణ్డె" న్నుమ్బడి "ఎళిల్ కొళ్ శోతి" విషయత్తిలే "ఒళివిల్ కాలత్తిల్" పడియే అడిమై శెయ్తు పోరుకైయాల్ అవరుడైయ శోతియే ఇవరవతారత్తుక్కు అనురూపమాన శోతియాయ్త్తు. అవ్వళవుమన్ఱిక్కే, "తూణాయదనూదరియాయ్ వన్దు తోన్ఱి", "జ్వలన్త" మెన్నుమ్బడియాయ్, అవర్ తిరువారాధనమాయ్ పోరుమవర్‌క్కుమ్ శోతియిఱే. స్వాతినక్షత్రన్దాన్ దేవగణమాయ్, జ్యోతిరూపమాయిఱే యిరుప్పతు. "త్రేతాయా మాదికల్పే కిల కమలయుగే మాధవే మాసి పక్షే శుక్లే సాధ్యే చ యోగే వణిజసుకరణే భూతతిథ్యాం మరుద్భే, మన్దే వారే ప్రదోషే కనకకశిపుసంహారహేతో ర్జనిత్వా" ఎన్నక్కడవతిఱే. ఇతువుమ్ ముప్పిరియూట్టిన తిరునక్షత్రమాయిరుక్కుమ్.

పదిహేడవ పాశురం :– ఇక, ఈ (స్వాతి) తిరునక్షత్రమనగానే దీని గౌరవాన్ని తెలిసి ఆదరించే జ్ఞానుల ఆ ఉపమానరాహిత్యాన్ని తెలుపడంద్వారా మూలంగా దీని వైభవాన్ని తెలుపుతున్నారు.

(మానిలత్తిల్ మున్ నమ్ పెరియాళ్వార్ వన్దుదిత్త) ఈ మహాపృథివిలో మన సత్తాదులకు కారణం అయేటట్లు ముందుగా వచ్చి అవతరించిన. అవతరించే వారి గౌరవానికి తగినదిగా అయినది. **"పడి".** (భూమి). **('మా'** అనే విశేషణంయొక్క అర్థం

ఇది). **"నమ్ పెరియాళ్వార్"** అని, **"నమ్‌పట్టర్‌పిరాన్"** అని (అనడం) – వీరికి (వరవరమునులకు) ఈ విషయంలో (పెరియాళ్వార్ల విషయంలో) ఉన్న భావబంధం (ప్రేమ) తెలుపబడింది.

(వన్దుదిత్త) – తమ సత్తాదులే కాక, మన సత్తాదులుకూడా మంగళాశాసనం చేతనే కలిగేటట్లు దానిని తిరుప్పల్లాణ్డుద్వారా వ్యక్తంచేసి, తమ యాత్రే మనకందఱికీ యాత్రగా చేసి, (మంగళాశాసన చేసే తమ యాత్రే – మనకు కర్తవ్యంగా చేసి) (మనలను) నిర్వహించేవారు (ఈలోకానికి) వచ్చి అవతరించిన.

(ఆనితన్నిల్ శోది ఎన్దాల్ ఆదరిక్కుమ్) ఈ విధంగా మంగళాశాసనపరులైన వీరు అవతరించడమే దీనిని ఆదరించడానికి కారణం అయినది, మిగిలిన తిరునక్షత్రాలు అన్నిటిలోను శ్రేష్ఠులైన వీరు అవతరించిన జ్యేష్ఠమాసంలోని స్వాతి అనే తిరునక్షత్రం అంటే అత్యంతాభినివేశంతో ఆదరించే జ్ఞానులకు సరిపోయేవారు ఎవరూ లేరు.

(ఆదరిక్కుమ్ ఞానియర్‌క్కు) – ఆదరించని అజ్ఞులు సాటి వస్తారా! జ్ఞానుల వైభవాన్ని తెలిసి ఆదరించడమేకదా జ్ఞానఫలం! **(ఒప్పోర్ ఇలై ఇవ్వులకుతనిల్)**– విశాలమైన లోకం అయిన ఈ జగత్తులో అంతటా వెదకి చూచినా మంగళాశాసనపరుల మహత్తును తెలిసి ఆదరించే మహాత్ములకు (పరమపదంలో) ఉపమానం అయేవారు ఎవరూ లేరు. ఉంటే ఆ లోకంలో– ఉండవచ్చు (**"ఇవ్వులకు"** పదప్రయోగసార్థక్యం ఇది) వారు దివ్యజ్ఞానోపపన్నులైకదా ఉంటారు. అందువల్ల మంగళాశాసనపరుల గొప్పతనాన్ని తెలిసినవారిని తెలిసి ఆదరించేవారు వారే (నిత్యసూరులే) కదా. ఇందువల్ల ఇచట వీరికి సాటి వచ్చేవారు లేరు.

(నెఞ్జే! ఎప్పోదుమ్ శిన్దిత్తిరు) – వారి వైభవాన్ని బాగా తెలిసిన మనసా! ఇపుడు నేను పల్కిన అర్థాన్ని విని "ఇది అద్వితీయమైనది" (ఇది గ్రహించదగినది) అని సర్వదా భావించి ఉండు. ఉపపన్నం కానిది ఏదో చెప్పబడినది అని భ్రమించవద్దు. ఇందువల్ల ఆళ్వార్లకు సాటి లేనట్లే, వీరికికూడా (ఆళ్వార్ల వైభవాన్ని సత్యమని నమ్మేవారికికూడా) సాటి లేదని భావం. ఈ ఆళ్వార్లు **"ఞానచ్చుడర్"** (మూన్ఱామ్‌తిరు–1) (జ్ఞానజ్యోతి) అయినవారి విషయంలో (సర్వేశ్వరుని విషయంలో) తిరుమంజనం చేసి, పూలు ముడిచి, రక్ష చేసినట్లే, (**"నీరాట్టమ్, పూచ్చుడల్, కాప్పిడల్"** అనే దశకాలను పాడినట్లే) పెరియతిరుమల నమ్బికూడా **"శుమన్దు మామలర్ నీర్ శుడర్ తీపమ్ కొణ్డు"** (తిరువాయ్–3–3–7) (గొప్ప పూలను, తీర్థాన్ని, దీపాన్ని మోసికొనివచ్చి) అనేటట్లు **"ఎళిల్ కొళ్ శోది"** (శ్రీవేంకటేశ్వరుని) విషయంలో **"ఒళివిల్ కాలమ్"** (తిరువాయ్–

3-3-1) (విచ్ఛేదం లేని కాలం) అనే రీతిలో సదా కైంకర్యాన్ని చేస్తున్నందువల్ల వారి (పెరియాళ్వార్ల) జ్యోతిస్సే (శ్రీవేంకటేశ్వరుని) వీరి అవతారానికి అనురూపమైన జ్యోతిస్సు అయినది. అంతేకాక, **"తూణాయదనూడరియాయ్ వన్దు తోన్ఱి"** (పెరియతిరు-1-10-5) (స్తంభం నుండి నృసింహమూర్తిగా వచ్చి ఆవిర్భవించిన) వారి తిరువారాధన మూర్తిగా ఉండే నృసింహమూర్తిది కూడా స్వాతే కదా. **"త్రేతాయా మాదికల్పే కిల కమలయుగే మాధవే మా పక్షే శుక్లే సాధ్యే చ యోగే వణిజసుకరణే భూతతిథ్యాం మరుద్భే, మన్దే వారే ప్రదోషే కనకకశిపు సంహారహేతోఃు జనిత్వా"** అని చెప్పబడుతున్నది కదా! అందువల్ల ఇదికూడా మూడు విధాలైన వైభవాన్ని కల తిరునక్షత్రమై ఉంటుంది.

18. మజ్గళాశాసనత్తిల్ మన్ఱుళ్ళ వాళ్వార్కళ్
తజ్గళార్వత్తళవు తాన్ఱి– పొజ్గుమ్
పరివాలే విల్లిపుత్తూర్ పట్టర్పిరాన్ పెన్ఱాన్
పెరియాళ్వా రెన్నుమ్ పెయర్

మజ్గళాశాసనత్తిల్ = భగవానునకు మంగళాశాసనం చేయడంలో, మన్ఱుళ్ళ= మిగిలిన, ఆళ్వార్కళ్ తజ్గళ్ = ఆళ్వార్ల, ఆర్వత్తు అళవుతాన్ అన్ఱి= ప్రీతి అవధిలో కాకుండా, పొజ్గుమ్ = వృద్ధిని పొందుతున్న, పరివాలే = ప్రతికారణంగా, విల్లిపుత్తూర్= శ్రీవిల్లిపుత్తూర్‌కు నిర్వాహకులైన, పట్టర్ పిరాన్= భట్టనాథులు అయిన వారు, పెరియాళ్వార్ ఎన్నుమ్ పెయర్= పెరియాళ్వార్లు అనే తిరునామాన్ని, పెన్ఱాన్= పొందారు.

భక్తేష్వమీషు మధుశాసనమజ్గళానా మాశాసనేఽనవధికా ప్రియతా యదస్య।
భట్టేశ్వరస్య పెరియోపపదం ప్రతీత మాళ్వా రితి ప్రవవృతే తత ఏవ నామ ॥ 18

పతి నెట్టామ్ పాట్టు – మజ్గళాశాసనత్తిల్ మన్ఱుణ్డాన ఆళ్వార్కళుక్కు మివర్క్కు ముణ్డాన నెడు వాశియాలే పెరియాళ్వారెన్నుమ్ తిరునామ మివర్క్కుణ్డాయ్తెన్ఱు తన్ముఖేన ఉణ్డాన వైభవత్తై అరుళిచ్చెయ్‌కిఱార్.

(మజ్గళాశాసనత్తిల్) ఎన్ఱు తొడజ్గి. అతావతు – మజ్గళాశాసనత్తిల్ వన్దాల్ ఇవరై యొழిన్ద మన్ఱై ఆళ్వార్కళ్ తజ్గళ్‌భక్తియినళవన్ఱిక్కే, సమృద్ధమాన భగవత్‌స్నేహత్తాలే శ్రీవిల్లిపుత్తూరై తమక్కు నిరూపకమాకవుడైయ భట్టనాథ రాన ఇవర్ పెరియాళ్వారెన్నుమ్ తిరునామత్తై లభిత్తార్ ఎన్ఱై. ఇప్పడియిఱే ఇవర్ పేర్ పెన్ఱతు. మజ్గళాశాసనమావతు– అత్తలైయిల్ సౌకుమార్యమడియాక త్తన్నై అழிయ మాఱియుమ్ అబ్బుత్తైక్కు అతిశయజ్గళై ఆశాసిక్కై. "పరగతాతిశయాధాయకత్వ" మిఱే స్వరూపమ్. "శేషిక్కతిశయత్తై విళక్కుకై

శేషభూతనుక్కు స్వరూపలాభముమ్, ప్రాప్యముమ్" ఎన్ఱిఱే అరుళిచ్చెయ్‌తతు. "మయర్ వఱ మతినలమరుళ్" పెరుకై ముతలాన ఇవ్వాకారజ్గళ్ ఒత్తిరున్దాలుమ్, స్వరూపానురూపమాన మజ్గళాశాసనమ్పణ్ణ కైయిల్ వన్దాల్ ఇవరతిశయిత్తిఱే ఇరుప్పతు.

(ఆళ్వార్కళ్ తజ్గళ్ ఆర్వమ్) "అతనిల్ పెరియ వెన్నావా" ఎన్ఱ తత్త్వత్రయత్తైయుమ్ విళక్కుమై క్కొళ్ళుమ్బడి ఆశై పెరితాయిఱే ఇరుప్పతు. అన్ద అవా అరుమ్బడియాన అనుభవత్తైయిఱే ఇవర్‌కళపేక్షిత్తతు. "అభినివేశమ్పోవతు అనుభవత్తాలే; సత్తాసమృద్ధికల్ దర్శనానుభవ కైజ్కర్యజ్గళాలే" ఎన్నుమ్బడియిఱే అవర్‌కళ్ తజ్గళార్వ మిరుప్పతు. ఆకైయాల్ అవర్‌కళుక్కు అతు కాదాచిత్కమాయిఱే యిరుప్పతు. ఇప్పడి స్వసమృద్ధియై అపేక్షిత్తుపోరుకిఱవర్‌కళ్ భక్తియినళవన్ఱిక్కే, ఇవై ఎల్లామ్ ఇవర్‌క్కు మజ్గళాశాసనత్తాలే ఎన్నుమ్బడి పరసమృద్ధ్యేకపరమాయిఱే ఇవరుడైయ భక్తిప్రకర్ష మిరుక్కుమ్బడి.

(పొజ్గుమ్ పరివాలే) మేల్ మేలన పెరుకి వరుకిఱ స్నేహత్తాలే. అతావతు– "అన్ఱే పెరుకు" మెన్ఱుమ్, "ఎన్ఱనళవన్దాల్ యానుడైయ వన్బు"ఎన్ఱుమ్, "స్నేహో మే పరమః" ఎన్ఱజ్ఞొల్లుకిఱపడియే, ఆశ్రయత్తళవన్ఱిక్కే కురై పురణ్డాయ్‌త్తు ఇవరుడైయ కాతల్‌తానిరుక్కుమ్బడి. "శోరాత కాతల్ పెరుజ్ఞழிప్పాల్ తొలై మాలై యెన్ఱుమ్ పారాతవనై ప్పుల్లాణ్డెన్ఱు కాప్పిడుమ్ పాన్‌మైయన్దాళ్" ఎన్నక్కడవతిఱే. మాలుక్కు నేరాన మాలిఱే ఇవర్‌తు. సర్వాధికనుక్కు సదృశమాన ప్రేమాధిక్యమెన్ఱపడి. ఇని, ప్రేమాధిక్యత్తాలే వన్ద నామాధిక్యత్తై చ్చొల్లుకిఱతు.

(విల్లిపుత్తూర్‌పట్టర్ పిరాన్ పెరియాళ్వారెన్నుమ్బెయర్) ఇవర్‌క్కు ఇవ్వభిధాన వ్యపదేశత్తుక్కెల్లా మడి ఇవ్వూరిల్ పిఱప్పాయ్‌త్తు– "ఆరాత కాతల్ కురుకూర్ చ్చటకోపన్" ఎన్నుమాపోలే. (విల్లిపుత్తూర్ పట్టర్ పిరాన్) ఇవరుడైయ గ్రామకులాదికళిరుక్కిఱపడి. "విల్లిపుత్తూరుత్తైవా"నెన్ఱిఱే ఇవర్‌క్కు నిరూపకమ్. "విట్టుశిత్త నెన్ఱుమ్, "కోయిలిల్ వాళ్వుమ్ వయిట్టణవ" నెన్ఱు జ్ఞొల్లుకిఱపడియాన ఇవర్‌క్కు "విష్ణునా వ్యపదేష్టవ్యః" ఎన్గిఱపడియే ఎల్లా మతువేయా యిరుక్కై.

(పట్టర్ పిరాన్ పెన్ఱాన్ పెరియాళ్వారెన్ను మ్బెయర్) సర్వేశ్వరనుడైయ సర్వస్మాత్పరత్వత్తై సాధిత్తు, పేర్ పెన్ఱదఱ్కు మేల్ అవనుడైయ సౌకుమార్యత్తుక్కు క్కలజ్గి మజ్గళాశాసనమ్పణ్ణుకైయాలే పేర్ పెన్ఱతు ఇతువాయ్‌త్తు. ఇవరుక్కు మజ్గళాశాసనమ్ నిత్యమాకైయాలే నిలైనిన్ఱ తిరునామ మితువేయాయ్.

పద్దెనిమిదవ పాశురం :– "మజ్గళాశాసనత్తిల్ మన్ఱుళ్ళ ఆళ్వార్కళ్" (మంగళాశాసనం చేయడంలో మిగిలిన ఆళ్వార్ల) కంటే వీరికి ఉన్న గొప్ప తారతమ్యం

వల్ల పెరియాళ్వార్లు అనే తిరునామం వీరికి కల్గింది – అని దానివల్ల ఏర్పడిన వైభవాన్ని అనుగ్రహిస్తున్నారు–

(మఙ్గళాశాసనత్తిల్) – అని ప్రారంభించి. అంటే – మంగళాశాసనంలో గమనిస్తే– వీరికంటే మిగిలిన ఆళ్వార్లకున్న భక్తిమాత్రమే కాకుండా, సమృద్ధం అయిన భగవత్స్నేహం వల్ల శ్రీవిల్లిపుత్తూర్‌ను తమకు నిరూపకంగా కల భట్టనాథులైన వీరు – పెరియాళ్వార్లు అనే తిరునామాన్ని పొందారు – అని భావం. ఈవిధంగానే కదా వీరు (ఈనామాన్ని) పొందినది. మంగళాశాసనం అంటే – పరమాత్మలోని సౌకుమార్యం కారణంగా (సర్వేశ్వరునివల్ల మంగళాన్ని ఆశించడమనే) తన (జీవుని) స్వరూపాన్ని నశింపజేసికొని కూడా, ఆ సర్వేశ్వరునకు మంగళాశాసనాన్ని ఆశించడం. **"పరగతాతిశయాధాయకత్వమే"** (పరమాత్మకు అతిశయాన్ని – అంటే – ఆనందాన్ని కల్గించేడమే) కదా ఆత్మస్వరూపం. **"శేషిక్కు అతిశయత్తై విళక్కుగై శేషభూతనుక్కు స్వరూపలాభముమ్, ప్రాప్యముమ్"** (శ్రేషి అయిన భగవానునకు అతిశయాన్ని కల్గించడమే శేషభూతుడైన జీవునకు స్వరూపలాభం, ప్రాప్యం కూడా) అనికదా చెప్పబడింది. **"మయర్వఱ మది నలమ్"** (తిరువాయ్–1–1–1) (నిర్దుష్టభక్తిరూపాపన్న జ్ఞానం) అనుగ్రహింపబడినప్పటినుండి ఈ స్వరూపం (అందఱికీ) సమానమే అయినా, స్వరూపానురూపం అయిన మంగళా శాసనాన్ని చేయడాన్ని గమనిస్తే, వీరు మిగిలిన ఆళ్వార్లకంటే అతిశయించి ఉంటారుకదా!

(ఆళ్వార్కళ్ తాఙ్గళ్ అర్వమ్) – **"అదనిల్ పెరియ ఎన్నవా"** (తిరువాయ్–10–10–10) (తత్త్వత్రయంకంటే పెద్దది నా ఆర్తి) అని తత్త్వత్రయాన్ని సైతం కబళీకరించేటట్లుగా (వీరి) ఆశ పెద్దదిగాకదా ఉంటుంది. ఆ ఆశ తీరే రీతిలోని అనుభవాన్నికదా వీరు అపేక్షించినది! **"అభినివేశమ్ పోవదు అనుభవత్తాలే. సత్తాసమృద్ధికళ్ దర్శనానుభవకైంకర్యఙ్గళాలే"** (అభినివేశం తీరేది అనుభవంచేత, సత్త, సమృద్ధులు దర్శనానుభవకైంకర్యాలవల్ల కల్గుతాయి) అనే రీతిలోకదా వారి ఆర్తి ఉంటుంది. అందువల్ల అది వారికి కాదాచిత్కంగా (ఏదో ఒక సమయానికి చెందినదిగా) ఉంటుంది. ఈ విధంగా తమ సమృద్ధిని అపేక్షించేవారి భక్తిమాత్రంగా కాకుండా, ఇది అన్నీ వీరికి మంగళాశాసనబలంవల్ల అనేటట్లుగా పరసమృద్ధిమాత్రమే ప్రధానంగా కల్గినదిగాకదా వీరి (పెరియాళ్వార్ల) భక్తిప్రకర్ష ఉండే తీరు ఉన్నది.

(పొఙ్గుమ్ పరివాలే) – పైపైకి పొంగివచ్చే స్నేహంతో అని భావం. అంటే – **"అన్బే పెరుకుమ్"** (పెరియతిరువ–8) (ప్రీతి వృద్ధి చెందుతున్నది) అని, **"ఎన్దనైవన్దాల్ యానుడైయ వన్బు"** (మూన్ఱామ్ తిరు–100) (నా పరిమితిలో లేదు నా భక్తి) అని, **"స్నేహో మే పరమః"** (రామా–ఉత్తర–40–15) (నాస్నేహం గొప్పది) అని చెప్పే రీతిలో ఆశ్రయం పరిమితిలో మాత్రమేకాకుండా, కూలంకషంగా (ఒడ్డు ఒరసికొనేటట్లుగా) వీరి ప్రేమ (ఉప్పొంగి) ఉంటుంది. **"శోరాద కాదల్ పెరుమ్ శుళ్ళిప్పాల్ తొలైమాలై ఎన్ఱుమ్ పారాదవనై ప్పుల్లాణ్ణెన్ఱు కాప్పిడుమ్ పాన్మైయన్దాళ్"** (ఇరామానుశ–15) (సంకోచంలేని భక్తి అనే గొప్ప ప్రవాహం సుడిలో చిక్కుకోవడం వల్ల, నిత్యుడు సర్వాధికుడైన వాడని భగవానుని గమనించకుండా, అతని మంగళం పాడి రక్షించేయడమే స్వభావంగా కల పెరియా(ళ్వా)ర్ల శ్రీచరణాలు) అని చెప్పబడుతున్నది కదా! **"మాల్"**కు తగిన వ్యామోహం కదా వీరిది (పెరియాళ్వార్ల) వ్యామోహం). సర్వాధికునకు తగిన ప్రేమాధిక్యం – అని భావం. ఇక, ప్రేమాధిక్యంవల్ల వచ్చిన వీరి నామాధిక్యం గూర్చి చెప్పబడుతున్నది.

(విల్లిపుత్తూర్ పట్టర్ పిరాన్) వీరి గ్రామకులాదులకున్న తీరు (గొప్పతనం) ఇది. "విల్లిపుత్తూర్ ఉత్తైవాన్" అని కదా వీరికి నిరూపకం. **"విట్టుశిత్తనెన్నుమ్ కోయిలిల్ వాళుమ్ వయిట్టణవ నెన్ఱుమ్"** (పెరియా–5–1–3) (విష్ణుచిత్తులనే కోవెలలో ఉజ్జీవించే వైష్ణవుడు) అని పలికేటట్లున్న వీరికి **"విష్ణునా వ్యపదేష్టవ్యః"** అనే రీతిలో అన్నీ అదే (విష్ణుసంబంధాన్నే నిరూపకంగా కల్గి ఉండడం) అయినది.

(పట్టర్‌పిరాన్ పెఱ్ఱాన్ పెరియాళ్వాఱెన్నుమ్ పెయర్) – సర్వేశ్వరునకు సర్వాధిక్యాన్ని సాధించి, ఈ పేరు పొందడానికి మించి, అతని సౌకుమార్యానికి కలత చెంది, మంగళాశాసనాన్ని చేయడంచేత పొందిన పేరుకూడా ఇదే అయింది. వీరికి మంగళాశాసనం నిత్యం కాబట్టి స్థిరమైన తిరునామం ఇదే అయిందికదా!

19. కోదిలవా మాళ్వార్కళ్ కూఱు కలై క్కెల్లామ్
అది తిరుప్పల్లాణ్డానదువుమ్ – వేదత్తుక్కు
ఓమెన్నుమదు పోలుళ్ళదుక్కెల్లామ్ శురుక్కాయ్
తాన్ మఙ్గల మాదలాల్

కోదు ఇలవామ్= అసారమైన అంశం లేకుండేటట్లు, ఆళ్వార్కళ్= ఆళ్వార్లు, కూఱు = అనుగ్రహించిన, కలైక్కు ఎల్లామ్ = శాస్త్రరూపం అయిన దివ్యప్రబంధాలకు అన్నిటికీ, తిరు ప్పల్లాణ్డు= తిరుప్పల్లాణ్డు అనే దివ్యప్రబంధం, ఆది ఆనదువుమ్ =మొదట అనుసంధేయంగా ఉండడం (ఎందుకు? అంటే), వేదత్తుక్కు= వేదాలకు, ఓమ్ ఎన్నుమదు పోల్= ప్రణవంవలె, ఉళ్ళదుక్కు ఎల్లామ్ = ఉన్న అర్థాలకు అన్నిటికీ, శురుక్కాయ్ = సంగ్రహంగాను, తాన్ మఙ్గల మాదలాల్ = తాను మంగళరూపంగాను ఉండడంవల్ల.

అన్యస్య భక్తనివహస్య నిబన్ధనానా మేతత్కృతాదిమనిబన్ధన మాది రాసీత్ ।
తత్సారసఙ్గహతయాఽపి చ మఙ్గళానా మాపాదనం ప్రణవవ న్నిఖిలాగమానామ్॥ 19

పత్తాన్చతామ్పాట్టు :– ఇని, ఇవరుడైయ దివ్యసూక్తియాన తిరుప్పల్లాణ్డినుడైయ సకలదివ్యప్రబన్ధప్రాధమ్యనిదానకథనముఖత్తాలే అతినుడైయ వైభవత్తై సదృష్టాన్తమాక అరుళిచ్చెయ్‌కిఱార్.

(కోతిలవామ్) ఎన్ఱ తొడఙ్గి. కలైక్కు క్కోతావతు – కథాన్తరప్రస్తావమ్. అతిలైయాయ్‌త్తు "తీతిలన్తాది"యాన ఇవర్‌కళ్ దివ్యసూక్తికళుక్కు. "రామాయణమ్", "నారాయణకథా" ఎన్ఱ తొడఙ్గి అవగ్గ్రినుడైయ దోషసాహిత్యత్తైయుమ్, ఇవగ్గ్రినుడైయ దోషరాహిత్యత్తైయు మాచార్యహృదయత్తిలే ఉపపాదిత్తరుళినారిఱే. అన్ఱిక్కే, కోతిల్లామై ఆళ్వార్‌కళుక్కు విశేషణమానపోతు అవనుడైయ కృపైక్కు త్తణ్ణీర్ త్తురుమ్బాన స్వయత్నరూపాద్యుపాయాన్తరగన్ధమాతల్, ప్రాప్యత్వరైయిల్ కణ్ణఙ్గివాతల్ ఇల్లాతవర్‌కళైన్ఱ పడి. కణ్ణఙ్గివు ఉణ్డానాల్ కాణమాట్టార్‌కళిఱే. కోదిల్లాద కాతలైయుడైయవర్‌కళిఱే ఇవర్‌కళ్‌తాన్.

(ఆళ్వార్‌కళ్ కూఱు కలైక్కెల్లామ్) ఇప్పడి నిర్దోషప్రమాణమాయ్, "పేశిగ్గ్రినే పేశుమ్" ఏకకణ్ఠరాన ఆళ్వార్‌కళరుళిచ్చెయ్‌త "ఞానక్కలైకళె"న్ఱుమ్, "అధ్యాత్మ విద్యై"ఎన్ఱ ఞ్ఞొల్లుమ్బడియాన దివ్యప్రబన్ధఙ్గళుక్కెల్లామ్.

(ఆది తిరుప్పల్లాణ్డానతువుమ్) ప్రథమప్రబన్ధమ్ తిరుప్పల్లాణ్డు ఆనదువుమ్, అల్లాత దివ్యప్రబన్ధఙ్గళిఱ్కాట్టిల్ ఇతు ఆదియానతవుమ్. ఎన్పోల ఎన్నిల్,

(వేదత్తుక్కు) ఇత్యాది. "ప్రణవాద్యా స్తథా వేదాఃˮ, "ఓఙ్కారప్రభవా వేదాఃˮ, "వాఙ్మయం ప్రణవం సర్వమ్" ఎన్ఱఞ్ఞొల్లుకిఱపడియే ప్రణవమ్ సర్వవేదసఙ్గహమాయ్, "ఓఙ్కార శ్చాథశబ్ద శ్చ" ఎన్ఱ తొడఙ్గి, "తస్మా న్మాఙ్గళికా వుభౌ" ఎన్ఱుమ్, "అ ఇతి భగవతో నారాయణస్య ప్రథమాభిధాన మకార మభిదధతా కిం నామ మంగళం న కృతమ్" ఎన్ఱుమ్ ఆదియిలే శొల్లప్పడుకిఱ మఙ్గళాచరణత్తైయుమ్ ఉదైత్తాయిరుక్కైయాలుమ్, "యదేవాదౌ స్వరః ప్రోక్తఃˮ ఎన్ఱ వేదత్తుక్కు ప్రణవ మాదియాయిరుక్కుమాపోలే, ఇతువుమ్, "ప్రాప్యస్య బ్రహ్మణో రూప" మిత్యాదియిల్ ప్రతిపాదిక్కిఱ అఖిలప్రబన్ధ తాత్పర్యమాన అర్థపఞ్చకత్తై ఇప్రబన్ధత్తిలే అరుళిచ్చెయ్ కైయాలుమ్, "పల్లాణ్డు పల్లాణ్డె"న్ఱు తొడఙ్గి "శూగ్ర్దిరున్దేత్తువర్ పల్లాణ్డే" ఎన్ఱ ఎఙ్గుమ్ మఙ్గళాశాసనమాయిరుక్కైయాలుమ్, ఇప్పడి సఙ్గహత్వ – మఙ్గళత్వఙ్గళాలే ఇతువు మరుళిచ్చెయల్‌కళుక్కెల్లా మాదియాయిరుక్క క్కూతై యిలై. ఇన్నమున్, ప్రణవాదియాన తిరుమన్త్రమ్

ప్రాప్యప్రధానమాయిరుక్కుమాపోలే, తద్వివరణమాన ఇతువుమ్ ప్రాప్యప్రధానమాయిరుక్కుమ్. అవ్వళవుమన్ఱిక్కే, తద్వైభవప్రతిపాదకమాన అరుళిచ్చెయల్‌కళుక్కుమ్ ఆద్యన్తానుసన్ధానక్రమత్తాలే రక్షకముమా యిరుక్కుమ్. "బ్రహ్మణఃప్రణవం కుర్యా దాదావన్తే చ సర్వదా, స్రవత్యనోఙ్కృతం పూర్వం పరస్తా చ్చవి శీర్యతే" ఎన్నుమాపోలే. ఇత్తాల్– ఇవర్ ఆళ్వార్‌కళిల్ ప్రధానరాయిరుక్కుమాపోలే అవర్ ప్రబన్ధము మరుళిచ్చెయలిల్ ప్రధానమాయిరుక్కుమెన్ఱతాయ్‌త్తు.

పందొమ్మిదవ పాశురం :– ఇక, వీరి దివ్యసూక్తి అయిన తిరుప్పల్లాణ్డు ప్రబంధం అన్ని దివ్యప్రబంధాలలో మొదటిదిగా లెక్కింపబడడానికిగల హేతువును చెప్పడంద్వారా దీని వైభవాన్ని దృష్టాంతపూర్వకంగా అనుగ్రహిస్తున్నారు–

(కోదిలవామ్) అని ప్రారంభించి. గ్రంథానికి దోషం అనేది – వేఱొక కథయొక్క ప్రస్తావం. **"తీదిల్ అన్దాది"** (తిరువాయ్–8–2–11) (దోషంలేని అందాది) అయిన వీరి దివ్యసూక్తులలో అది లేకుండా ఉన్నది. **"రామాయణమ్", "నారాయణకథామ్"** అని ప్రారంభించి, వాటి (రామాయణ – భారతాల) దోషసాహిత్యాన్ని, వీటి దోషరాహిత్యాన్ని ఆచార్యహృదయంలో (నాయనార్) అనుగ్రహించారు కదా! లేక, **"కోదిల్"** అనే పదం ఆళ్వార్లకు విశేషణం అయినపుడు అతని కృపకు పానకంలో పుదకలా ఉండే స్వయత్నమనే ఉపాయాంతరగంధం కాని, ప్రాప్యత్వంలోని **"కణ్ణఙ్గివు"** (కొఱత) కాని లేనివారని భావం. **"కణ్ణఙ్గివు"**– (కంటిదోషం) ఉంటే చూడలేరుకదా. (**"కణ్ణఙ్గివు"**– అంటే నేత్ర వ్యాధి అని కూడా అర్థం ఉన్నందున, ఈ అర్థాన్ని గ్రహించి చమత్కారంగా పల్కిన వాక్యం ఇది. ప్రకృతంలో, **"కణ్"** అనే నేత్రాన్ని చెప్పే పదం జ్ఞానవాచి కాబట్టి, ఇది ఇక్కడ భక్తిరూపాపన్నజ్ఞానాన్ని తెలుపుతుంది. అటువంటి పరమభక్తిలో ఏ కొఱత లేనివారని తాత్పర్యం) దోషం లేని ప్రేమను (భక్తిని) కలవారుకదా వీరు!

(ఆళ్వార్‌కళ్ కూఱు కలైక్కెల్లామ్) – ఈ విధంగా నిర్దోషమైన ప్రమాణమై, **"పేశిగ్గ్రినే పేశుమ్"** (తిరుమాలై–22) (ఒకరు పల్కిన సూక్తినే వేఱొకరు పలికే) ఒకే అభిప్రాయాన్ని కలవారైన ఆళ్వార్లు అనుగ్రహించిన జ్ఞానగ్రంథాలని, అధ్యాత్మవిద్య అని చెప్పబడే దివ్యప్రబంధాలకు అన్నిటికీ.

(ఆది తిరుప్పల్లాణ్డు ఆదువుమ్) – మిగిలిన దివ్యప్రబంధాలకంటే ఇది మొదటిది అవడం ఎటువంటిది? అంటే, **(వేదత్తుక్కు)** ఇత్యాది. **"ప్రణవాద్యా స్తథా వేదాఃˮ** (వేదాలు ఓంకారాన్ని ఆదిగా కల్గినవి), **"ఓంకారప్రభవో వేదాఃˮ** (వేదాలు ఓంకారం నుండి పుట్టినవి), **"వాఙ్మయం ప్రణవం సర్వమ్"** అని చెప్పే రీతిలో ప్రణవం అన్ని వేదాలకు

సంగ్రహమై, **"ఓంకార శ్చాథ శబ్దశ్చ"** అని ప్రారంభించి, **"తస్మా న్నాఙ్గలికా వుభౌ"** అని, **"అఇతి భగవతో నారాయణస్య ప్రథమాభిధానమకార మభిదధతా, కింనామ మంగళమ్ న కృతమ్"** (మహాభాష్యమ్) (అ అని అంటూ భగవానుడైన నారాయణుని పేరును చెప్పడం వల్ల ఇక ఏమి మంగళం చేయబడలేదు) అని ప్రారంభంలో చెప్పబడే మంగళాశాసనాన్ని కల్గినదై ఉండడంవల్లనూ, **"యద్వేదౌ స్వరః ప్రోక్తః"** (తైత్తి–నారా) అని వేదానికి ప్రణవం ఆదిగా ఉండేటట్లే, ఇదికూడా **"ప్రాప్యస్య బ్రహ్మణో రూపమ్"** (వృద్ధహారీతస్మృతి) ఇత్యాదిగా అర్థపంచకాన్ని ప్రతిపాదించే అఖిలప్రబంధతాత్పర్యం అయిన అర్థపంచకాన్ని ఈ ప్రబంధంలో అనుగ్రహించడం వల్లనూ, **"పల్లాణ్డు పల్లాణ్డు"** (పల్లాణ్డు–12) అని ప్రారంభించి, **"శూழ్న్దిరున్దేత్తువర్ పల్లాణ్డే"** (పల్లాణ్డు–12) (చుట్టి ఉండి పల్లాణ్డును పాడతారు) అని అంతటా మంగళాశాసనంగా ఉండడంచేత, ఈ విధంగా సంగ్రహత్వ, మంగళత్వాలచేత ఇదికూడా ఆழ్వార్ల శ్రీసూక్తులకు అన్నిటికీ ఆదిగా అవడంలో కొఱత లేదు. ఇంకా, ప్రణవాన్ని ఆదిగా కల తిరుమంత్రం ప్రాప్యప్రధానంగా ఉన్నట్లే, దాని వివరణం అయిన ఇదికూడా ప్రాప్యప్రధానంగా ఉంటుంది. అంతేకాక, దాని (తిరుమంత్ర) వైభవ ప్రతిపాదకాలు అయిన ఆழ్వార్ల శ్రీసూక్తులకుకూడా ప్రారంభంలో, చివరలో అనుసంధింపబడే క్రమంతో రక్షకంగా ఉంటుంది. **"బ్రహ్మణః ప్రణవం కుర్యా దాదా వంతే చ సర్వదా, స్రవత్యనోంకృతం పూర్వం పరస్తా చ్చ విశీర్యతే"** (వేదానికి ఆరంభంలో చివర సర్వదా ప్రణవాన్ని ఉచ్చరించాలి. అనుసంధానికి ముందు ఉచ్చరించకపోతే జారిపోతుంది. తరువాత ఉచ్చరించకపోతే విశకలితం అవుతుంది) అనే రీతిలో. ఇందువల్ల వీరు ఆழ్వార్లలో ప్రధానులైనట్లే వీరి ప్రబంధంకూడా ఆழ్వార్ల శ్రీసూక్తులలో ప్రధానమై ఉంటుందని చెప్పబడింది.

20. ఉణ్డో తిరుప్పల్లాణ్డుక్కొప్పదోర్ కలైదాన్
ఉణ్డో పెరియాழ్వార్క్కొప్పారువర్– తణ్డమిழ్మాల్
శెయ్దరుళు మాழ్వార్కళ్తమ్మి లవర్శెయ్ కలైయిల్
పైదల్ నెఞ్జే! నీ యుణర్న్దు పార్

తణ్=అందమైనదై, తమిழ్= ద్రావిడభాషారూపంలో ఉన్నదైన, నూల్ = శాస్త్రంగా ఉండే దివ్యప్రబంధాలను, శెయ్దు అరుళుమ్ =అనుగ్రహించిన, ఆழ్వార్కళ్ తమ్మిల్= ఆழ్వార్లలో, పెరియాழ్వార్క్కు ఒప్పు= పెరియాழ్వార్లతో సమానమైనవారు, ఒరువర్ ఉణ్డో = (ఎవరైనా) ఒకరు ఉన్నారా? అవర్ శెయ్ = ఆ ఆழ్వార్లు అనుగ్రహించిన, కలైయిల్ = దివ్యప్రబంధాలలో, తిరుప్పల్లాణ్డుక్కు ఒప్పు = తిరుప్పల్లాణ్డు అనే

దివ్యప్రబంధానికి సాటి అయిన, ఓర్ కలైతాన్ = ఒక దివ్యప్రబంధం, ఉణ్డో = ఉన్నదా?, పైదల్ నెఞ్జే = జ్ఞానహీనం అయన ఓ మనసా!, నీ= నీవు, ఉణర్న్దు పార్= విచారించి తెలిసికో.

శ్రీభట్టనాథతదుపజ్ఞనిబన్ధనాభ్యాం కౌ వా ప్రబన్ధపురుషౌ సదృశౌ భవేతామ్ ।
దృష్టేష్వమీషు నిఖిలద్రవిడాగమానాం తేష్వాగమేషు చ విచిన్తయ చేత! ఏతత్॥ 20

ఇరుపతామ్ పాట్టు :– ఇన్నము మివరుడైయ ప్రబన్ధత్తుక్కు, మివర్క్కు మప్రతి మత్వతాల్ వన్ద అధిక్యత్తై అరుళిచ్చెయ్కిఱార్.

(ఉణ్డో తిరుప్పల్లాణ్డుక్కు) ఎన్ఱ తొడఙ్గి. మఙ్గళాశాసనైకపరమాన తిరుప్పల్లాణ్డుక్కు అనుభవైకపరత్తైయాలే ఆழ్ఞాల్ పడుత్త వన్ఱాన అల్లాత దివ్యప్రబన్ధఙ్గళిల్ ఉపమానమాయిరుప్పతొరు ప్రబన్ధముణ్డో? "పల్లాణ్డుమ్ పరమాత్మనై శూழ్న్దిరున్దేన్ఱు వర్ పల్లాణ్డే" ఎన్ఱుమ్, "ఆయిరత్తుళ్ళివైయు మోర్ పత్తుమ్ వల్లార్ ఊన్ఱినోడణ్ నుణ్ మణల్పోల్ ఉరుకా నిర్ప్పర్ నీరాయే" ఎన్ఱిప్పొల్లు కిఱపడియేయితే ఇవన్ఱిన్ వాశియిరుప్పతు.

(ఉణ్డో పెరియాழ్వార్ క్కొప్పారు వర్) భగవత్సౌన్దర్యాదికళుక్కు మఙ్గళాశాసనమ్ పణ్ణి, అత్తాలే తరిత్తిరుక్కిఱ మహత్తై యుడైయరాన ఇవర్క్కు భగవత్సౌన్దర్యాదికళిలే మగ్నరాయిరుక్కుమవర్కళిల్ సదృశరావార్ ఒరువరుణ్డో? "అడియో మోడుమ్" ఎన్ఱు తొడఙ్గి "అప్పాఇ్ఞశన్నియముమ్ పల్లాణ్డే" ఎన్నుమవర్క్కు, "అడియేన్ ఇన్నుమ్ తళర్వేనో?", "శిన్నై కలఙ్గి తిరుమాలెన్ఱాழ్ప్పన్, శక్కరత్తణ్ణలే యెన్ఱు తాழ్న్త కణ్ణీర్ తతుమ్బ" ఎన్ఱుమ్ పుక్క పుక్క త్తుత్తైకళెల్లావన్ఱిలు మழున్దుమ్బడియాన ఇవర్కళ్ ఒప్పాకమాట్టార్కళితే. ఇతు మన్ఱై ఆழ్వార్కళుక్కు మొక్కుమ్.

(తణ్డమిழ్నూల్ శెయ్తరుళు మాழ్వార్కళ్తమ్ములుణ్డో పెరియాழ్వార్ క్కొప్పారువర్) అழకితాన ద్రావిడశాస్త్రరూపదివ్యప్రబన్ధత్తై సర్వేశ్వరన్ కృపైయాలే శెయ్తార్కళెన్నా, ఇవ్వాழ్వార్కళిల్ మఙ్గళాశాసనమ్ పణ్ణియల్లతు ధరియాత తన్మైయై యుడైయరాయిరుక్కిఱ ఇవర్క్కు అవర్కళ్ సదృశరాకవల్లర్కళో?

(అవర్ శెయ్ కలైయిల్ తిరుప్పల్లాణ్డుక్కొప్పు అతోర్కలతానుణ్డో) అత్తలైయాలే స్వసత్తాసమృద్ధికళై అపేక్షిత్తవర్కళ్ ప్రబంధఙ్గళిల్ పరసమృద్ధియై ఆశాసిక్కుమ్ తిరుప్పల్లాణ్డుక్కు సదృశమా యిరుప్పదొరు ప్రబన్ధముణ్డో? కలైయావతు, ద్రావిడవిద్యై. ఇవర్కళ్ కలై ద్రావిడబ్రహ్మవిద్యైయితే ఇప్పడియాన అవన్ఱిల్ ఇతినాధిక్యత్తై. (పేత నెఞ్జే! నీ యుణర్న్దు పార్) ఉన్ మౌగ్ధ్యత్తై విట్టు, వివేకపరికరమాన ఉన్ స్వభావత్తాలే

ఇతి వాశియై వివేకిత్తు ప్పార్. "మయర్వఱ మదినల మరుళ్" పెఱ్ఱమైయుమ్, అత్తాలే ప్రబన్ధనిర్మాణమ్ పణ్ణి యరుళినమైయుమ్, సర్వసమమాకైయాల్, అత్తై యిట్టు అవర్కళోడుమ్, అవర్కళ్ ప్రబన్ధఙ్గళోడుమ్ ఇతరవిలక్షణరాన ఇవరైయు, మివర్ ప్రబన్ధత్తైయుమ్ సమానబుద్ధి పణ్ణియిరుక్కిఱ అఱివిలియాన నెఞ్జే! ఇని యాకిలు మివఱ్ఱిన్ నెడువాశియై యఱికైక్కు ప్పరికరమాన నీ అప్పడియే బుద్ధిపణ్ణి వివేకిత్తు ప్పార్. అప్పోతాయిఱ్ఱు ఇవఱ్ఱిన్ నెడువాశి అఱియ లావతు.

ఇరవైయవ పాశురం :– ఇంకా, వీరి ప్రబంధానికీ, వీరికీ సాటిలేనితనంవల్ల వచ్చిన గొప్పతనాన్నిగూర్చి అనుగ్రహిస్తున్నారు–

(ఉణ్డో తిరుప్పల్లాణ్డుక్కు) అని ప్రారంభించి. మంగళాశాసనైకపరమైన తిరుప్పల్లాణ్డుకు, అనుభవైకపరతవల్ల తల మునకలుగా చేయగల మిగిలిన దివ్యప్రబంధాలలో సాటివచ్చే ప్రబంధం ఏదయినా ఉన్నదా? **"పల్లాణ్డుమ్ పరమాత్మనై చ్చూళ్న్దిరున్దేఱ్ఱువర్ పల్లాణ్డే"** (పల్లాణ్డు–12) (నిత్యసూరులు పరమపదంలో పరమాత్మను ప్రదక్షిణం చేస్తూ మంగళాశాసనం చేస్తారు) అని, **"ఆయిరత్తుళ్ ఇవైయు మోర్పత్తుమ్ వల్లార్ ఊఱ్ఱిన్కణ్ నుణ్ మణల్పోల్ ఉరుకా నిర్ప్పర్ నీరాయే"** (తిరువాయ్–6–8–11) (వేయి పాశురాలలో ఈ పదిపాశురాలను అనుసంధించగల్గిన వారు నీటి ఊట ప్రదేశంలోని ఉన్న సన్నని ఇసుకవలె కఱిగిపోతారు) అని, **"ఒన్బదో డొన్ట్రుక్కుమ్ మూవులకు ముఱుకుమే"** (తిరువాయ్– 9–5–11) (ఈ పది పాశురాలకు ముల్లోకాలు ద్రవిస్తాయి) అని చెప్పే రీతిలోకదా వీటి తారతమ్యం (గొప్పతనం) ఉంటుంది.

(ఉణ్డో పెరియాళ్వార్క్కు ఒప్పారువర్) – భగవత్యాందర్యాదులను మంగళా శాసనాన్ని చేసి, దానితో (ఆ మంగళాశాసనంతో) ధరించి ఉండే గొప్పతనాన్ని కలవారైన వీరికి, భగవత్యాందర్యాదుల్లో మునిగిఉండే వారిలో సాటి వచ్చేవారు ఎవరైనా ఒకరు ఉన్నారా? **"అడియోమోడుమ్"** అని ప్రారంభించి, **"అప్పాఞ్జశన్నియముమ్ పల్లాణ్డే"** అనేవారికి, **"అడియేనిన్ఱుమ్ తళర్ వేనో"** (తిరువాయ్–6–9–3) (దాసుడనైన నేను ఇంకా బాధపడగలనా?), **"శిన్తై కలఙ్గి తిరుమాల్ ఎన్ఱైప్పన్"** (తిరువాయ్–9–8–10), **శక్కరత్తణ్ణలే ఎన్ఱు తాళ్న్ద కణ్ణీర్ తతుమ్బ"** (తిరువాయ్–4–7–10) (మనస్సు కలతపడి, శ్రియఃపతీ! అని చక్రపాణీ! అని నమస్కరించి, కన్నీళ్ళుకారగా) అని దిగిన రేవులు (అనుభవదశలు) అన్నిటిలో మునిగేటట్లున్న వీరు (మిగిలిన ఆళ్వార్లు) సాటి కారుకదా: ఇది మిగిలిన (నమ్మాళ్వార్లకే కాక మిగిలిన) ఆళ్వార్లకు కూడా వర్తిస్తుంది.

(తణ్ణమిళ్నూల్ శెయ్దరుళు మాళ్వార్కళ్తమిళ్ ఉణ్డో పెరియాళ్వార్ క్కొప్పారు వర్)– అందమైన, ద్రావిడశాస్త్రరూపం అయిన దివ్యప్రబంధాన్ని సర్వేశ్వరుని కృపతో అనుగ్రహించారు – అనే ఈ ఆళ్వార్లతో, మంగళాశాసనాన్ని చేస్తే తప్ప తాళలేని స్వభావాన్ని కలవారై ఉండే వీరికి వారు (మిగిలిన ఆళ్వార్లు) సమానులు కాగలరా?

(అవర్ శెయ్ కలైయిల్ తిరుప్పల్లాణ్డుక్కొప్పతోర్ కలైతానుణ్డో) – ఆ తలవల్ల (సర్వేశ్వరునివల్ల) తమ సత్తను, సమృద్ధిని అపేక్షించిన వారి ప్రబంధాలతో, పరసమృద్ధిని (పరమాత్మసమృద్ధిని – ఇతరుల సమృద్ధిని) ఆశాసించే తిరుప్పల్లాణ్డుకు సాటి వచ్చే ప్రబంధం ఏదయినా ఉన్నదా? **"కలై"** అంటే (ద్రావిడ)విద్య. వీరి **"కలై"** (శాస్త్రం) ద్రావిడ బ్రహ్మవిద్య కదా! ఇటువంటివాటిలో దీని ఆధిక్యాన్ని–

(పేతై నెఞ్జే! నీ ఉణర్న్దు పార్) – నీ మౌఢ్యాన్ని (మూఢతను) విడచి పెట్టి, వివేకానికి సాధనం అయిన నీ స్వభావంతో దీని తారతమ్యాన్ని పరిశీలించి చూడు. **"మయర్వఱ మది నల మరుళ్"** (తిరువాయ్–1–1–1) (భ్రాంతి, విప్రలంభాది దోషాలు లేని భక్తిరూపాపన్న జ్ఞానాన్ని అనుగ్రహించగా) పొందడం, దానివల్ల ప్రబంధరచనను చేసిన గొప్పతనం– అందఱికీ సమానం కనుక, దాన్నిబట్టి వారితో, వారి ప్రబంధాలతో, మిగిలినవారికంటే విలక్షణమైన వీరిని, ప్రబంధాన్ని సమానంగా తలచే జ్ఞానహీనమైన మనసా! ఇకపై అయినా వీటి అత్యంతతారతమ్యాన్ని తెలియడానికి సాధనం అయిన నీవు ఆ రీతిలోనే బుద్ధితో ఆలోచించి, వివేకించి చూడు. అపుడే వీటి గొప్ప తారతమ్యాన్ని తెలియడం సాధ్యం అవుతుంది.

21. ఆళ్వార్ తిరుమకళారాణ్డాళ్ మదురకవి
యాళ్వార్ ఎతిరాశరా మివర్కళ్–వాళ్వాక
వన్దుదిత్త మాతఙ్గళ్ నాళ్కళ్తమిన్ వాశియైయుమ్
ఇన్ద వులకుక్కోర్క్కురైప్పోమ్ యామ్

ఆళ్వార్ తిరుమకళార్ = పెరియాళ్వార్ల కుమార్తె అయిన, ఆణ్డాళ్ = ఆణ్డాళ్, మదురకవి యాళ్వార్ = మధురమైన కవిత్వాన్ని అనుగ్రహించే మధురకవి యాళ్వార్లు, ఎతిరాశర్ = యతులకు నాథులైన భగవద్రామానుజులు, ఆమ్ ఇవర్కళ్ = అనే వీరు, వాళ్వాక = లోకుల ఉజ్జీవనంకోసం, వన్దు ఉదిత్త = వచ్చి అవతరించిన, మాతఙ్గళ్ = మాసాలయొక్క, నాళ్కళ్ తమిన్= తిరునక్షత్రాలయొక్క, వాశియైయుమ్= వైలక్షణ్యాన్ని, ఇన్ద ఉలకోర్క్కు =ఈలోకంలో ఉండేవారికి, నామ్ =మేము, ఉరైప్పోమ్= తెలియజేస్తాము.

శ్రీవిష్ణుచిత్తదుహితు ర్జగతాం జనన్యాః ప్రఖ్యావతో మధురపూర్వకవే శ్చ నామ్నా।
రామానుజస్య కరుణామృతవారిరాశే ర్నామేన సాక మవతారదినం బ్రవీమి।। 21

ఇరుపత్తొన్ఱామ్ పాట్టు :– అక, కీழ్ అఞ్ఞుపాట్టాలుమ్ ఇవర్ తిరునక్షత్రవైభవకథన ముఖత్తాలే ఇవర్ వైభవఙ్గళెల్లావఱ్ఱైయుమ్ అరుళిచ్చెయ్తారాయ్ నిన్ఱవర్, ఇప్పబన్ధాది యిలే "అన్దమిழ్దాల్ నఱ్ఱొలైకళాయ్న్దురైత్త వాழ్వార్కళె"న్ఱు తొడఙ్గి, "వన్దుతిత్త మాఙ్గళ్ నాళ్కళ్తమ్మై మణ్ణులకోర్ తా మతియు యితెన్ఱు శొల్లువోమ్ యా"మెన్ఱు ఉద్దేశిత్త క్రమత్తాలే ఆழ్వార్ కళుడైయ అవతరణమాసాదిక్రమఙ్గళై అతిస్ఫుటమాక అరుళిచ్చెయ్త అనన్తరమ్ ఆణ్డాళుడైయవుమ్, మదురకవియాழ్వా రెతిరాశరామివర్కళుడైయవుమ్, అవతరణ మాసాదిక్రమఙ్గళ్ ఇన్నతెన్ఱు శొల్లక్కడవో మెన్ఱు ప్రతిజ్ఞై పణ్ణి యరుళుకిఱార్.

(ఆழ్వార్ తిరుమకళార్ ఇత్యాది). ఇవర్కళ్ మూవరు మాచార్యాభిమాననిష్ఠరా కైయాలుమ్, పిరాట్టి, తిరువడి, తిరువనన్దాழ్వానుడైయ అవతారమాకైయాలుమ్ వరువతారు శేర్త్తియు ముణ్డిఱే. "విట్టుశిత్తర్ తఙ్గళ్ తేవరై" ఎన్ఱుమ్, "తేవు మఱ్ఱఱియేన్" ఎన్ఱుమిఱే "అడి పణిన్దుయ్న్దు"వతు. "అనన్తः ప్రథమం నామే" త్యాదియాలుమ్, "అహీనా మీశ్వర శ్రీమా నాసీ ద్రామానుజో మునిः" ఎన్ఱు మివర్ వైభవఞ్ఞొల్లిఱ్ఱిఱే. మఱ్ఱై ఇరువరుడైయ వైభవముమ్ గురుపరమ్పరాప్రభావత్తిలే స్పష్టమ్. ఆకైయాల్ ఇవర్కళ్ మూవరుడైయ అవతరణత్తైయు మరుళిచ్చెయ్కిఱార్.

(ఆழ్వార్ తిరుమకళా రాణ్డాళ్) శ్రీభూమిపిరాట్టియారాన ఆణ్డాళ్ ఆழ్వార్ తిరుమకళాక అవతరిత్తరుళినపడి. పిరాట్టి శ్రీజనకరాజతిరుమకళారాక అవతరిత్తాఱ్పోలే, ఇవర్కళ్తాన్, వేన్దర్కులత్తిలుమ్, వేయర్కులత్తిలుమ్ అయోనిజరాయిఱే అవతరిత్తు ప్పోన్దతు.

(మధురకవి యాழ్వార్) "తెన్గురుకూర్ నగర్నమ్బిక్క న్ఱ"నాయ మధురకవికళ్. "పడైత్తాన్ కవి"యైప్పోలే. వాయ్ వన్దపడి శొల్లుకైయన్ఱిక్కే "కురుకూర్ నమ్బి పావిన్ ఇన్నిశై పాడిత్తిరి" కిఱ వాజ్మాధుర్య ముణ్డిఱే ఇవర్క్కు. "నమ్బి యెన్ఱక్కాల్ అణ్ణిక్కు ముముతూఱు మెన్నావుక్కే" ఎన్నక్కడవతిఱే. (ఎతిరాశరా మివర్కళ్) యతికళుక్కు నాథరాన ఎమ్బెరుమానార్. ఇప్పడి ఏఱ్ఱత్తై యుడైయరాన ఇవర్కళ్ మూవరుమ్.

(వాழ్వాక వన్దుత్త) జగత్తుక్కెల్లామ్ సమ్పత్తాక త్తోఱ్ఱిన సర్వేశ్వరనుక్కు సమ్పత్తాయిరుప్పారుమ్ సాత్వికజనసమ్పత్తా ఇరుప్పారుమాయిఱే ఇవర్కళిరుప్పతు. "వకుళాభరణాఙ్ఘ్రియుగ్మమ్" ఎన్ఱుమ్, "మేవినేన్ అవన్పొన్నడి" యెన్ఱుమ్, "మాఱనడి పణిన్దుయ్న్దవన్" ఎన్ఱుమ్, ఇవర్కళ్తానాழ్వార్ కళుక్కు చరణభూతరాయిరుప్పర్కళిఱే. అవ్వళవు మన్ఱిక్కే, పొన్నడియై మేవి యేన్ది నియతపాతుకమా యిరుక్కిఱ ఇవర్కళై పాదరేఖాసమరాకవుమ్, పాదరక్షాసమరాకవు మిఱే పరివర్ శొల్లిప్పోరువతు. ఆకైయాలే,

"పొన్నడియే నన్దమక్కు పొన్" ఎన్ఱరుళిచ్చెయ్ తార్. పొన్నడియాకవిఱే వాழ్వుణ్డావతు. ఇప్పడి మూవరుమ్ శ్రీవైష్ణవసమ్పత్తాయ్, వైష్ణవశ్రీయై వర్ధిప్పిక్కైక్కాక ఆయ్త్తు అవతరిత్తతు. ఏవంవిధరాన ఇవర్కళుడైయ. (మాతఙ్గళ్ నాళ్కళ్ తమ్మిన్ వాశియైయుమ్) ఇప్పడి జగత్తుక్కెల్లామ్ వాழ్వాకిఱ సత్తైయుణ్డామ్బుడి అవతరిత్త ఇవర్ కళుడైయ మాసఙ్గళినుడైయవుమ్, నక్షత్రఙ్గళినుడైయ వుమ్ వైలక్షణ్యత్తై.

(ఇన్ద ఉలకోర్క్కుఱైప్పోమ్ యామ్) ఇన్ద జగత్తిలుణ్డాన మన్దమతికళుమ్, "మతియారు ఆణ్డాళ్" తొడక్కమానార్ అవతరిత్తరుళిన ఇన్నాళ్కళిన్ ఏఱ్ఱమతియుమ్బుడి ఇతిన్ వాశి యతిన్ద నామ్ అవర్కళ్ అపేక్షానిరపేక్షమాక చ్చొల్లక్కడవోమ్. చేతనరుడైయ అవిధేయత్తైయై క్కణ్డు విడామల్ "అతియాతన అతివిక్రై" ఆచార్యకృత్యమిఱే.

ఇరవై ఒకటవ పాశురం :– ఈవిధంగా, పూర్వం అయిదు పాశురాలతో వీరి తిరునక్షత్రవైభవాన్ని చెప్పడంద్వారా వీరి వైభవాలను అన్నిటినీ అనుగ్రహించినవారై ఈ ప్రబంధం ప్రారంభంలో **"అన్దమిழ్దాల్ నఱ్ఱొలైకళ్ ఆయ్న్దురైత్త ఆழ్వార్కళ్"** (5) అని ప్రారంభించి, **"వన్దుదిత్త మాతఙ్గళ్ నాళ్కళ్తన్నై మణ్ణులకోర్ తా మతియ యితెన్ఱు శొల్లువోమ్ యామ్"** (5) అని ఉద్దేశించిన క్రమంలో ఆழ్వార్లు అవతరించిన మాసాది క్రమాలను సుస్పష్టంగా అనుగ్రహించిన తరువాత, ఆణ్డాళ్యొక్క, మధురకవి ఆழ్వార్లు, భగవద్రామానుజులు – అనే వీరియొక్క అవతారమాసాదుల క్రమం "ఇది" అని చెప్పగలము – అని ప్రతిజ్ఞను చేస్తున్నారు–

(ఆழ్వార్ తిరుమకళార్) ఇత్యాది. వీరు ముగ్గురు (ఆణ్డాళ్, మధురకవులు, భగవద్రామానుజులు) ఆచార్యాభిమాననిష్ఠులు కాబట్టి (వీరు) పిరాట్టి, తిరువడి, తిరువనన్దాழ్వాన్ల అవతారాలు కాబట్టి, దానివల్ల ఏర్పడే అపూర్వమైన కూడిక కూడా ఉన్నదికదా! **"విట్టుశిత్తర్ తఙ్గళ్ తేవరై"** (నాయ్చ్చి–10–10) (విష్ణుచిత్తులు తమస్వామిని) అని (గోదాదేవి), **"తేవు మఱ్ఱఱియేన్"** (కణ్ణినుణ్–2) (వేఱొక దైవాన్ని తెలియను) అని (మధురకవులు) కదా **"అడిపణిన్దుయ్న్దువదు"** (ఇరామానుశ–1) (శ్రీపాదాలను ఆశ్రయించి ఉజ్జీవించడం). **"అనన్తः ప్రథమం నామ"** (అనంతుడని మొదటి పేరు) అనే మొదలైనవాని ద్వారా, **"అహీనా మీశ్వరः శ్రీమా నాసీ ద్రామానుజో మునిः"** (భగవత్ కైంకర్యలక్ష్మిని కల ఆదిశేషుడు రామానుజులుగా అవతరించాడు) అనీ వీరి (రామానుజుల) వైభవం చెప్పబడింది. కదా! మిగిలిన ఇద్దఱి (గోదాదేవి, మధురకవుల) వైభవంకూడా గురుపరంపరా ప్రభావంలో స్పష్టం. అందువల్ల వీరి ముగ్గురియొక్క అవతారాలనుకూడా అనుగ్రహిస్తున్నారు.

(ఆళ్వార్ తిరుమకళారాణ్దాళ్) – శ్రీభూదేవి అయిన ఆణ్దాళ్ ఆళ్వార్ల కుమార్తెగా అవతరించినవిధం ఏ రీతిలో అంటే – పిరాట్టి (లక్ష్మీదేవి) శ్రీజనకమహారాజుకు కుమార్తెగా అవతరించినట్లు. వీరు (సీతాదేవి, గోదాదేవి) రాజకులంలోను, వైదికకులంలోను అయోనిజలైగా కదా అవతరించారు.

(మదురకవియాళ్వార్) – **"తెన్‌కురుకూర్ నమ్బి క్కన్బనాయ్"** (కణ్ణినుణ్–5) (దక్షిణదిక్కులో గల కురుకాపురిలోని గుణపూర్ణులైన శఠకోపులకు భక్తులైన) మధురకవులు. **"పడైత్తాన్ కవి"** (తిరువాయ్–3–9–10) (లోకస్రష్ట అయిన భగవానునియొక్క కవి) వలె నోటికి వచ్చిన రీతిలో చెప్పడంకాకుండా, **"కురుకూర్‌నమ్బి పావినిన్నిశై పాడి"** (కణ్ణినుణ్–2) (నమ్మాళ్వార్ల పాశురాలను తీయని రాగంతో పాడి). తిరిగే వాజ్మాధుర్యం ఉన్నదికదా! వీరికి, **"నమ్బి యెన్దక్కాల్ అణ్ణిక్కు మముదూఱుమ్ ఎన్నావుక్కే"** (కణ్ణినుణ్–1) (నమ్మాళ్వార్ల నామాన్ని ఉచ్చరిస్తే నా నాలుకకు అమృతం ఊఱుతుంది) అని చెప్పబడుతున్నదికదా.

(ఎతిరాశరా మివర్‌కళ్) – యతులకు నాథులైన భగవద్రామానుజులు. ఈ విధంగా గొప్పతనాన్ని కల వీరు ముగ్గురు.

(వాళ్వాక వన్దుదిత్త) లోకానికి అంతటికీ సంపదగా ఆవిర్భవించిన సర్వేశ్వరునకు సంపదగా ఉండేవారై, సాత్త్వికులకు సంపదగా ఉండేవారై ఉంటారుకదా వీరు. **"పకుళా భరణాంఘ్రియుగ్మమ్"** (శ్రీవైకుంఠ–1) (నమ్మాళ్వార్ల పాదాల జంట) అని, **"మేనినే నవన్ పొన్నడి"** (కణ్ణినుణ్–2) (అతని బంగారు పాదాలను ఆశ్రయించాను) అని, **"మాఱ నడి పణిన్దు ఉయ్న్దవన్"** (ఇరామానుశ–1) (నమ్మాళ్వార్ల శ్రీ పాదాలను ఆశ్రయించి ఉజ్జీవించినవారు) అని వీరు ఆళ్వార్లకు చరణభూతులై ఉంటారు కదా! అంతమాత్రమే కాకుండా, **"పొన్నడి యేన్దినియ పాతుకమా"** (బంగారు పాదాలను వహించి సంతోషించిన పాదుకలైన) వీరిని పాదరేఖాసములుగాను, పాదరక్షాసములుగానూకదా అభిమానించేవారు చెబుతారు. అందువల్ల **"పొన్నడియే నన్దమక్కు ప్పొన్"** (తిరువాయ్‌మొళినూఱ్ఱు–57) (నమ్మాళ్వార్ల బంగారు అందమైన శ్రీపాదాలే మనకు బంగారం) అని (మణవాళ మహాములులు) అనుగ్రహించారు. **"పొన్నడి"** వల్లకదా ఉజ్జీవనం కలుగుతుంది. (బంగారుమూలంగా గొప్ప జీవనం కలుగుతుందని సామాన్యమైన అర్థం. **"పొన్నడి"** అని నమ్మాళ్వార్ల శ్రీపాదాలకు పేరు. ఆ శ్రీపాదాల స్థానీయులైన శ్రీరామానుజులవల్లనేకదా ఉజ్జీవనం కలుగుతుంది – అని చాటువు). ఈవిధంగానే ముగ్గురూ శ్రీవైష్ణవ సంపత్తు అయి, శ్రీవైష్ణవశ్రీని పెంపొందించడం కోసంగా అవతరించారు.

(మాతఙ్గళ్ నాళ్‌కళ్‌తమ్మిన్ వాశియైయుమ్) ఇటువంటి జగత్తుకు అంతటికీ ఉజ్జీవనం అనే సత్త కలిగేటట్లుగా అవతరించిన వీరి మాసాల నక్షత్రాలయొక్క విలక్షణత్వాన్ని–

(ఇన్ద ఉలకోర్‌క్కు ఉరైప్పోమ్ యామ్) – ఈ లోకంలో ఉన్న మందబుద్ధులకుకూడా, **"మతియారుమ్ ఆణ్దాళ్"** (జ్ఞానపూర్ణ అయిన గోదాదేవి) మొదలైనవారు అవతరించిన ఈ దివసాల గౌరవాన్ని తెలిసేటట్లు దీని తారతమ్యాన్ని తెలిసిన మేము వారు అడగకుండానే చెప్పవలసి ఉన్నాము. చేతనుల అవిధేయతను చూచి, వారిని విడువకుండా **"అఱియాతన యఱివిక్కై"** – (తిరువాయ్–2–3–1) (తెలియనివానిని తెలుపడం) ఆచార్యకృత్యంకదా!

22. ఇన్ఱో తిరువాడిప్పూర మెమక్కాక
వన్ఱో విజ్ఞాణ్దాళ వతరిత్తాళ్–కున్ఱాద
వాళ్వాన వైకున్దవాన్‌పోకన్దన్నై యిగళ్న్దు
ఆళ్వార్ తిరుమకళారాయ్

తిరు ఆడి ప్పూరమ్ = సిరిని కల ఆడిమాసంలోని పుబ్బానక్షత్రం, ఇన్ఱు = ఈనాటి దినంకదా!, ఓ =ఆశ్చర్యం!, (ఈ దినంలో) ఆణ్దాళ్ = ఆణ్దాళ్, కున్ఱాద = తరగని, వాళ్వు ఆన = ఉజ్జీవనాన్ని కల, వైకున్దమ్ = వైకుంఠంలో ఉండే, వాన్ = గొప్ప, పోకమ్ తన్నై = భోగాన్ని, ఇగళ్న్దు =వదలుకొని, ఇఙ్గు = ఈలోకంలో, ఆళ్వార్ల పుత్రికగా, ఎమక్కు ఆక అన్ఱో=మన ఉజ్జీవనంకోసం కదా!, అవతరిత్తాళ్ = అవతరించింది.

మాసే శుచౌ ప్రథమఫల్గునికా హి సైషా గోదాఽత్ర ఖల్వవతతార సురక్షితుం నః ।
భోగాం శ్చ పార మపదా నవమత్య నిత్యాన్ భట్టేశ్వరస్య మహితా దుహితా భవన్తీ।। 22

ఇరుపత్తిరణ్డామ్పాట్టు :– కీళ్చ్చొన్న మూవరిలుమ్ వైత్తుక్కొణ్డు అవర్‌కళిలు మధికైయాన ఆణ్దాళుడైయ వైభవత్తై మూన్ఱు పాట్టాలే అరుళిచ్చెయ్‌వారాక ఆరమ్భిత్తు, అతిల్ ఇప్పాట్టిల్ స్వానుభవత్తై నెకిళ్న్దు అస్మదుజ్జీవనార్థమాక ఆణ్దాళ్ అవతరిత్తరుళిన తిరువాడిప్పూరమిన్ఱో ఎన్ఱు అతిశయిత్తు అతిలే ఈడుపట్టు అరుళుకిఱార్.

(ఇన్ఱో తిరువాడి ప్పూరమ్). తిరువాడిప్పూరమెన్ఱు ప్రసిద్ధమాన తిరునక్షత్రమన్ఱో! ఇప్పడి ఇరుప్పతు ఒరునాళ్ నమక్కు లభ్యమాయిర్ఱ్ఱదన్ఱో! అలభ్యమానతు లభిత్తాల్ అతుతాన్ ఈడుపాట్టుక్కు హేతువాయిఱే యిరుప్పతు. ఇతుక్కు హేతు ఇన్నతు ఎన్గిఱతు మేల్.

(ఎమక్కాక వన్నో ఇఙ్గాణ్డాళ్ అవతరిత్తాళ్) ప్రజై కిణత్తిలే విళ్గున్దాల్ ఒక్క క్కుతిత్తు ఎడుక్కుమ్ తాయైప్పోలే సంసారమగ్నరాన నమ్మై ఎడుక్కైక్కాకవన్నో సర్వలోకజననియాన తాన్ ఇవ్విభూతియిలే వన్దు అవతరిత్తరుళి*న్ర్*ను. "కూపత్తిల్ విళుమ్ కుళవియుడన్ కుత్తు, అవ్వాపత్తై నీక్కు మన్ద అన్నైప్పోల్" ఎన్నుమ్, "కూపాన్తర్మగ్నపుత్రం పతిత మనుపతన్మాతృవత్" ఎన్నుఞ్ఞుల్లు కిఱపడియే జ్ఞానాధికరాన ఇవరు మివ్వపతారత్తై స్వార్థమాక అనుసన్ధిత్తరుళుకిఱార్. ఇని, ఇప్పడి అవతరిక్కై యిలుణ్డాన గరిమైయై చ్చొల్లుకిఱతు.

(కున్తాత) ఇత్యాదియాల్. అల్లాతారుడైయ భోగఙ్గళైప్పోలే క్షయిక్కై యన్టిక్కే అకుణ్ణవైభవత్తైయుడైత్తాన శ్రీవైకుణ్ఠత్తిల్ నిరవధికభగవదనుభవమాకిఱ మహాభోగత్తై ఉపేక్షిత్తు, ఇఙ్గుమ్ "పోకత్తిల్ వళువాత పుతువైయర్ కోన్ కోదై" ఎన్నుమ్బడి ఆణ్డాళ్ తిరుమకళారాయ్త్తు అవతరిత్తతు. రాజమహిషియానవళ్ రాజావినుడైయ పూమ్బదుక్కైయై కాణ్బదైక్కొణ్డు ప్రజైయినుడైయ తొట్టిలై కట్టికొణ్డు కిడన్దు నోక్కుమాపోలేయాయ్త్తు– ఇవళుమ్ నిత్యవిభూతియిల్ నిరతిశయానన్దత్తై నెకిళ్*న్ర్*ను, ఇఙ్గే అవతరిత్తు ప్పోన్దతు. ఇతితే ఇవర్తిరువుళ్ళత్తై ఇప్పడి వరుత్త ప్పణ్ణుకిఱతు.

ఇరవై రెండవ పాశురం : ఇంతకు ముందు పల్కిన ముగ్గురిలోకూడా అధికురాలైన గోదాదేవియొక్క వైభవాన్ని మూడు పాశురాలతో అనుగ్రహించాలని ఆరంభించి, అందులో ఈ పాశురంలో తమ అనుభవాన్ని విడచి, మన ఉజ్జీవనం కోసం గోదాదేవి అవతరించిన ఆడిమాసంలోని పుబ్బానక్షత్రం ఈనాడుకదా! అనే చాలా ఎక్కువగా అభినివేశాన్ని పొందుతున్నారు.

(ఇన్తో తిరువాడిప్పూరమ్) – **"తిరువాడిప్పూరమ్"** – అని ప్రసిద్ధం అయిన తిరునక్షత్రం ఈనాడు కదా! ఈవిధంగా ఉండే ఒక దివసం మనకు లభ్యం అయింది కదా! అలభ్యం అయినది లభిస్తే అది అత్యంతాభినివేశానికి హేతువుగాకదా ఉంటుంది! దీనికి కారణం ఇది – అని ఇకపై చెప్పబడుతున్నది.

(ఎమక్కాక అన్నో ఇఙ్గు ఆణ్డాళ్ అవతరిత్తాళ్) – బిడ్డ బావిలో పడిపోతే, ఒక్కసారిగా ఆ బావిలోకి దూకి పైకి తీసే తల్లివలె, సంసారంలో మునిగిన మనలను ఉద్ధరించడం కోసంకదా సర్వలోకజనని అయిన తాను ఈ లోకంలో వచ్చి అవతరించింది. **"కూపత్తిల్ విళుమ్ కుళవియుడన్ కుతిత్తు అవ్వాపత్తై నీక్కు మన్ద అన్నైప్పోల్"** (ఆర్తి–9) (బావిలో పడే బిడ్డతోపాటు దూకి, ఆ ఆపదను తీర్చే ఆ తల్లివలె) అని, **"కూపాంతర్మగ్నపుత్రం పతిత మనుపతన్మాతృవత్"** అని చెప్పే రీతిలో జ్ఞానాధికులైన వీరుకూడా ఈ అవతారాన్ని

తమకోసంగా అనుసంధిస్తున్నారు. ఇక, ఈవిధంగా అవతరించడంవల్ల ఉండే గొప్ప తనాన్ని చెబుతున్నారు–

(కున్తాత) ఇత్యాదిగా. మిగిలినవారి భోగాలవలె నశించడం కాకుండా, నాశం లేని వైభవాన్ని కల శ్రీవైకుంఠంలో అంతు లేని భగవదనుభవం అనే గొప్ప వైభవాన్ని ఉపేక్షించి, ఇక్కడ (ఈ లోకంలో) కూడా **"పోకత్తిల్ వళువాద పుతువైయర్కోన్ కోదై"** (నాయ్చ్చి–8–10) (భగవదనుభవంలో కొఱతలేని, భట్టనాథుల పుత్రిక అయిన గోదాదేవి) అనే రీతిలో **"ఆళ్వార్ తిరుమకళారాయ్"** అవతరించింది. రాజమహిషి రాజుయొక్క పూలశయ్యను కాలితో తొలగ దోసి, బిడ్డ తొట్టిని అంటిపెట్టుకొని కూర్చుని తల్లి కాపాడినట్లే, ఈమెకూడా నిత్యవిభూతిలోని నిరతిశయమైన ఆనందాన్ని విడచిపెట్టి ఈమె ఇక్కడ అవతరించింది. ఇదేకదా వీరి (మామునుల) మనస్సును ఈ విధంగా బాధించేది (అభినివేశాన్ని కలిగేటట్లుగా చేసేది).

23. పెరియాళ్వార్ పెణ్బిళ్ళైయాయ్ ఆణ్డాళ్ పిఱన్ద
తిరువాడిప్పూరత్తిన్ శీర్మై– ఒరునాళై
క్కుణ్డో మనమే! యుణర్న్దు పార్ ఆణ్డాళు
క్కుణ్డాకిలొప్పిదఱ్కు ముణ్డు

ఆణ్డాళ్ = ఆణ్డాళ్, పెరియాళ్వార్ పెణ్ పిళ్ళై ఆయ్ =పెరియాళ్వార్లకు సుపుత్రికగా, పిఱన్ద = అవతరించిన, తిరు ఆడి పూరత్తిన్ = తిరువాడిపూరంయొక్క, శీర్మై = గొప్పతనం, ఒరు నాళైక్కు ఉణ్డో = వేఱొక నక్షత్రానికి దొరుకుతుందా? మనమే! = మనసా!, ఉణర్న్దు పార్ = నీవు పరిశీలించిచూడు. ఆణ్డాళుక్కు = ఆణ్డాళ్‌తో, ఒప్పు ఉణ్డాకిల్ = సమానులు ఒకరుంటే, ఇదఱ్కుమ్ ఒప్పు ఉణ్డు = ఈ తిరువాడి పూరంతో సమానం అయిన నక్షత్రం (ఒకటి) ఉంటుంది. (రెండూ లేవని భావం).

శ్రీవిష్ణుచిత్తదుహితృత్వవరేణ్యగోదాదివ్యోదయేన మహితా శుచిఫల్గునీయమ్।
తత్తుల్య మస్తి కిము చిన్తయ చిత్త! తారం గోదోపమా యది భవే త్తదిదం తదా స్యాత్।।23

ఇరుపత్తు మూన్ఱామ్ పాట్టు :– ఇని, ఇప్పడి ఇవళ్ అవతరిత్తరుళిన ఇన్ద తిరునక్షత్రత్తి నుడైయ అసదృశత్వత్తాల్ వన్ద వైభవత్తై అరుళిచ్చెయ్కిఱార్.

(పెరియాళ్వార్ పెణ్బిళ్ళైయాయ్) ఎన్ఱు. ఇవళ్ పిఱక్కైక్కు అడియాన అవవరుడైయ పెరుమై ఇరుక్కిఱపడి. తిరుమాలై కట్టుకైయే తొ*ళ్*లాక ఇరుక్కిఱ ఇవర్, తిరుత్తు*ళా* యడియిలే అవతరిత్త అవళై యెడుత్తు క్కొణ్డుపోయ్ తన్వేవికళ్ కైయిలే కాట్టిక్కొడుక్క,

వన్ద్యయాకైయాలే అవళుమ్ అరుమ్ పెణ్ణా యిరుక్కిఱ ఇప్పెణ్పిళ్ళైయై అతిప్రీతియుడనే ఎడుత్తుక్కొళ్ళ, అప్పోతు "వనములైకళ్ శోర్న్దు పాయ" ఎన్నుమ్బడియిలే స్తన్యమ్ ప్రవహిత్తతు. "ఈన్ఱ తాయ్ మార్"క్కిలే స్వసుతాదికళ్ సన్నిధానత్తిల్ ఇఱుక్కమ్బిఱన్దు ఇప్పడి యావతు. ఆకైయాల్, పెణ్బిళ్ళైయాయ్ అవతరిత్త మెయ్ప్పాడిరుక్కిఱపడి.

(ఆణ్డాళ్ పిఱన్ద) పిఱన్దవళుడైయ పెరుమై ఇతువావతే! ఉలకుడైయ నాచ్చిమారిలే ఉలకత్తిలే వన్దవతరిత్తతు.

(పిఱన్ద) "నానుమ్ పిఱన్దమై పొయ్యున్ఱే" ఎన్ఱిలే ఇవళ్ పేచ్చు ఇరుప్పతు. పెఱ్ఱవర్కళుమ్, పిఱన్దవర్కళుమ్, "మే పితా, మే సుతా" ఎన్ఱుమాపోలే, "ఒరు మకళ్తన్నై యుడైయేన్", "పట్టర్పిరాన్ కోదై" ఎన్ఱిలే ఇరువరు మ్పణిప్పతు.

(పిఱన్ద తిరువాడిప్పూరత్తిన్ శీర్మై) ఇవళ్ పిఱక్కైక్కు అడియిలే శీర్మైయుణ్డాయిత్తు ఇతుక్కు. ఇప్పడియాన ఇతిన్ శీర్మై కీళ్ చ్చొన్న నాళ్కళిల్ ఒరునాళైక్కుత్తానుణ్డో? ఏన్ ఇప్పడి యావతెన్? ఇల్లైయో? ఎన్ఱిల్. (మనమే ఉణర్న్దు పార్) ఇవైత్తిన్ వాశి యఱిక్కైక్కు ప్పరికరమాన మనస్సే! మేలెழు అన్ఱిక్కే ఉళ్ళూర ఉణర్న్దుణర్న్దు పార్.

(ఆణ్డాళుక్కుణ్డాకిల్ ఒప్పిదుక్కు ముణ్డు) సర్వలోకనిర్వాహికైయాన ఆణ్డాళుక్కు సామ్యముణ్డాకిల్, కుణఙ్గళైయుమ్, నావాల్ తొకై క్కవొణ్ణాత కై యుముడైయళాయ్" ఎన్ఱిలే అరుళిచ్చెయ్ తతు. (ఇదుక్కుమ్ సామ్య ముణ్డెన్ఱై "అవర్కళిలుమ్ కాట్టిల్ విఞ్ఞిన క్షమాది) ఆకైయాల్, అవళుక్కు ఒప్పిల్లాతాప్పోలే ఇదఱ్కు మొప్పిలై– ఎన్ఱు కరుత్తు.

ఇరవై మూడవ పాశురం : ఇక, ఈవిధంగా వీరు అవతరించిన ఈ తిరునక్షత్రం యొక్క సాటిలేనితనంవల్ల వచ్చిన వైభవాన్ని అనుగ్రహిస్తున్నారు–

(పెరియాళ్వార్ పెణ్బిళ్ళైయాయ్) అని. ఈమె జన్మకు మూలం అయిన వారి గొప్పతనం ఉన్న తీరు. (ఇది పెరియాళ్వార్ పదప్రయోగస్వారస్యం) పూమాలికలను కూర్చడమే వృత్తిగా ఉండే వీరు (భట్టనాథులు) తులసి పాదాలలో అవతరించిన ఈమెను పైకి లేవనెత్తి తీసికొనిపోయి, తమ పత్ని చేతిలో పెట్టగా, గొడ్రాలు కాబట్టి ఆమెకూడా ఇతరుల సుత అయిన ఈ కుమార్తెను చాలా ప్రీతితో ఎత్తుకోగా, అపుడు **"వనములైకళ్ శోర్న్దు పాయ"** (నాయ్చ్చి–) అనే రీతిలోకదా స్తన్యం ప్రవహించింది. **"ఈన్ఱ తాయ్"** (తిరువాయ్–తనియన్) కన్నతల్లికేకదా తన బిడ్డల సమక్షంలో వాత్సల్యం కల్గి ఈవిధంగా అవుతుంది. అందువల్ల (ఈమె) కుమార్తెగా అవతరించిన సత్యత్వం ఉన్న తీరు ఇది. (గోదాదేవి అవతారసత్యత్వం.)

(ఆణ్డాళ్ పిఱన్ద) – జన్మించిన ఆమె (గోదాదేవి) గౌరవం ఇటువంటికదా! లోకజనని కదా లోకంలోని వచ్చి అవతరించింది. **"నానుమ్ పిఱన్దమై పొయ్యున్ఱే"** (నాయ్చ్చి–10–4) (నేను జన్మించడం అసత్యంకాదు కదా!) అనికదా ఈమెసూక్తి, కన్నవారు, జన్మించినవారు (జనకుడు, సీతాదేవి) **"మే పితా"** అని, **"మే సుతా"** అని అనేటట్లుగా, **"ఒరుమకళ్ తన్నై యుడైయేన్"** (పెరియా–3–8–4) (అద్వితీయ అయిన కుమార్తెను కలవాడని) అని, **"పట్టర్ పిరాన్‌కోదై"** (తిరుప్పావై–30) (భట్టనాథుల కుమార్తె గోద) అనికదా ఇద్దఱూ (భట్టనాథులు, గోద) అన్నారు.

(పిఱన్ద తిరువాడి ప్పూరత్తిన్ శీర్మై) ఈమె జన్మమూలంగాకదా దీనికి గొప్పతనం కల్గింది. ఈవిధంగా చెప్పబడ్డ దీని మహత్త్వం పూర్వం చెప్పిన దివసాలలో ఏ దివసానికైనా ఉన్నదా? ఏం ఈవిధంగా అంటున్నారు? దేనికీ లేదా మఱి? అని అంటే, **(మనమే! నీ ఉణర్న్దు పార్)** – వీటి తారతమ్యాన్ని తెలయడానికి సాధనం అయిన మనసా! పైపైన కాకుండా, లోపల పరిశీలించి తెలిసికొని తెలిసికొని చూడు.

(ఆణ్డాళుక్కు ఉణ్డాకిల్ ఒప్పిదుక్కు ముణ్డు) సకలలోకాలను నిర్వహించే ఆణ్డాళ్‌కు (ఆణ్డాళ్ నామసార్థక్యం. **"ఆణ్డాళ్"** అంటే నాయిక అని అర్థం). ఉన్నట్లయితే దీనికి కూడా సామ్యం ఉంటుంది – అని భావం. **"అవర్కళిలుఙ్కాట్టిల్ విఞ్ఞిన క్షమాదయాది గుణఙ్గళైయుమ్, నావాల్ తొకైక్క వొణ్ణాద అళ్వకైయుముడైయళాయ్"** (వారికంటేకూడా మించిన క్షమ, దయ మొదలైన గుణాలను, వాచామగోచరం అయిన అందాన్ని కల్గినదై) అనికదా చెప్పబడింది. అందువల్ల ఆమెకు సాటి లేనట్లే, దీనికికూడా సాటి లేదని భావం.

24. అఞ్ఞు కుడిక్కొరు శన్తతియాయ్ ఆళ్వార్కళ్
తఞ్ఞైయలై విఞ్ఞి నిఱ్ఱుమ్ తన్మైయళాయ్–పిఞ్ఞాయ్
ప్పళ్ళుత్తాళై ఆణ్డాళై ప్పత్తియుడన్ నాళుమ్
వళ్ళుత్తాయ్ మనమే! మకిళ్న్దు

అఞ్ఞు కుడిక్కు = అస్థానే భయశంకను కల వేయర్‌కులానికి, ఒరు శన్తతియాయ్ = అద్వితీయం అయిన సంతానంగా, ఆళ్వార్కళ్‌తమ్ శెయలై = ఆళ్వార్ల (భక్తి) వ్యాపారాలను, విఞ్ఞి నిఱ్ఱుమ్ = మించి ఉండే, తన్మైయళాయ్ =స్వభావాన్ని కల్గినదై, పిఞ్ఞాయ్= పిన్న వయస్సులోనే, పళ్ళుత్తాళై = పండిన (పరమభక్తిని కల), ఆణ్డాళై = ఆణ్డాళ్‌ను, పత్తియుడన్ = భక్తితో, నాళుమ్ = ప్రతిదినం, మనమే =ఓ మనసా!, మకిళ్న్దు=ఆనందించి, వళ్ళుత్తాయ్ = మంగళాశాసనాన్ని చెయ్యి.

బంహీయసః ప్రణయతో భగవత్యజస్ర మస్థానరక్షణభయాకులవంశజాతామ్।
భక్తా నమూన్ నిజగుణై రతివర్తమానాం బాల్యేఽ పి పక్వచరితాం భజ చిత్త! గోదామ్॥24

ఇరుపత్తు నాలామ్ పాట్టు :- ఆళ్వార్‌కళై క్కాట్టిలుమ్ అతిశయితవైభవత్తై యుడైయళాన ఆణ్డాళై హర్షత్తుడనే స్తుతి – ఎన్ను తమ్ తిరువుళ్ళత్తైక్కుఱిత్తు అరుళిచ్చెయ్ కిఱార్.

(అఞ్జుకుడి క్కొరు శన్తతియాయ్) ఎన్ను. అతావతు – "సన్తానబీజం కురు పాణ్డవానామ్" ఎన్ను పాణ్డవర్‌కళ్ ఐవర్‌క్కుమ్ పరీక్షిత్తు ఒరువనుమ్ సన్తానబీజమానాపోలే ఇవళుమ్ ప్రపన్నకులరాన ఆళ్వార్‌కళ్ పతిన్‌మర్‌క్కుమ్ తిరుమకళామ్బుడియాన ఒరుమకళా యిరుక్కై. ఇవళ్ తాన్ జ్ఞానసంతానప్రసూతైయాకైయాలే "కులమకళ్ కోదై" ఎన్నిత్తే కూతివైత్తార్‌కళ్. అన్నిక్కే, అతీతకాలజ్ఞళిల్ అపదానజ్ఞళుక్కు మజ్ఞళాశాసన మ్పణ్ణుమ్బుడి అస్థానే భయశఙ్కికాన భట్టనాథకులత్తుక్కు అద్వితీయమాన సన్తతియా యిరుక్కై. "భగవత్యజస్రమస్థానరక్షణభయాకులవంశజాతామ్" ఎన్నిత్తే ఆచార్యపౌత్రరుడైయ దివ్యసూక్తియుమ్. ఇవళుమ్, "అన్నివ్వులకమళన్దా యడి పోఱ్ఱి" ఎన్ను తొడఙ్గి, అతీతకాలజ్ఞళిల్ అపదానజ్ఞళుక్కు మజ్ఞళాశాసన మ్పణ్ణినాళిత్తే. ఇవళుక్కు మజ్ఞళాశాసన మ్పణ్ణుకైక్కడి కుడిపిఱప్పిత్తే. ఇక్కుడిక్కు "అఞ్జు కుడి" ఎన్నాయ్త్తు నిరూపకమ్.

(ఆళ్వార్‌కళ్ తఞ్జైయలై విఞ్జి నిఱ్కుమ్ తన్మైయళాయ్) అతావతు – మజ్ఞళాశాసనత్తిల్ వన్దాల్ తమప్పనారోడొత్తు, జ్ఞానభక్త్యాదికళిల్ వన్దాల్ ఆళ్వార్‌కళ్ పతిన్‌మరిలుమ్ విఞ్జి యాయ్త్తిత్తే ఇవళిరుప్పతు. ఇవళ్‌తనక్కు పతిన్‌మరుడైయ భక్తియుమ్ స్త్రీధనమాయ్ వరుకైయాలుమ్, ఇన్నము మాళ్వార్‌కళైప్పోలే భక్త్యవస్థాకార్య మాన స్త్రీత్వత్తై భావిక్క వేణ్డాతే, తానాన తన్మైయై యుడైయళాకైయాలు మవర్‌కళిల్ అతిశయితమాన భక్త్యాది స్వభావజ్ఞళైయుడైయళాయాయ్త్తు ఇవళిరుప్పతు. అతావతు – ఆళ్వార్‌కళైప్పోలే ప్రాప్యత్వరాతిశయత్తాల్ నోన్బు నోఱ్ఱు, మడలూరుకై – తొడక్కమాన అనన్యోపాయత్వభఞ్జకమాన వ్యాపారాదికళాలన్ఱిక్కే, కామనై క్కుఱిత్తు, "పేశువతొన్ఱుణ్డు ఇఙ్గే పెరుమాన్" ఎన్నుమ్, "ఉన్నైయు ముమ్బిరైయుమ్ తొళుదే" నెన్నుమ్, "తొళుదు ముప్పోదు మున్నడి వణఙ్గి" ఎన్ను మవనై పరదేవతైయాక ఎణ్ణి, అవన్ కాలిలే విళున్ద ఇన్ద అనన్య దైవత్వభఞ్జకమాన ఇవ్వతిప్రవృత్తి అవర్‌కళిఱ్కాట్టిల్ విఞ్జియిరుక్కిఱ నిలైనిన్ట స్వభావ మెన్నై.

(పిఱ్జాయ్ ప్పళుత్తాళై) అతావతు– లోకత్తిల్ ఒన్ను ఫలిక్కుమ్బోతు, "ఫలస్య కారణం పుష్పమ్" ఎన్నుమ్బడి ఫలకారణమాన పుష్పమాయ్, పిన్బు పిఱ్జాయ్, అనన్తరమ్ కాయాయ్ – ఇప్పడి శిలనాళ్ శెన్ఱాయ్త్తు పక్వఫల మావతు. అఙ్గనన్ఱిక్కే, అపక్వమాన పిఞ్ఞుతానే పక్వఫలమామాప్పోలే యాయ్త్తు ఇవళుడైయ పరిమాఱ్ఱమ్. అతావతు, పరభక్తి – పరజ్ఞాన – పరమభక్తికళాయ్, క్రమత్తిలే పరిణతైయామ్బుడియాన "ఞానమ్

కనిన్ద నల" మాన పరమభక్తియానతు అతివు నడైయాదాత పర్వత్తిలేయాయ్త్తు పరిషక్వైయానతు. అతావతు – సహజభక్తియానతు అప్పోతాయ్త్తు స్ఫురిత్తతెన్ఱై. అతివుక్కు అళవిల్లాత అఞ్ఞుప్రాయత్తిలేయాయ్త్తు, తిరుప్పావై ఇవళుక్కు ముకఞ్జెయ్తతు. అఞ్ఞుప్రాయత్తిలే పెఱ్బిళ్ళై జల్పిత్తతు ఒరు పొరుళుణ్డో ఎన్ట. నమ్మాళ్వార్ "ముళైయో ముళు ముఱ్ఱు నోబ్బిల" ఇత్యాది. అన్నిక్కే, ఆళ్వార్‌కళుక్కు తదీయవిషయత్తిలుణ్డాన చరమజ్ఞాన మివళుక్కు ప్రథమత్తిలే యుణ్డాకై. అతావతు – "నెడుమాఱ్కడిమైయిలే" అవర్‌కళుడైయ భోగ్యత్తైయై "ననిమా క్కలవియిన్ఱమే వాళుమ్ వాయ్క్క నఙ్గళ్కే" ఎన్ట్టమ్, "తమర్‌కళ్ తమర్‌కళ్ తమర్‌కళామ్ శతిరే వాయ్క్క తమియేఱ్కే" ఎన్ట్టమ్, భాగవత సమాజదర్శన మినితామ్బుడియైయుమ్. ఆళ్వారు మప్పడియే. "కణ్ శోర వెఙ్కురితి" యిలుమ్, "తణ్ శేఱైయెమ్బెరుమానడియార్‌తమ్మై క్కణ్డేనుక్కిత్తు కాణీరెన్నెఞ్జుమ్‌కణ్ణినై యుఙ్గళిక్కుమాఱే" ఎన్ట్టమ్, "తణ్‌శేఱై వెమ్బెరుమాన్ తాళై నాళుమ్ శిన్దిప్పార్ క్కెన్ట్టళ్ళమ్ తేనూఱి ఎప్పొళుదుమ్ తిత్తిక్కుమే"ఎన్ట్టమ్ తిరుమఙ్గైయాళ్వార్ వారర్ అరుళిచ్చెయ్‌తారిత్తే. అత్తనై నెడున్దూరమ్ పోకామల్ "పోదువీర్ పోదుమినో" ఎన్ట్టమ్, "ఎల్లారుమ్ పోన్దారో" ఎన్ట మిత ఇవళుక్కడియే ఉణ్డాయ్త్తు–ఎన్నై. (ఆణ్డాళై) ఇప్పడి పరిపక్వస్వభావైయుమాయ్, కీళుక్త గుణజ్ఞళుక్కెల్లామ్ ఒక్కుమ్బడియాన ఏఱ్ఱత్తైయుడైయవళై.

(పత్తియుడన్ నాళుమ్ వళుత్తాయ్ మనమే మకిళ్‌న్దు) అవళ్ భగవద్విషయత్తిల్ కణ్ణళివఱ్ఱ భక్త్యాదికళై యుడైయళాయిరుక్కుమాపోలే, తద్విషయత్తిల్ నీయుమ్ భక్తియుడనే, "గోదా తస్యై నమ ఇద మిదం భూయ ఏవాస్తు భూయః" ఎన్ట నిత్యమాక స్తుతిరూపమాన మజ్ఞళాశాసనత్తై "మఙ్గైయుమ్ పల్లాణ్డె"న్ట ప్రీతియుడనే పణ్ణిప్పోరు. "ఉఱ్ఱ నుకన్ద పణి శెయ్తు" ఎన్నక్కడవతిత్తే.

ఇరవై నాల్గవ పాశురం :- ఆళ్వార్లకంటే మించిన వైభవాన్ని కల ఆణ్డాళ్‌ను సంతోషంతో స్తుతించు – అని తమ మనస్సును ఉద్దేశించి అంటున్నారు–

(అఞ్జుకుడిక్కు ఒరు శన్తతియాయ్) – అని. అంటే – **"సంతానబీజం కురు పాండవానామ్"** అని పాండవులకు పరీక్షిత్తు ఒక్కడే సంతానబీజం అయినట్లే, ఈమెకూడా ప్రపన్నకులానికి చెందిన ఆళ్వార్లు పదిమందికీ కుమార్తెగా అయిన ఒక స్త్రీయై ఉన్నది. ఈమె జ్ఞానసంతానప్రసూత కాబట్టి **"కులమకళ్ కోదై"** (కులసుత గోదాదేవి) అనికదా చెప్పారు. లేక, గడచి పోయిన వృత్తాంతాలకు మంగళాశాసనాన్ని చేసేటట్లుగా **"అస్థానే భయశంకను"** కలవారైన భట్టనాథుల కులానికి సాటి లేని సంతానంగా ఉండడం. **"భగవత్సజస్రమస్థానరక్షణ భయాకులవంశజాతామ్"** అనికదా ఆచార్యపౌత్రులైన (జీయర్ నాయనార్) శ్రీసూక్తికూడా. ఈమెకూడా **"అన్నివ్వులక మళన్దాయ్ అడి పోఱ్ఱి"**

(తిరుప్పావై-24) (అపుడు ఈ లోకాన్ని కొలిచినవానిపాదాలకు మంగళం) అని ప్రారంభించి, జరిగిన కాలాల్లోని వృత్తాంతాలకు మంగళాశాసనం చేసిందికదా! ఈమె మంగళాశాసనం చేయడానికి కారణం ప్రపన్నకులంలోకి జన్మేకదా! ఈ కులానికి **"అఞ్ఞు కుడి"** (అస్థానే భయశంకను పొందే కులం) అనికదా నిరూపకం.

(ఆళ్వార్కళ్తమ్శెయలై విళ్ళి నిఱ్కుమ్ తన్మైయళాయ్)-అంటే- మంగళాశాసనం విషయాన్ని గమనిస్తే, తండ్రితో సాటి అయి, జ్ఞానభక్త్యాదులను గమనిస్తే ఆళ్వార్లను పదిమందిని మించి ఉంటుంది కదా! ఈమె. ఈమెకు పదిమంది దివ్యసూరుల భక్తి స్త్రీ ధనంగా వచ్చినందువల్ల, ఇంకా, ఆళ్వార్లవలె భక్త్యవస్థాకార్యం అయిన స్త్రీత్వాన్ని ఆరోపించు కోవలసిన అక్కఱ లేకుండా, స్వభావసిద్ధంగానే కల్గినది అవడంవల్లను, వారికంటే మించిన జ్ఞానభక్త్యాదిస్వభావాలను కల్గినదై ఈమె ఉంటుంది. అంటే – ఆళ్వార్లవలె ప్రాప్యం (భగవదనుభవం) లోని త్వరాతిశయంవల్ల నోము నోచడం, మడల్ ఎత్తడం- మొదలైన అనన్యోపాయత్వాన్ని చెడగొట్టే ప్రవృత్తులతో కాకుండా, మన్మథుని ఉద్దేశించి **"పేశువదొన్ఱుణ్డిజ్గే పెరుమాన్"** (నాయ్చ్చి-1-7) (స్వామీ! నేను చెప్పేది ఒకటి ఉన్నది) అని, **"ఉన్నెయుమ్ ఉమ్బియైయుమ్ తొళుదేన్"** (నాయ్చ్చి-1-1) (నిన్ను, నీ తమ్ముడైన సాంబుని) అని, **"తొళుదు ముప్పోదు మున్నడి వణజ్గి"** (నాయ్చ్చి-1-9) (మూడు వేళల నీ పాదాలను సేవించి) అని అతనిని పరదేవతగా గ్రహించి, అతని పాదాలలో పడిన ఈ అనన్యదైవత్వ భంజకం అయిన అతిప్రవృత్తి వారికంటేకూడా మించి ఉండే స్థిరమైన స్వభావం – అని భావం.

(పిఞ్ఞాయ్ పళుత్తాలై) – అంటే – లోకంలో ఒకటి ఫలించేటపుడు **"ఫలస్య కారణం పుష్పమ్"** (ఫలానికి కారణం పుష్పం) అనే రీతిలో ఫలానికి కారణం అయిన పూవు, ఆ తర్వాత పిందె, తరువాత కాయ – ఈ విధంగా కొన్నాళ్ళు గడచిన తర్వాత అది పండిన పండుగా అవుతుంది. ఆ రీతిలో కాకుండా, పక్వం కాని పిందే పక్వఫలం అయేటట్లు అయింది ఈమె వ్యామోహం. అంటే – పరభక్తి – పరజ్ఞాన – పరమభక్తులై, క్రమంగా పరిణతను పొందవలసిన **"ఞానమ్ కనిన్ద నలమ్"** (ఇరామానుశ-66) (జ్ఞానం పండిన భక్తి) అయిన పరమభక్తి అనేది. 'అది ఏమంటే – సహజ భక్తి అనేది' జ్ఞానం ప్రవర్తించని లేత వయస్సులో పరిపక్వత చెందింది. అంటే – సహజభక్తి అపుడు వ్యక్తమైనదని భావం. జ్ఞానానికి అవకాశం లేని అయిదు ఏండ్ల వయస్సులోకదా ఈమెకు తిరుప్పావై సాక్షాత్కరించింది. అయిదేండ్ల వయస్సులో ఒక స్త్రీ చెప్పిన అర్థం ఉంటుందా? అని అంటే, నమ్మాళ్వార్లు **"ముళైయో ముళు ముఱ్ఱుమ్ పోన్దిల"** (తిరువిరు-60) (స్తనాలను చూస్తే అవి ఇంకా పూర్తిగా వ్యక్తంకాలేదు. ఇక్కడ హృదయంలో వుండే స్తనం

అనేది భక్తికి చిహ్నం. భక్తికూడా హృదయంలోనే కదా కలుగుతుంది) ఇత్యాదిగా ఈ విషయాన్ని తెలిపారు. లేక, ఆళ్వార్లకు భాగవతవిషయంలో చివర కల్గే చరమపర్వనిష్ఠ ఈమెకు ప్రారంభంలోనే కల్గింది. అంటే- **"నెడుమాఱ్కడిమై"** (తిరువాయ్-8-10-1)లో భాగవతుల భోగ్యతను, **"ననిమా క్కలవియిన్ఱమే నాళుమ్ వాయ్క్క నఙ్గట్కే"** (తిరువాయ్ 8-10-7) (గొప్ప శ్లాఘ్యమైన భాగవతసంశ్లేష సుఖమే ప్రతిదినం మాకు లభించాలి) అని, **"తమర్కళ్ తమర్కళ్ తమర్కళామ్ శదిరే వాయ్క్క తమియేఱ్కే"** (తిరువాయ్-8-10-9) (భగవానుని దాసులకు దాసులయే గొప్ప పురుషార్థం ఈ సంసారిలో ఏకాకిని అయిన నాకు కలగాలి) అని భాగవత సమాజదర్శనం మధురంగా ఉన్న విషయాన్ని నమ్మాళ్వార్లు, ఆ రీతిలోనే **"కణ్ శోర వెమ్ కురుది"** (పెరియతిరు-7-4) లోను, **"తణ్ శేఱై ఎమ్బెరుమానుక్కడియార్ తమ్మై క్కణ్డెనక్కిదు కాణీర్ ఎన్నెఞ్ఞుమ్ కణ్ణినైయుమ్ కళిక్కుమాఱే"** (పెరియతిరు-7-4-6) (చల్లని తిరుచ్చేఱై దివ్యదేశంలోని స్వామికి దాసులైన వారిని దర్శించి, నా కళ్ళు రెండు మనస్సు ఆనందిస్తున్నాయి) అని, **"తణ్ శేఱై ఎమ్బెరుమాన్ తాళై నాళుమ్ శిన్దిప్పార్ క్కెన్నుళ్ళుమ్ తేనూఱి ఎప్పొళుదుమ్ తిత్తిక్కుమే"** (చల్లని తిరుచ్చేఱైలోని స్వామిని శ్రీచరణాలను చింతించే వారి విషయం నా మనస్సుకు తేనె ఊరినట్లు ఎల్లప్పుడు భోగ్యంగా ఉంటుంది) (పెరియతిరు-7-4-5) అని తిరుమఙ్గైయాళ్వార్లు అనుగ్రహించారు కదా! అంతదూరం పోకుండా, **"పోదువీర్ పోదుమినో"** (తిరుప్పావై-1) అని, **"ఎల్లారుమ్ పోన్దారో"** (తిరుప్పావై-15) అని (ప్రారంభంలోనే) ఈ భాగవతనిష్ఠ ఈమెకు ప్రారంభంలో కల్గింది అని భావం.

(అణ్ణాలై) – ఈ విధంగా పరిపక్వమైన స్వభావాన్ని కల్గినదై, పూర్వోక్తగుణాలను అన్నిటికీ తగినట్టి అతిశయాన్ని కల్గిన ఈమెను. **(పత్తియుడన్ నాళుమ్ వళుత్తాయ్ మనమే మకిళ్న్దు)** ఆమె భగవద్విషయంలో కొఱతలేని భక్త్యాదులను కల్గినదిగా ఉన్నట్లే, ఆమె విషయంలో నీవుకూడా భక్తితో **"గోదా తస్యై నమ ఇద మిదం భూయ ఏవాస్తు భూయః"** (తిరుప్పావైతనియన్) (గోదాదేవికి ఈ నమస్కారం. మళ్ళీ నమస్కారం. మళ్ళీ మళ్ళీ నమస్కారం) అని నిత్యంగా, స్తుతిరూపం అయిన మంగళాశాసనాన్ని **"మఞ్జియుమ్ పల్లాణ్డు"** అని ప్రీతితో చేయాలని చూడు. **"ఉన్ఱ్ఱోన్ ఉకన్ద పణి శెయ్దు"** (తిరువాయ్-10-8-10) (ఆనందించి, కైంకర్యాన్ని చేసి) అని ప్రీతితో చేయాలని చెప్పబడుతున్నది కదా!

25. ఏరార్ మదురకవి యివ్వులకిల్ వన్దుదిత్త
శీరారుమ్ శిత్తిరైయిల్ శిత్తిరైనాళ్-పారులకిల్
మన్ఱ్ఱుళ్ళ ఆళ్వార్కళ్ వన్దుదిత్త నాళ్కళిలుమ్
ఉన్ఱ్ఱదెమక్కెన్ఱు నెఞ్జే! యోర్

ఏర్ ఆర్ = అందం నిండిన, మదురకవి= మధుర కవులు, ఇవ్వులకిల్ = ఈలోకంలో, వన్దు ఉదిత్త = వచ్చి అవతరించిన, శీర్ ఆరుమ్= గొప్పతనం నిండిన, శిత్తిరైయిల్ = చిత్తిరమాసంలోని, శిత్తిరై నాళ్ = చిత్రానక్షత్రం అనేది, పార్ ఉలకిల్= భూలోకంలో, మన్ఱుళ్ళ ఆళ్వార్కళ్ = మిగిలిన ఆళ్వార్లు, వన్దు ఉదిత్త = వచ్చి అవతరించిన, నాళ్కళిలుమ్ = నక్షత్రాలకంటే, ఎమక్కు = మనకు, ఉన్ఱదు ఎన్ఱు = తగినది అని, నెఞ్జే= మనసా!, ఓర్ = పరిశీలించి, గ్రహించు.

యత్రోదభూ న్మధురపూర్వకవి ర్మహీయాన్ తా మద్వితీయవిభవాం మధుమాసి చిత్రామ్।
ఉక్తాన్యభక్తనివహోదయవాసరా న్నః క్షేమఙ్కరీ మనుదినం హృదయావధేహి ॥ 25

ఇరుపత్తఞ్జామ్ పాట్టు :– కీళ్ చ్చొన్న మూవరిలుమ్ వైత్తుక్కొణ్డు మధ్యస్థరాన మధురకవియాళ్వార్ అవతరిత్త మధుమాసత్తిల్ చిత్రానక్షత్రమానతు – అల్లాత తిరునక్షత్ర జ్ఞళిఱ్ఱిల్ స్వరూపప్రాప్తమాయిరుక్కు మెన్ఱు అత్తై తమక్కాప్తమాన తిరువుళ్ళత్తై క్కుఱిత్తు ఆరాయుమ్బడి అరుళిచ్చెయ్కిఱార్.

(ఏరార్ మతురకవి) అవరాకిఱార్ – "అవర్కళై చ్చిఱిత్తిరుప్పారొరువర్" ఎన్ఱుమ్బడియాన ఆచార్యాభిమాననిష్ఠైయుడైయరాయ్ ఇరుక్కుమవర్. అవర్క్కు ఏర్మైయావతు – "ఆచార్యవాన్" ఎన్ఱుమ్బడి జగత్తుక్కెల్లామ్ ఆభరణస్థానీయరా యిరుక్కై. "అన్బరడిక్కన్బ"రిఱే. "తిలత మెన త్తిరివార్". ఇవర్తామ్ "జగదాభరణ" రాన "నమ్బిక్కన్బ" రిఱే. ఏరార్ న్దిరుక్కైయావతు – ఎల్లారుమ్ తమ్ముడైయ నిష్ఠైయై యుడైయరామ్బడి పణ్ణవల్ల ఆచార్యపరతన్త్రపూర్తియై యుడైయరా యిరుక్కై.

(ఇవ్వులకిల్ వన్దుతిత్త) ఏవంభూతరానవర్ జగత్తిలే ఇన్ద ఆదిత్యోదయత్తుక్కు అరుణోదయమ్బోలే "వకుళభూషణభాస్కరో" దయత్తుక్కు మున్నే వన్దవతరిత్త. (శీరారుమ్ శిత్తిరైయిల్ శిత్తిరైనాళ్) ఏరార్న్దిరుక్కుమవర్ అవతరిక్కైయాలే ఇతువుమ్ శీరార్న్దతు. అవర్తామ్ శ్రీమన్గళాన అధికారికళాకైయాలే, "చైత్రః శ్రీమా నయం మాసః" ఎన్ఱు మాసముమ్ నేర్పట్టతు. "శీరారుమ్" ఎన్గిఱ ఇతు శిత్తిరైకళిరణ్డుక్కుమ్ విశేషణమాక క్కొళ్వతు. "చిత్తా నక్షత్రం భవతి" ఎన్ఱు శ్రుతిప్రసిద్ధమాన దివసమిఱే. ఇతుతాన్ తిరువూఱల్ కొణ్డరుళుమ్బడి పెరియతిరునాళుమాయిరుక్కుమ్. ఇవర్తామ్ "పెరియవర్ శీరై" ఎన్ఱుమ్బడియాన మహాత్మావిఱే. ఇప్పడి వైలక్షణ్యత్తైయుడైత్తాన ఇత్తిరునక్షత్రత్తై.

(పారులకిల్ మన్ఱుళ్ళ వాళ్వార్కళ్ వన్దుతిత్త నాళ్కళిలుమ్) ఇన్ద భూలోకత్తిలే "ఉణ్డపోతు ఒరు వార్త్తైయు ముణ్ణతపోతొరు వార్తైయు ఇల్లువార్ పత్తుప్పేర్" ఎన్ఱుమ్బడియాన ఆళ్వార్కళ్ పతిన్మరుమ్ "ఇన్ద ఉలకిరుళ్ నీఙ్గ వన్దుతిత్త మాతఙ్గళ్

నాళ్కళా" న అన్ద త్తిరునక్షత్రఙ్గళిలుమ్. (ఉన్ఱ్ఱతెమక్కెన్ఱు నెఞ్జే యోర్) "మతురకవి శొల్పడియే నిలైయాక ప్పెన్ఱ్ఱోమ్" ఎన్ఱిరుక్కిఱ స్వరూపత్తుక్కు చ్చేర్న్దతెన్ఱు మనస్సే! బుద్ధి పణ్ణు. "ఉన్ఱ్ఱతు మున్నడియార్ క్కుడిమై" ఎన్నక్కడవతిఱే.

ఇరవై అయిదవ పాశురం :– పూర్వం పల్కిన ముగ్గురిలో (ఆణ్డాళ్, మధురకవి, శ్రీరామానుజులలో) మధ్యలోనివారైన మధురకవియాళ్వార్లు అవతరించిన చైత్రమాసం లోని చిత్తా నక్షత్రం అన్నది, మిగిలిన తిరునక్షత్రాలకంటే స్వరూపానికి తగినది – అనే విషయాన్ని తమకు నమ్మదగిన మనస్సును ఉద్దేశించి గమనించమని అనుగ్రహిస్తున్నారు.

(ఏరార్ మదురకవి) – వారెవరు? అంటే – **"అవర్కళై చ్చిఱిత్తిరుప్పారొరువర్"** (శ్రీవచనభూషణం) (వారిని హేళన చేసేవారొకరు) అనేటట్లున్న ఆచార్యాభిమాననిష్ఠను కలవారై ఉండే వారు. వారికి **"ఏర్మై"** (సౌందర్యం) ఏమంటే, **"ఆచార్యవాన్"** అనేటట్లు లోకానికి అంతటికీ ఆభరణస్థానీయులై ఉండడం. భక్తుల పాదాల విషయంలో భక్తిని కలవారేకదా తిలకం అనే రీతిలో సంచరించేవారు. వీరు **"జగదాభరణు"**లైన (నమ్మాళ్వార్లకు) **"నమ్బిక్కన్బర్"** కదా! **"ఏరార్న్దిరుక్కై"** – అంటే అందఱూ తమ నిష్ఠను కల్గి ఉండేటట్లు చేయగల ఆచార్యపరతంత్రపూర్తిని కల్గినవారై ఉండడం.

(ఇవ్వులకిల్ వన్దుదిత్త) – ఇటువంటివారైన వీరు ఈ జగత్తులో సూర్యోదయానికి ముందుగా అరుణోదయంవలె **"వకుళభూషణభాస్కరోదయా"** నికి ముందుగా అవతరించిన.

(శీరారుమ్ శిత్తిరైయిల్ శిత్తిరైనాళ్) – సౌందర్యం నిండినవారు అవతరించినందు వల్ల ఇదికూడా సంపదతో నిండి ఉన్నది. వారు శ్రీమంతులైన (కైంకర్య లక్ష్మిని కల) అధికారులుకూడ. ఇదికూడా **"చైత్రః శ్రీమాన్ అయం మాసః"** (రామా–అయో–3–4) (ఈచైత్రమాసం సౌందర్యలక్ష్మిని కల్గినది) అని అన్నట్లు చైత్రమాసంగాకూడా సిద్ధించింది. **"శీరారుమ్"** అనే ఈ పదం **'చిత్తిరై'** అనే పదాలకు రెండింటికీ విశేషణంగా గ్రహించాలి. **"చిత్తా నక్షత్రం భవతి"** (అశ్వమేధే) అని శ్రుతిప్రసిద్ధం అయిన నక్షత్రంకదా! ఇది **"తిరువూఱల్"** (చిత్రాపౌర్ణమినాడు జరిగే గజేంద్రమోక్ష ఉత్సవం జరిగే గొప్ప దివసం)గా ఉంటుంది. వీరు **"పెరియవర్ శీరై"** (ఇరామానుశ–18) (పూజ్యులైన మధురకవుల కల్యాణగుణాలు) అనేటట్లున్న మహాత్ములు కదా! ఈ విధమైన వైలక్షణ్యాన్నికల ఈ తిరునక్షత్రాన్ని –

(పారులకిల్ మన్ఱుళ్ళ ఆళ్వార్కళ్ వన్దుదిత్త నాళ్కళిలుమ్) – ఈ భూలోకంలో **"ఉణ్డపోతొరు వార్త్తైయుమ్, ఉణ్ణాతపోతొరు వార్త్తైయుమ్ శొల్లువార్ పత్తుప్పేర్"**

(శ్రీవచనభూషణం) (భుజించినపుడొకమాట, భుజించనపుడు ఇంకొకమాట చెప్పేవారు పదిమంది. ఇక్కడ భోజనమంటే భగవత్సేవ) అనేటట్లున్న ఆళ్వార్లు పదిమంది. **"ఇన్ద ఉలకిరుళ్ నీఙ్గ వన్దుతిత్త మాతఙ్గళ్ నాళ్కళ్"** (ఈలోకంలోని చీకటి పోయేటట్లుగా అవతరించిన మాసాలు, నక్షత్రాలు) అయిన ఆ తిరునక్షత్రాలలో కూడా.

(ఉన్ఱదుమక్కెన్ఱు నెఞ్ఞే! ఓర్) – **"మదురకవి శొల్పడియై నిలైయాక ప్పెఱ్ఱోమ్"** (ఆర్తి-55) (మధురకవుల సూక్తి రీతిని- అంటే చరమపర్వనిష్ఠను స్థిరంగా పొందాము) అని ఉండే స్వరూపానికి తగినది అని ఓ మనస్సా! బుద్ధిలో భావించు. **"ఉన్ఱదు మున్నడియార్క్కడిమై"** (పెరియ తిరు-8-10-3) (నేను గ్రహించినది భక్తుల దాస్యాన్ని అంటే చరమపర్వనిష్ఠను)- అని చెప్పతగినదికదా!

26. వాయ్త్త తిరుమన్దిరత్తిన్ మత్తిమమామ్ పదమ్బోల్
శీర్త్త మదురకవి శెయ్ కలైయై – ఆర్త్త పుకళ్
ఆరియర్కళ్తాఙ్గళ్ అరుళిచ్చెయల్ నడువే
శేర్విత్తార్ తాత్పరియమ్ తేర్న్దు

వాయ్త్త = స్వరూపానురూపం అయిన, తిరు మన్దిరత్తిన్ = తిరు అష్టాక్షరియొక్క, మత్తిమమామ్ = మధ్యలో ఉన్న, పదమ్బోల్= నమఃపదంవలె, శీర్త్త = గొప్పతనాన్ని కల్గినదై, మదురకవి శెయ్ = మధురకవులచేత రచింపబడినదై, కలైయై = శాస్త్రరూపం అయిన కణ్ణినుణ్శిఱుత్తామ్బును, ఆర్త్త పుకళ్ = నిండిన కీర్తిని కల, ఆరియర్కళ్తాఙ్గళ్= ఆచార్యులు, అరుళిచ్చెయల్ నడువే = నాలాయిరదివ్యప్రబంధం మధ్యలో, తాత్పరియమ్ తేర్న్దు = (దీని) తాత్పర్యాన్ని విచారించి, శేర్విత్తార్ = చేర్చారు.

మన్త్రాధిపే మహతి మధ్యపదం యథాసీ దేవం హి పూర్వగురవో ద్రవిడాగమానామ్।
ఆకూత మన్యజనదుర్గ్రహ మత్ర మత్వా మధ్యే న్యధు ర్మధురపూర్వకవేఃప్రబన్ధమ్॥ 26

ఇరుపత్తాఱామ్ పాట్టు :- ఇని, అరుళిచ్చెయల్కళుక్కు అర్థనిరూపణమ్ పణ్ణుమ్ ఆచార్యర్కళ్ అవరుడైయ దివ్యప్రబన్ధత్తిన్ అర్థగౌరవత్తై ఆరాయ్న్దు అరుళిచ్చెయలినిడైయిలే ఇత్తై స్థాపిత్తపడియై సదృష్టాన్తమాక అరుళిచ్చెయ్కిఱార్.

(వాయ్త్త తిరుమన్దిరత్తిన్ మత్తిమమామ్బుతమ్బోల్) ఎన్ఱు. ఇతు వాయ్క్కైయావతు – శబ్దపూర్తియైయుమ్, అర్థపూర్తియైయు ముడైత్తాకైయాలే స్వరూపత్తుక్కను రూపమాయిరుక్కై. "సర్వ మష్టాక్షరాన్తస్థ" మెన్ఱిఱే పెరియతిరుమన్త్రత్తిన్ పెరుమై. "మన్తారం త్రాయత ఇతి మన్త్రః" ఎన్గిఱపడియే తన్నై అనుసన్ధిప్పారై సంసారత్తిల్ నిన్ఱు

ముత్తరిప్పిక్కుమతాయిరుక్కై. "సంసారనివర్తకమాన పెరియతిరుమన్త్ర" మెన్ఱిఱే అరుళిచ్చెయ్తరుళిన్ఱార్. "సద్య స్సంసారనాశనమ్" ఎన్నక్కడవతిఱే.

(మత్తిమమామ్ పతమ్బోల్) అతిల్ మధ్యమపదమున్ఱు-నమస్సు. అన్ద పదమ్బోలే. అతుతాన్ స్వరూపోపాయపురుషార్థ విరోధినివర్తకముమాయ్, స్వరూపో పాయపురుషార్థ ప్రతిపాదకముమాయ్, "సిద్ధే తదీయశేషత్వే సర్వార్థా స్సమ్భవన్తి హి" ఎన్నుమ్బడియాన తదీయపారతన్త్ర్యత్తైయు ముడైత్తాయిరుక్కుమ్. అన్ద పదత్తిలర్థమిఱే స్వరూపత్తుక్కు మికవు మనురూపమాయిరుప్పతు. అన్ద పదమ్బోలాయ్త్తు ఇతువుమ్. అప్పడియే ఇవర్తామామ్ "తదీయానా మగ్రేసరః" ఎన్ఱ తదీయానా మగ్రగణ్యరాన ఆళ్వారుడైయ విషయత్తిలే శేషిత్వశరణ్యత్వప్రాప్యత్వాదికళైయిఱే స్వప్రబన్ధమాన "కణ్ణినుణ్శిఱుత్తా" మ్బిలే అరుళిచ్చెయ్తతు.

(శీర్త్త మదురకవి శెయ్ కలైయై) శ్లాఘ్యమాయ్, "మధురకవి శొన్న శొల్లె" న్ఱుమ్బడి అవరాలే శొల్లప్పట్టతాన "కణ్ణినుణ్ శిఱుత్తామ్బా"కిఱ ప్రబన్ధత్తై. "శేర్విత్తా" రెన్ఱ మేలే క్రియై. కలైయై తణ్డమిళ్నూలోడే శేర్విత్తార్కళ్. ఒణ్డమిళ్నూలడియాక ఉణ్డానకలైయిఱే. ''శీర్త్త మధురకవి'' ఎన్ఱ ''తేవు మఱ్ఱఱి''యాత గౌరవత్తైయుడైయవరెన్నవుమామ్.

(శీర్త్త శెయ్ కలైయై) ప్రథమపర్వ విషయామాన ప్రబన్ధజ్ఞళైక్కాట్టిలుమ్ చరమపర్వవిషయమాన ప్రబన్ధమత్యన్తమ్ శీరియతా యిఱే ఇరుప్పతు. "మిక్క వేతియర్ వేదత్తినుట్పొరుళై" పొతిన్ద కొణ్డిరుక్కిఱ పెరుమైయుణ్డే ఇతుక్కు. "అవర్పాశురఙ్కొణ్డు ఇవ్వర్థమఱితియిదక్కుడవో" మెన్ఱుమ్బడియిఱే ఇతినేఱ్ఱ మిరుప్పతు. అన్టిక్కే, ఆళ్వార్ తిరువడికళిలే పెరియముతలియార్ ఇత్తై పన్నీరాయిరముru మనుసన్ధిక్క, అతడియాక ఆళ్వార్ తిరువుళ్ళమ్ ప్రసన్నమాయ్, అత్తాలే అరుళిచ్చెయల్కళెల్లా మప్పోతు ప్రకాశక మాయ్త్తిఱే. అత్తై ప్పఱ్ఱి వన్ద గౌరవత్తై యాకవుమామ్. ఇప్పడి సారార్థప్రతిపాదకతయా వన్ద గౌరవత్తై యుడైత్తాయ్, మధురకవి కళాలే నిర్మితమాన "కణ్ణినుణ్శిఱుత్తామ్బాకిఱ" కలైయై అవర్ శెయ్యు కలైయాన అరుళిచ్చెయలిన్ ఇడైయిలే శేర్విత్తార్కళ్.

(ఆర్త్త పుకళ్ ఆరియర్కళ్తాఙ్గళ్) మధురకవికళినుడైయ అడిప్పాట్టిలే నడప్పారాయ్, అరుళిచ్చెయల్కళుక్కు అర్థనిరూపణమ్ పణ్ణుకైయాల్ వన్ద సమృద్ధమాన యశస్సైయుడైయ రాయ్, అత్తాలే పెరుమతిప్ప రాయిరుక్కిఱ ఆచార్యార్కళ్ తాఙ్గళ్. ఆర్త్త పుకళానతు- ఆర్న్ద పుకళ్ఱైవుడ్డపడి. "ఆర్న్ద పుకళ్ అచ్చుతనై" ఎన్నుమాపోలే. ఇతుతాన్ "పయిలుమ్ శుడరొళి", "నెడుమాఱ్కడిమై" తొడక్కమానవఱ్ఱిన్ అర్థత్తై

ప్రతిపాదిక్కైయాలే ఇతి నర్థగౌరవత్తై విచారిత్తు నన్ఱాయిరుప్పతాల హారత్తై చ్చుమైత్తు, అదు ఒళి పెరుమ్బుడి శ్లాఘ్యమాయిరుప్పతాల నాయకక్కళ్ళై అతిన్ నడువే పతిత్తాళ్పోలే, అరుళిచ్చెయల్కళ్ తాన్ నిఱమ్పెరుమ్బుడి అవన్ఱిన్ నడువే ఇత్తై శేర్త్తార్కళ్. శేర్త్త శేర్వైయిన్ చాతుర్యత్తాలేయిఱే ముత్తుమాలై తొడక్కమాన ఆభరణాదికళ్ నిఱమ్పెరువతు. అతుపోలేయాయ్త్తు ఇతు. అరుళిచ్చెయల్కళుక్కు మతిశయత్తిరుక్కుమ్బుడి ఇతుతాన్ ఆన్తరాళిక వైష్ణవపదమాన నమస్సోపాతి నడువిల్ నాయకమాయ్ ఎల్లావన్ఱై యుమ్ ప్రకాశిప్పిత్తు క్కొణ్డాయ్త్తు ఇరుప్పతు. ఇవర్ అవతరిత్త శిత్తిరైయిల్ శిత్తిరై అల్లాత మాసనక్షత్రఙ్గళుక్కు మధ్యేయాయ్, అల్లాదవన్ఱుక్కుమ్ అతిశయిత్తిరుక్కుమాపోలే, ఇవర్ ప్రబన్ధ మరుళిచ్చెయల్కళిల్ ఇరైయిలేయాయ్, అవన్ఱుక్కుమ్ అతిశయత్తై ఆపాదిక్కు మతాయిరుక్కుమ్. ఇత్తై మధ్యమపదమాక యోజిక్కుమ్ క్రమత్తాల్తాన్, ఇత్తై యొழிయ కీழ్ మేలుణ్డాన ప్రబన్ధఙ్గళ్ ప్రణవత్తినుడైయ వుమ్ నారాయణ పదత్తినుడైయవుమ్ స్థానే యోజిక్కవుమ్ కుఱైయిల్లై. అతు ఎఙ్గనే? ఎన్నిల్, "వేదత్తుక్కోమెన్ను మతుపోలే" యాన "తిరుప్పల్లాణ్డు" తొడఙ్గి "కణ్ణినుణ్శిఱుత్తామ్బు" అఱుదియాక ఉణ్డాన ప్రబన్ధఙ్గళ్ ప్రణవార్థమాయుమ్, "కణ్ణినుణ్శిఱుత్తామ్బు" నమస్సినుడైయ అర్థమాయుమ్, మేలే "నారాయణా ఎన్నుమ్ నామ" మెన్ఱు తొడఙ్గి ఉపపాదిక్కిఱ తిరుమొழி తొడఙ్గి "నారాయణా వో మణివణ్ణా నాకణైయాయ్ వారాయ్ ఎన్ అరిదరై నీక్కాయ్" ఎన్గిఱ తిరుమడల్కళీఱాక ఉణ్డాన ప్రబన్ధఙ్గళ్ నారాయణ శబ్దార్థమాయుమ్, కైఙ్కర్యత్వరాతి సూచకమాన చతుర్థ్యర్థమాయి మనుసన్ధిక్కలాయిఱే ఇరుప్పతు. ఆచార్యపరతన్త్రరాన అనన్దాழ్వానుక్కు శిత్తిరైయిల్ శిత్తిరైయిఱే తిరునక్షత్రమ్. ఆకైయాల్, అవర్క్కు మధురకవిదాస రెన్ఱు దాస్యనామముమ్.

ఇరవై ఆఱవ పాశురం – ఇక, ఆழ్వార్ల శ్రీసూక్తులకు అర్థనిరూపణాన్ని చేసే ఆచార్యులు వీరి దివ్యప్రబంధంలోని అర్థగౌరవాన్ని పరిశీలించి, ఆழ్వార్ల శ్రీసూక్తుల నడుమ దీనిని స్థాపించిన తీరును ఉదాహరణపూర్వకంగా అనుగ్రహిస్తున్నారు.

(వాయ్త్త తిరుమన్దిరత్తిన్ మత్తిమమామ్ పదమ్పోల్) – ఇది (మధురకవుల ప్రబంధం) **"వాయ్మై"** – అంటే – శబ్దపూర్తిని, అర్థపూర్తిని కల్గి ఉండడంవల్ల స్వరూపానికి తగినదై ఉండడం. **"సర్వ మష్టాక్షరాంతస్థమ్"** (అంతా అష్టాక్షరిలో ఉన్నది) అన్నదికదా తిరుమంత్రంయొక్క గొప్పతనం **"మంతారం త్రాయతే ఇతి మంత్రః"** (అనుసంధించే వారిని రక్షిస్తుంది కనుక మంత్రం అనబడుతున్నది) అనేటట్లు తనను అనుసంధించేవారిని సంసారం నుండి ఉద్ధరించేదిగా ఉండడం. **"సంసారనివర్తకమాన పెరియతిరుమంత్రమ్"** (సంసారాన్ని పోగొట్టే అష్టాక్షరి) అనికదా అనుగ్రహింపబడింది. **"సద్య స్సంసారనాశకమ్"** (వెంటనే సంసారాన్ని నశింపజేసేది) అని చెప్పదగినది కదా!

(మత్తిమమామ్ పదమ్పోల్) – అందులో మధ్యమపదమున్నది. (అది) నమస్సు. ఆ పదంవలె. అది (నమస్సు) స్వరూప – ఉపాయ–పురుషార్థాల విరోధిని నివర్తింపజేసేదై, స్వరూప – ఉపాయ – పురుషార్థాలను ప్రతిపాదించేదై, **"సిద్ధే తదీయశేషత్వే సర్వార్థా స్సంభవంతి హి"** (భాగవతశేషత్వం సిద్ధిస్తే అన్ని ప్రయోజనాలు కల్గుతాయి) అనేటట్లున్న భాగవత పారతంత్ర్యాన్ని కల్గినదై ఉంటుంది. ఆ (నమః) పదంలోని అర్థంకదా స్వరూపానికి చాలా అనురూపంగా ఉంటుంది. ఆ (నమః) పదంవలె ఉన్నది ఇదికూడా. ఆ విధంగానే వీరుకూడా **"తదీయానా మగ్రేసరః"** అని తదీయుల (భగవద్భక్తుల) లో అగ్రగణ్యులైన ఆழ్వార్ల విషయంలో శేషిత్వ – శరణ్యత్వ – ప్రాప్యత్వాదులనే కదా తమ ప్రబంధం అయిన **"కణ్ణినుణ్శిఱుత్తామ్బు"**లో అనుగ్రహించారు.

(శేర్త్త మదురకవి శెయ్ కలైయై) – శ్లాఘ్యమై, **"మదురకవి శొన్న శొల్"** (మధుర కవులు చెప్పిన ప్రబంధాన్ని) అనేటట్లు వీరిచే చెప్పబడిన **"కణ్ణినుణ్శిఱుత్తామ్బు"** అనే ప్రబంధాన్ని– **"శేర్విత్తార్"** (చేర్పించారు) అని పైకి క్రియను అన్వయించాలి. **"కలై"**ను (ప్రబంధాన్ని) **"తణ్ణమిழ్నూల్కళ్"** (రమ్యమైన ద్రావిడగ్రంథాల) తో చేర్చారు. **"వణ్డమిழ్నూల్"** (తిరువాయ్–4–5–10) (గొప్ప తమిళ ప్రబంధం) మూలంగా ఏర్పడిన గ్రంథం కదా!

(శేర్త్త మదురకవి) – అంటే **"తేవు మన్ఱు మఱియాద"** (కణ్ణినుణ్–2) (ఆచార్యులు తప్ప వేఱొకదైవం తెలియని) గౌరవాన్ని కలవారనికూడా భావం.

(శేర్త్త శెయ్ కలైయై) భగవానుడే ఉపాయోపేయాలనే ప్రథమపర్వాన్ని విషయంగా కల ప్రబంధాలకంటే, ఆచార్యుడే ఉపాయోపేయాలనే చరమపర్వాన్ని విషయంగా కల ప్రబంధం చాల గొప్పదైకదా ఉంటుంది. **"మిక్క వేదియర్ వేదత్తినుట్పొరుళ్"** (కణ్ణినుణ్–9)ను (వేదాలలో గొప్ప అర్థం అయిన చరమపర్వనిష్ఠను) అంతర్భవించుకొన్న గొప్పతనం దీనికి ఉన్నదికదా!" **"అవర్ పాశురఞ్ఞాణ్డు ఇవ్వర్థ మఱుదియిడక్కడవోమ్"** (శ్రీవచన భూషణం) (వారిసూక్తినిబట్టి ఈ అర్థాన్ని నిర్ణయిస్తాము) అనే రీతిలోకదా దీని గొప్పతనం ఉన్నది. లేక, ఆழ్వార్ల శ్రీపాదాలలో దీనిని నాథమునులు దీనిని పండ్రెండు వేలమార్లు అనుసంధించిన కారణంగా ఆழ్వార్ల మనస్సు ప్రసన్నమై, అందువల్ల ఆழ్వార్ల శ్రీసూక్తులు **(అరుళిచ్చెయల్)** అన్నీ అపుడు ప్రకాశించాయికదా! దానివల్ల వచ్చిన గౌరవంకూడా కావచ్చు. ఈవిధంగా సారార్థాలను ప్రతిపాదించేది కావడంచేత వచ్చిన గౌరవాన్ని కల్గినదై. మధురకవులచేత రచింపబడ్డ **"కణ్ణినుణ్ శిఱుత్తామ్బు"** అనే ప్రబంధాన్ని వారు (ఆழ్వార్లు) అనుగ్రహించిన ప్రబంధాలైన శ్రీసూక్తుల నడుమ చేర్పించారు.

(ఆర్త్త పుకழ్ ఆరియర్‌కళ్‌తాఙ్గళ్) – మధురకవులయొక్క అడుగు జాడలలో నడిచేవారై, ఆழ్వార్ల శ్రీసూక్తులను అర్థనిరూపణాన్ని చేయడంవల్ల వచ్చిన, సమృద్ధం అయిన కీర్తిని కలవారై, అందువల్ల గొప్ప గౌరవాన్ని కలవారైన ఆచార్యులు. **"ఆర్త్త పుకழ్"** అంటే **"ఆర్న్ద పుకழ్"** (పూర్ణమైన కీర్తి) అని అర్థం. ఇది **"పయిలుమ్ శుడరొళి", "నెడుమాఱ్కడిమై"** మొదలైన వానిలోని అర్థాన్ని ప్రతిపాదించడంవల్ల, దీని అర్థగౌరవాన్ని విచారించి, చక్కగా ఉండే ఒక హారాన్ని నిర్మించి, దానికి శోభ కలిగేటట్లుగా శ్లాఘ్యమై ఉండే ఒక నాయకమణిని దాని నడుమ పొదిగిన రీతిలో, ఆழ్వార్ల శ్రీసూక్తులు శోభను పొందేటట్లుగా వాటి నడుమలో దీనిని చేర్పించారు. చేర్చిన చేరికలోని చాతుర్యంవల్లకదా ముత్యాలమాల మొదలైన ఆభరణాదులు శోభను పొందుతాయి! ఆవిధంగానే అయినది ఇది కూడా. ఆழ్వార్ల శ్రీసూక్తులకు అతిశయం కలిగేటట్లుగా ఇది (అష్టాక్షరి) మధ్యలో ఉన్న వైష్ణవపదం అయిన నమస్సువలె మధ్యలో నాయకమై, అన్నిటినీ ప్రకాశింపజేస్తూ ఉంటుంది. వీరు అవతరించిన చైత్రమాసంలోని చిత్తా నక్షత్రం మిగిలిన మాసాల, నక్షత్రాలమధ్యలో ఉన్నదై, మిగిలిన అన్నిటికంటే గొప్పదిగా ఉన్నట్లే, ఈ ప్రబంధం అరుళిచ్చెయల్ మధ్యలో ఉన్నదై, వాటికి అతిశయాన్ని కల్గించేదై ఉంటుంది. దీనిని మధ్యమపదంగా యోజనను చేసే (అన్వయించే) క్రమంవల్లనే, దీనిని తప్ప మిగిలిన ముందు – తరువాత ఉన్న ప్రబంధాలు ప్రణవంయొక్క, నారాయణపదంయొక్క స్థానంలో యోజన చేయడంలో లోటు లేదు. అది ఏవిధంగా అంటే– **"వేదత్తుక్కు ఓ ఎన్నుమతు పోల్"** (వేదానికి ఓంకారంవలె) ఉన్న తిరుప్పల్లాణ్డునుండి మొదలుపెట్టి, **"కణ్ణినుణ్‌శిఱుత్తామ్బు"** ముందువరకు ఉండే ప్రబంధాలు ప్రణవార్థంగాను, **"కణ్ణినుణ్‌శిఱుత్తామ్బు"** నమస్సుయొక్క అర్థంగాను, తర్వాత **"నారాయణా వెన్నుమ్ నామమ్"** (పెరియతిరు-1-1-1) అని ప్రారంభించి ఉపపాదించే తిరుమొழినుండి **"నారాయణా వో మణివణ్ణా నాకణైయాయ్ వారాయ్ యెన్తారిదరై నీక్కాయ్"** (శిఱియ తిరుమడల్) అనే తిరుమడల్‌వరకు గల ప్రబంధాలు నారాయణశబ్దార్థంగా, కైంకర్యత్వ సూచకం అయిన చతుర్థీవిభక్తి అర్థంగాను అనుసంధించగలిగేటట్లుగా కదా ఉంటాయి. ఆచార్యపరతంత్రులైన అనన్దాழ్వాన్‌కు చైత్రమాసంలోని చిత్తానక్షత్రమేకదా తిరునక్షత్రం. అందువల్ల వారికి మధురకవిదాసులని దాస్యనామం.

27. ఇన్దలకీర్! శిత్తిరైయిలేయ్న్ద తిరువాదిరైనాళ్
ఎన్తైయిలు మిన్దితను క్కేట్ర మెన్దాన్ –ఎన్దవర్‌క్కు
చ్చాట్రుకిన్ఱేన్ కేణ్మిన్ ఎతిరాశర్ తమ్‌పిఱప్పార్
నాట్రిశైయుమ్ కొణ్డుమ్ నాళ్

ఉలకీర్ = లోకంలోని జనులారా!, ఇన్ద = ఈనాడు, శిత్తిరైయిల్ ఏయ్న్ద = చైత్ర (చిత్తిర) మాసంతో కూడిన, తిరు వాదిరై నాళ్ = ఆర్ద్రానక్షత్రం (సుమా), ఎన్తైయిలుమ్= మిగిలిన అన్నినక్షత్రాలకంటే, ఇన్ద ఇతనుక్కు = ఈనాటి ఆర్ద్రకు, ఏట్రమ్ ఏన్ దాన్ = ఆధిక్య మేమి? ఎన్దవర్‌క్కు = అని అడిగినవారికి, శాట్రుకిన్ఱేన్ = బాహాటంగా తెలుపుతున్నాను, (చాటింపు వేస్తున్నాను), కేణ్మిన్ = వినండి,(ఈ నక్షత్రం), ఎతిరాశర్‌తమ్= యతులకు నాథులైన భగవద్రామానుజులయొక్క, పిఱప్పాల్ = అవతారంచేత, నాల్ దిశైయుమ్ = నాల్గు దిక్కులలోను, కొణ్డాడుమ్ నాళ్ = ప్రశంసించతగిన నక్షత్రం.

ఆర్ద్రాభ మధ్య ళలు మాసి మధౌ మనోజ్ఞే కిం వాఽన్యతోఽస్య గరిమేత్యనుయోగభాజామ్।
వక్ష్యే యతీశ్వరసముద్భవవైభవేన తారం తదేతదఖిలైః పరిలాలనీయమ్ ॥ 27

ఇరుపత్తేழామ్ పాట్టు:– ఇని, ఆழ్వార్‌కళోడు వికల్పిక్కలామ్బుడియాన అతిశయత్తై యుడైయరాయ్, అవర్‌కళుక్కు శేషభూతరుమాయ్, మట్రుమ్ ముణ్డానవర్‌కళిక్కెల్లామ్ నాథరాన ఎమ్బెరుమానార్ తిరునక్షత్రవైభవమ్ మూన్ఱు పాట్టాలే అరుళిచ్చెయ్‌వారాక ఉపక్రమిత్తు, అతిల్ ఇప్పాట్టిల్ అవతరిత్తరుళిన చిత్తిరైమాసత్తిల్ తిరువాతిరైయిన్ ఏట్రత్తై సర్వరు మఱిన్దు ఉజ్జీవిక్కుమ్బడి ప్రశ్నోత్తరరూపేణ ప్రకాశిప్పిత్తరుళుకిఱార్.

(ఇన్దలకీర్ శిత్తిరైయిల్ ఏయ్న్ద తిరువాతిరైనాళ్) ఇవరుమ్ ఎమ్బెరుమానారైప్పోలే ఇరున్దతే కుడియాక ఎల్లారు ముజ్జీవిక్కుమ్బడి ఇతినేట్రత్తై "ఇన్దలకీర్" ఎన్ఱు సమ్బోధిత్తరుళిచ్చెయ్‌కిఱార్. "చైత్రః శ్రీమా నయం మాసః" ఎన్నుమాపోలే. "ఇన్దై"న్ఱు. ఇతి నేట్రమ్ తమక్కాదరణీయ మా యిరుక్కిఱపడి.

(శిత్తిరైయిల్ ఏయ్న్ద తిరువాతిరై నాళ్) శిత్తిరమాసత్తోడే కూడిన తిరువాతిరై నక్షత్రమానతు. ఎమ్బెరుమానార్ అవతరిత్తరుళిన అట్రైక్కు పుష్పవృష్టి శెయ్యవుమ్ మేల్ వరక్కుడవ ఫలత్తై సూచిప్పిక్కుమ్ ప్రాప్తమాన కాలమ్.

(ఏయ్న్ద తిరువాతిరై) నమ్ స్వరూపత్తుక్కు శేర్న్ద తిరువాతిరై. ఇప్పడి ఇరుప్పుతొరు మాసముమ్, నక్షత్రముమ్ నేర్‌ప్పడువదే! శ్రీమానాన పెరుమాళవతరిత్త "శ్రీమా" నాన మాసముమ్, అవరవతరిత్త నక్షత్రత్తోడు అడుత్తు అణిత్తాన నక్షత్రముమాయ్‌త్తు. ఇవరుమ్ "శీమా నిశైయాழ్వా"రితే. రామ-రామానుజర్‌కళ్ ఇరువర్‌క్కుమ్ మున్నాళుమ్ పిన్నాళుమాన తిరువాతిరైయుమ్, పునర్ పూశముమాక ప్పెట్రతు. ఇప్పడి ఎల్లాద్దివసత్తిలు మితు క్కేట్ర మేతు తానెన్ఱు ప్రశ్నమ్ పణ్ణినవర్‌కళుక్కు ప్రతివచనమాక లౌకికరాయిరున్దువైత్తు ఇవ్వళవు అభిముఖ్యముణ్డావతే! ఎన్ఱు అతువే హేతువాక ఇతినేట్రత్తై "శాట్రుకిన్ఱేన్" ఎన్గిఱార్.

(శాన్ఱుకిన్ఱేన్) నీఙ్గళ్ ఇత్తై ఆతరిప్పతు, ఆదరియాతొళివతు. ఆయినుమ్ నాన్ ఎన్కార్యత్తైయ్తు పోరానిఱ్పన్. సర్వేశ్వరనుడైయ విజయత్తుక్కు శ్రీజామ్బవాన్ మహారాజర్ పత్తై యత్తైన్దు తిరిన్దాఱ్పోలే, "వామనన్ శీలనాన" ఇవరుడైయ అవతారనక్షత్ర వైభవత్తై సర్వలోకప్రసిద్ధమాక్కుబడి పత్తై యత్తైన్దు. శాన్ఱుకిన్ఱేన్.

(కేణ్మిన్). ఇన్ద ధూళిదానత్తైయుమ్ తప్పామల్ కేళుఙ్గోళ్. ఉపసత్తి పణ్ణి శిష్యాక్కళుమా యిరున్దు రహస్యమాక క్కేట్కవేణ్డా. ఇరున్ద విడఙ్గళిలే శెవి తాళ్కవేణ్డు మిత్తనై. ఆకిల్, నీర్ శొల్లుకిఱ జన్మరహస్యత్తై వెళియిడలాకాతో! ఎన్న.

(ఎతిరాశర్ తమ్బిఅప్పాల్) ఎన్గిఱార్. యతికళుక్కు నాథరాన ఎమ్బెరుమానారుడైయ తిరువవతారత్తాలే చతుర్దిక్కుక్కళిల్ ఉణ్డాన సర్వచేతనరాలుమ్ కొణ్డాడప్పడుమ్ తిరునక్షత్ర మాయిరుక్కుమ్. ఇత్తై ప్పొతువిలే తిరునక్షత్ర మెన్నాయ్తు, పూర్వర్కళ్ అరుళిచ్చెయ్తు పోరువతు.

(ఎతిరాశర్తమ్బిఅప్పు) యదుకుల నాథరుడైయి అవతారత్తై క్కాట్టిలుమ్ అతిశయిత్తవైభవత్తై యుడైత్తాయ్తు యతికుల ధుర్యరాన ఇవరుడైయ అవతార మిరుక్కుమ్బడి. అవ్వవతారత్తుక్కు ప్రయోజనమ్ తేఱిలే ఇరున్దు ఒరువనుక్కు త్తెరివు పిఱక్కుమ్బడి "ఎల్లా మెదుత్తుత్తొక్క" వేణ్డిన్ఱ్ఱు. ఇవ్వవతారత్తుక్కు ప్రయోజనమ్ పారిలే ఇరున్దు ఎల్లారైయుమ్ పదస్థరాయుజ్జీవిక్కుమ్బడి ముడిన్దతొరు వార్త్తైయాయ్తు ఉపదేశిత్తతు. ఇని, ఇదినేన్ఱ్ఱ మఱిన్దు పరిపాలిప్పార్ ఇన్నారెన్నుమత్తై సర్వదిక్కుక్కళిలుమ్ దర్శిప్పిక్కిఱార్.

(నాన్ఱిశైయు జ్కొణ్డాడుమ్ నాళ్) ఎన్ఱు. ఇవర్తామ్ "తిశైయనైత్తు మేఱు జ్గుణనై" ఎన్ఱుమ్, "తిక్కున్ఱ్ఱ కీర్తి యిరామానుశనై" ఎన్ఱుళ్ళోల్లు మ్బడియాన వైభవత్తై యుడైయరాకైయాలే ఇవర్ తిరునక్షత్రముమ్, సర్వతోదిక్కుమాక పరిపాలిక్కప్పడుమతాన తిరునాళాయిరుక్కుమ్. ఇవర్ సమ్బన్ధముడైయారిఱే దిక్కుప్పట్టి రుక్కిఱవర్కళ్. ఆకైయాల్, ఎమ్బెరుమానార్ సమ్బన్ధముడైయార్ ఇల్లాత తొరు దేశ మిల్లైయిఱే. ఆకైయాల్, ఇతు సర్వోపలాల్యమాయిరుక్కుమెన్ను మత్తై అఱిన్దు నీఙ్గళు మిన్ఱ్ఱై ఆదరిత్తు ప్పోరుఙ్గోళెన్ఱు కరుత్తు.

ఇరవై ఏడవ పాశురం:– ఇక, ఆళ్వార్లతో సమానులని (భావించే) వికల్పించేటట్లున్న అతిశయాన్ని కలవారై, వారికి శేషభూతులై, మిగిలినవారికి అందఱికీ నాథులైన ఎమ్బెరుమానార్ల తిరునక్షత్రవైభవాన్ని మూడు పాశురాలతో అనుగ్రహించడానికి ప్రారంభించి, అందులో, ఈ పాశురంలో వారు అవతరించిన చైత్రమాసంలోని ఆర్ద్రయొక్క గొప్పతనాన్ని అందఱూ తెలిసి ఉజ్జీవించేటట్లు ప్రశ్న – సమాధానం రూపంగా ప్రకాశింపజేస్తున్నారు.

(ఇన్ఱలకీర్ శిత్తిరైయిల్ ఎయ్న్ద తిరువాదిరైనాళ్) – వీరు (వరవరమునులు) కూడా ఎమ్బెరుమానార్లవలె లోకులందఱూ ఉజ్జీవించేటట్లు దీని గౌరవాన్ని **"ఇన్ఱలకీర్"** అని సంబోధిస్తూ అనుగ్రహిస్తున్నారు. **"చైత్రః శ్రీమా నయం మాసః"** (రామా–అయో–3–4) (ఈచైత్రమాసం సౌందర్య సంపదను కల్గినది) అనేటట్లే. **"ఇన్ఱు"** అని అంటూ దీని గొప్పతనం తమకు ఆదరణీయమనే విషయాన్ని తెలుపుతున్నారు. **(శిత్తిరైయిల్ ఎయ్న్ద తిరువాదిరైనాళ్)** – చైత్రమాసంతో కూడిన ఆర్ద్రానక్షత్రం, శ్రీరామానుజులు అవతరించిననాటికి సూచకంగా పుష్పవృష్టి కురవడంతో పాటు, తరువాత కలిగే ఫలాన్ని సూచింపజేయడానికి తగిన కాలం.

(ఎయ్న్ద తిరువాదిరై) – మన స్వరూపానికి తగిన ఆర్ద్ర. ఈ విధంగా ఉండే ఒక మాసం, నక్షత్రం లభించడమా! శ్రీమంతుడు అయిన శ్రీరాముడు అవతరించిన శ్రీమంతం అయిన మాసం. వారు (పెరుమాళ్) అవతరించిన నక్షత్రానికి అత్యంతసమీపంలో ఉండే నక్షత్రం పునర్వసుకు ముందున్న నక్షత్రం ఆర్ద్ర) అయినవి (రామానుజులు అవతరించిన మాసం, నక్షత్రం). వీరు (రామానుజులు)కూడా **"శీమాన్ ఇళైయాళ్వాన్"** కదా (శ్రీరాముడు **"శ్రీమాన్"** అంటే – లక్ష్మిని కలవాడు అయినట్లే – రామానుజులును **"శ్రీమాన్"** – (అంటే – కైంకర్యలక్ష్మిని కలవారు) కదా రామ – రామానుజులు. ఇద్దఱికీ ముందు నక్షత్రం – తరువాతి నక్షత్రం అయిన ఆర్ద్ర – పునర్వసులు జన్మనక్షత్రాలయ్యాయి. ఈ విధంగా, అన్ని దివసాలకంటే దీనికి గల గౌరవం ఏమి? అని ప్రశ్నించినవారికి సమాధానంగా, లౌకికులై ఉండి కూడా ఇంతటి అభిముఖ్యాన్ని కల్గిఉండడమా! అనే ఇదే (అభిప్రాయమే) హేతువుగా దీని గౌరవాన్ని– **"శాన్ఱుకిన్ఱేన్"** (చాటిస్తున్నాను)–అని అంటున్నారు.

(శాన్ఱుకిన్ఱేన్) – మీరు దీన్ని ఆదరించండి, లేకపోతే, ఆదరించకుండా ఉండండి. నేను నా కార్యాన్ని చేస్తూ ఉంటాను. త్రివిక్రమావతారంలో సర్వేశ్వరుని విజయానికి శ్రీజాంబవంతమహారాజు డప్పుకొట్టి తిరిగినట్లే **"వామనన్ శీలన్"** (ఇరామానుశ–40) అయిన వీరి అవతార నక్షత్రవైభవాన్ని సర్వలోక ప్రసిద్ధం అయేటట్లు డప్పుకొట్టి చాటింపువేస్తాను. **(కేణ్మిన్)** – ఈ ధూళిదానాన్ని తప్పకుండా వినండి. శుశ్రూషచేసి, శిష్యులై రహస్యంగా శ్రవణం చేయనక్కఱలేదు. ఉన్న చోట్లలోనే ఉండి చెవి ఒగ్గాలి. అంతే. అయితే, మీరు చెప్పే జన్మరహస్యాన్ని ప్రకటించకూడదా? అని అంటే,

(ఎతిరాశర్తమ్ పిఱప్పాల్) – అని అంటున్నారు. యతులకు ప్రభువు అయిన భగవద్రామానుజుల తిరువవతారంచేత నాల్గు దిక్కులలో ఉండే చేతనులందఱిచేత

కీర్తింపబడే తిరునక్షత్రమై (ఆర్ద్ర) ఉంటుంది. దీన్ని సాధారణంగా **"తిరునక్షత్రమ్"** అని అంటూ పెద్దలు వ్యవహరించేవారు.

(ఎతిరాశర్తమ్ పిఱప్పు) – యదుకులనాథుల అవతారంకంటే మించిన వైభవాన్ని కల్గినది అయింది – యతికులధుర్యులైన వీరి అవతారం ఉండే తీరు. ఆ (భగవానుని) అవతారానికి ప్రయోజనం – రథంలో ఉండే ఒక్కనికి (అర్జునునకు) మాత్రం తెలివి (జ్ఞానం) కలిగేటట్లు అంతా వివరించవలసి వచ్చింది. ఈ (రామానుజుల) అవతారానికి ప్రయోజనం – భూమిలో ఉన్న అందరినీ పదస్థులై (పాదాలను ఆశ్రయించినవారై అని అర్థం. నమశ్శబ్దనిష్ఠులై అని చాటు భావం) ఉజ్జీవించేటట్లు చేయగల్గిన ఒక మాటను ఉపదేశించారు. ఇక, దీని గౌరవాన్ని తెలిసి, పరిపాలించేవారు వీరు – అనే దానిని అన్ని దిక్కులలోను దర్శింపజేస్తున్నారు.

(నాన్గ్‌నిశైయుమ్ కొణ్డాడుమ్ నాళ్) – అని వీరు **"తిశై యనైత్తు మేఱు జ్కుణనై"** (ఇరామానుశ–46) (అన్ని దిక్కులలో వ్యాపించే గుణాలను కలవానిని) అని, **"తిక్కున్ఱ కీర్త్తి ఇరామానుశనై"** (ఇరామానుశ–26) (దిక్కులలో పాకిన కీర్తిని కల రామానుజులను) అని చెప్పే రీతిలోని వైభవాన్ని కలవారు కాబట్టి వీరి తిరునక్షత్రం అన్ని దిక్కులలోను అనుష్ఠింపబడే తిరునాళ్‌గా ఉంటుంది. వీరి సంబంధాన్ని కలవారేకదా దిక్కును కలవారు. (దిక్కులలో వ్యాపించినవారు – అంతటా వ్యాపించి ఉన్నవారు) అందువల్ల భగవద్రామానుజుల సంబంధం కలవారు లేని ఏ దేశం లేదు కదా. అందుచేత అందఱిచేత ఆదరింపబడేదై ఉంటుంది– అని దీన్ని తెలిసి, మీరు కూడా దీన్ని ఆదరించండి – అని భావం.

28. ఆళ్వార్‌కళ్‌తాజ్గళ్ అవతరిత్త నాళ్‌కళిలుమ్
వాళ్వాన నాళ్ నమక్కు మణ్ణులకీర్–ఏళ్ పారుమ్
ఉయ్య ఎతిరాశర్ ఉదిత్తరుళుమ్ శిత్తిరైయిల్
శెయ్య తిరువాదిరై

మణ్ ఉలకీర్ = భూలోకంలోని జనులారా!, ఆళ్వార్‌కళ్ తాజ్గళ్ = భగవద్గుణాలలో అభినివిష్టులైన (వాటిలో మగ్నులైన), పొయ్‌కైయార్ మొదలైన పదిమంది, అవతరిత్త= అవతరించిన, నాళ్‌కళిలుమ్ = తిరునక్షత్రాలకంటే, నమక్కు = ఐశ్వర్యాదులను ఉపేక్షించి, చరమోపాయం అయిన ఆచార్యులే పరమప్రాప్యం అని ఉండే మనకు, వాళ్వాన నాళ్= సంపద్రూపం అయినదినం, ఏళ్ పారుమ్ = సప్తద్వీపాలలో ఉన్న ప్రాణులందఱు, ఉయ్య = ఉజ్జీవించేటట్లు, ఎతిరాశర్ = యతులకు నాథులైన భగవద్రామానుజుల,

ఉదిత్తరుళుమ్ = అవతరించిన, శిత్తిరైయిల్ = చైత్రమాసంలోని, శెయ్య = అందమైన, తిరు ఆదిరై = తిరువాదిరై (ఆర్ద్ర)– అనే తిరునక్షత్రం.

దివ్యోదయర్క్షనివహో చ్ఛరజిన్ముఖానాం నక్షత్ర మేత దధికం కుశలావహం నః ।
ఆర్ద్రాహ్వయేన విదితే మధుమాసభాజి యత్రావిరాస భగవాన్యతిసార్వభౌమః ॥ 28

ఇరుపత్తెట్టామ్బాట్టు:– సకలజగదుజ్జీవనహేతువాక ఎమ్బెరుమానార్ అవతరిత్తరుళిన తిరునక్షత్రమానతు ఆళ్వార్‌కళ్ అవతరిత్తరుళిన తిరునక్షత్రమాసజ్గళిఱ్కాట్టిలుమ్ తమక్కు సమ్పద్రూపమా యిరుక్కుమ్బడియై. సర్వజనజ్గళుమ్ అతియుమ్బడి అరుళిచ్చెయ్‌కిఱార్.

(ఆళ్వార్‌కళ్ తాజ్గళవతరిత్త నాళ్‌కళిలుమ్) అవర్‌కళ్‌తాన్ సర్వేశ్వరనాలే "మయర్ వఱ మతినల మరుళ్" ప్పెఱ్ఱ త్తరతైయుడైయవర్‌కళాయ్, అతు అడియాక ఉణ్డాన తజ్గళ్ దివ్యసూక్తికళాలే "ఊరుమ్ నాదు ములకముమ్" తిరున్దుమ్బడి పణ్ణవల్లరాయ్, అత ఏవ జగదుపకారకరాయాయ్త్తు అవర్‌కళవతరిత్తతు. ఇప్పడి అవతరిత్త అవర్‌కళ్ తిరునక్షత్రజ్గళై క్కాట్టిలుమ్.

(వాళ్వాన నాళ్ నమక్కు మణ్ణులకీర్) అతావతు– "మజ్జైయరాళి పరాఙ్కుశర్ మున్నవర్ వాళ్వు ముళైత్తిదునాళ్" ఎన్నుమ్బడి భగవత్సమృద్ధికళే పేఱుమ్బడియిరుక్కిఱ అన్ద ఆళ్వార్‌కళ్ వాళ్వుక్కు మడియా యిరుక్కైయాలే అవఱ్ఱై క్కాట్టిలుమ్ నమ్ముడైయ వాళ్వాకిఱ స్వరూపసత్తాక్కుళైయుమ్ ఉణ్డాక్కుమతాన నాళాయుమ్ ఇరుక్కుమ్. అన్టిక్కే,

(వాళ్వాన నాళ్ నమక్కు మణ్ణులకీర్) ఉజ్జళైప్పోలే ఐశ్వర్యాదికళై విరుమ్బి ఇతుక్కు అశలాయ్ పోకైయన్టిక్కే అవఱ్ఱై ఎల్లామ్ తృణీకరిత్తు, "రామానుజపదామ్భోజ సమాశ్రయణశాలి"కళాయ్, "తన్దై నల్ త్తాయ్ తారమ్ తనయర్ పెరుఞ్జెల్వ మెన్దనక్కు నీయే ఎతిరాశా" ఎన్ఱ అవరైయే సర్వసమ్పత్తాక ఎణ్ణి యిరుక్కిఱ నమక్కు అవర్ అవతరిత్తరుళిన తిరునక్షత్రము మప్పడియే సమ్పత్తారైయా యిరుక్కుమ్. అతావతు– వాళ్వుక్కు అడియన్టిక్కే వాళ్వు తానాయిరుక్కు మెన్ఱపడి.

(మణ్ణులకీర్) "ఆవిరభూ ద్భూమౌ" ఎన్ఱుమ్, "మణ్ణిన్ తలత్తుదిత్తు" ఎన్ఱుజ్జొల్లు కిఱపడియే, అవర్ అవతరిత్తరుళిన భూలోకత్తిలే పిఱన్దు తరిక్కైక్కడియాన భాగ్యత్తై యుడైయవర్‌కళే! నీజ్గళు మప్పడియే ఇత్తై వాళ్వాక ఎణ్ణియిరుజ్గోళ్. ఇని, ఇతుతాన్ ఏతు ఎన్న అరుళిచ్చెయ్‌కిఱార్. (ఏళ్ పారు ముయ్య ఎతిరాశర్ ఉతిత్తరుళమ్ శిత్తిరైయిల్ శెయ్య తిరువాతిరై) ఎన్ఱు. అతావతు– "ఉణ్మై నన్ ఞాన ముఱైత్త" ఎన్నుమ్బడి ఇవరుడైయ జ్ఞానోపదేశత్తాలే సత్తై ప్పెఱ్ఱు సర్వలోకజ్గళిలు ముణ్డానవర్‌కళుమ్ ఉజ్జీవిక్కుమ్బడి

యతికళుక్కు నాథరాన ఎమ్బెరుమానార్ అవతరిత్తరుళుమ్బడియాన చిత్తిరైమాసత్తిల్ అழగియ తిరువాతిరై– ఎన్గె. ఆకైయాలే,

(వాழ్వాన నాళ్ నమక్కు మణ్ణులకీర్ ఏழ్ పారు ముయ్య) పారెన్ఱు భూమియాయ్, ఏழ్పారెన్ఱు సప్తద్వీపవతియాన భూమి ఎన్ఱపడి. ఇత్తాల్ సర్వలోకజ్ఞైయుమ్ నినైక్కిఱతు. "అనైత్తులకుమ్ వాழ ప్పిఱన్దవన్" ఎన్నక్కడ వతిఱే. సర్వలోకత్తిలుణ్డానవర్కళుమ్ ఇవరవతారత్తాలే ఉజ్జీవిక్కైయావతు, "తదుపర్యపి బాదరాయణ స్సమ్భవాత్" ఎన్ఱు ఉపరితనలోకజ్ఞళిలుమ్ బ్రహ్మోపాసనముణ్డాక చ్చొల్లుకైయాలే అత్తై విధిక్కిఱ వేదాన్తశాస్త్రజ్ఞళిల్ సంశయజ్ఞైల్లామ్పోమ్బడి శ్రీభాష్యముఖేన "తత్తువనూల్ కూழ ఱ్ఱినతు" ఎన్ఱుమ్బడి సకలార్థజ్ఞైయుమ్ సంశయజ్ఞుమ్ అఱి సాధిత్తరుళుకైయాలే తజ్ఞుడైయ సంశయజ్ఞుమ్ తీర్న్దు ఉజ్జీవిక్కుమ్బడియానార్కళ్. ఇతుతాన్ భౌమరాయుళ్ళవర్కళ్ విషయమాక ఇరున్దతేయాకిలుమ్ దివ్యర్కళుక్కుమ్ సహకారరూపత్తాలే ఉపకారకము మాయిరుక్కుమ్. ఇవర్తామ్ శారదాపీఠత్తుక్కు ఎழున్దరుళినపోతు సరస్వతియానవళ్ తన్నుడైయ సంశయజ్ఞైల్లామ్ ఇవరిడత్తిలే కేట్టుక్కొణ్డు నిస్సంశయైయాయ్, "శెయ్గై కెడుత్తు అణ్ణ తవరాశా" ఎన్నుమ్బడి మికవు ముపలాలిత్తు, తన్ఱిఱత్తిలుణ్డాన వృత్తియైయుమ్ దర్శిప్పిత్తు పిన్బు పోకవిట్టరుళిన శ్రీభాష్యత్తై శిరసావహిత్తుజ్ఞెయ్తవై ఎఱుమ్ ప్రసిద్ధమిఱే. దేవర్కట్కెల్లామ్ పెరుమ్ తలైయాయ్, సత్యలోక వాసియా యిరుక్కిఱ బ్రహ్మావినుడైయ మహిషియాయ్, సర్వవాణియా యిరుక్కిఱ సరస్వతియానవళ్ ఇప్పడి ఆతరిత్తుచ్చెయ్తాల్, సర్వలోక త్తిలుణ్డానవర్కళు మాదరిత్తు ప్పోరువర్కళెన్నుమతు శొల్లవేణ్డావిఱే. అన్ఱిక్కే, "స బ్రాతు శ్చరణౌ గాధం నిపీద్య రఘునన్దనః, సీతా మువాచాతియశా రాఘవ ఇ్చ మహావ్రతమ్" ఎన్ఱు నిత్యసూరికళిల్ తలైవరాన ఇళైయపెరుమాళుడైయ కైఙ్కర్యప్రార్థనారూపమాన ప్రపత్త్యనుష్ఠానత్తై తదవతారమాన తామువ్ అప్పడియే, "శ్రీమన్నారాయణ తవ చరణారవిన్దయుగళం శరణ మహం ప్రపద్యే" ఎన్ఱు తదనుష్ఠానత్తై అనుష్ఠిత్తు, అవ్వళవుమ్ పోరామల్ అవ్వనుష్ఠానత్తై పిన్బుళ్ళా రుమ్ అఱిన్దు ఉజ్జీవిక్కుమ్బడి శ్రీగద్యత్రయమాకిఱ ప్రబన్ధముఖేన ప్రకాశిప్పిత్తరుళినతాకవు మామ్. ఇతిఱే సర్వలోకత్తిలవర్కళుమ్ ఉజ్జీవిక్కైక్కు ఉచితమాన మార్గమ్.

(ఏழ్ పారు ముయ్య ఎతిరాశరుతిత్తరుళుమ్) కేవలాదిత్యనుడైయ ఉదయత్తిల్, "కతిరవన్ కుణతిశై చ్చికరమ్ వన్దణైన్దాన్ కనైయిరుళకన్ఱతు" ఎన్నుమ్బడి ఇన్ద లోకత్తిల్ బాహ్యాన్ధకారమాయ్తు ప్పోవతు. జ్ఞానప్రభైయైయుడైయ, "రామానుజదివాకర" రాన ఇన్ద ఆదిత్యనుడైయ ఉదయత్తిల్ "ఉలకిరుళ్ నీఙ్గ" ఎన్ఱుమ్, "సర్వలోకతమోహన్తా" ఎన్ఱుఙ్ఞుల్లుకిఱపడియే సర్వలోకత్తిలుణ్డాన అజ్ఞానాన్ధకారమ్ పోమ్బడియా యిరుక్కుమ్.

"అర్కః స్వకరసమ్పర్కా ద్దివా హన్తి బహి స్తమః, సన్త స్తు దర్శనాదేవ బహిరన్త ర్దివానిశమ్" ఎన్ఱుమ్, "నిఖిలకు మతిమాయాశర్వరీబాలసూర్యః" ఎన్ఱుఙ్ఞుల్లక్కుడ వతిఱే. "ఆనతు శెమ్మై" ఎన్ఱ తొడఙ్గి "ఇరామానుశ నిత్తలత్తుతిత్తే" ఎన్నుమళవాక ఇవరుదయత్తిలుణ్డాన విశేషజ్ఞై కాణలా యిరుక్కుమ్.

(ఎతిరాశర్ ఉతిత్తరుళుఞ్జిత్తిరైయిల్ శెయ్య తిరువాతిరై) ఆదిత్యనానవన్ ఆర్ద్రాప్రవేశమ్పణ్ణినాఱ్పోలేయాయ్తు ఇవరుమ్ అర్థియిలే ఉదిత్తరుళినపడి. అప్పోతిఱే సస్యజ్ఞళెల్లామ్ పరువఙ్జెయ్వతు. ఇఙ్గు మప్పడియాయ్తు ఆత్మసస్యజ్ఞళుమ్ జ్ఞాన ప్రకాశఙ్జెయ్తతుమ్. "ఆదిత్యా జ్జాయతే వృష్టిః" ఎన్ఱుమాపోలే ఇఙ్గు కృపావర్షముణ్డిఱే.

(శిత్తిరైయిల్ శెయ్య తిరువాతిరై) పుష్పసమయమాన శిత్తిరైమాసత్తిల్ అழగియ తిరువాతిరై యాయ్తు ఇవర్ అవతరిత్తరుళిన్ఱార్. అతుక్కు అழగావతు– "అழగారు మెతిరాశ" రవతరిక్కైయాల్ వన్ద అழగుకుణ్డిఱే.

(శెయ్య తిరువాతిరై) తిరువాతిరైతాన్ శివన్దిఱే యిరుప్పతు. శెయ్య వడివైయుడైయ శ్రీమాన్ అవతరిక్కైయాల్ అతువు మప్పడియే యాయిరుక్కై. "సుభగః శ్రీమా" నెన్ను మాపోలే "శెయ్యతోర్ ఞాయిఱ్ఱిరి" న్బడియాయ్తు ఇవర్ పడియుమ్. "శివన్దు వలియ నెడియరాయ్" ఎన్ఱిఱే నమ్బియుమ్ అరుళిచ్చెయ్తతు.

ఇరవై ఎనిమిదవ పాశురం : సకలజగత్తును ఉజ్జీవింపజేయడమే హేతువుగా భగవద్రామానుజులు అవతరించిన తిరునక్షత్రం ఆழ్వార్లు అవతరించిన తిరునక్షత్రాలు – మాసాలకంటే తమకు సంపదగా ఉండే తీరును జనులంతా తెలిసేటట్లు అనుగ్రహిస్తున్నారు.

(ఆழ్వార్ కళ్తాజ్గళ్ అవతరిత్త నాళ్కళిలుమ్) – వారు (ఆழ్వార్లు) సర్వేశ్వరుని చేత **"మయర్వఱ మదినల మరుళ"** (తిరువాయ్–1–1–1) (నిర్దుష్టమైన భక్తిరూపాపన్న జ్ఞానాన్ని అనుగ్రహించగా) పొందిన వైలక్షణ్యాన్ని కలవారై, దాని మూలంగా పుట్టిన తమ సూక్తులలో **"ఊరుమ్ నాడుమ్ ఉలకముమ్"** (తిరువాయ్–6–7–2) (ఊరును నగరాన్ని లోకాన్ని) సంస్కరించే టట్లు చేయగలవారై, అందువల్లనే జగత్తుకు అంతటికీ ఉపకారకులై అవతరించారు. ఈవిధంగా అవతరించినవారి తిరునక్షత్రాలకంటే –

(వాழ్వాన నాళ్ నమక్కు మణ్ణులకీర్) – అంటే – **"మఞ్జైయరాళి పరాఙ్కుశర్ మున్నవర్ వాழ్వు ముళైత్తిడునాళ్"** (ఉడైయవర్ వాழ్తిత్తిరునామం) (తిరుమఞ్జె ఆழ్వార్లు, నమ్మాழ్వార్లు మొదలైనవారి ఉజ్జీవనం మొలకెత్తే దినం) అనే రీతిలో భగవత్సమృద్ధులే ప్రయోజనం అయేటట్లుండే ఆ ఆழ్వార్ల ఉజ్జీవనానికికూడా మూలంగా ఉండడంచేత,

వాటికంటే (ఆళ్వార్ల అవతారదివసాలకంటే) మన ఉజ్జీవనం అయిన స్వరూపసత్తలను కల్గించే దివసంగా ఉంటుంది. లేక–

(వాళ్వాన నాళ్ నమక్కు మణ్ణులకీర్) – మీవలె ఐశ్వర్యాదులను కోరి, దీనికి (ఉజ్జీవనానికి) బాహ్యులైపోవడం కాకుండా, వాటిని అన్నిటినీ తృణీకరించి, **"రామానుజ పదాంభోజసమాశ్రయణశాలినః"** (రామానుజస్తుతిముక్తకం) (భగవద్రామానుజుల పాదపద్మాలను ఆశ్రయించడంచేత ఉజ్జీవించేవారై), **"తన్నై నల్ తాయ్ తారమ్ తనయర్ పెరుఞ్జెల్వ మెన్దనక్కు నీయే యెతిరాశా!"** (ఆర్తి–3) (తండ్రి, గొప్ప తల్లి, భార్య బిడ్డలు సంపద అంతా నాకు నీవే యతిరాజా!) అని వారిని (రామానుజులను) సర్వసంపదగా పరిగణించిన మనకు వారు అవతరించిన తిరునక్షత్రంకూడా ఆవిధంగానే సంపదగా ఉంటుంది. అంటే – ఉజ్జీవనానికి మూలం కాకుండా, తానే ఉజ్జీవనం అవుతుందని భావం.

(మణ్ణులకీర్) (రామానుజస్తుతి ముక్తకం) **"అవిరభూద్భూమౌ"** – అని, **"మణ్ణిన్ తలత్తుదిత్తు"** (ఇరామానుశ–95) (భూతలంపై ఉదయించి) అని చెప్పే రీతిలో వారు వారు అవతరించిన భూలోకంలో జన్మించి సంచరించడానికి మూలం అయిన భాగ్యాన్ని కలవారలారా! మీరుకూడా ఆ విధంగానే దీనిని ఉజ్జీవనంగా లెక్కించి ఉండండి. ఇక, అది ఏది? అంటే అనుగ్రహిస్తున్నారు.

(ఏళ్ పారు ముయ్య ఎతిరాశర్ ఉతిత్తరుళుమ్ శిత్తిరైయిల్ శెయ్య తిరువాదిరై)– అని అంటే – **"ఉణ్మై నన్ ఞాన మురైత్త"** (ఇరామానుశ–73) (యథార్థమైన గొప్ప జ్ఞానాన్ని ఉపదేశించిన) అనే రీతిలో వీరి జ్ఞానోపదేశంతో సత్తను పొంది, అన్ని లోకాలలోను ఉన్నవారుకూడా ఉజ్జీవించేటట్లు యతులకు నాథులైన రామానుజులు అవతరించిన చిత్తిరమాసంలోని ఆర్ద్రానక్షత్రం – అని భావం. అందువల్ల,

(వాళ్వాన నాళ్ నమక్కు మణ్ణులకీర్ ఏళ్ పారు ముయ్య) – **"పార్"** అంటే భూమి. **"ఏళ్ పార్"** అంటే సప్తద్వీపవతి అయిన భూమి – అని భావం. ఇందువల్ల అన్ని లోకాలు లక్షింపబడతాయి. **"అనైత్తులకమ్ వాళ్ పిఱన్దవన్"** (లోకాలన్నీ ఉజ్జీవించేటట్లు జన్మించిన) అని చెప్పబడుతున్నది కదా! అన్ని లోకాల్లో ఉన్నవారుకూడా వీరి అవతారంచేత ఉపకారాన్ని పొందడం అంటే– **"తదుపర్యపి బాదరాయణ స్సంభవాత్"** (బ్ర.సూ–1-3-25) అని పైలోకాల్లో కూడా బ్రహ్మోపానన ఉన్నదని చెప్పడంచేత దానిని విధించే వేదాంతశాస్త్రాలలోని సందేహాలన్నీ తీరేటట్లు శ్రీభాష్యం ద్వారా **"తత్తువనూల్ కూఱ్ఱు"** (ఇరామానుశ–65) (తత్త్వాలను ప్రతిపాదించే

శాస్త్రాలలోని సందేహాలు తీరినవి) అనేరీతిలో సకలార్థాలను సంశయవిపర్యయాలు లేకుండా సాధించి, అనుగ్రహించడంవల్ల తమ సందేహాలు తీరి, ఉజ్జీవించేటట్లు అయ్యారు. ఇది (శ్రీభాష్యం) భూమిలో ఉన్నవారి విషయమై ఉన్నా, దివ్యులకుకూడా సహకారరూపంగా ఉపకారకంగా ఉంటుంది. వీరు (రామానుజులు) శారదాపీఠానికి చేసినపుడు సరస్వతీదేవి తన సందేహాలను అన్నిటినీ వీరివద్ద అడిగి, సందేహాలు తీరినదై, **"శఙ్కై కెడుత్తు ఆణ్ణ తవరాశా"** (పెరియ తిరుతనియన్–) (సందేహాన్ని తీర్చి పాలించిన తపోనిధీ) అనేటట్లు మిక్కిలి గౌరవించి, తన దగ్గర ఉన్న వృత్తి గ్రంథాన్ని దర్శింపజేసి, తరువాత పంపిన శ్రీభాష్యాన్ని శిరసా వహించి – ఈ రీతిలో చేసిన పనులన్నీ అంతటా ప్రసిద్ధంకదా! దేవతలకు అందరికీ ప్రభువై, సత్యలోకవాసిగా ఉండే బ్రహ్మయొక్క పత్నియై, సర్వవాణిగా ఉండే సరస్వతి ఈవిధంగా ఆదరిస్తే, అన్ని లోకాల్లో ఉండేవారు ఆదరిస్తారనే విషయాన్ని చెప్పనక్కరలేదు కదా! లేక, **"స భ్రాతు శ్చరణౌ గాఢం నిపీడ్య రఘునందనః, సీతా మువాచాతియశాః రాఘవం చ మహావ్రతమ్"** (రామా–అయోధ్య–31-2) (ఆ రఘుకుల నందనుడైన లక్ష్మణుడు సోదరుడైన రాముని పాదాలను గట్టిగా పట్టుకొన్నాడు. గొప్పకీర్తిని అతడు గీతలో, శరణాగతరక్షణమనే గొప్ప వ్రతాన్ని కల రామునితో, సీతతో పలికాడు) అని నిత్యసూరులలో ప్రముఖుడైన ఇళైయపెరుమాళ్ (లక్ష్మణుని) కైంకర్య ప్రార్థనారూపం అయిన ప్రపత్త్యనుష్ఠానాన్ని, వారి అవతారం అయిన తాము (రామానుజులు) ఆ రీతిలోనే **"శ్రీమన్నారాయణ! తవ చరణారవిందయుగళం శరణ మహం ప్రద్యే"** (శరణాగతి గద్య) (శ్రీమన్నారాయణా! నీ చరణారవిందాలను రెండిటిని శరణు పొందుతున్నాను) అనిఅంటూ దానిని అనుష్ఠించి, అంతటితో చాలకుండా, ఆ అనుష్ఠానాన్ని తరువాతి కాలంవారుకూడా తెలిసి ఉజ్జీవించేటట్లు శ్రీగద్యత్రయం అనే ప్రబంధమూలంగా ప్రకాశింపజేశారు – అని కూడా కావచ్చు. ఇదికదా అన్ని లోకాలలోని వారు ఉజ్జీవించడానికి తగిన మార్గం.

(ఏళ్ పారు ముయ్య ఎతిరాశరుదిత్తరుళుమ్)– కేవలం ఆదిత్యుని ఉదయంవల్ల **"కతిరవన్ కుణదిశై చ్చికరమ్ వన్దడైన్దాన్ కనైయిరుళ్ అకన్ఱతు"** (తిరుప్పళ్ళి–1) (సూర్యుడు తూర్పుదిక్కులో ఉదయించాడు. దట్టమైన చీకటి తొలగింది) అనే రీతిలో ఈలోకంలో బాహ్యాంధకారం నశిస్తుంది. జ్ఞానప్రభను కల **"రామానుజది వాకరులు"** అయిన ఈ సూర్యుని ఉదయంవల్ల **"ఉలకిరుళ్ నీఙ్గి"** (లోకంలోని చీకటి పోయి) అని, **"సర్వలోకత మోహంతా"** (సమస్తలోకాల్లోని అజ్ఞానమనే చీకటిని నశింపజేసేవాడు) అని చెప్పే రీతిలో అన్ని లోకాల్లో ఉండే అజ్ఞానమనే అంధకారం నశించేటట్లు ఉంటుంది. **"అర్కః స్వకరసంపర్కా ద్దివా హంతి బహిస్తమః, సంత స్తు దర్శనా దేవ బహిరంత ర్దివానిశమ్"**

(సూర్యుడు పగటివేళలో తన కిరణాల స్పర్శద్వారా బాహ్యతమస్సును పోగొడతాడు. కాని, సత్పురుషులు తమ దర్శనమాత్రంచేతనే రాత్రి పగలు బయట ఉన్న, లోపల ఉన్న చీకటిని నశింపజేస్తారు) అని, **"నిఖిలకుమతిమాయాశర్వరీబాలసూర్యః"** (యతిరాజ సప్తతి-) (సమస్తమైన కుమతులనే అనే మాయారాత్రిని అంతంచేసే బాల సూర్యుడు) అని (రామానుజులు) చెప్పతగినవారు కదా! **"ఆనదు శెమ్మై"** (ఇరామానుశ-49) అని ప్రారంభించి, **"ఇరామానుశ నిత్తలత్తుదిత్తే"** (శ్రీరామానుజులు ఈ భూలోకంలో ఉదయించి) అనేంతవరకు వీరి ఉదయంవల్ల కల్గిన విశేషాలను (ఇరామానుశ నూ*ఱ్ఱ*న్దాదిలో) దర్శించవచ్చు.

(ఎతిరాశర్ ఉదిత్తరుళుమ్ శిత్తిరైయిల్ శెయ్యు తిరువాదిరై) – సూర్యుడు ఆర్ద్రాప్రవేశం చేసినట్లయింది – వీరు ఆర్ద్రలో అవతరించిన తీరు. ఆరుద్రకార్తెలో కదా పంటలు అన్నీ పరువానికి వస్తాయి. ఇక్కడకూడా ఆ విధంగానే అయినది – ఆత్మలనే సస్యాలు జ్ఞానప్రకాశాన్ని పొందడం. **"ఆదిత్యా జ్జాయతే వృష్టిః"** (సూర్యునివల్ల వర్షం కురుస్తుంది) అనే రీతిలో ఇక్కడకూడా కృపావర్షం ఉన్నది కదా!

(శిత్తిరైయిల్ శెయ్యు తిరువాదిరై) – పుష్యసమయం అయిన చైత్రమాసంలో అందమైన ఆర్ద్రలో అవతరించారు. ఆర్ద్రకు అందం ఏమంటే – **"అ*ళ*కారు మెతిరాశర్"** (అందం నిండిన రామానుజులు). **(శెయ్యు తిరువాదిరై)** – ఆరుద్ర నక్షత్ర ఎఱ్ఱగాకదా ఉంటుంది. ఎఱ్ఱని విగ్రహాన్ని కల శ్రీమంతుడు అవతరించడంవల్ల అదికూడా ఆ రీతిలోనే ఉంటుంది – **"సుభగః శ్రీమాన్"** అనే రీతిలో, **"శెయ్య దోర్ ఞాయిఱు"** (తిరువాయ్-4-2-1) (ఎఱ్ఱని అద్వితీయుడైన సూర్యుని) వలె ఉంటుంది- వీరి విగ్రహంకూడా. **"శివన్ద వలియ నెడియరాయ్"** (ఎర్రగా, బలిష్ఠులై, ఉన్నతులై) అనికదా తిరుక్కచ్చినమ్బికూడా శ్రీరామానుజుల రూపాన్ని గూర్చి అనుగ్రహించారు.

29. ఎన్నై ఎతిరాశర్ ఇవ్వులకిల్ ఎన్దమక్కా
వన్దుదిత్త నాళెన్నుమ్ వాశియినాల్ – ఇన్ద
త్తిరువాదిరైతన్నిన్ శీర్మైతనై నెఞ్జే!
ఒరువామ లెప్పో*ఴు*దు మోర్

ఎన్నై = మాకు తండ్రియై, ఎతిరాశర్ = యతులకు ప్రభువైన భగవద్రామానుజులు, ఇవ్వులకిల్ = ఈభూలోకంలో, ఎన్దమక్కా= మనలను ఉద్ధరించడంకోసమే, వన్దు ఉదిత్త= వచ్చి, అవతరించిన, నాళ్ ఎన్నుమ్ = నక్షత్రం అనే, వాశియినాల్ = విశేషంచేత, ఇన్ద త్తిరువాదిరైతన్నిన్ = ఈ ఆర్ద్రా అనే తిరునక్షత్రంయొక్క, శీర్మైదనై = గొప్పతనాన్ని,

నెఞ్జే = ఓ మనసా!, ఒరువామల్ = విడువకుండా, ఎప్పో*ఴు*దుమ్ = అన్ని కాలాలలోను, ఓర్ = అనుసంధించు.

అస్మద్గురో ర్యతిపతేః కరుణామ్బురాశే స్త్రాణాయ నో భువి లసద్భవతారకేతి ।
ఆర్ద్రాభవైభవ మనన్యసమాన మేతద్వేళాసు చిత్త! నిఖిలాస్వనుసన్ధధీథాః ॥ 29

ఇరుపత్తొన్బతామ్ పాట్టు:- కీ*ళ్*ఇరణ్డుపాట్టాలుమ్ ఇతినుడైయ వైభవత్తై సర్వచేతనరుమఱియుమ్బడి ఉపదేశిత్తరుళినవర్, ఇప్పాట్టిల్ అవర్కళై క్కాట్టిలుమ్ తమ్ముపదేశనిరపేక్షమాకవే "మున్దుత్త నెఞ్జాయ్" తిరున్దిరుక్కిఱ తమ్తిరువుళ్ళత్తై క్కుఱిత్తు, ఇతిన్ వైభవత్తై సహృదయమాక సదానుసన్ధానమ్బణ్ణుమ్బడి అరుళిచ్చెయ్కిఱార్.

(ఎన్నై ఎతిరాశర్) ఎన్ఱ తొడఙ్గి. నమ్ముడైయ సత్తాదికళుక్కెల్లామ్ కారణమాయ్, యతికళుక్కు నాథరాన ఎమ్బెరుమానార్. (ఇవ్వులకిల్) సంసారికళుమ్కూడ కుత్సిత్తు, కాల్ వాఙ్గ వేణ్డుమ్బడియాన సంసారత్తిలే. (ఎన్దమక్కాయ్ వన్దుతిత్త) ఎన్నైయాన ముత్తైయాలే ఇవ్వులకిల్ ఎన్దమక్కాయ్ వన్దుతిత్తతు.

(ఎన్దమక్కాయ్) ఇప్పడి ఇన్ద కొడు ఉలకత్తిలే అవతరిక్కైక్కు వేఱొరు హేత్వన్తర మిలై. నమ్మై రక్షిక్కైక్కాకవే."మాయుమెన్నావియై వన్దెడు" క్కైక్కాక వాయ్త్తు "ఇరామాను శనిప్పడియిల్ ప్పిఱన్దతు మ*ఱ్ఱ*ిలై కారణమ్ పార్త్తిడిలే" ఎన్గిఱపడియే ఇవర్క్కు ఇరుక్కిఱతు. "కూపత్తిల్ విళ్*ఴు*క్కువియుడన్ కుతిత్తె"న్ఱ తొడఙ్గి, "ఎతిరాశర్ తమ్పిఱక్కై యెన్నైయు య్ప్పతా" ఎన్ఱమ్, "ఎన్నై ఎతిరాశరెమ్మై యెడుత్తు అళిక్కవన్ద" ఎన్గిఱే ఇవర్ వాచికమాక అరుళిచ్చెయ్తతు.

(ఎన్దమక్కాయ్ వన్దుతిత్త నాళెన్ఱమ్ వాశియినాల్) నమ్ముడైయ "వెడియా వెన్నరకా"న సంసారత్తుక్కు ఒరు విడివు పిఱక్కుమ్బడి, "విణ్ణిన్ తలత్తు నిన్ఱుమ్ వీడళిప్పానాయ్ మణ్ణితలత్తు దిత్తనాళ్" ఎన్గిఱ విశేషత్తినాలే.

(ఇన్ద త్తిరువాతిరైతన్నిన్ శీర్మైతనై) అనన్తావతారత్తుక్కు మడియాయ్, "శఙ్కరపాఙ్కరే" త్యాదియాలుమ్, "ఇన్ఱో వెతిరాశర్" ఇత్యాదియాలుమ్ స్థలాన్తరఙ్గళిలుమ్ పేశుమ్బడియాన పెరుమైయై – గౌరవత్తై.

(నెఞ్జే! ఒరువామల్ ఎప్పో*ఴు*తు మోర్) ఇప్పడి స్వార్థమాక అనుసన్ధిక్కుమ్బడి అవతరిత్తరుళిన ఇన్ద తిరువాదిరైయినుడైయ మహత్తైయై మననమ్ పణ్ణుకైక్కు ప్పరికరమాన మనస్సే! అప్పడియే ఇత్తై విచ్చేదియామల్ సర్వకాలత్తిలు మనుసన్ధిత్తు పోరు. "ఇన్ద త్తిరువాతిరై" ఎన్ఱ ఇతిల్ తమక్కుణ్డాన ఈడుపాడు ఇరుక్కిఱపడి. ఇత్తాల్- "ఆచార్యం

సంస్మరే త్సదా" ఎన్నుమాపోలే అవర్ అవతరిత్త తిరునక్షత్రవైభవము మివర్క్కు అనుస్మరణత్తుక్కుడలా ఇరుక్కిఱతు. అతుక్కడి ఉపకారస్మృతి యిఱే.

ఇరవై తొమ్మిదవ పాశురం : పూర్వం రెండు పాశురాలలో దీని (ఆర్ద్రానక్షత్రం యొక్క) వైభవాన్ని ఉపదేశించినవారు ఈ పాశురంలో వారికంటే తమ ఉపదేశం అక్కఱలేకుండానే **"మున్దుఱ్ఱ నెఞ్ఞే"** (పెరియతిరువ–1) (ముందుకు వచ్చిన మనసా) అన్నట్లు సంస్కరింపబడిన తమ మనస్సును ఉద్దేశించి, దీని వైభవాన్ని హృదయపూర్వకంగా సదా అనుసంధానం చేసేటట్లు అనుగ్రహిస్తున్నారు–

(ఎన్నై ఎతిరాశర్) అని ప్రారంభించి. మన సత్తాదులను అన్నిటికీ హేతువై, యతులకు నాథులైన ఎమ్బెరుమానార్. **(ఇవ్వులకిల్)** – సంసారులు సైతం అసహ్యించుకొని, పెట్టిన కాలు పైకి తీసే సంసారంలో. **(ఎన్దమక్కాయ్ వన్దుదిత్త)** – తండ్రి అయిన సంబంధంతో ఈ లోకంలో మనకోసం వచ్చి అవతరించినది.

(ఎన్దమక్కాయ్)– ఈవిధంగా ఈ క్రూరలోకంలో అవతరించడానికి వేఱొక కారణం లేదు. కేవలం మనలను రక్షించడంకోసమే. **"మాయు మెన్నావియై వన్దెడుత్తు"** (ఇరామానుశ–42) (నశించే నా ఆత్మను అవతరించి ఉద్ధరించి) అన్నట్లు **"ఇరామానుశ నిప్పడియిల్ పిఱన్దదు మఱ్ఱిలై కారణమ్ పార్త్తిడిలే"** (ఇరామానుశ–52) (శ్రీరామానుజులు ఈలోకంలో అవతరించడానికి వేఱొక కారణం లేదు.) అనే రీతిలో వీరి భావన ఉన్నది. **"కూపత్తిల్ విళుమ్ కుళవియుడన్ కుతిత్తు"** (ఆర్తి–9) (బావిలో పడిపోయే బిడ్డతోపాటు దూకి) అని ప్రారంభించి, **"ఎతిరాశర్ తామ్పిఱక్కై ఎన్నై యుయ్ప్పతా"** (ఆర్తి) (శ్రీరామానుజులు ఉదయించడం నన్ను ఉద్ధరించడానికే) అని, **"ఎన్నై యెతిరాశ రెమ్మై యెడుత్తు అళిక్క వన్ద"** (ఆర్తి–4) (తండ్రి అయిన రామానుజులను మమ్ములను ఉద్ధరించి, రక్షించాలని వచ్చిన) అనికదా వీరు వాచికంగా అనుగ్రహించారు.

(ఎన్దమక్కాయ్ వన్దుదిత్త నాళెన్నుమ్ వాశియినాల్) – మన **"వెడియా వెన్నరకు"** (తిరువాయ్–2–6–7) (తీరని క్రూరనరకం) అయిన సంసారానికి ఒక **"విడివు"** (సుప్రభాతం) కలిగేటట్లుగా **"విణ్ణిన్ తలత్తు నిన్ఱుమ్ వీడళిప్పాన్ మణ్ణిన్ తలత్తు ఉదిత్తనాళ్"** (పరమపదంనుండి మోక్షాన్నిచ్చేవాడు భూమిపై అవతరించిన దినం) అనే విశేషంచేత–

(ఇన్ద త్తిరువాదిరైతన్నిన్ శీర్మైతనై) అనంతావతారానికి (రామానుజుల అవతారానికి) సైతం మూలమై **"శఙ్కరపార్క్కర"** (ఉడైయవర్వాళ్త్తిరునామం) ఇత్యాదిగా వేఱుచోట్ల కూడా పలికేటట్లున్న గొప్పతనాన్ని, గౌరవాన్ని,

(నెఞ్ఞే! ఒరువామల్ ఎప్పొళుదు మోర్) – ఈవిధంగా స్వార్థంగా (మనస్సును ఉద్దేశించి) అనుసందించేటట్లు అవతరించిన ఈ ఆరుద్రయొక్క మహత్తును మననం చేయడానికి పరికరం అయిన మనస్సా! ఆ విధంగానే దీన్ని విచ్ఛేదం లేకుండా అన్ని కాలాలలోను అనుసంధించి చూడు.

"ఇన్ద త్తిరువాదిరై" అని అంటూ (ఆర్ద్రానక్షత్రంలో) తమకు (వరవరమునులకు) ఉన్న అభినివేశాతిశయం ఉన్న తీరును తెలిపారు. ఇందువల్ల **"ఆచార్యం సంస్మరేత్ సదా"** (సదా ఆచార్యుని స్మరించాలి) అనేటట్లు వీరు అవతరించిన తిరునక్షత్రవైభవంకూడా వీరికి అనుస్మరణకు ఉపకరించేటట్లున్నది. దానికి (అనుస్మరణకు) కారణం ఉపకారస్మృతే కదా!

30. ఎణ్ణరుఞ్శీర్ పొయ్కై మున్నోర్ ఇవ్వులకిల్ తోన్ఱియ వూర్
వణ్మై మికు కచ్చి మల్లై మామయిలై– మణ్ణియిల్ నీర్
తేఙ్గుమ్కుత్తైయలూర్ శీర్ క్కలియన్తోన్ఱియ వూర్
ఓఙ్గు ముత్తైయూర్ పాణ నూర్

ఎణ్ అరుమ్ = లెక్కించడానికి వీలుకాని, శీర్ = కల్యాణగుణాలను కల, పొయ్కై మున్నోర్ = పొయ్కైయాళ్వార్ మొదలైన ముదలాళ్వార్లు ముగ్గురు, ఇవ్వులకిల్ = ఈ భూలోకంలో, తోన్ఱియ = అవతరించిన, ఊర్= దివ్యదేశాలు, వణ్మై మికు = అందం అతిశయించిన, కచ్చి = కాంచీనగరం, మల్లై = తిరు క్కడల్ మల్లై, మా మయిలై= గొప్పదైన మయిలాపురి, మణ్ణియిల్ = మణ్ణి అనే నదిని కల, నీర్ = నీరు, తేఙ్గుమ్ = వ్యాపించి, నిండి ఉండే, కుత్తైయలూర్ = తిరుక్కుత్తైయలూర్, శీర్ = కల్యాణగుణాలతో, పూర్ణులైన, కలియన్ = తిరుమఙ్గైయాళ్వార్లు, తోన్ఱియ = అవతరించిన, ఊర్ = దివ్యదేశం, ఓఙ్గుమ్ = ఆళ్వార్ల అవతారంచేత వచ్చిన ఔన్నత్యాన్ని కల, ఉత్తైయూర్ = ఉత్తైయూర్, పాణన్ =తిరుప్పాణ్ ఆళ్వార్లు అవతరించిన, ఊర్= దివ్యదేశం.

ఏతా స్సరఃప్రముఖజన్మభువో హి కాఞ్చీమల్లామయూరనగరీ కలివైరిణ స్తు।
జన్మస్థలీ కుత్తైయలూ రితి విశ్రుతాఽ భూ రుత్పత్తిభూమి రుత్తైయూర్ మునివాహనస్య।30

ముప్పతామ్ పాట్టు :– కీళ్ "అన్దమిళాల్ నఱ్కుకలైకళ్ ఆయ్న్దురైత్త ఆళ్వార్కళ్" ఎన్ఱ తొడఙ్గి, ఇవ్వళవాక, "ఆళ్వార్కళవతరిత్త నాళ్ ఊర్ తిఙ్గళ్దైవు తిరునామఙ్గళు మవర్కళ్ శెయ్త వాళ్వాన తిరుమొళికళ్" ఎన్గిఱపడియే, ఆళ్వార్కళ్ తొడక్క మానార్ వైభవఙ్గళెల్లావఱ్ఱైయుమ్ ఎల్లారు మఱియుమ్బడి అతిస్ఫుటమాక అరుళిచ్చెయ్ తవర్, అవ్వోపాతి అవర్కళ్ అవతరిత్త దేశముమ్ "అయోధ్యా మధురా" దికళోపాతి

ఆదరణీయఙ్ఞళాకైయాలే, అత్తైయుమ్ అరుళిచ్చెయ్యవేణు మెన్ఱు తిరువుళ్ళమ్బు**ఱ్ఱి** అవ**ఱ్ఱై** అదైవే నాలు పాట్టాలే అరుళిచ్చెయ్‌వారాయ్, అతిల్ ఇప్పాట్టిల్ పొయ్‌కైయార్ తొడఙ్గి అఞ్ఞపేరుదైయ అవతరణస్థలఙ్గళై అరుళిచ్చెయ్‌కిఱార్.

(ఎణ్ణరుఞ్శీర్) ఎన్ఱు తొడఙ్గి. అతావతు– పరిగణనత్తుక్కు ముడియాతపడియాన కల్యాణగుణఙ్గళై యుడైయరాన ముద**ఱ్ఱా**ర్‌కళ్ మూవరుమ్. "ఎణ్ణిల్ తొల్ పుక**ఴ్**" పోలే పద్మభవోఽ వ్యగణ్యఙ్గళాయితే ఇవర్‌కళ్ కుణఙ్గళిరుప్పతు. ఇప్పది అగణ్యగుణగణమహావైభవత్తైయుడైయరాన ఇవర్‌కళ్ ఇన్ద జగత్తిలే వన్దు అతరిత్తరుళిన ఊర్‌కళ్ ఇన్నతెన్గిఱార్.

(వణ్‌మై మికు కచ్చి మల్లై మాయిలై) ఎన్ఱు. అతావతు– మహానగరఙ్గళాన కాఞ్చ్యాదినగరత్రయముమ్ కీ**ఴ్**ముక్తరాన మూవరుడైయవుమ్ అవతరణస్థలఙ్గళ్ ఎన్గై. కచ్చిక్కు మిక్క వణ్‌మైయావతు – "నిఱైన్ద శీర్ నీళ్ కచ్చి" ఎన్ఱుమ్బుడి తిరుప్పతికళాలే నిఱైన్ద శీరై యుడైత్తాయ్, "అ**ழ**కాయ కచ్చి" ఎన్గిఱపడియే నగరాలఙ్కారఙ్గళైయు ముడైత్తాయిరుక్కై. "నిన్ఱాన్ ఇరున్దాన్ కిడన్దార్‌క్కియల్ వన్ఱో మన్ఱార్ పొ**ழ్**ిల్ కచ్చిమాణ్బు" ఎన్ఱుమ్ శొల్లక్కుడవతితే. అన్ఱిక్కే. కచ్చివె.ా.కావిల్ క్కిడన్ద సర్వేశ్వరనైయుమ్, కచ్చినకర్ వన్దుతిత్త ఆ**ழ్**్వారైయుమ్, సంసారికళుమ్ కణ్డు వా**ழ్**ుమ్బుడి ఉపకరిత్తుక్కొణ్డిరుక్కిఱ ఔదార్యమాకవుమామ్.

(మల్లై) "కచ్చిక్కిడన్దవనూర్"ఎన్ఱ అనన్తరత్తిలే "కడల్ మల్లై త్తలశయన" మెన్ఱారితే. తత్సమమాన కడల్‌మల్లై. "వఙ్గత్తాల్ మామణి వన్దున్ది మున్నీర్ మల్లైయాయ్" ఎన్నక్కుడవతితే. విలై ఇల్లాత జీవేశ్వరఙ్గళైయితే ఉన్దిక్కొణ్డిరుక్కిఱతు. అతావతు – "శీతత్తాల్ ముత్తుక్కళ్ శేరు ఙ్కడల్ మల్లై పూతత్తారై"యుమ్, "కడల్ మల్లై తలైశయన త్తుఱైవారై"యుమిితే కొణ్డు కొ**ழ్**ిక్కిఱతు. తాముమ్ "మా మయిలై" ఎన్ఱాఱిరే.

(మా మయిలై) "నీళోతమ్ వన్దలైక్కుమ్ మామయిలై" ఎన్ఱుమ్బుడి మహదాహ్వయర్ అవతరణత్తుక్కు త్తకుతియాన మహోనకరమాన మయిలై. "వన్దుదైత్త వెణ్డిరైకళ్" ఇత్యాది. అతువు మప్పడియేయాయిరుక్కై.

(శీర్ క్కలియన్ తోన్ఱియ వూర్ మణ్ణియిల్ నీర్ తేఙ్గుమ్ కుఱైయలూర్) అతావతు– "కొణ్ద శీర్ త్తొణ్ద కలియన్" ఎన్గిఱపడియే జ్ఞానభక్త్యాదికల్యాణకుణఙ్గళైయుమ్, "అరుమ్బెఱలన్బు పుక్కిట్టు అడిమై పూణ్డుయ్న్దు పోనేన్" ఎన్ఱుమ్బుడి అత్తాలే ఉణ్డాన వాచికకాయికరూపమాన కైఙ్కర్య సమ్పత్తైయు ముడైయరాన తిరుమఙ్కైయా**ழ్**్వార్– ఎన్గై. అన్ఱిక్కే, "శీర్ క్కలియన్" ఎన్గిఱతుక్కు కలియనెన్ఱుమ్బుడి అఱుకా**ழ్**ి ముతలాన

అఙ్గళీయాద్యాభరణఙ్గళైయు మపహరిత్తు, 'అనన్తరమ్' అవనుక్కు సర్వస్వమాన పెరియ తిరుమన్త్రత్తైయు మ్బె**ఱ్ఱ** శీరాకవుమామ్. "అవళుక్కు తిరువడి కొడుత్త తిరువా**ழ్**ి మోదిరత్తోపాతి ఇవనుక్కు ఆచార్యన్ ప్రసాదిత్త తిరుమన్త్రముమ్" ఎన్ఱక్కుడవతితే. ఇప్పడియాన అదృష్టసమ్పత్తై యుడైయరాన ఇవర్ అవతరిత్త ఊరానతు "తేఙ్గుమ్బెరు న**ఱ్ఱి**రునగరి"యైప్పోలే "పొఙ్గు పునల్ మణ్ణి" ఎన్నుమ్బడియాన మణ్ణియా**ఱ్ఱి**న్ జలసమృద్ధియైయుడైత్తాన తిరుక్కుఱైయాలూ రెన్గై. ఇన్ద జలసమృద్ధియాలే యితే "కలిమిక్క శెన్నెల్ క**ழ**ని"యైయు ముడైత్తాయిరుక్కిఱతు. ఇతువుమ్ "కలి వయల్ తెన్నన్‌కురుకూరై" ప్పోలేయాయ్‌త్తు. అన్ద తిరుక్కుఱైయలూర్‌తాన్ తిరువాలి తిరునగరి యోడే శేర్న్దు, అతిల్ ఏకదేశ మెన్నలామ్బడియా యిరుక్కుమ్.

(కుఱైయలూర్ శీర్ క్కలియన్ తోన్ఱియ వూర్ ఓఙ్గు ముఱైయూర్ పాణనూర్) ఇవై ఇరణ్డుక్కు ముణ్డాన మాసశేర్త్తియుమ్, తిరునక్షత్ర శేర్త్తియు ముణ్డితే. (పాణనూర్ ఓఙ్గు ముఱైయూర్) ఇతుక్కు ఓక్కమావతు– శేషత్వత్తుక్కను గుణమాన ఉయర్న్ద కులత్తై యుడైయవర్ అవతరిక్కైయాల్ వన్ద ఉయర్త్తి– ఎన్గై. అన్ఱిక్కే, "కో**ழ్**ియుమ్ కూడలుమ్ కోయిల్ కొణ్ద కోవలర్" ఎన్నుమ్బుడి సర్వేశ్వరనుకన్ను వర్త్తిక్కుమ్ తిరుప్పత్తియుమాయ్, తిరువా**ழ్**ుఱన్నై యెన్నుమ్, ఉఱైయూర్ వల్లియారెన్ఱుమ్ నిరూపకమామ్బుడి పిరాట్టిక్కు ఉత్పత్తిస్థానమాకైయాలుమ్ ఉణ్డాన ఉచ్ఛ్రాయమాకవుమామ్. ఇప్పడి అతిశయత్తైయుడైత్తాన ఊరాయ్‌త్తు ఇవరుడైయ అవతరణస్థల మెన్గై. ఇతుతాన్ తిరుముకత్తుఱైక్కు ఎతిర్ త్తుఱైయాయిరుప్పతు, ఎతిర్ వి**ழ్**ి కొడుక్కైక్కు ప్పాఙ్గాన దేశమాయ్‌త్తు.

ముప్పైయవ పాశురం :– "అన్దమిా**ల్ నఙ్గళైకళ్ ఆయ్న్దురైత్త వా**ழ్**్వార్ కళ్"** అనిప్రారంభించి, ఇంతవరకు" **ఆ**ా**ళ్వార్‌కళ్ అవతరిత్త నాళ్ ఊర్ తిఙ్గళ్ అడైవు తిరునామఙ్గళుమ్ అవర్‌కళ్ శెయ్‌ద వా**ా**ళ్వాన తిరుమొ**ழ్**ికళ్"** (ఆ**ా**ళ్వార్లు అవతరించిన దినాలు, ఊర్లు, మాసాల క్రమం, వారి తిరునామాలు, వారు పల్కిన మనలను ఉజ్జీవింప జేసే శ్రీసూక్తులు) అనేటట్లు ఆ**ా**ళ్వార్లు మొదలైనవారి వైభవాలను అన్నిటినీ అందఱూ తెలిసేటట్లు అతిస్ఫుటంగా అనుగ్రహించారు. ఆ రీతిలోనే వారు అవతరించిన దేశాలు కూడా **"అయోధ్యా మధురా"**ల వలె ఆదరింపతగినవి కాబట్టి వాటిని అనుగ్రహించ బోయేవారై, ఈ పాశురంలో పొయ్‌కైయా**ా**ళ్వార్ల నుండి అయిదుగురి అవతారస్థలాలను గూర్చి అనుగ్రహిస్తున్నారు.

(ఎణ్ణరుమ్ శీర్) – అని ప్రారంభించి. అనగా – లెక్క కట్టడానికి వీలు లేని రీతిలోని కల్యాణగుణాలను కల ముదలా**ా**ళ్వార్లు ముగ్గురూ. **"ఎణ్ణిల్ తొల్ పుక**ఴ్**"** (తిరువాయ్–3–3–3) (లెక్కలేని స్వాభావిక గుణాలు) వలె పద్మభవుడైన బ్రహ్మకుకూడా

లెక్క కట్టలేనివిగాకదా వీరి గుణాలుంటాయి. ఈవిధంగా అగణ్యమైన గుణగణ మహావైభవాన్ని కలవారైన వీరు ఈలోకంలో అవతరించిన ఊర్లు ఇవి – అని అంటున్నారు.

(వణ్మై మికు కచ్చి మల్లై మామయిలై) – అని. అంటే – మహానగరాలైన కాంచీ మొదలైన మూడు నగరాలు పూర్వం చెప్పబడ్డ ముగ్గురి అవతరణ స్థలాలు – అని భావం. కంచికి గల **"వణ్మై"** (పూర్ణవైలక్షణ్యం) ఏమంటే – **"నిత్తైత్త శీర్ నీళ్ కచ్చి"** (మూన్తామ్ తిరు–46) (గుణాలు నిండిన విశాలమైన కాంచీనగరం) అనే రీతిలో తిరుపతులతో నిండిన గొప్పతనాన్ని కల్గినదై **"అళగాయ కచ్చి"** (పెరియతిరు–2–9–1) (అందమైన కంచి) అనేటట్లు నగరాలంకారాలనుకూడా కల్గినదై ఉండడం. **"నిన్నా నిరున్దాన్ కిడన్దాన్ కిడన్దార్ క్కియల్ వన్తో మన్తార్ పొళిల్ కచ్చిమాణ్బు"** (ముక్తకం) అని చెప్పతగినదికదా, లేక, కంచిలోని **"వె.ఁ.కా"** (యథోక్తకారి సన్నిధిలో) శయనించిన స్వామిని, కంచికి వచ్చి అవతరించిన ఆళ్వార్లను సంసారులు సైతం దర్శించి ఉజ్జీవించేటట్లు ఉపకారంచేసే ఔదార్యంకూడా కావచ్చు.

(మల్లై)– "కచ్చిక్కిడన్దవ నూర్" (పెరియతిరు–2–6–5) (కంచిలో శయనించిన వాని ఊరు) అని అన్న అనంతరం **"కడల్మల్లై త్తలైశయనమ్"** అన్ని అన్నారు కదా! (తిరుమజ్జై ఆళ్వార్లు). ఆ కంచితో సమానమైన మహాబలిపురం **"వజ్గత్తాల్ మామణి వన్దున్ది మున్నీర్ మల్లైయాయ్"** (తిరునెడు–9) (ఓడలలో గొప్ప రత్నాలను తీసికొనివచ్చి చేర్చే సముద్రతీరంలో గల తిరుక్కడల్‌మల్లై) అని చెప్పతగినది కదా! వెల లేని జీవేశ్వరులను (పూదత్తాళ్వార్లను, కడల్‌మల్లై అర్చామూర్తిని) అంతర్భవింప జేసికొన్నదికదా (ఈక్షేత్రం) ! అంటే, **"శీతత్తాల్ ముత్తుక్కళ్ శేరుమ్ కడల్ మల్లై ప్పూదత్తార్"** (చల్లని ముత్యాలు చేరే తిరుక్కడల్ మల్లైలోని పూదత్తాళ్వార్లు) (మూన్తామ్ తిరు–తనియన్), **"కడల్‌మల్లై త్తలైశయన త్తుళైవారై"** (పెరియతిరు–2–6–4) (కడల్‌మల్లైలోని స్థలశయనత్తుళై వార్ అనేస్వామి) కదా ఇక్కడ వేంచేసి ఉన్నారు.

(మా మయిలై)– "నీళోదమ్ వన్దలైక్కుమ్ మా మయిలై" (నాన్ముకన్ తిరు–35) (గొప్ప అలలు తాకే శ్లాఘ్యమైన తిరువల్లిక్కేణి) అనే రీతిలో మహదాహ్వయుల (పేయాళ్వార్ల) అవతారానికి తగిన మహానగరం అయిన మయిలాపురి. **"వన్దుదైత్త వెణ్ణిరైకళ్"** ఇత్యాది (మూన్తామ్ తిరు–16) (తెల్లని అలలువచ్చితాకే) అదికూడా ఆ రీతిలోనే ఉంటుంది.

(శీర్ క్కలియన్ తోన్రియ వూర్ మణ్ణియల్ నీర్ తేఙ్గుమ్ కుళైయలూర్)– అనగా– **"కొణ్ణ శీర్ త్తొణ్డన్ కలియన్"** (పెరియతిరు–8–10–10) (శ్రీవైష్ణవ లక్ష్మిని కల దాసులైన

కలియన్) అనే రీతిలో జ్ఞానభక్త్యాదికల్యాణ గుణాలను **"అరుమ్బెఱలన్బు పుక్కిట్టడిమై పూణ్డుయ్న్దు పోనేన్"** (తిరుక్కుఱు–5) (పొందడానికి అరుదైన భక్తిని కల్గి, దాస్యాన్ని చేసి తరించాను) అనే రీతిలో దానివల్ల కల్గిన వాచిక – కాయికరూపమైన కైంకర్యసంపదను తిరుమజ్జైయాళ్వార్లు – అని భావం లేక, **"శీర్ క్కలియన్"** (శ్రీ వైష్ణవసిరినికల కలియన్) అంటే– **"కలియన్"** అనే రీతిలో **"అఱు కాళ్"** మొదలైన అంగుళీయాది ఆభరణాలను సైతం అపహరించి, అనంతరం అతనికి (భగవానునకు) సర్వస్వం అయిన పెరియ తిరుమంత్రాన్ని కూడా పొందిన సంపద – అని కూడా కావచ్చు. **"అవళుక్కు తిరువడి కొడుత్త తిరువాళి మోదిరమోపాతి ఇవనుక్కు ఆచార్యన్ ప్రసాదిత్త తిరుమన్త్రముమ్"** (సీతాదేవికి హనుమానుడు ఇచ్చిన శ్రీసుదర్శనంవంటిది ఇతనికి ఆచార్యుడు ప్రసాదించిన తిరుమంత్రం) అని చెప్పదగినది కదా (ఆమెకు–అంటే– సీతాదేవికి హనుమానుడు ఇచ్చిన తిరువాళిమోదిరం – సుదర్శనుని ఆకారంలోని ఉంగరంవంటిది – ఇతనికి ఆచార్యుడు ప్రసాదించిన తిరుమంత్రం). ఈ విధమైన అదృష్టసంపదను కలవారైన వీరు అవతరించిన ఊరు – **"తేఙ్గుమ్ పొరునల్ తిరునగరి"** (ఉప్పొంగే గొప్ప నీటినికల తిరునగరి) వలె **"పొఙ్గు పునల్ మణ్ణి"** (పొంగే నీటిని కల మణ్ణినది) అనేటట్లున్న **"మణ్ణి"** అనే ఏరుయొక్క జలసమృద్ధిని కల తిరుక్కుళైయలూర్– అని భావం. ఆ జలసమృద్ధివల్లనే కదా **"కలిమిక్క శెన్నెల్ కళనిక్కుళై"** (ఇరామానుశ–88) (దున్నడం, నాటడం, కోయడం మొదలైన వానివల్ల గొప్ప శబ్దాన్ని కల్గినదై, ఎఱ్ఱని ధాన్యాన్ని కల పొలాలను కల్గిన తిరుక్కుళైయలూర్) ను కల్గినదై ఉన్నది. ఇదికూడా **"కలివయల్ తెన్నన్ కురుకూర్"** (తిరువాయ్–5–2–11) (సస్య సమృద్ధమైన పొలాలను కల, దక్షిణదేశంలోని అందమైన కురుకూర్) వలె అయినది. ఆ తిరుక్కుళైయ లూర్ తిరువాలి – తిరునగరితో చేరి, అందులో ఒక భాగం అనే రీతిలో ఉంటుంది.

(కుళైయలూర్ శీర్ క్కలియన్ తోన్రియ వూర్ ఓఙ్గు ముళైయూర్ పాణనూర్) ఈ ఇద్దరికీ ఉన్న మాసాల చేరిక ఏది అంటే (ఒకే మాసం), నక్షత్రాల చేరిక (కృత్తిక, రోహిణులు) ఉన్నది కదా.

(పాణనూర్ ఓఙ్గు ముళైయూర్) – దీనికి (ఉళైయూర్‌కు) ఔన్నత్యం ఏమంటే– శేషత్వానికి తగిన ఉన్నతమైన కులాన్ని కలవారుగా అవతరించడంవల్ల ఏర్పడ్డ ఔన్నత్యం అని భావం. లేక, **"కోళియుమ్ కూడలుమ్ కోయిల్ కొణ్ణ కోవలర్"** (పెరియ తిరు–9–2–5) (**"కోళి"** అనే ఉళైయూర్‌ను, దక్షిణ మధురను నివాసస్థానంగా కల గోపాలుడు) అనే రీతిలో భగవానుడు అభిమానించి వర్తించే దివ్యదేశమై, **"తిరువాళుఱన్నై"** అని, **"ఉళైయూర్ వల్లియూర్"** అని నిరూపకం అయేటట్లు పిరాట్టికి (ఉళైయూర్

నాచ్చియార్‌కు) ఉత్పత్తిస్థానం కావడంవల్లనూ ఏర్పడిన ఉచ్ఛ్రాయం కావచ్చుకూడా. ఈ విధమైన అతిశయాన్ని కల ఊరు వీరు అవతరించిన స్థలం – అని భావం. ఇది తిరుముకత్తుత్తైకు ఎదురుగా ఉన్న తుత్తై (రేవు). (కాబట్టి) శ్రీరంగనాథుని) ఎదురుగా ఉండి సేవించడానికి అనుకూలం అయిన దేశంగా ఉన్నది.

31. తొణ్డరడిప్పొడియార్ తోన్ఱియ వూర్ తొల్ పుకழ్ శేర్
మణ్డఙ్కుడి యెన్బర్ మణ్ణులకిల్–ఎణ్ణిశైయుమ్
ఏత్తు ఙ్కులశేకర నూరెన వురైప్పర్
వాయ్‌త్త తిరువఞ్జిక్కళమ్

తొణ్డరడిప్పొడియార్ = తొణ్డరడిప్పొడి యాழ్వార్లు, తోన్ఱియ = అవతరించిన, ఊర్ = దివ్యదేశం, మణ్ ఉలకిల్ = భూలోకంలో, తొల్ = అనాదియై, స్వాభావికం అయిన, పుకழ్ = కీర్తిని, శేర్ =పొందిన, మణ్డఙ్కుడి ఎన్బర్ = తిరుమణ్డఙ్కుడి అని అంటారు. ఎణ్ తిశైయుమ్= ఎనిమిది దిక్కులలో, ఏత్తుమ్ = స్తోత్రం చేయబడే, కులశేకరన్ = కులశేఖరాழ్వార్లు, ఊర్= అవతారస్థలం, వాయ్‌త్త = కీర్తిని పొందికగా కల, తిరు వఞ్జిక్కళమ్ ఎన ఉరైప్పర్= తిరువఞ్జిక్కళమ్ అని అంటారు.

పృథ్వ్యాం హి భక్తపదరేణ్వవతారభూమి ర్మణ్డఙ్గుడీతి నగరీ మహితా ప్రతీతా।
విఖ్యాతకీర్తికులశేఖరజన్మదేశః ప్రఖ్యావతీ నిచులనామపురీ జగత్యామ్ ॥ 31

ముప్పత్తోరామ్ పాట్టు:– ఇతిల్ తొణ్డరడిప్పొడియాழ్వారుడైయవుమ్, కులశేఖర ప్పెరుమాళుడైయవుమ్ అవతరణస్థలఙ్గళై ఇన్నతెన్ను అరుళిచ్చెయ్‌కిఱార్.

(తొణ్డరడిప్పొడియార్ తోన్ఱియ వూర్ తొల్ పుకழ్ శేర్ మణ్డఙ్కు డి ఎన్బర్ మణ్ణులకిల్) ఇన్ద భూమియిలే తొణ్ణరడిప్పొడియాழ్‌వార్ అవతరిత్త ఊరానతు.

(తొల్ పుకழ్ శేర్ మణ్డఙ్కుడి ఎన్బర్). "తున్ను పుకழ్ మామతైయో" రాన ఇవర్ అవతరిక్కైక్కు అనుగుణమామ్బుడి స్వాభావికమాన పుకழ్‌యుడైత్తాన తిరుమణ్డఙ్కుడి ఎన్బర్‌కళ్ – అన్ద అవతారవైభవత్తై అఱిన్దు పోరుమ్ పరమవైదికరానవర్‌కళ్. "మణ్డఙ్కుడి ఎన్బర్ మామతైయోర్ మన్నియ శీర్ తొణ్డరడిప్పొడి తొన్నకరమ్" ఎన్నక్కడవతిఱే. తొన్నకర మాకైయాలే తొల్ పుకழ్ యుడైత్తతాయ్‌త్తు. అతుతాన్ తిరుప్పుళ్ళమ్‌పూతఙ్కుడిక్కు అత్యాసన్నమాయిఱే ఇరుప్పతు.

(ఎణ్డిశైయు మేత్తు ఙ్కులశేఖరన్ ఊరెన ఉరైప్పర్ వాయ్‌త్త తిరువఞ్జిక్కళమ్) ఇవరుడైయ భగవద్భాగవతప్రావణ్యాదికళై సర్వతోదిక్కుమాక స్తుతిక్కుమ్బడియాయిరుక్కిఱ

"ముడి వేన్దర్ శిఖామణి"యాన కులశేఖరప్పెరుమాళుడైయ అవతారస్థలమాక చ్చొల్లువర్‌కళ్. అతుక్కు అనురూపమాన. (తిరువఞ్జిక్కళమ్) వాయ్‌కై– శేరుకై. అతుతాన్ కేరళదేశత్తిలే నిచుళై ఎన్ఱ పెయరై యుడైత్తాన మహానగరమా యిరుక్కుమ్. ఇతుతాన్ తిరువిత్తువక్కోట్టుక్కు ఆసన్నమా యిరుక్కుమ్.

ముప్పై ఒకటవ పాశురం : ఈ పాశురంలో తొణ్డరడిప్పొడి యాழ్వార్లయొక్క, ఆ తొణ్డరడిప్పొడి ఆழ్వార్లతోపాటు కులశేఖరప్పెరుమాళ్‌యొక్క అవతారస్థలాలు ఇవి– అని అనుగ్రహిస్తున్నారు.

(తొణ్డరడిప్పొడి యాழ్వార్ తోన్ఱియ ఊర్ తొల్ పుకழ్ శేర్ మణ్డఙ్గుడి ఎన్బర్ మణ్ణులకిల్) – ఈ భూమిలో తొణ్డరడిప్పొడి యాழ్వార్లు అవతరించిన ఊరు **"తొల్ పుకழ్ శేర్ మణ్డఙ్గుడి"** (సహజం అయిన కీర్తిని కల మణ్డఙ్గుడి) అని అంటారు. **"తున్ను పుకழ్ మా మతైయోర్"** అయిన వీరు అవతరించడానికి వీలుగా ఉండేటట్లు స్వాభావికం అయిన కీర్తిని కల తిరుమణ్డఙ్గుడి – అని అంటారు. – ఆ అవతార వైభవాన్ని తెలిసిన పరమవైదికులు. **"మణ్డఙ్గుడి ఎన్బర్ మా మతైయోర్ మన్నియ శీర్ తొణ్డరడిప్పొడి తొన్నకరమ్"** (తిరుప్పళ్ళి–తనియన్) (తొణ్డరడిప్పొడి ఆழ్వార్లు ఉదయించిన ఊరు ప్రాచీననగరం అయిన మణ్డఙ్గుడి అని బ్రాహ్మణశ్రేష్ఠులు అంటారు) అని చెప్పబడుతున్నది కదా! **"తొన్నకరమ్"** (ప్రాచీన నగరం) అయినందువల్ల **"తొల్ పుకழ్"** (ప్రాచీనమైన కీర్తిని) ను కల్గినది అయింది. అది **"తిరుప్పుళ్ళమ్ పూదఙ్గుడి"**కి చాలా సమీపంగా కదా ఉంటుంది.

(ఎణ్డిశైయు మేత్తుమ్ కులశేకర నూరెన ఉరైప్పర్ వాయ్‌త్త తిరువఞ్జిక్కళమ్) – వీరి భాగవతప్రావణ్యాన్ని అన్ని దిక్కులలోను స్తుతించేటట్లున్న **"ముడి వేన్దర్ శికామణి"** (పెరియతిరుతనియన్) అయిన కులశేఖరప్పెరుమాళ్‌యొక్క అవతారస్థలం అని అంటారు. దానికి అనురూపం అయిన **"తిరువఞ్జిక్కళమ్" "వాయ్‌కై"** – అంటే తగినదై ఉండడం. అది కేరళదేశంలో నిచుళా అనే పేరును కల మహానగరమై ఉంటుంది. ఇది విత్తువక్కోడుకు చాలా దగ్గరగా ఉంటుంది.

32. మన్ను తిరుమழిశై మాడ త్తిరుక్కురుకూర్
మిన్ను పుకழ్ విల్లిపుత్తూర్ మేదినియిల్–నన్నెతియోర్
ఎయ్‌న్ద పత్తిశారర్ ఎழిల్ మాఱన్ పట్టర్ పిరాన్
వాయ్‌న్తుదిత్త వూర్‌కళ్ వకై

మేదినియిల్ = భూలోకంలో, మన్ను = భగవత్సంబంధాన్ని, భాగవతసంబంధాన్ని పొందికగా ఉన్న, తిరుమழిశై = తిరుమழిశై అనే దివ్యదేశం, మాడమ్ = మేడలచేత

అలంకరింపబడ్డ, తిరుక్కురుకూర్ = తిరుక్కురుకూర్ అనే దివ్యదేశం, మిన్ను =ప్రకాశిస్తున్న, పుకழ్= కీర్తిని కల, విల్లిపుత్తూర్= శ్రీవిల్లిపుత్తూర్ అనే దివ్యదేశం, నల్ నెఞ్ఞియోర్ = ఆచార్యాభిమానం అనే విలక్షణం అయిన మార్గంలో నిలకడగా నిలిచేవారైన, కణ్ణిక్కణ్ణన్ మొదలైనవారు, ఎయ్ంద = పొందికగా ఉండి సేవిస్తూ ఉండే, పత్తిశారర్ = భక్తిసారులనే తిరుమழிశైయాழ్వార్లు, ఎழில్ = అందం నిండిన, మాఱన్ = నమ్మాழ్వార్లు, పట్టర్ పిరాన్ = పెరియాழ్వార్లు– అనే వీరు, వాయ్ంద = జగద్రక్షణకు అనురూపంగా, ఉదిత్త = అవతరించిన, ఊర్కళ్ = దివ్యదేశాల, వళై = క్రమం.

మాన్యా మహీరసపురీత్యభిధానరమ్యా పృథ్వీజనస్య కురుకాఽపి చ విల్లిపుత్తూర్।
శ్రీభక్తిసారశఠశాత్రవవిష్ణుచిత్తజన్మస్థలాని భువనప్రథితాన్యమూని ॥ 32

ముప్పత్తిరణ్డామ్ పాట్టు :– (మన్ను తిరుమழிశై ఇత్యాది). ఇతిల్ తిరుమழி శైప్పిరానుడైయవుమ్, తిరుక్కురుకూర్ కారిమాఱనాన నమ్మాழ్వారుడైయవుమ్, విల్లిపుత్తూర్ పట్టర్పిరానాన పెరియాழ్వారుడైయవుమ్, తిరువవతారస్థలత్తై ఇన్న తెన్ఱు అరుళిచ్చెయ్ కిఱార్. (మన్ను తిరుమழிశై) ఇవర్కళ్ అవతరిత్త మాసజ్గళిన్ అడైవే ఊర్కళైయుమ్ అరుళిచ్చెయ్కిఱ ఇవర్ తిరుమణ్డబ్బుడిక్కు అనన్తరమ్ తిరుమழிశైయై అరుళిచ్చెయ్తిలరే యాకిలుమ్, అన్ద అడైవిలే ఆకవేణు మెన్ఱు కణ్ణుకొళ్వతు. అన్దిక్కే, కిడన్దతుక్కు అనుగుణమాక "పుకழ్ మழிశై అయ్యనరుళ్ మాఱన్" ఎన్ఱిఱ శేర్త్తిక్కాకవు మామ్.

(మన్ను తిరుమழிశై) ఇతుతాన్ శ్రీజగన్నాథరుడైయవుమ్, ఆழ్వారుడైయవుమ్ సమ్బన్ధమ్ మాఱాతే నిత్యమాయ్ చ్చెల్లుకైయాలే మహీసారక్షేత్ర మెన్ఱుమ్బుడి భూమియై నొయ్తాక ప్పణ్ణుమ్బుడి ఇరుప్పతాన తిరుమழிశై. అతుతాన్ తిరునిన్ఱవూరుక్కు త్తెఱ్కాయ్, అతుక్కు అత్యాసన్నమాయిరుక్కుమ్.

(మాడ త్తిరుక్కురుకూర్) "మాడమాళికై శూழ్న్ద కాయ తిరుక్కురుకూర్" ఎన్ఱుమ్బుడి నగరాలఙ్కారజ్గళై యుడైత్తాన తిరునగరి. (మిన్ను పుకழ్ విల్లిపుత్తూర్) అతావతు – పారోర్ తొల్ పుకழ్తాన పట్టర్పిరాన్ వన్ద అవతరిత్తరుళుకైయాలే దిక్కుక్కళిలే ప్రకాశమాన యశస్సైయుడైత్తాయితే శ్రీవిల్లిపుత్తూరి రుప్పతు.

(మేదినియిల్) భూమియిలే. ఇన్ద భూమియిలుణ్డాన శ్రీనగర్యాదిస్థలజ్గళిలే యాయ్త్తు శ్రీమాన్కళాన ఇవర్కళ్ అవతరిత్తతు. అవర్కళార్ ఎన్నిల్.

(నెన్నెఞియో రెయ్న్ద పత్తిశారర్) అతావతు – ననెఞి యుణ్డు – ఆచార్యాభి మానమ్. అన్ద మార్క్కత్తిలే నిష్ఠరాయ్, ప్పழుతాకాత వழிయై అఱిన్దు, "వేఱాక

ఏత్తియిరుక్కు" మవర్కళై ప్పற்றி ఇరుక్కుమవర్కళ్ – కణికణ్ణర్, పెరుమ్బుళియూరడికళ్ పోల్వార్. ఇప్పడి అనన్య ప్రయోజనరానవర్కళాలే పొరున్ది నిన్ఱ సేవిక్కప్పడుకిఱ శ్రీభక్తిసారరాకిఱ తిరుమழிశై శైప్పిరాన్. అన్దిక్కే, "నన్నెఞియోర్" ఎన్ఱిఱత్తై మற்றై యాழ్వార్కళోడుమ్ కూట్టి అనుసన్ధిక్కవుమామ్. అవర్కళితే అఙ్గుత్తైక్కు అనురూపమాక అన్తేవాసికళాయ్ నిన్ఱు సేవిత్తు ప్పోన్దవర్కళ్.

(ఎழில్ మాఱన్) "జగదాభరణరాన వకుళాభరణర్". ఎழில్ – అழகు. (పట్టర్ పిరాన్) శ్రీభట్టనాథరాన పెరియాழ్వార్. ఇవర్కళ్ మూవర్ భూమియిలే "పెఱుతఱ్కరితె"న్నలామ్బుడి చేతనరుడైయ రక్షణత్తుక్కు అనుగుణమాక అవతరిత్త ఊర్కళినుడైయ వళై ఇవై యాయ్త్తు. ఇవైతాన్ పూర్వపశ్చిమోత్తర దక్షిణదేశస్థలజ్గళాయితే ఇరుప్పతు.

ముప్పై రెండవ పాశురం :– (మన్ను తిరుమழிశై) ఇత్యాది. ఇందులో తిరుమழிశైప్పిరాన్యొక్క, తిరుక్కురుకూర్ కారిమాఱన్ అయిన నమ్మాழ్వార్లయొక్క, విల్లిపుత్తూర్ పట్టర్పిరాన్ అయిన పెరియాழ్వార్లయొక్క తిరువవతారస్థలాలు ఇవి– అని అనుగ్రహిస్తున్నారు.

(మన్ను తిరుమழிశై) – వీరు అవతరించిన మాసాల క్రమంలో వీరి ఊళ్ళనుకూడా అనుగ్రహించే వీరు తిరుమణ్డబ్బుడికి తర్వాత తిరుమழிశైను చెప్పకపోయినా, రీతిలోనే ఇచట గ్రాహ్యం. లేక, పూర్వంచెప్పినదానికి అనుగుణంగా **"పుకழ్మழிశై అయ్య నరుళ్ మాఱన్"** అనే సూక్తికి అనుగుణంగా కూడా ఇది కావచ్చు.

(మన్ను తిరుమழிశై) – ఇది శ్రీజగన్నాథులయొక్క, ఆழ్వార్లయొక్క సంబంధం మాఱకుండా నిత్యంగా కొనసాగడంవల్ల మహీసారక్షేత్రం అనే రీతిలో భూమిని అసారంగా (మహీసార నామసార్థక్యం) చేసేటట్లున్న తిరుమழிశై. అది తిరునిన్ఱవూర్కు దక్షిణంగా, దానికి చాలా దగ్గరలో ఉంటుంది. **(మాడ త్తిరుక్కురుకూర్)** – **"మాడమాళికై శూழ్న్ద కాయ తిరుక్కురుకూర్"** (తిరువాయ్–4–10–2) (మిద్దెలు, మేడలుచుట్టి ఉండే అందమైన కురుకాపురి) అనేటట్లు నగరాలంకారలను కల తిరునగరి.

(మిన్ను పుకழ్ విల్లిపుత్తూర్) – అంటే – భూలోకంలో స్వాభావికమైన కీర్తిని కల పట్టర్పిరాన్ (భట్టనాథులు) అవతరించినందువల్ల దిక్కులలో ప్రకాశించే కీర్తిని కల్గినదిగా కదా శ్రీవిల్లిపుత్తూర్ ఉన్నది. **(మేదినియిల్)** భూమిలో, ఈ భూమిలో ఉండే శ్రీనగరి మొదలైన దివ్యస్థలాలలో శ్రీమంతులైన వీరు అవతరించారు. వారెవరు? అని అంటే–

(నన్నెఱియోర్ ఎయ్న్ద పత్తిశారర్) – అనగా – **"నన్నెఱి"** (సన్మార్గం) అనేది ఒకటి ఉన్నది. అది ఆచార్యాభిమానం. ఆ మార్గంలో నిష్ఠను కలవారై, **"పళ్ళుదాకాత"** (నాన్ముకన్‌తిరు–89) (వ్యర్థం కాని) మార్గాన్ని తెలిసి, **"వేఱొక ఏత్తి"** (ఇరుణ్డామ్‌తిరు–77) (భగవానుని అనన్యాదృశునిగా కీర్తించే) వారిని ఆశ్రయించియుండేవారు. వీరు కణికణ్ణన్, పెరుమ్బులియూర్ అడికళ్‌వంటివారు. ఇటువంటి అన్యన్యప్రయోజనులైనవారిచేత ఆశ్రయింపబడి నిలచి సేవింపబడే శ్రీభక్తిసారులనే తిరుమళిశైప్పిరాన్. లేక, **"నన్నెఱియోర్"** అనే పదాన్ని మిగిలిన ఆళ్వార్లకు అన్వయించి అనుసంధించవచ్చును. అపుడు, ఆణ్డాళ్, మధురకవివంటివారు– అని భావం. వారేకదా అక్కడ (భాగవతుల విషయంలో) అనురూపంగా అంతేవాసులై ఉండి, సేవిస్తూ వచ్చారు.

(ఎళిల్ మాఱన్)– "జగదాభరణులైన వకుళాభరణులు" (పరాంకుశాష్టకం). **"ఎళిల్"** అంటే అందం. **(పట్టర్ పిరాన్)** – శ్రీభట్టనాథులైన పెరియాళ్వార్లు. వీరు ముగ్గురు (భక్తిసారులు, మాఱన్, పట్టర్‌పిరాన్ అనే ముగ్గురు) భూమిలో **"పెఱుదఱ్కరియ"** (పొందడానికి అరుదైన) అనేటట్లు చేతనుల రక్షణానికి అనుగుణంగా అవతరించిన ఊర్లయొక్క క్రమం ఇది. ఇవి పూర్వ – పశ్చిమ – ఉత్తరదివ్యదేశాలుగాకదా ఉన్నాయి.

33. శీరారుమ్ విల్లిపుత్తూర్ శెల్వ త్తిరుక్కోళూర్
ఏరార్ పెరుమ్బూదూ రెన్ను మివై–పారిల్
మదియారు మాణ్డాళ్ మదురకవి యాళ్వార్
ఎతిరాశర్ తోన్ఱియ వూరిఱ్ఱు

పారిల్ = భూలోకంలో, శీర్ ఆరుమ్= సంపద నిండి ఉన్న, విల్లిపుత్తూర్ = శ్రీవిల్లిపుత్తూరు, శెల్వమ్ = **"వైత్త మానిది"** అనే భగవానుడనబడే సంపద పొందికగా ఉన్న, తిరుక్కోళూర్= తిరుక్కోళూర్ అనే దివ్యదేశం, ఏర్ ఆర్ = అందం అతిశయించి ఉన్న, పెరుమ్బూదూర్= శ్రీపెరుమ్బూదూర్ అనే దివ్యదేశం, ఎన్నుమ్ ఇవై = అని చెప్పబడే ఇవి, మది ఆరుమ్= జ్ఞానపూర్ణులైన, ఆణ్డాళ్= ఆణ్డాళ్, మదురకవి యాళ్వార్= మధురకవియాళ్వార్లు, ఎతిరాశర్ = భగవద్రామానుజులు, ఇఱ్ఱు= ఈలోకంలోనికి వచ్చి, తోన్ఱియ =అవతరించిన, ఊర్ = దివ్యదేశాలు.

గోదాసముద్భవపురం భువి విల్లిపుత్తూర్ కోళూరుపూ ర్మధురపూర్వకవేః ప్రసూతిః।
రామానుజస్య కరుణావరుణాలయస్య మాన్యే మహోపపదభూతపురేఽవతారః॥ 33

ముప్పత్తు మూన్ఱామ్ పాట్టు :– ఇని, "ఆళ్వార్ తిరుమకళా రాణ్డాళ్" ఎన్ఱు తొడఙ్గి కీళ్ అరుళిచ్చెయ్యప్పట్టవర్‌కళుడైయ అవతరణస్థలఙ్గళైయుమ్ అడైవే ఇప్పాట్టాలే అరుళిచ్చెయ్‌కిఱార్.

(శీరారుమ్‌విల్లిపుత్తూర్) ఎన్ఱు. ఇవర్‌కళ్ తాన్ "వాళ్వాక వన్దుతిత్త" వర్‌కళాకైయాలే ఊర్‌కళుమ్ శీరుమ్ శెల్వము మెఙ్గుమ్ తళ్ళైత్తిరుక్కిఱపడి.

(శీరారుమ్ విల్లిపుత్తూర్) సమ్పత్సమృద్ధియైయుడైయ "విల్లిపుత్తూర్". అతావతు– పొన్నుమ్ మణియుమ్ ముత్తుమ్ శేర్న్దాప్పోలే పొన్నడియైయుడైయ విల్లిపుత్తూరు తైవానైయుమ్, మణివల్లి ఎన్నుమ్బడి స్త్రీరత్నమాన నాచ్చియారైయుమ్, ముక్తాకారమాన శోతియిలే అవతరిత్తు, "ఇక్కరై యేఱి యిళైత్తిరున్దేన్" ఎన్నుమ్బడి ఒరు కరై శేర్న్దిరుక్కిఱ ముక్తప్రాయరాన ఆళ్వారైయు ముడైత్తాయిరుక్కైయాలే నిరవధికనిత్యశ్రీయైయుడైత్తాయిరుక్కై. అన్ఱిక్కే, "కోవలర్‌తమ్పిళ్ళాడి" యాన నాచ్చియారైయుమ్, "మణియై వానవర్ క్కణ్ణనై" ఎన్నుమ్బడి యాన సర్వేశ్వరనై శొల్లుకిఱతాకపుమామ్. అన్ఱిక్కే, "శీర్‌మల్‌కు మాయ్‌ప్పాడి చ్చెల్వత్తి" ఱ్పోలే ఆళ్వారుమ్, తిరుమకళారుమ్ గోపజన్మత్తై ఆస్థానమ్పణ్ణి గుణానుభవైక యాత్రైయాయ్ పోరుకైయాలే "మలి పుకళ్ వణ్‌కురుకూర్" ఎన్గిఱ పడియే కృష్ణకుణ ఙ్గళాలే పూర్ణమాయిరుక్కైయై ప్పఱ్ఱ చ్చొల్లపుమామ్.

(శెల్వ త్తిరుక్కోళూర్) "శెల్వమ్ మల్‌కి యవన్ కిడన్ద తిరుక్కోళూర్" ఎన్నైయాలే వైత్తమానిధియైయుడైత్తాయిరుక్కై.

(ఏరార్ పెరుమ్బూదూర్) అతావతు– "ఏరార్ ఎతిరాశ"రవతరిక్కైయాలే అళగు మిక్కిరున్దళ్ళ పెరుమ్బాతూర్– ఎన్నై. అన్ఱిక్కే, "శెఙ్గయల్ వావికళ్ శూళ్ వయల్ నాఱుమ్ శిఱన్ద పెరుమ్బూ తూర్" ఎన్గిఱపడియే ఊర్ వళప్పత్తై చ్చొల్లవుమామ్. "ఎన్ను మివై" ఎన్ఱు ప్రసిద్ధమాక చ్చొల్లప్పడుకిఱ ఇన్ద స్థలఙ్గళ్.

(పారిల్ మదియారు మాణ్డాళ్ మధురకవి యాళ్వా రెతిరాశర్ తోన్ఱియ వూరిఱ్ఱు) అతావతు – భగవద్ధ్యాన పరిపూర్ణయాయ్, అతుతాన్ తదీయపర్యన్తమాయిరుక్కుమ్బడి యాన తరత్తైయుడైయ ఆణ్డాళ్ భూమియిలే అవతరిత్తతు. (శీరారుమ్ విల్లిపుత్తూర్) "ఆయర్ కులత్తినిల్ తోన్ఱుమ్ మణివిళక్కు" పోలే యాయ్త్తు, "వేయర్ పయన్ద విళక్కు" మిఱ్ఱు తోన్ఱిఱ్ఱు. తత్తుల్యజ్ఞానరాయ్ "తేవు మఱ్ఱఱియాత" మధురకవికళ్, యతికళుక్కు నాథరాన ఎమ్బెరుమానార్– ఇవర్‌కళ్ ఆవిర్భవిత్త స్థలఙ్గళ్.

(శెల్వ త్తిరుక్కోళూర్ ఏరార్ పెరుమ్బూతూర్) మివైయాయ్త్తు. "ఇఱ్ఱు" ఎన్నైయాలే ఆఱ్ఱుళ్ళార్‌కళిఙ్గే వన్దు ఆవిర్భవిత్తార్‌కళెన్నుమతు తోన్ఱుకిఱతు. "యథావతారా న్మధురా

ముారే రామస్య సాకేతపురీ చ యద్వత్, తథా యతీన్ద్రస్య సతా ముపాస్యా పుణ్యా మహాభూతపురీ బభూవ" ఎన్నక్కడవతిఱే.

ముప్పై మూడవ పాశురం :– "ఆళ్వార్ తిరుమకళార్ ఆణ్డాళ్" అని ప్రారంభించి, పూర్వం చెప్పబడినవారి అవతారస్థలాలను క్రమంలో ఈ పాశురంలో అనుగ్రహిస్తున్నారు.

(శీరారుమ్ విల్లిపుత్తూర్) అని. వీరు **"వాళ్వాక వన్దుదిత్తవర్"** కాబట్టి ఊరిలో అంతటా సంపత్తు సమృద్ధంగా ఉంటుంది.

(శీరారుమ్ విల్లిపుత్తూర్) సంపత్సమృద్ధిని కల విల్లిపుత్తూరు. అంటే – బంగారం, రత్నాలు, ముత్యాలు చేరినట్లు – బంగారు పాదాలను కల, విల్లిపుత్తూరు నివాసి అయిన స్వామిని, **"మణివల్లి"** (తిరువాయ్‌మొళి) అనేటట్లు స్త్రీరత్నం అయిన గోదాదేవిని,ముక్తాకారం అయిన జ్యోతిస్సులో అవతరించి, **"ఇక్కరై యేఱి ఇళైత్తిరున్దేన్"** (పెరియా–5–3–7) (ఈ తీరాన్ని చేరి అలసిపోయాను) అనేటట్లు అద్వితీయమైన సంసారసాగర తీరాన్ని చేరిన ముక్తప్రాయులైన ఆళ్వార్లను (మధురకవులను) కల్గి ఉండడంచేత నిరవధికమైన నిత్యమైన సంపత్తును కల్గి ఉన్నది – అని భావం. లేక, **"కోవలర్తమ్ పొత్కొడి"** (తిరుప్పావై–10) (గోకులంలోని బంగారుతీగ) అయిన నాయ్చ్చియార్‌ను (ఆణ్డాళ్‌ను), **"మణియై వానవర్ కణ్ణనై"** (తిరువాయ్–1–10–11) (మణి, నిత్యసూరి నిర్వాహకుడు) అనేటట్లున్న సర్వేశ్వరుని చెబుతున్నదనికూడా అనవచ్చు. లేక, **"శీర్ మల్కు మాయ్ప్పాడి చ్చెల్వమ్"** (తిరుపావై–1) (సంపద నిండి ఉండే రేపల్లె) అన్నట్లు ఆళ్వార్లు, ఆణ్డాళ్ గోపికా భావాన్ని ఆరోపించుకొని, భగవద్గుణానుభవంతోనే జీవనయాత్ర చేసినందువల్ల **"మలి పుకళ్ వణ్ కురుకూర్"** (తిరువాయ్–4–2–11) (స్థిరమైన కీర్తిని కల గొప్ప కురుకూర్) అన్నట్లు కృష్ణుని గుణాలతో పూర్ణమై ఉండడాన్నిబట్టి చెప్పినట్లుకూడా కావచ్చు.

(శెల్వ త్తిరుక్కోళూర్) "శెల్వమ్ మల్కి అవన్ కిడన్ద తిరుక్కోళూర్" (తిరువాయ్–6–7–4) (సంపద విస్తరించి, భగవానుడు శయనించిన తిరుక్కోళూర్) అని అనడంచేత **"వైత్త మానిధి"** (తిరువాయ్–6–7–11) (ఈ పేరు గల స్వామిని కల్గి ఉన్నది.)

(ఏరార్ పెరుమ్బూదూర్) అంటే – **"ఏరార్ ఎతిరాశర్"** (సౌందర్యం నిండిన యతిరాజులు) అవతరించడంచేత అందం నిండి ఉన్న పెరుమ్బూదూర్ – అని భావం. లేక, **"శెఙ్గయల్ వాళికళ్ శూళ్ వయల్ నాళుమ్ శిఱన్ద పెరుమ్బూదూర్"** (ఎఱ్ఱని చేపలను కల బావులచే చుట్టబడిన పొలాలను కల గొప్ప పెరుంబూదూర్) అనే రీతిలో ఊరి గొప్పతనం చెప్పబడినదనవచ్చు.

(ఎన్ను మివై) – అని ప్రసిద్ధంగా చెప్పబడే ఈ స్థలాలు **(పారిల్ మతియారు మాణ్డాళ్ మదురకవియాళ్వార్ ఎతిరాశర్ తోన్ఱియ ఊరిఱ్ఱు)** – అంటే – భగవద్జ్ఞాన పరిపూర్ణయై ఉండి, తదీయపర్యంతం అయిన వైలక్షణ్యాన్ని కల ఆణ్డాళ్ భూమిలో అవతరించినది. **"శీరారుమ్ విల్లిపుత్తూర్"** (సంపదనిండిన విల్లిపుత్తూరు). **"ఆయర్ కులత్తినిల్ తోన్ఱుమ్ మణివిళక్కు"** (తిరుప్పావై–1) (గోకులంలో అవతరించిన మణిదీపం) వలె అయినది – **"వేయర్ పయన్ద విళక్కు"** (నాయ్చ్చి–తనియన్) (మేయర్ కులంలో పుట్టిన దీపం) (గోదాదేవి) ఇచట ఆవిర్భవించడం. ఆ గోదాదేవి జ్ఞానంతో సమానమైన జ్ఞానాన్ని కల్గినవారై, **"తేవు మఱ్ఱఱియాద"** (కణ్ణినుణ్–2) (వేఱొక దైవాన్ని తెలియని అన్నట్లు) ఆచార్యులు తప్ప వేఱే దైవం తెలియని మధురకవులు, యతులకు నాథులైన రామానుజులు – వీరు ఆవిర్భవించిన స్థలాలు– **"శెల్వ త్తిరుక్కోళూర్, ఏరార్ పెరుమ్బూదూర్"** అనేవి. **"ఇఱ్ఱు"** అని అనడంచేత అక్కడ (పరమపదంలో) ఉన్నవారు ఇక్కడకు వచ్చి అవతరించారని స్ఫురిస్తున్నది. **"యథాఽవతారా స్మధురా ముారే రామస్య సాకేతపురీ చ యద్వత్, తథా యతీంద్రస్య సతా ముపాస్యా పుణ్యా మహాభూతపురీ బభూవ"** (శ్రీకృష్ణుని అవతారం వల్ల మధుర, శ్రీరాముని అవతారం వల్ల సాకేతనగరం ఏవిధంగా పుణ్యాలు అయ్యాయో, అదేరీతిలో శ్రీపెరుంబూదూర్ యతీంద్రుల అవతారంవల్ల పవిత్రం అయింది) అని చెప్పతగినదికదా.

34. ఆళ్వార్కళేఱ్ఱ మరుళిచ్చెయలేఱ్ఱమ్
తాళ్వాదు మిన్ని యవైతామ్ వళర్త్తోర్–ఏళ్ పారు
ముయ్య వవర్కళ్ శెయ్ద వియాక్కియైకళుళ్ళ దెల్లామ్
వైయ మఱియ ప్పకర్వోమ్ వాయ్న్దు

ఆళ్వార్కళ్ ఏఱ్ఱమ్ = ఆళ్వార్ల మహిమను, అరుళిచ్చెయల్ ఏఱ్ఱమ్ = వారు కృపతో అనుగ్రహించిన దివ్యప్రబంధాల మహిమను, తాళ్వు ఆదుమ్ ఇన్ఱి = ఏ కొఱత లేకుండా ఉండేటట్లు, అవైతాన్ = ఆ దివ్యప్రబంధాలనే, వళర్త్తోర్ = వృద్ధిచేసిన, అవర్కళ్ =ఆ ఆచార్యులు, ఏళ్ పారుమ్= సప్తద్వీపాలలో ఉన్న జనాలు, ఉయ్య = ఉజ్జీవించేటట్లు, శెయ్ద = అనుగ్రహించిన, వియాక్కియైకళ్ = వ్యాఖ్యానాలు, ఉళ్ళదు ఎల్లామ్ = ఉన్నవాటిని అన్నిటినిగూర్చి, వైయమ్ = భూలోకంలోనివారు, అఱియ = తెలిసేటట్లు, వాయ్న్దు = ఔచిత్యాన్ని కలవారమై, పకర్వోమ్ = పలుకుతాము.

భక్తాస్స రాఙ్కుశముఖా నపి తత్ప్రబన్ధాన్ తద్వైభవార్థ ముపలాలయతాం గురూణామ్।
ఉజ్జీవనాయ జగతా ముదితాః ప్రతీతా దివ్యప్రబన్ధవిషయాః కథయామి టీకాః ॥ 34

ముప్పత్తు నాలామ్ పాట్టు :- అడియిలే "ఆళ్వార్కళ్ వాళ్ది అరుళిచ్చెయల్ వాళ్ది" ఎన్నుమ్, "అన్దమిళ్దాల్ నఱ్కలైకళ్ ఆయిన్దురైత్త ఆళ్వార్కళ్" ఎన్నుమిత్యాదికళిలే ఉపక్రమిత్తరుళినపడియే, ఉత్తరోత్తరమ్ అవర్కళుడైయ అవతరణక్రమాదికళై ప్పరక్క అరుళిచ్చెయ్తారాయ్ నిన్రార్ కీళ్. ఇని, "తాళ్వాతు మిల్ కురవర్తామ్ వాళ్ది ఏళ్ పారు ముయ్య అవర్కళ్ ఉరైత్తవైకళ్తామ్ వాళ్"ఎన్నుమ్ అరుళిచ్చెయ్త అంశత్తైయుమ్ విస్తరేణ ప్రదిపాత్తరుళుకిఱార్ మేలెల్లామ్. ఇదిల్- సకలజగదుజ్జీవనార్థ మాక అరుళిచ్చెయల్కళుక్కు ఆచార్యర్కళాల్ అరుళిచ్చెయ్యప్పట్ట వ్యాఖ్యానవిశేషఙ్గళై ఎల్లామ్ దర్శిప్పిత్తరుళుకిఱో మెన్గిఱార్.

(ఆళ్వార్కళేర్ఱ్ఱ) మెన్ను తొడఙ్గి. అవర్కళుక్కు ఏర్ఱ్ఱమావతు- స్వయత్న సాధ్యజ్ఞానరాన ఋష్యాదికళైప్పోలన్దిక్కే, అవనుడైయ ఆకస్మికకృపైయాలే "మయర్ వఱ మతినల మరుళ్" పెఱ్ఱ మాహాత్మ్యత్తైయుడైయవర్ కళాయ్, అత్తాలే ప్రాప్యసిద్ధియై "పెఱ్ఱ పోతు పెఱుకిఱోమ్" ఎన్ను ఆఱియిరున్దు. లోకయాత్రైయిలుమ్ కణ్వైత్తిరుక్కై యన్దిక్కే, "ఎల్లామ్ కణ్ణన్", "యావైయుమ్ తిరుమాల్ తిరునామఙ్గళే కూవి యెళుమ్" ఎన్నుమ్, "ఉణ్డఱియాళ్ ఉఱక్కమ్ పేణాళ్", "పన్రోడు కళల్ మరువాళ్" – ఎన్ను మిత్యాదికళిల్ శొల్లుకిఱపడియే, తదేకధారకాదికళైయుడైయరాయ్, అవనై విశ్లేషిక్కిల్ అరై క్షణముమ్ తరియాత తన్నైయైయుడైయరాయ్, "మాక వైకున్దమ్ కాణ్బదఱ్కు ఎన్మన మేక మెణ్ణుమ్", "వానులకమ్ తెళిన్దే ఎన్ఱైయ్తు వన్" ఎన్నుమ్ పేశుమ్బడియాన మనోరథత్తైయుడైయరాయ్, అత్తై ప్పెఱుకైక్కు తడుత్తుమ్, వళైత్తుమ్ పెఱవేణ్డుమ్బడియాన పరమభక్తియై యుడైయరాయిరుక్కై. ఇతిఱే అల్లాతా రిఱ్ఱాట్టిల్ ఇవర్కళుక్కు ఏర్ఱ్ఱమ్.

(అరుళిచ్చెయలేర్ఱ్ఱ) మావతు – "అరుళ్ కొణ్డు ఆయిర మిన్దమిళ్ పాడినాన్" ఎన్నుమ్బడి అన్ద భగవత్ప్రసాదమడియాక ఉణ్డాన దివ్యచక్షుర్మూలమాక "అవావిలన్దాతి" ఎన్నుమ్బడి భక్తిబలాత్కారత్తాలే అవతరిత్తతాయ్, అతుతాన్, భగవదేకపరమాయ్, విలక్షణముమాయ్, భోగ్యముమాయ్, సుశకముమాయ్, జ్ఞాతవ్యసక లార్థప్రతిపాదకము మాయ్, ఈశ్వరప్రీతిహేతువుమాయ్, సంసారవిచ్ఛేదకముమాయ్, శీఘ్రఫలప్రదముమా యిరుక్కై. ఇతిఱే అల్లాతవర్ఱ్ఱిఱ్ఱాట్టిల్ ఇతుక్కుణ్డాన ఏర్ఱ్ఱమ్. ఇని (తాళ్వాదు మిన్ది యవై తామ్ వళర్క్కై) యావతు- ఇప్పడి విలక్షణరాన ఆళ్వార్కళుడైయవుమ్, విలక్షణప్రమాణఙ్గళాన అరుళిచ్చెయల్కళినుడైయవుమ్, వైభవత్తై అవద్యలేశము మిన్దిక్కే ఇరుప్పతొరుపడితా నత్తై వర్ధిప్పిత్తుక్కొణ్డుపోరుకై. అతావతు – వక్తృవైలక్షణ్యత్తిలే యాతల్, ప్రబన్ధవైలక్షణ్యత్తిలే యాతల్, ప్రతిపాద్యవైలక్షణ్యత్తిలే యాతల్, ఉళ్ళత్తొన్రైయుమ్ సఙ్కోచియామల్ ఒన్ఱు పత్తాక్కి వర్ధిప్పిత్తుక్కొణ్డు తదేకపరరాయ్ ప్పోరుకైయాయ్త్తు.

అవర్కళ్ "తాళ్వాతు మిల్ కురువ" రాకైయాలేయాయ్త్తు ఇవర్ఱ్ఱైయుమ్ తాళ్వాతు మిన్దిక్కే వళర్త్తార్కళ్. "వళర్త్తార్" ఎన్ను ఏతద్వర్ధకరానవర్ కళుడైయ బాహుళ్య మిరుక్కుమ్బడి. ఇని, అవై వళర్త్తారాయిరుక్కిఅవర్కళ్తాన్ స్వస్వవ్యాఖ్యానముఖేన వాయ్త్తు ఇవర్ఱ్ఱై వర్ధిప్పిత్తుక్కొణ్డుపోన్దతు. ఆకైయాలే.

(ఏళ్ పారు ముయ్య అవర్కళ్ శెయ్త వియాక్కియ కళుళ్ళతెల్లామ్ వైయ మతియ ప్పకర్వోమ్ వాయ్న్దు) ఎన్ను అత్తై అరుళిచ్చెయ్కిఱార్, ఇవర్ఱ్ఱాలే "ఏళ్ పారు ముయ్కై" యావతు- ఇవర్ఱ్ఱాల్ "ఉయ్యలా" మెన్నుమ్, "ఉలకుయ్య వుమ్బర్ కళుజ్కేట్టుయ్య" ఎన్నుఞ్ఞొల్లుకిఱ పడియే సర్వలోకత్తిలుళ్ళవర్కళుమ్ "శెవిక్కినియ శెఞ్ఞొల్లై" క్కేట్టు ఉజ్జీవిక్కుమ్బడియిఱే ఇవర్ఱ్ఱుక్కు మూలప్రమాణఙ్గళాన అరుళిచ్చెయల్ తానిరుప్పతు. అప్పడియే అత్తై యడి యొత్తి ఖ్యాతిలాభాదినిరపేక్షత్వాద్యాకార యుక్తరాయిరుక్కిఱ ఇవర్కళుమ్ అతిజ్ఞేరియ అర్థఙ్గళై ఎల్లారు మఱిన్దు ఉజ్జీవిక్కుమ్బడి పరమప్రయోజనైక పరతైయాలే "ఏళ్ పారు ముయ్య అవర్ కళురైత్తవైకళ్తామ్ వాళ్ది, శెయ్య మత్తై తన్నుడనే శేర్న్దు" ఎన్ను అడియిలే అరుళిచ్చెయ్తపడియే ఆప్తిక్కుడలాక వేదతత్పార్యఙ్గళైయుమ్ అనువిధానమ్పణ్ణిక్కొణ్డు అర్థప్రతిపాదనమ్ పణ్ణుకైయాలే ముఖ్యతమమాన ప్రమాణముమాయ్, అత్తాలే సర్వలోక పరిగ్రహత్తైయు ముడైత్తాయ్, సర్వర్క్కు ముజ్జీవనహేతువుమాయిరుక్కుమ్. "అవర్కళ్ శెయ్త వియాక్కియైకళ్ ఉళ్ల తెల్లా"మెన్ను మవర్కళ్తాన్ అనేకరాయిరుక్కైయాలే వియాక్కికళైన్దతువు మప్పడియే యాయిరుక్కిఱతు. అతెల్లామ్ మన్దమతికళుక్కు అవిశ్వాసహేతువాయిఱే ఇరుప్పతు. "అవర్కళ్ శెయ్త వియాక్కియైకళ్" ఇన్నవైకళ్ ఎన్గిఱత్తై ఇవర్తామే "పిళ్ళా" నెన్ను తొడఙ్గి మేల్ పరక్క అరుళిచ్చెయ్కిఱార్.

(ఉళ్ళతెల్లామ్ వైయ్య మతియ ప్పకర్వోమ్ వాయ్న్దు) అతావతు – "అకల్ ఞాలత్తవర్ అతియ నెతి యెల్లా మెదుత్తురైత్త" ఎన్నుమాప్పోలే ఇవర్కళ్ దుర్గతి కణ్డు "ఒన్ఱల్లా ఒన్రిలేయాకిలుమ్ రుచివిశ్వాసఙ్గళ్ పిఱక్కుమ్డు"మెన్ను అఖిలార్థఙ్గళైయు మఖిలచేతనరు మఱిన్దు ఉజ్జీవిక్కుమ్బడి శొల్లుక్కడవోమ్" ఎన్ను సఙ్కల్పిత్తరుళుకిఱార్. ఇవరుడైయ అమోఘసఙ్కల్ప మిరుక్కుమ్బడి ఇతువాయ్త్తు. అన్రిక్కే, ఇన్నార్ ఇన్నపడి ఇన్ద ప్రబన్ధత్తుక్కు వ్యాఖ్యానమ్ శెయ్తరుళినారెన్ను సమ్ప్రదాయఙ్గళ్తాన్ సఙ్కుచితమా కామల్, అవర్ఱ్ఱై ఎల్లామ్ అఱిన్దవర్కళై ఆదరిత్తు ఉజ్జీవిక్కుమ్బడి అరుళిచ్చెయ్కిఱారాకవు మామ్.

(పకర్ వోమ్ వాయ్న్దు) ఎన్ను అవర్కళ్ అరుళిచ్చెయ్త వ్యాఖ్యానవిశేషఙ్గళై ఆపాతప్రతీతియాక అన్రిక్కే, అతిలర్థత్తిల్ భావబన్ధ మడియాక పొరుత్తముడైయరాయ్త్తు

ఇవర్ శెయ్‌తరుళువతు. "పణ్డు పల వారియరుమ్" ఎన్ఱ తొడఙ్గి "పిఱర్‌క్కు క్కాతలుడన్ కట్టిత్తు" ఎన్ఱిఱై ఇవ*ర్*నీల్ ఇవర్‌క్కు ఉణ్డాన ఆదరాతిశయ మిరుప్పతు.

ముప్పై నాల్గవ పాశురం :– ప్రారంభంలో **"ఆ*ళ్*వార్‌కళ్ వాఴి యరుళిచ్చెయల్ వాఴి"** (3) అని, **"అన్దమి*ళ్*నల్లైకళ్ అయ్న్దురైత్త ఆ*ళ్*వార్‌కళ్"** (5) అని మొదలుగా ఉపక్రమించిన రీతిలోనే, ఉత్తరోత్తరం వారి అవతారక్రమాన్ని విస్తృతంగా పూర్వం అనుగ్రహించారు. ఇక, **"తా*ళ్*వాదు మిల్ కురవర్‌తామ్ వాఴి ఏ*ళ్* పారు ముయ్య అవర్‌కళ్ ఉరైత్తవైకళ్‌తామ్ వాఴి"** (3) అని అనుగ్రహించిన అంశాన్నికూడా వివరంగా ఇకపై అంతా ప్రతిపాదిస్తున్నారు. ఇందులో సకలజగత్తు ఉజ్జీవించడంకోసం ఆ*ళ్*వార్ల శ్రీసూక్తులకు ఆచార్యులచేత అనుగ్రహింబడ్డ వ్యాఖ్యాన విశేషాలను అన్నిటినీ దర్శింప జేస్తాము – అని అంటున్నారు.

(ఆ*ళ్*వార్‌కళే*ర్*నర్‌నమ్) – అని ప్రారంభించి. వారికి **"ఏ*ర్*నమ్"** (గౌరవం) ఏమంటే– తమ యత్నంతో సాధించిన జ్ఞానాన్ని కల ఋషులవలే కాకుండా, ఇతని (భగవానుని) నిర్హేతుకకృపవల్ల **"మయర్వఱ మదినలమ్"** (తిరువాయ్–1–1–1) (భ్రమ విప్రలంబాదులు లేని, భక్తిరూపాన్ని పొందిన జ్ఞానాన్ని) ను అనుగ్రహించగా, దానిని పొందిన మాహాత్మ్యాన్ని కలవారై, అందువల్ల ప్రాప్యసిద్ధిని "పొందినపుడు పొందుతాము" అని సహించి ఉండి, లోకవ్యవహారాల్లోకూడా దృష్టిపెట్టకుండా, **"ఎల్లామ్ కణ్ణన్"** (తిరువాయ్–6–7–1) (సమస్తం శ్రీకృష్ణుడే), **"యావైయుమ్ తిరుమాల్ నామఙ్గళే కూవి ఎ*ఴు*మ్"** (తిరువాయ్–6–7–3) (అన్నీ శ్రియఃపతి నామాలనే అనుసంధిస్తూ నిద్రలేస్తాయి) అని, **"ఉణ్డఱియాళ్ ఉఱక్కమ్ పేణాళ్"** (తిరునెడు–12) (తిని ఎఱుగదు, నిద్రించదు), **"పన్దోడు క*ఴ*ల్ మరువాళ్"** (పెరియతిరు–5–5–9) (బంతి, పూలచెండు – అనే లీలోపకరణాలను ఆదరించదు) అని మొదలైనవానిలో చెప్పే రీతిలో తదేకధారకాదులను కలవారై, అతనిని విశ్లేషిస్తే అరక్షణంకూడా తాళలేని స్వభావాన్ని కలవారై, **"మాక వైకున్దమ్ కాణ్బదఱ్కు ఎన్ మన మేక వెణ్ణుమ్"** (తిరువాయ్–9–3–7) (గొప్ప వైకుంఠాన్ని దర్శించాలని నా మనస్సు తహతహలాడుతున్నది), **"వానులకమ్ తెళిన్దే యెన్నైయ్‌దువన్"** (పెరియతిరు–6–3–8) (ఈ సంసార దుఃఖాలు తీరి పరమపదాన్ని ఏనాడు చేరగలను?) అని పలికేటట్లున్న మనోరథాన్ని కలవారై, దానిని పొందడంకోసం భగవానుని అడ్డుకొని, నిర్బంధించి పొందవలసిన పరమభక్తిని కలవారై ఉండడం. ఇదేకదా మిగలినవారికంటే వీరికి ఉండే అతిశయం.

(అరుళిచ్చెయలే*ర్*నర్‌నమ్) – "అరుళ్ కొణ్డు ఆయిరమిన్దమి*ళ్* పాడినాన్" (కణ్ణినుణ్–8) (భగవానుని కరుణతో వేయి తీయని ద్రావిడపాశురాలను పాడాడు) అనే

రీతిలో అ భగవదనుగ్రహం మూలంగా లభించిన దివ్యచక్షువుద్వారా **"అవా విలన్దాది"** (తిరువాయ్–10–10–11) అనేటట్లు భక్తిబలాత్కరంవల్ల అవతరించినదై, అదికూడా భగవానునిమాత్రమే ప్రధానంగా కల్గినదై, విలక్షణమై, భోగ్యమై, సుశకమై, తెలియవలసిన అన్ని అర్థాలను ప్రతిపాదించేదై, భగవానుని ప్రీతికి కారణమై, సంసారాన్ని పోగొట్టేదై, శీఘ్రంగా ఫలాన్ని ఇచ్చేదై ఉండడం (ఆ*ళ్*వార్ల శ్రీసూక్తుల గొప్పతనం). ఇదేకదా మిగిలినవానికంటే దీనికి గల అతిశయం, ఇక **"తా*ళ్*వాదు మిన్ని యువైతాన్ వళర్‌త్తోర్"** (ఏ తక్కువ దనంలేకుండా వాటిని వృద్ధిచేసినవారు) అంటే – ఈవిధంగా వైలక్షణ్యాన్ని కల ఆ*ళ్*వార్లయొక్క, విలక్షణ ప్రమాణాలైన ఆ*ళ్*వార్ల శ్రీసూక్తులయొక్క, వైభవాన్ని దోషలేశం కూడా లేకుండా ఉండే రీతిలో వానిని వర్ధిల్లజేస్తూ పోవడం. అనగా – వక్తృవైలక్షణ్యంలో కాని, ప్రబంధవైలక్షణ్యంలో కాని, ప్రతిపాద్యవైలక్షణ్యంలో కాని – ఉన్నదానిని దేనినీ సంకోచింపచేయకుండా, ఒకటిని పదిగా చేసి వర్ధిల్లజేసి, తదేకపరులై ఉండడం. వారు **"తా*ళ్*వాదు మిల్ కురవర్"** కాబట్టి వీటినికూడా ఏ దోషం లేకుండా వర్ధిల్లజేశారు. **"వళర్‌త్తార్"** అని (బహువచనం) అనడంవల్ల వీటిని వృద్ధిచేసినవారి బాహుళ్యాన్ని సూచిస్తుంది. ఇక, వీటిని వృద్ధిజేసినవారుకూడా వీటిని తమ వ్యా*ఖ్*యానాలద్వారా వర్ధిల్లజేశారు. అందువల్ల–

(ఏ*ళ్* పారు ముయ్య అవర్‌కళ్ శెయ్‌త వియాక్కియకళ్ ఉళ్ళదెల్లామ్ వైయ మతియ పుకర్‌వోమ్ వాయ్‌న్దు) అని అంటూ దానిని అనుగ్రహిస్తున్నారు. ఇందువల్ల **"ఏ*ళ్* పారు ముయ్‌కై"** (ఏడు లోకాలు ఉజ్జీవించేటట్లు) అనేది వీనివల్ల "ఉయ్యలామ్" (తిరువాయ్) ఉజ్జీవించవచ్చునని, **"ఉలకుయ్య ఉమ్బర్‌కళ్ కేట్టుయ్య"** (ఇయల్ శా*ర్*ఙ్గు) (లోకం ఉజ్జీవించేటట్లు, నిత్యసూరులు విని ఉజ్జీవించేటట్లు) అని చెప్పే రీతిలో అన్ని లోకాల్లో ఉన్నవారు **"శెవిక్కినియ శెఞ్శొల్"** (తిరువాయ్–10–6–11) (చెవికి తీయని అందమైన వాక్కు) ను విని ఉజ్జీవించేటట్లుకదా వీటికి మూలప్రమాణాలు అయిన ఆ*ళ్*వార్ల శ్రీసూక్తులు ఉంటాయి. ఆ రీతిలోనే వాటిని అనుసరించి, ఖ్యాతి–లాభ – పూజలను ఆశించకపోవడం మొదలైన స్వభావాలను కలవారై ఉండే వీరుకూడా (పూర్వాచార్యులు) వాటిలోని గొప్ప అర్థాలను అన్నిటినీ అందఱు తెలిసికొని ఉజ్జీవించేట్లుగా గొప్ప ప్రయోజనతత్పరతవల్ల, **"ఏ*ళ్* పారు ముయ్య అవర్‌కళుక్కైత్తవైకళ్‌తామ్ వాఴి శెయ్య మఱై తన్నుడనే శేర్‌న్దు"** (2) అని ప్రారంభంలో అనుగ్రహించిన రీతిలోనే, విశ్వాసానికి అనుగుణంగా వేదతాత్పర్యాలనుకూడా సమన్వయిస్తూ అర్థాన్ని ప్రతిపాదించడంవల్ల ముఖ్యతమమైన ప్రమాణాలై, అందువల్ల లోకంలోని వారందఱికీ పరిగ్రాహ్యాలై, అందఱికీ ఉజ్జీవనహేతువులై ఉంటాయి.

(అవర్‌కళ్ శెయ్‌ద వియాక్కియకళ్ ఉళ్ళదెల్లామ్) అన్నదికూడా వారు (వ్యాఖ్యాతలు) పలువురు ఉండడంవల్ల. **"వియాక్కియకళ్"** అనేదికూడా అటువంటిదే. (అంటే – వ్యాఖ్యానాలుకూడా అనేకం ఉండడంవల్ల) అవి అన్నీ మందబుద్ధులకు విశ్వాసహేతువులై ఉంటాయికదా! వారుచేసిన వ్యాఖ్యానాలు ఇవి అనే విషయాన్ని వీరే **"పిళ్ళాన్"** అని ప్రారంభించి వివరంగా అనుగ్రహిస్తున్నారు.

(ఉళ్ళదెల్లామ్ వైయ మతియ ప్పకర్‌వోమ్) – అనగా – **"అకల్ ఞానత్తవర్ అతియ నెఱి యెల్లామ్ ఎడుత్తురైత్త"** (తిరువాయ్–4-8-6) (విశాలమైన భూమిలోని వారు తెలిసేటట్లు సన్మార్గాన్ని అంతటినీ వివరించిన) అనే రీతిలో వీరి (సంసారుల) దుర్గతిని చూచి ఒక దానిలో కాకపోయినా వేఱొకదానిలో అయినా (ఆసక్తి) రుచి, విశ్వాసాలు కలగవచ్చును అని, – అన్ని అర్థాలను చేతనులందఱు తెలిసి ఉజ్జీవించేటట్లు చెప్పగలం – అని సంకల్పిస్తున్నారు. వీరి అమోఘసంకల్పం ఉండే తీరు ఇది. లేక, వీరు ఈ రీతిలో ఈ ప్రబంధానికి వ్యాఖ్యానాన్ని అనుగ్రహించారు– అనే సంప్రదాయాలు సంకోచాన్ని పొందకుండా వాటిని అన్నిటినీ తెలిసినవారు ఆదరించి, తరించేటట్లు అనుగ్రహిస్తున్నారనికూడా భావం.

(పకర్‌వోమ్ వాయ్‌న్దు)– వారు అనుగ్రహించిన వ్యాఖ్యానవిశేషాలను ఆపాత ప్రతీతిగా కాకుండా వాటిలోని అర్థాల్లో భావబంధం (అభినివేశం) మూలంగా పొందిక ఉండేటట్లు విచారించి వ్యాఖ్యానించారు. **"పణ్డు పల అరియరుమ్"** (పూర్వం పలువురు ఆచార్యులు) అని ప్రారంభించి, **"పిఱర్‌క్కు క్కాదలుడన్ కఱ్ఱిత్తు"** (ఇతరులకు ప్రేమతో నేర్పించి) అనేరీతిలో కదా వీరికి వీటిలో ఉండే ఆదరాతిశయం ఉంటుంది!

35. ఆళ్వార్‌కళైయుమ్ అరుళిచ్చెయల్‌కళైయుమ్
తాళ్వాక నినైప్పవర్‌కళ్‌తామ్ నరకిల్–వీళ్‌వార్‌కళ్
ఎన్ను నినైత్తు నెఞ్జే! ఎప్పొళుదుమ్ నీ యవర్‌పాల్
శెన్ఱణుక క్కూశి త్తిరి

ఆళ్వార్‌కళైయుమ్ = పొయ్‌కై ఆళ్వార్లు మొదలైన పదిమంది ఆళ్వార్లను, అరుళిచ్చెయల్‌కళైయుమ్= వారు అనుగ్రహించిన దివ్యప్రబంధాలను, తాళ్వాక = తక్కువగా, నినైప్పవర్‌కళ్‌తామ్ = లెక్కించేవారు, నరకిల్ =నరకంలో, వీళ్‌వార్‌కళ్ ఎన్ను = పడిపోతారు అని, నినైత్తు = భావించి, నెఞ్జే = మనసా!, నీ= భగవద్భాగవతాచార్యులను పురస్కరించుకొని ఉజ్జీవించాలని తలచే నీవు, అవర్‌పాల్ = వారి విషయంలో, శెన్ఱు అణుక = దఱిచేరడానికి, ఎప్పొళుదుమ్ = నిత్యం, కూశి= సంశయించి, తిరి= సంచరించు

భక్తేషు తేషు వకుళాభరణాదిమేషు తత్తత్ప్రబన్ధనివహే కృతభక్తిమాన్వాత్ ।
ఘోరే పతన్తి నరకే తత ఏవ తాం స్త్వం చేతో జహీహి న కదాచన సంస్తువీథాఃll 35

ముప్పత్తఞ్జామ్ పాట్టు :– "కీళ్ ఆళ్వార్‌కళేఱ్ఱమ్ అరుళిచ్చెయల్ ఏఱ్ఱమ్ తాళ్వాదు మిన్ని యవైతామ్, వళర్‌త్తోర్" ఎన్నరుళిచ్చెయ్‌తవర్‌కళుక్కుమ్, అవర్‌కళ్ దివ్యప్రబన్ధత్తుక్కుమ్ అతిశయావహారాక వేణ్డియిరుక్క, అత్తైచ్చెయ్యాతే, తఙ్గళ్ అల్ప బుద్ధియాలే అవమతి పణ్ణుమవర్‌కళ్ అధఃపతిప్పర్‌కళాకైయాల్ అవర్‌కళ్ పరిత్యాజ్యరెన్ను మత్తై తమ్ తిరువుళ్ళత్తై క్కుఱిత్తు అరుళిచ్చెయ్‌కిఱార్.

(ఆళ్వార్‌కళైయుమ్ అరుళిచ్చెయల్ కళైయుమ్) ఎన్న తొడఙ్గి. **ఆళ్వార్‌కళాకిఱార్**– నిమగ్నుడై ఉయర్‌త్త త్తాళ్వినిళ్ళున్దు, "ఉయిరళిప్పాన్ ఎన్నిన్ఱ యోనియుమాయ్ ప్పిఱన్దాయ్" ఎన్గిఱపడియే సర్వయోనికళిలుమ్ అవతరిత్తవర్‌కళ్. "యోగిన స్సర్వ యోనిషు" ఎన్నక్కడవతిఱే. ఇఱ్ఱు యోని యెన్ఱు బ్రాహ్మణాదిజాతికళ్ ఎల్లావఱ్ఱైయుమ్ నినైక్కిఱతు. "కులమ్ తాఱ్ఱు శాతికళ్ నాలిలుమ్" ఎన్ఱిఱే అరుళిచ్చెయ్‌తతు. అరుళిచ్చెయల్‌కళ్ ఆవన– సర్వేశ్వరునుడైయ దివ్యసఙ్కల్పత్తాలే శాయ్‌కరకమ్బోలే సర్వోపజీవ్యమామ్బడి, సర్వసులభమాన ద్రావిడభాషైయాలే "పణ్ణియ తమిళ్‌మాలై" ఎన్నుమ్బడి ఆళ్వార్‌కళ్‌ముఖేన అవతరిత్తతాయ్, సర్వసులభనాయ్, అర్చారూపత్తోడే అఖిలదివ్యదేశఙ్గళిలుమ్ అనవధికాతిశయాసఙ్ఖ్యేయకల్యాణగుణఙ్గళోడే అఖిలచేతనర్‌క్కుమ్ ఆశ్రయణీయవాయ్ ఎళున్దరుళి ఇరుక్కిఱ సర్వేశ్వరనై ప్రతిపాదిక్కక్కడవతాయ్, "శెన్దమిళ్ వేదమ్" ఎన్నలామ్బడియాన ద్రావిడవేదతదఙ్గోపాఙ్గభూతాన దివ్య ప్రబన్ధఙ్గళ్– ఎన్గై. ఇవఱ్ఱై "త్తాళ్వాక నినైక్కై"యావతు– ఏవంవిధమాహాత్మ్యానభిజ్ఞ రాయ్, జన్మమాత్రత్తైయుమ్, భాషామాత్రత్తైయుమ్, విచారిత్తు నికర్షబుద్ధ్యా ఎణ్ణుకిన్ఱ నీశరెన్నుమ్బడి "సద్య శ్చణ్డాల" రాన తాఙ్గళ్. "మానసై రన్త్యజాతితామ్" ఎన్నక్కడవతిఱే. "ద్రవ్యభాషానిరూపణసమమ్ ఇన్బమారియిల్ ఆరాయ్‌చ్చియుమ్" ఎన్ఱిఱే తుల్యదోషమాక అరుళిచ్చెయ్‌తతు. "నణ్ణుకిన్ఱ" పిఱరతియ వాయ్‌విట్టు చ్చొల్లుకైయన్ఱిక్కే, స్వగతమాక మనస్సాలే చిన్తిత్తార్‌కళాకిల్. "ఉన్నైచ్చిన్దైయినాల్ ఇకళ్ఱ్ఱన్ద" ఎన్గిఱపడియే అతుతాన్ మహానర్థమాయ్ ప్పర్యవసిక్కుమ్బడి యాయిఱే ఇరుప్పతు.

(నినైప్పవర్‌కళ్‌తామ్) అనుతాపహేతువాన మనస్సాలే అనుతాపశూన్యమాన అపరాధత్తై ఆర్జిత్తుక్కొళ్ళానిఱ్కుమ్ సాహసికళాయిరుక్కిఱ తాఙ్గళ్. **(నరకిల్ వీళ్‌వార్‌కళెన్ఱు)** అవర్‌కళ్ "న క్షమామి"క్కు లక్ష్యమాకైయాలే "క్షిపామి"క్కు విషయమాయ్, రౌరవాదినరకఙ్గళిలే పతిప్పవర్‌కళెన్ఱు బుద్ధిపణ్ణి.

(నెఞ్జే ఎప్పొళుతుమ్) ఆళ్వార్ కళిడఞ్ఞళిలుమ్, అవర్‌కళ్ దివ్యసూక్తి కళిడఞ్ఞళిలుమ్ అతిశయమాన ప్రావణ్యత్తైయుడైయ మనస్సే! సర్వకాలత్తిలుమ్.

(నీ యవర్ పాల్ శెన్ఱణుక కూశి త్తిరి) నమక్కు శేషికళానవర్‌కళేఱ్ఱిమఱిన్దు ఉకన్దిరుక్కిఱ నీ ఉజ్జీవనత్తుక్కు వళ్ళి పార్‌కిఱవర్‌కళ్ విషయత్తిల్ అపచారత్తాలే తఞ్చుకుక్కు అనర్థత్తై ఆర్జిత్తుక్కొళ్ళుమవర్‌కళిడఞ్ఞిలే శెన్ఱుకిట్ట భయత్తోడే వర్త్తి. స్వరూపనాశకరోడు సహవాసమ్ పణ్ణుకై అనర్థమాకైయాలే అవర్‌కళై ఉపసత్తిపణ్ణ క్కూశి త్తిరి. స్వరూప వర్ధకరోడు శేర్న్దు పోన్ద నీ ఇవర్‌కళ్‌పడియై అఱిన్దు, తత్సహవాసమ్ దుస్సహ మెన్ఱు దూరే వర్తిత్తు పోరీర్. అవర్‌కళై అఱియుమ్బడి ఎఞ్ఞనే? ఎన్నిల్, "తథాపి విపరీతా తే బుద్ధి రాచారవర్జితా" ఎన్ఱిఱపడియే అవర్‌కళ్ దురనుష్ఠానత్తాలే అవర్‌కళ్ దుర్బుద్ధియై అనుసంధిత్తవర్‌కళై క్కణ్డాల్ సర్పాగ్నికళై క్కణ్డాఱ్పోలే వెరువి వర్తిత్తు పోరీర్. అవైకళ్ దేహనాశకఞ్చళ్. ఇవర్‌కళ్ స్వరూపనాశకరిత్తే. ఇత్తాల్, "అనుకూల్యస్య సఙ్కల్ప" త్తోపాది "ప్రాతికూల్యవర్జన" ముమ్ వేణు మెన్ఱతాయ్త్తు. "వియాక్కియకళ్ ఉళ్ళతెల్లామ్ వైయ మఱియ ప్పకర్‌వోమ్" ఎన్ఱిత్తే అరుళిచ్చెయ్తతు.

ముప్పై అయిదవ పాశురం :– పూర్వం **"ఆళ్వార్‌కళేఱ్ఱమ్ అరుళిచ్చెయల్ ఏఱ్ఱమ్ తాళ్వాదు మిన్ఱి యవైతాన్ వళర్‌త్తోమ్"** (34) అని అనుగ్రహించినవారికీ, వారి దివ్యప్రబంధాలకూ అతిశయాన్ని కల్గించేవారుగా ఉండవలసి ఉండగా, ఆ విధంగా చేయకుండా, తమ అల్పబుద్ధితో వాటిని అవమానించేవారు అధోగతిని పొందుతారు కాబట్టి, వారు విడువతగినవారనీ తమ మనస్సును ఉద్దేశించి పలుకుతున్నారు–

(ఆళ్వార్‌కళైయుమ్ అరుళిచ్చెయల్‌కళైయుమ్) – అని ప్రారంభించి, ఆళ్వార్లు అంటే – (సంసారంలో) మునిగినవారిని ఉద్ధరించడం కోసం కిందకు దిగి (ఈ క్రింది లోకంలోకి వచ్చి), **"ఉయిరళిప్పాన్ ఎన్నిన్ఱ యోనియుమాయ్ పిఱన్దాయ్"** (తిరువిరు–1) (జీవులను రక్షించాలని ఎన్నిజాతులలోనో పుట్టావు) అనే రీతిలో అన్ని జాతులలోనూ అవతరించినవారు. **"యోగినః సర్వయోనిషు"** (యోగులు అన్ని జాతులలో జన్మిస్తారు) అని చెప్పబడింది కదా! ఇక్కడ **"యోని"** అంటే బ్రాహ్మణాదిజాతులను అన్నిటినీ గ్రహించాలి. **"కులమ్ తాఙ్గు శాదికళ్ నాలిలుమ్"** (తిరువాయ్–3–7–9) (ఇతర కులాలను ధరించే బ్రాహ్మణాది జాతులు నాల్గింటిలో) అనికదా అనుగ్రహింపబడింది. **"అరుళిచ్చెయల్‌కళ్"** అంటే– సర్వేశ్వరుని దివ్యసంకల్పంచేత **"శాయ్‌కరకమ్"** (చలువపందిరిలో పెట్టబడే చల్లని నీటి గుండిగ) వలె అందఱూ ఉజ్జీవించేటట్లు అందఱికీ సులభం అయిన ద్రావిడభాషలో **"పణ్ణియ తమిళ్‌మాలై"** (తిరువాయ్–2–7–11) (రచించిన ద్రావిడమాల) అనే రీతిలో ఆళ్వార్ల మూలంగా అవతరించినవై, సర్వసులభం

అయిన అర్చారూపంతో అన్ని దివ్యదేశాలలోను అనవధికాతిశయా సంఖ్యేయకల్యాణగుణ గణాలతో సకల చేతనులకూ ఆశ్రయించదగిన వాడై వేంచేసి ఉండే సర్వేశ్వరుని వైభవాన్ని ప్రతిపాదించ గలిగినవై, **"శెన్దమిళ్ వేదమ్"** (తిరువాయ్–తనియన్) (అందమైన ద్రావిడ వేదం) అనేటట్లున్న ద్రావిడవేదాలు, వాని అంగాలు, ఉపాంగాలు అయిన దివ్య ప్రబంధాలు– అని భావం. వీటిని **"తాళ్వాక నినైక్కిఱ"** (తక్కువగా భావించడం) అంటే – ఇటువంటి గొప్పతనాన్ని తెలియనివారై, జన్మను మాత్రమే, భాషను మాత్రమే విచారిస్తూ, తక్కువ బుద్ధితో తలచే నీచులు అనేటట్లు **"సద్య శ్చండాలు"**రైన వారు. **"మానసై రంత్యజాతితామ్"** (మనుస్మృతి) (మానసికంగా అపచారపడితే తక్కువ జాతినీ పొందుతారు) అని కదా చెప్పతగినది. **"ద్రవ్యభాషానిరూపణసమమ్ ఇచ్చమారియిల్ ఆరాయ్‌చ్చియుమ్"** (ఆచార్య హృదయం) (ద్రవ్యభాషాపరిశీలనంతో సమానమైన దోషం నమ్మాళ్వార్లను గూర్చిన జ్ఞాత్యాది విచారం) అని సమానదోషంగా చెప్పబడిందికదా! భావిస్తూ ఇతరులు తెలిసే రీతిలో నోఱు తెఱచి చెప్పడంకాకుండా, స్వగతంగా తమ మనస్సులో చింతించినవారైతే **"ఉన్నై చ్చిన్దైయినాల్ ఇకళ్‌న్ద"** (తిరువాయ్ 2–6–6) (నిన్ను మనస్సుతో అనాదరించిన) అనేరీతిలో అది గొప్ప అనర్థంగా పరిణమిస్తుందికదా!

(నినైప్పవర్‌కళ్‌తామ్) – పశ్చాత్తాపహేతువు అయిన మనస్సుతో అనుతాపశూన్యం అయిన అపరాధాన్ని సంపాదిస్తున్న సాహసులైనవారు.

(నరకిల్ వీళ్‌వార్‌కళ్ ఎన్ఱు) – వారు **"న క్షమామి"** (నా భక్తుని నిందించే వానిని నేను క్షమించను) (వారాహే) అనే సూక్తికి లక్ష్యభూతులు కాబట్టి **"క్షిపామి"** (గీత–16–19)కి (క్రూరులైన వాని అధోగతిలో తోసివేస్తాను) విషయమై, రౌరవాది నరకాల్లో పడిపోతారు – అని భావించి. **(నెఞ్జే! ఎప్పొళుదుమ్)** – ఆళ్వార్ల విషయంలోను, వారి దివ్యసూక్తుల విషయంలోను అతిశయించిన ప్రావణ్యాన్ని కల మనస్సా! అన్ని కాలాలలోను –

(నీ అవర్‌పాల్ శెన్ఱణుక కూశి త్తిరి) మనకు శేషిభూతులైన వారి గొప్పతనాన్ని తెలిసి, ఆనందించే నీవు ఉజ్జీవనానికి దారి చూపేవారి విషయంలో దగ్గరకు వెళ్ళడంలో భయంతో ఉండు. స్వరూపాన్ని నశింపజేసేవారితో సహవాసం చేయడం అనర్థాన్ని కల్గించేది కాబట్టి, వారిని సమీపించడానికి భయపడి తిరుగు. స్వరూపాన్ని పెంపొందించే వారితో కలసి పోయిన నీవు వీరి పద్ధతిని గమనించి, వారి సహవాసం సహించరానిది అని దూరంగా ఉండు. వారిని తెలిసికొనడం ఏవిధంగా? అని అంటే, **"తథాఽపి విపరీతా తే బుద్ధి రాచారవర్జితా"** (రామా–సుందర–21–9) (నీకు ఇక్కడ మంచిని చెప్పే వారే లేరా! ఉన్నా, నీబుద్ధి సదాచారాన్ని విడచి విపరీతంగా ఉన్నదా?) అనే

రీతిలో వారి చెడ్డ– అనుష్ఠానంలో వారి దుర్బుద్ధిని అనుసంధించినవారిని చూస్తే సర్పాలను, అగ్నిని చూచినట్లు భయపడి ఉండు. అవి (సర్పాగ్నులు) దేహనాశకాలు, వీరు స్వరూపనాశకులు కదా! ఇందువల్ల **"అనుకూలస్య సంకల్పం"**తో పాటు **"ప్రాతికూల్య వర్జనమ్"** కూడా ఆవశ్యకం– అని చెప్పబడింది. **"వియాక్కియకళ్ ఉళ్ళదెల్లామ్ వైయ మతియ ప్పకర్వోమ్"** (వ్యాఖ్యానాలను అన్నిటిని ఈలోకంలోని వారంతా తెలిసేటట్లు చెబుతాను) అనికదా (వరవరమునులు) అనుగ్రహించినది.

36. తెరుళు౯ఱ్ఱ ఆళ్వార్కళ్ శీర్మై యఱివారార్
అరుళిచ్చెయలై యఱివారార్ –అరుళ్ పెఱ్ఱ
నాదముని ముదలాన నన్దేశికరై యల్లాల్
పేదై మనమే! యుణ్డో పేశు

పేదై = జ్ఞానహీనం అయిన, నెఞ్జే = మనసా!, తెరుళ్ ఉఱ్ఱ = (అన్నివిషయాలలోను) జ్ఞానాన్ని కల, ఆళ్వార్కళ్ = ఆళ్వార్ల, శీర్మై= గొప్పతనాన్ని, అఱివార్ ఆర్ = తెలియగలవారు ఎవరు?, అరుళిచ్చెయల్ శీర్మై = వారు అనుగ్రహించిన దివ్యప్రబంధాల గొప్పతనాన్ని, అఱివార్ ఆర్ = తెలియగలవారుఎవరు? అరుళ్ పెఱ్ఱ = (ఆళ్వార్ల) అనుగ్రహాన్ని పొందిన, నాదముని ముదలాన=నాథమునులు మొదలైన, నమ్ దేశికరై అల్లాల్ = మన పూర్వాచార్యులు తప్ప, ఉణ్డో = ఎవరైనా ఉన్నారా?, పేశు =చెప్పు.

ప్రజ్ఞావదగ్రసరకేసరభూషణాదిభక్తప్రభావ మపి దివ్యనిబన్ధనాని ।
నాథాదయో యది పరం న భవేయు రార్యాः కే వా విదన్తి హృదయ! త్వ మిదం బ్రవీథా॥36

ముప్పత్తాఱామ్ పాట్టు :– కీళ్ పాట్టిల్ విలక్షణప్రమాణప్రమాతృవైభవానభిజ్ఞర్ పరిత్యాజ్యర్ ఎన్ఱు అరుళిచ్చెయ్‌త ఇత్తాలే తద్వైభవాభిజ్ఞరే ఆదరణీయరెన్ఱతాయ్. అప్పడి ఆదరణీయరా యిరుక్కు మవర్కళ్‌తాన్ ఆరెన్న, వేఱుణ్డో, శ్రీమన్నాథాదికళాన నమ్మా చార్యర్కళై యొళ్ళియ– ఎన్గిఱార్. కీళ్ పాట్టిలవర్కళుమ్ ఇప్పాట్టిలవర్కళుమ్ నిన్దిప్పారైయుమ్, వన్దిప్పారైయుమ్ పోల్వార్.

(తెరుళు౯ఱ్ఱ వాళ్వార్వార్కళ్ శీర్మై యఱివార్ ఆర్) "మయర్ వఱ మతినల మరుళ్" పెఱ్ఱవై ఎల్లార్క్కు మొత్తిరుక్కైయాలే "తెరుళు౯ఱ్ఱ వాళ్వార్కళ్" ఎన్ఱతువే నిరూపకమాక యిరుక్కిఱపడి. "జ్ఞానానన్దమయ స్త్వాత్మా శేషో హి పరమాత్మ నః" ఎన్నుమాపోలే, అవన్ ప్రసాదత్తాలే "ఉణర్వు ముయిరు ముడమ్బుమ్ మ౯ఱ్ఱుమలప్పిల్ల నవుమ్ పళుతేయా ముణర్వై" పెఱ్ఱ్ఱు, "ఉణర్వెన్నుమ్ పెరుమ్ పదమ్ తెరిన్దు" ఎన్ఱుమ్, "మెయ్‌మ్మైయై మిక వుణర్న్దు" ఎన్ఱుమ్, "తామరైయాళ్ కేళ్వ నొరువనైయే

నోక్కు ముణర్వు"ఎన్ఱుమ్, "ఉణర్న్ద మెయ్ ఞానియర్" ఎన్ఱుమ్,"జ్ఞానిన స్తత్వదర్శినః" ఎన్ఱుమ్ శొల్లుకిఱపడియే తత్త్వయాథాత్మ్యదర్శికళాయ్, అత్తాలే "జ్ఞానీత్వాత్మైవ మే మతమ్" ఎన్ఱుమ్, "అఱివారుయిరానాయ్" ఎన్ఱుఞ్జొల్లుకిఱపడియే ఈశ్వరనుక్కు ధారకరాయ్, జ్ఞానినా మగ్రేసరరా యిరుక్కుమవర్కళ్. అల్లాతారడైయ అర్థకామాభిభూత రాయ్, ఉన్మత్తరైప్పోలే "ఇరుళ్ తరు మా ఞాలత్తిలే" మరుళ్ కొణ్డోడి త్తిరియానిక్కిఱవర్ కళ్. "మరుళిల్ వణ్ శడకోపన్" ఎన్నుమ్బడి అజ్ఞానగన్ధరహితరాయ్, అన్ద జ్ఞానఫలమాక ఒళిక్కొణ్ణ మోక్షమ్ తేడి వీడు పె౯ఱ్ఱవర్కళాయిరుప్పర్కళాయ్‌త్తు. జ్ఞాతవ్యపఞ్చకజ్ఞానమ్ విజ్ఞియిఱే ఇవర్కళ్‌విషయత్తిలిరుప్పతు. తెరుళు౯ఱ్ఱిరుక్కై యావతు– అతిలే ఊన్ఱియిరుక్కై ఎన్ఱపడి. ఇప్పడి "నాట్టారోడియల్ వొళ్ళిన్ద నారణనై నణ్ణి" యిరుక్కుమవర్కళ్. శీర్మై యావతు – ఆత్మజ్ఞానమ్ కైవన్దిరుక్కు మవర్కళి ఞ్ఞాట్టిల్ "పర్వతపరమాణువోట్టై వాశి"యై యుడైయరుమాయ్, విలక్షణమాన జన్మవృత్తజ్ఞానఙ్గళై యుడైయరాయిరుక్కిఱ వైభవమాయ్‌త్తు. అతావతు – "ఆళ్వార్కళే౯ఱ్ఱ" మెన్గిఱ విదత్తిల్ శొన్న ప్రభావమ్. శీర్మై – పెరుమై. "తిరుమన్త్రత్తినుడైయ శీర్మైక్కు ప్పోరుమ్బుడి" ఎన్గిఱవిదత్తుక్కు గౌరవ మెన్ఱిఱే అరుళిచ్చెయ్‌తతు. "ఇతుక్కు మూల" మెన్ఱు తొడఙ్గి "పట్టపోతు ఎళుపోతరియా తిరున్ద ప్రభావ"మెన్ఱిఱే నాయనారు మరుళిచ్చెయ్‌తార్. "విణ్ణుళారిలుమ్ శీరియ" రెన్ఱుమ్, "పేరాళన్ పెరోతుమ్బెరియో" రెన్ఱుమ్, "మిక్క శీర్ త్తొణ్ణ" రెన్ఱుఞ్జొల్లుమ్బడియిఱే ఇవర్కళ్ శీర్మై ఇరుప్పతు. అన్నిక్కే, "తెరుళు౯ఱ్ఱ వాళ్వార్కళ్ శీర్మై" ఎన్ఱు. తెరుళు౯ఱ్ఱిరుక్కైతానే ఇవర్ కళుక్కు శీర్మై యాకవుమామ్. ఇప్పడియాన ఇవర్కళ్ ప్రభావత్తై త్తా మరుళిచ్చెయ్య ప్పుకుకిఱవర్కళై యొళ్ళియ అఱివారార్? ఎన్గిఱార్. ఆళ్వార్కళ్ శీర్మై అఱివారారెన్ఱ ముతలడియిలే ప్రకృత్యాత్మవివేకమ్ పణ్ణమాట్టాతవం౯కళో– అవర్కళ్ జ్ఞానవైభవత్తై అఱిన్దవర్కళ్ అళవుఞ్జెన్ఱు అవర్కళ్ శీర్మైయై అఱియ ప్పుకుకిఱార్కళ్? అఱివార్ ఆర్? దేహాత్మాభిమాని కళ్ తొడక్కమాన ప్రతికూలరానారో! అనుకూలరాయిరుక్కిఱ ఆళ్వార్కళ్ వైభవత్తై! అఱిన్దు పోరువర్? ఆకైయాలే "అఱివార్ ఆర్" ఎన్ఱరుమై తో౯ఱ్ఱ అరుళిచ్చెయ్ కిఱార్. అతుక్కుమేలే, అవర్కళాలే ప్రణీతఙ్గళాయ్, ప్రపత్త్యర్థ ప్రతిపాదకఙ్గళాన.

(అరుళిచ్చెయలై అఱివార్ ఆర్) అవర్కళ్ దివ్యసూక్తికళాన దివ్యప్రబన్ధఙ్గళై ప్రతిపాద్యార్థ గౌరవత్తై అఱిన్దు ప్రతిపత్తి పణ్ణి అభ్యసిప్పార్ ఆర్? ఇవ్విడత్తిలుమ్, "అరుళిచ్చెయలిన్ శీర్మైయై అఱివార్ ఆర్" ఎన్ఱు కూట్టి నిర్వహిప్పతు. కీళుమ్ "ఆళ్వార్ కళే౯ఱ్ఱ మరుళిచ్చెయలే౯ఱ్ఱ" మెన్ఱన్నో అరుళిచ్చెయ్ తతు. "తెరుళ్ కొళ్ళచ్చొన్న ఓరాయిరమ్ తొడక్కమానవ౯ఱ్ఱిన్ వాశి అఱిన్దు ఆదరిక్కుమ్బోతు, ఆళ్వార్కళ్ అరుళ్

పెరియవర్కళాక వేణ్డావో? తఙ్గళ్ స్వాతన్త్ర్యాదికళుక్కు అనుగుణమాన హర్షవచనాదికళై ఆదరిత్తుప్పోరువర్కళ్ "పాలోడము తెన్న ఆయిరమ్" ఎన్నుమ్, "తొణ్డర్క్కముదు" ఎన్నుమ్, "శెఞ్జొలాల్ ఎడుత్త దెయ్వనన్మాలై" ఎన్నుమ్ శొల్లుమ్బడి నిరతిశయభోగ్యమాన దివ్యప్రబంధఙ్గళై "పత్తరాక క్కూడుమ్ పయలుమిన్", "ఉరియ తొణ్డరాక్కుమ్" ఎన్ను ఇత్తై స్వరూపలాభత్తుక్కుఉప్పాక అఱిన్దు ఆదరిత్తు పోరువర్కళో? అనైత్తు ఆళ్వార్ కళైప్పోరుళైయుమ్ అఱిన్దురైక్కు మవరాయ్త్తు ఇవర్తామ్. ఇని, ఇవ్వైభవాభిజ్ఞర్తాన్ ఆర్? ఎన్గిఱార్.

(అరుళ్ పెరియ నాదముని ముతలాన నమ్ దేశికరై యల్లాల్) అవర్కళాకిఱార్ – "అరుళ్ మాఱన్" అరుళై పెరియ శ్రీమన్నాథముని తొడక్కమాక నడన్దు శెల్లుకిఱ ఆచార్యపదస్థరాయ్, అరుళిచ్చెయలై ఆదరిత్తు ప్రవర్త్తిప్పిత్తుకొణ్డు పోరుమవర్కళ్తాన్. "నాథం పఙ్కజ నేత్ర" ఎన్ను తొడఙ్గి, "దేవాధిపాన్" ఎన్నుమళవుమ్ దర్శిప్పిక్కప్పట్ట దేశికర్కళ్. "తేవప్పెరుమాళ్ కైక్కొణ్డరుళుమ్ తిరుమలైయాళ్వా"రిఱే తమ్ముడైయ దేశికర్. ఇవర్కళై "నమ్ దేశికర్" ఎన్గిఱతు–ఇవర్కళే నాథరెన్గిరుక్కుమ్ తమ్ముడైయ ప్రతిపత్తివిశేషత్తాలే.

(అరుళ్ పెరియ నాదముని) ఆళ్వారురుళైయాతల్, అతుక్కడియాన మన్నారుడైయ అరుళైయాతల్ పెరియవరెన్నవుమామ్. ఇప్పడి భగవద్భాగవతర్కళుడైయ కృపైక్కు ఇలక్కానవవర్కళిఱే, "ఆళ్వార్కళ్ శీర్మైయైయుమ్, అరుళిచ్చెయలిన్ శీర్మైయై"యుమ్ అఱిన్దు పోరువార్. అల్లాతవర్కళుక్కు ఇరియై అఱియ త్తరమో?

(పేతై మనమే! యుణ్డో పేశు) ముగ్ధమాన మనస్సే! ఇప్పడి విదగ్ధరాన ఇవర్కళై యొళియ ఉణ్డో? శొల్లి క్కాణ్. ఇవ్వర్థ మిలై! ఎన్ఱపడి. ఆకైయాల్, తిరువుళ్ళ మఱియ ఒరువరు మిలై ఎన్గిఱార్. ఇత్తాల్ – స్వయత్నత్తాలే అఱియ వొణ్ణాతతు, అయత్నత్తాలే అఱియలాయిరుక్కుమ్ అరుళ్ పెరియవర్కళుక్కు ఎన్ఱతాయ్త్తు.

ముప్పై ఆఱవ పాశురం :– గత పాశురంలో విలక్షణప్రమాణం అయిన దివ్యప్రబంధాల, విలక్షణ ప్రమాతలైన ఆళ్వార్ల వైభవాన్ని తెలియనివారు విడువతగిన వారని అనుగ్రహించడంద్వారా, వారి వైభవాన్ని తెలిసినవారే ఆదరించదగినవారని చెప్పి నట్లయింది. ఆవిధంగా ఆదరణీయులై ఉండేవారు శ్రీమన్నాథమునులు మొదలైన మన ఆచార్యులుతప్ప వేఱెవరైనా ఉన్నారా? అని (ఇందులో) అంటున్నారు. గత పాశురంలో ప్రస్తావింపబడ్డ వారు, ఈ పాశురంలో ప్రస్తావింపబడ్డవారు **"నిన్దిప్పార్", "వన్దిప్పార్"** (నిందుయలు, వందుయలు) వంటివారు.

(తెరుళుర్న్ద ఆళ్వార్కళ్ శీర్మై అఱివార్ ఆర్?) – "మయర్వఱ మది నలమ్ అరుళి" (తిరువాయ్–1–1–1) (భ్రాంతి, విప్రలంభాది దోషాలు లేని, భక్తిరూపాన్ని పొందిన జ్ఞానాన్ని అనుగ్రహించగా, దానిని) పొందడం అందఱికీ సమానం కాబట్టి, **"తెరుళుర్న్ద ఆళ్వార్కళ్"** అన్నది అందఱికీ నిరూపకంగా ఉన్నది – **"జ్ఞానానందమయ స్వాత్మా శేషో హి పరమాత్మనః"** (జ్ఞానాన్ని పొందిన దివ్యసూరులు) (తత్త్వత్రయం–10) (జ్ఞానానందమయుడైన ఆత్మ పరమాత్మకు శేషభూతుడు) (జ్ఞానానందస్వరూపుడైన ఆత్మ పరమాత్మకు శేషభూతుడుకదా) అనే రీతిలో అతని అనుగ్రహంతో **"ఉణర్వు ముయిరు ముడమ్బుమ్ మర్న్దుమలప్పిలనవుమ్ పళుదేయామ్ ఉణర్వై"** (తిరువాయ్–8–8–3) (సాంసారిక జ్ఞానం, ప్రాణం, శరీరం, ఇంతకంటే వేఱయిన లెక్కలేనన్ని, తత్త్వాలు – అన్నీ హేయాలు అనే జ్ఞానాన్ని) పొంది, **"ఉణర్ వెనుమ్ పెరుమ్ పదమ్ తెతిన్దు"** (పెరియతిరు–1–1–1) (తత్త్వజ్ఞానం అనే గొప్ప పదవిలో నిలచి, మంచిచెడ్డలను గ్రహించి) అని, **"మెయ్మ్మై మిక వుణర్న్దు"** (తిరుమాలై–38) (యథార్థమైన ఆత్మవస్తువు ఉండే తీరును తెలిపి) అని, **"తామరైయాళ్కేశ్వన్ ఒరువనైయే నోక్కు ముణర్వు"** (ముదల్తిరు–67) (శ్రియఃపతిని మాత్రమే లక్ష్యంగా కల్గినదే నిజమైన జ్ఞానం) అని, **"ఉణర్న్ద మెయ్ ఞానియర్"** (ఇరామానుశ–60) (జ్ఞానంయొక్క యథార్థతత్త్వాన్ని తెలిసినవారు) అని, **"జ్ఞానిన స్తత్త్వదర్శినః"** (గీత–4–34) (తత్త్వాన్ని దర్శించే జ్ఞానులు) అని, చెప్పే రీతిలో తత్త్వయాథాత్మ్యాన్ని దర్శించినవారై, అందుచేత **"జ్ఞానీ త్వాత్మైవ మే మతమ్"** (గీత–7–18) (జ్ఞాని అయితే నాకు ఆత్మయే) అని, **"అఱివారయిరానాయ్"** (తిరువాయ్–7–9–8) (జ్ఞానులను ప్రాణంగా కలవాడు) అని చెప్పే రీతిలో భగవానునకు ధారకులై, జ్ఞానులలో అగ్రేసరులై ఉండేవారు. మిగిలిన వారు అందఱూ అర్థకామాలచేత ప్రభావితులై, పిచ్చివారివలె **"ఇరుళ్ తరు మాఞాలమ్"** (తిరువాయ్–10–6–1) (అజ్ఞానాన్ని కల్గించే విశాలమైన భూమి) లో అజ్ఞానాన్ని పొంది తిరుగుతూ ఉండగా, వీరు **"మరుళిల్ వణ్ శడకోపన్"** (తిరువాయ్–2–10–11) (అజ్ఞానం లేని శరకోపులు) అనే రీతిలో అజ్ఞానగంధం ఏమాత్రం లేనివారై, ఆ జ్ఞానఫలంగా **"ఒళిక్కొణ్డు"** (తిరువాయ్–2–3–10) (ప్రకాశాన్ని పొంది) మోక్షాన్ని అన్వేషించి పరమపదాన్ని పొందినవారై ఉంటారు. జ్ఞాతవ్యం అయిన అర్థపంచకజ్ఞానం అతిశయించికదా వీరి విషయంలో ఉంటుంది. **"తెరుళుర్న్ద"** – అంటే ఆ అర్థపంచక జ్ఞానంలో నిష్ఠను కల్గి ఉండడం. ఈ విధంగా – **"నాట్టారోడియల్ ఒళిన్దు నారణనై నణ్ణి"** (తిరువాయ్–10–6–2) (లోకులతోడి స్వభావాన్ని విడచి నారాయణుని ఆశ్రయించి) ఉండేవారు. ఆళ్వార్ల **"శీర్మై"** (గొప్పదనం) అంటే – ఆత్మజ్ఞానాన్ని చేజిక్కించుకొన్నవారికంటే

"పర్వతపరమాణువోట్టై వాశి" (పర్వతానికి, పరమాణువుకు మధ్యఉండే తారతమ్యాన్ని) కలవారై, విలక్షణం అయిన జన్మ – వృత్త – జ్ఞానాలను కలిగినవారై ఉండే వైభవం. అంటే – **"ఆళ్వార్ కళైగ్రమ్"** అనే చోట చెప్పిన ప్రభావం. **"శీర్మై"**– అంటే గొప్పతనం. **"తిరుమంత్రత్తినుడైయ శీర్మైక్కు పోరుమ్బడి"** (ముముక్షుప్పడి) (అష్టాక్షరి యొక్క గౌరవానికి తగినట్లుగా) అనేచోట గౌరవం అనేకదా చెప్పబడింది. **"ఇదుక్కు మూలమ్"** అని ప్రారంభించి, **"పట్టపోతెళు పోదతియాతిరుంద ప్రభావమ్"** (ఆచార్య హృదయమ్) అని నాయనార్‌కూడా అను గ్రహించారు కదా! **"విణ్ణులారిలుమ్ శీరియర్"** (తిరువిరు–79) (నిత్యసూరులకంటే గొప్పవారు) అని చెప్పే రీతిలోకదా వీరి గౌరవం ఉంటుంది. లేక, **"తెరుళుగ్ర వాళ్వార్‌కళ్ శీర్మై"** అంటే– **"తెరుళుగ్రిరుక్కై"** యే వీరికి **"శీర్మై"**– గొప్పతనం అనికూడా చెప్పవచ్చు. ఇటువంటి వీరి ప్రభావాన్ని తాము అనుగ్రహించేవారు తప్ప ఎవరు దానిని తెలిసినవారు? అని అంటున్నారు. **"ఆళ్వార్‌కళ్ శీర్మై అఱివార్ ఆర్"** అని మొట్టమొదట ప్రకృత్యాత్మవివేకాన్ని చేయలేనివారా వీరి జ్ఞానవైభవాన్ని తెలిసి, వారివరకు పోయి, వారి గౌరవాన్ని తెలియ బోయేవారు?

(అఱివార్ ఆర్)– దేహమే ఆత్మ – అనే అభిమానం కలవారు మొదలైన (భగవానునకు) ప్రతికూలురా – అనుకూలురైన ఆళ్వార్ల వైభవాన్ని తెలిసేవారు? అందువల్ల **అఱివార్ ఆర్**? (తెలిసినవారు ఎవరు) అని అంటూ దౌర్లభ్యం స్ఫురించేటట్లు అనుగ్రహిస్తున్నారు. అంతకు మించి, వారిచే నిర్మింపబడ్డవై, ప్రపత్తి అర్థాన్ని ప్రతిపాదించే–

(అరుళిచ్చెయలై అఱివార్ ఆర్) – వారి దివ్యసూక్తులైన దివ్యప్రబంధాలను వాటిలో ప్రతిపాదింపబడే అర్థాల గౌరవాన్ని తెలిసి, వాటిని నమ్మి అభ్యసించేవారెవరు? ఇక్కడ కూడా **"అరుళిచ్చెయలిన్ శీర్మై అఱివార్ ఆర్?"** అని చేర్చి అన్వయించాలి. పూర్వంకూడా **"ఆళ్వార్‌కళైగ్రమ్ అరుళిచ్చెయలైగ్రమ్"** (34) అని కదా అనుగ్రహించారు. **"తెరుళ్ కొళ్ళ చ్చొన్న ఓరాయిరమ్"** (తిరువాయ్–2–10–11) (తత్త్వజ్ఞానం కలిగేటట్లుగా చెప్పిన అద్వితీయమైన వేయి పాశురాలు) మొదలైనవాని తారతమ్యాన్ని తెలిసి, ఆదరించేటపుడు, ఆళ్వార్ల అనుగ్రహాన్ని పొందినవారుకావద్దా! తమ స్వాతంత్ర్యాదులకు అనుగుణం అయిన ఆనందాన్ని కల్గించే వచనాలను ఆదరించేవారు **"పాలోడముతెన్ఱ ఆయిరమ్"** (తిరువాయ్–8–6–11) (పాలతో కూడిన అమృతం అనేటట్లుండే వేయిపాశురాలు) అని, **"తొణ్డర్‌క్కముదు"** (తిరువాయ్–9–4–9) (దాసులకు అమృతం) అని, **"శెఞ్చొలాలెడుత్త దెయ్వ నన్మాలై"** (తిరువాయ్–8–1–11) (అందమైన వాక్కులతో కూర్చిన దైవమాలిక) అని చెప్పే రీతిలో నిరతిశయభోగ్యాలైన దివ్యప్రబంధాలను **"పత్తరాకకూడుమ్ పయిలుమిన్"** (తిరువాయ్–3–6–11) (భక్తులు కావచ్చును. అభ్యసించండి), **"ఉఱియ

తొణ్డరాక్కుమ్" (తిరువాయ్–6–9–11) (అనన్య శేషత్వాన్ని కలవానిగా చేస్తుంది). అని వీనిని స్వరూపలాభానికి అనుగుణంగా తెలిసికొని ఆదరిస్తారా? అందఱి ఆళ్వార్ల ప్రబంధాల అర్థాలనుకూడా తెలిసి, వివరించేవారు వీరే. ఇక, ఈ వైభవాన్ని చక్కగా తెలిసినవారు ఎవరు? అంటే,

(అరుళ్ పెఱ్ఱనాదముని ముదలాన నమ్ దేశికరైయల్లాల్) వారు **"అరుళ్ మాఱన్"** (దయను నిరూపకంగా గల మాఱన్) అనుగ్రహాన్ని పొందిన శ్రీమన్నాథమునులనుండి కొనసాగే అచార్యపదంలో ఆళ్వార్ల శ్రీసూక్తులను ఆదరించేవారే! **"నాథం పంకజనేత్ర"** (భగవద్విషయం–తనియన్) అని ప్రారంభించి, **"దేవాధిపాన్"** అన్నంతవరకు తెలుపబడ్డ ఆచార్యులు. **"తేవప్పెరుమాళ్ కైక్కొణ్డరుళుమ్ తిరుమలైయాళ్వార్"** (భగవద్విషయం శాఱ్ఱు త్తనియన్) (నాలూరాచ్చాన్‌పిళ్లైచేత అనుగ్రహింపబడ్డ శ్రీశైలేశులు) కదా వీరి ఆచార్యులు. వీరిని **"నమ్ దేశికరై"** అనడం – వీరే తమకు నాథులని తలచే తమ ప్రతిపత్తి విశేషంచేత.

(అరుళ్ పెఱ్ఱ నాదముని) ఆళ్వార్ల అనుగ్రహంకాని, దానికి మూలం అయిన **"మన్ననార్"** (ఆళ్వార్ తిరునగరిలోని భగవానుని) యొక్క అనుగ్రహంకాని పొందినవారని చెప్పవచ్చు. ఈ విధంగా భగవద్భాగవత కృపకు లక్ష్యం అయినవారేకదా **"ఆళ్వార్‌కళ్ శీర్మై"** (ఆళ్వార్ల వైభవాన్ని), **"అరుళిచ్చెయల్ శీర్మై"** (దివ్యప్రబంధాల వైభవాన్ని) తెలిసినవారు! మిగిలినవారికి దానిని తెలియతరమా!

(పేతై మనమే! ఉణ్ణో పేశు) – మూఢమనస్సా! ఈ విధంగా చతురులైన వీరికంటే వేఱెవ్వరైనా ఉన్నారా! చెప్పి చూడు. ఈ అర్థం నిజం కాదా – అని భావం. అందువల్ల వీరికంటే ఇంకొకరు ఉన్నారని మనస్సులో తెలిసేటట్లు ఎవరూ లేరు – అని అంటున్నారు. ఇందువల్ల, స్వప్రయత్నంచేత తెలియడానికి సాధ్యం కాదు; అనుగ్రహం పొందినవారికి అయత్నంగానే తెలియడం సాధ్యం అవుతుంది – అని అన్నట్లయింది.

37. ఓరాణ్ వళ్ళియా యుపదేశిత్తార్ మున్నోర్
ఏరారెతిరాశరిన్నరుళాల్– పారులకిల్
ఆశైయుడైయోర్‌క్కెల్లా మారియర్‌కాళ్ కూఱు మెన్ఱు
పేశి వరమ్బఱుత్తార్ పిన్

ఓర్ ఆణ్ వళ్ళియాయ్ = ఒక్కొక్క మహాపురుషుల మార్గంగా, (ఒక మహాపురుషుడు వేఱొక మహానుభావునకు అందివ్వడమనే పద్ధతిగా) మున్నోర్= పూర్వం ఉన్న ఆచార్యులు, ఉపదేశిత్తార్ = ఉపదేశిస్తూ వచ్చారు, పిన్ =తరువాత, ఏర్ ఆర్ = అందం నిండిన,

ఎతిరాశర్ = యతులకు ప్రభువైన భగవద్రామానుజుల, ఇన్ అరుళాల్= (తమ) మధురమైన (నిర్హేతుకం అయిన)కృపతో, అరియర్కాళ్ = ఓ ఆచార్యులారా!, పార్ ఉలకిల్ = భూలోకంలోని, ఆశై ఉడైయోర్క్కెల్లామ్ = ఈ అర్థంలో ఆశను కలవారికి అందఱికీ, కూఱుమ్ = చెప్పండి, ఎన్ఱు పేశి = అని పల్కి, వరమ్బు = పరిమితిని, అఱుత్తార్ = ఛేదించారు.

ఏకైకపూరుషసురక్షితవంశరీత్యా గుప్తా ప్రపత్తిపదవీ గురుభిః పురాణైః ।
రామానుజ స్తు పరయా దయయా దయాళు స్సీమా మిమా మతియయౌ జగతాం హితాయ॥ 37

ముప్పత్తేళామ్ పాట్టు :- ఇని, శ్రీమన్నాథమునికళ్ తొడక్కమానారాలే అఱిన్దు ఆదరిక్కప్పడుమతాన అరుళిచ్చెయలిల్ తాత్పర్యమాన ప్రపత్త్యర్థమానతు "ఓరాణ్ వళి యాయ్" నడన్దు శెల్ల, అత్తై ఎమ్బెరుమానార్ తమ్ముడైయ నిరవధికకృపైయాలే పేశి వరమ్బుఱుత్తు పెరు వళియాక్కి నడత్తి అరుళినపడియై అరుళిచ్చెయ్కిఱార్.

(ఓరాణ్ వళియాయ్ ఉపతేశిత్తార్) ఎన్ఱు తొడఙ్గి. ప్రపత్త్యర్థమెన్న, తిరువాయ్ మొళియినుడైయ అర్థ మెన్న - భేద మిల్లామైయాలే తిరువాయ్మొళియై ప్రవర్త్తిప్పిప్పారాక ప్రపత్త్యర్థత్తై మున్దఱ అరుళిచ్చెయ్తపడి శొల్లుకిఱతు. "ద్వయార్థం దీర్ఘశరణాగతి ఎన్ఱతు సారసంగ్రహత్తిలే" ఎన్ఱిపోలే అరుళిచ్చెయ్తతు. ద్వయత్తైయుమ్, తిరువాయ్మొళియైయుమ్ యావన్ ఒరువన్ ఉపదేశిక్కిఱాన్ అవనుక్కిపోలే ఆచార్యత్వపూర్తియుళ్ళదెన్ఱు అరుళిచ్చెయ్వర్. పెరియముతలియార్క్కు "సమస్తరాజ ద్వయ మాహ యస్య" ఎన్ఱు ద్వయపూర్వకమాయిపోలే ఆళ్వార్ తిరువాయ్మొళిముతలాన ప్రబన్ధఙ్గళై ప్రసాదిత్త రుళినతుమ్. అప్పడియే, ఉభయత్తైయుమ్ వర్ధిప్పిత్తరుళినారిపోలే ఎమ్బెరుమానార్. ఆకైయాల్, ఇత్తై మున్దఱ ప్రవర్తిప్పిత్తరుళినార్. ద్వయాధికారి ఆకైకళాన పిన్బిపోలే తిరువాయ్ మొళియై అధికరిత్తు పోరువతు.

(ఓరాణ్ వళియాయ్) ఓరొరు మహాపురుషర్కళై క్కుఱిత్తు ఉపదేశిత్తిపోలే మున్బుళ్ళార్ ఇన్ద మార్గత్తై నడత్తిప్పోన్దతు. (మున్నోర్) అవర్కళ్తాన్ ఎమ్బెరుమానార్క్కు అవ్వరుకుణ్డాన అరుళ్ పెఱ్ఱ నాథముని ముతలాన ఆచార్యర్కళ్. అవర్కళ్తామ్ అర్థగౌరవత్తై పార్త్తిపోలే మత్తైత్తుపదేశిత్తు రక్షిత్తు వన్దతు. నమ్బితాముమ్ శూళరవు కొణ్డిపోలే ఇవర్క్కు ఇవ్వర్థత్తై ఉపదేశిత్తరుళినార్.

(ఏరార్ ఎతిరాశరిన్న రుళాల్) అప్పడి అన్ఱిక్కే, యతికళుక్కు నాథరాయిరుక్కిఱ ఎమ్బెరుమానార్ అర్థత్తిన్ శీర్మైయై ప్పారాతే ఇవర్కళనర్థత్తైయే పార్త్తు, అనుగ్రహైక శీలమాన అరుళాలేయాయ్త్తు ఇప్పడి వెళియిట్టతు.

(ఏరారెతిరాశర్) అతావతు-"రూప మేవాస్యైతన్మహిమానం వ్యాచష్టే", ఎన్ఱుమ్ "ఏరారుమ్ శెయ్య వడివు" ఎన్ఱ ఙ్ఞొల్లుమ్బడియాన తమ్ముడైయ దివ్యమఙ్గళ విగ్రహత్తిల్ ప్రకాశిక్కిఱ సౌన్దర్యపూర్తియాలే సర్వస్వైయుమ్ వశీకరిక్కుమ్బడియాన ఎమ్బెరుమానార్ సంసారికళ్ దుర్గతి కణ్డు పొరుక్కమాట్టాతే తమ్ముడైయ నిర్హేతుకకృపైయాలే యాయ్త్తు ఇప్పడి ఉపదేశిత్తరుళిన్ఱార్. ఇవర్తామ్ రూపగుణత్తాలుమ్, ఆత్మగుణత్తాలు మాయ్త్తు జగత్తై త్తిరుత్తి రక్షిత్తు పోన్దతు. ఇతుతాన్ ఆర్ అధికారికళాక ఎన్ఱిల్. (పారులకిల్ ఆశైయుడైయోర్క్కెల్లామ్) ఇన్ద భూమియిలే ఇరున్దతే కుడియాక ఆశాలేశముడైయవర్ కళుక్కెల్లామ్.

(ఆశై యుడైయోర్) "నిధి యుడైయోర్" ఎన్నుమాప్పోలే."పత్తుడై యడియవర్" ఎన్నక్కడవతిఱే. పారులకిల్ ఆశైయుడైయోర్తాన్ అఱితాయిఱే ఇరుప్పతు. ఆకైయాల్ అవర్కళుడైయ జన్మవృత్తజ్ఞానఙ్గళాలుణ్డాన ఉత్కర్షాపకర్షఙ్గళ్ పారాతే అభిముఖ్యసూచక మాన రుచియైయే పార్త్తు నానుఙ్గళుక్కుచ్చొన్న పరమార్థత్తై నీఙ్గళ్ అవర్కళుక్కు చ్చొల్లుఙ్గోళ్. "మన్ఱొట్టిలై శురుఙ్గ చ్చొన్ఱోమ్ మానిలత్తెవ్వుయిర్క్కుమ్" ఎన్నుమవరుడైయ అడి పణిన్ద ఆకారత్తాలే "పారులకిల్ ఆశైయుడైయోర్క్కెల్లామ్" ఎన్ఱరుళిచ్చెయ్కిఱతు.

(ఆరియర్కాళ్) "కార్యఙ్కరుణ మార్యేణ" ఎన్గిఱపడియే నీఙ్గళుమ్ కేవలకృపైయాలే ఉపదేశిత్తు పోరుఙ్గోళ్. తా మిన్నరుళాలేయిఱే పేశి వరమ్బుఱుక్కిఱతు. అప్పడియే అవర్కళైయు ముపదేశిక్కుమ్బడి అరుళిచ్చెయ్కిఱార్. తెళ్ళాళ్వార్ తిరుమున్బే తమ్ముపదేశమ్పెఱ్ఱిరుక్కుమవర్కళ్ ఎల్లారైయుమ్ పార్త్తు "నమ్మైప్పోలే నీఙ్గళుమ్ ఆశాలేశమాత్రత్తైయే పఱ్ఱాశాక క్కొణ్డు సర్వర్క్కుమ్ ముపదేశియుఙ్గో"శెన్ఱు తడై విడుకిఱార్. అన్ఱిక్కే, "ఆరియర్కాళ్" ఎన్ఱు ఆచార్యపదస్థరాక తామభిమానిత్తరుళిన ఆళ్వాన్ ముతలాన ఎళుపత్తు నాలు ముతలికళైయాకవుమామ్. ఇత్తాల్, ఒరు పెరుమ తిప్పనాన ఆచార్యనుడనే కేట్టారడైయ ఉపదేష్టాక్కళాకవుమ్, శ్రద్ధైయై యుడైయవర్కళ్ ఉపదేశ్యరాకవుమ్ కడవర్కళ్ ఎన్నుమర్థఙ్ఞొల్లిన్ఱార్.

(ఆరియర్కాళ్ కూఱు మెన్ఱు పేశి వరమ్బుత్తార్ పిన్) మున్బుళ్ళార్ ఇత్తై, "ఇదం తే నాతపస్కాయ" ఇత్యాదిప్పడియే ఒరువర్క్కు ముపదేశియాతే ఉజ్జళళవుకళిలే అనుసన్ధిత్తు పోరుఙ్గోశెన్ఱు మత్తైత్తుప్పోన్దార్కళ్. పిన్బు, ఇవర్ పరసమృద్ధ్యైకపరతైయాలే ఇత్తై ప్రసిద్ధమామ్బడి శొల్లుఙ్గోశెన్ఱు ముక్తకణ్ఠమాక అరుళిచ్చెయ్కిఱార్.

(మున్నోర్ వరమ్బుఱుత్తార్ పిన్) మున్బు ముతలికళాలే కట్టిన వరమ్బై పెరుమాళ్ అదైత్తుదైత్తాప్పోలే ఇవరు మవర్కళాలే కట్టిన మర్యాదైయైయుమ్ అమర్యాద

మాకప్పణ్ణియరుళినార్. మర్యాదాస్థాపకరిఱే ఇప్పడి శెయ్తతు. "రామానుజస్య కరుణా వరుణాలయస్య" ఎన్ను మిప్పడియాన కృపైక్కడల్ కరై యఴ్వియ పెరుకినపడి. అతావతు– ఓరడిప్పాడా ఇరుక్కిఱ వఴ్వికళై పెరువఴ్వియాక్కి నడత్తుమ్ రాజాక్కళైప్పోలే, "ఓరాణ్ వఴ్వియాయ్" నడన్ద వఴ్విప్పాట్టై యతిరాజరాన ఇవరుమ్ తమ్ముడైయ ఇన్నరుళాలే "ఆశైయుడైయోర్కెల్లా ఙ్మాఱు" మెన్ఱు పెరువఴ్వియాక్కి త్తుడై అఱుమ్బడి నడత్తియరుళినార్. "శ్రీమాన్ రాజపథం చకార దయయా రామానుజార్యో మునిః" ఎన్నక్కడవతిఱే. తామ్ "రామానుజ పెరువఴ్వివెట్టి" ఎన్నుమ్బడి నడత్తినాప్పోలే యాయ్త్తు ఇతువుమ్. ఇవర్తామ్ "శ్రీవిష్ణులోకమణిమంటపమార్గదాయీ" యిఱే.

ముప్పై ఏడవ పాశురం : ఇక, శ్రీమన్నాథమునులు మొదలైనవారిచేత తెలిసి, ఆదరింపబడే ఆఴ్వార్ల శ్రీసూక్తుల తాత్పర్యం అయిన ప్రపత్తి అనే అర్థం – **"ఓరాణ్ వఴ్వియాయ్"** (ఒక మహాపురుషులు ఇంకొక మహాపురుషునకు ఉపదేశించే రీతిలో) గా ప్రవర్తిస్తూ ఉండగా, దానిని ఎమ్బెరుమానార్ తమ నిరవధికకృపతో పల్కి అవధిని ఛేదించి, కొత్త మార్గాన్ని నిర్మించి, నిరసించిన రీతినిగూర్చి (ఇందులో) అనుగ్రహిస్తున్నారు.

(ఓరాణ్ వఴ్వియాయ్) – అని ప్రారంభించి, ప్రపత్త్యర్థం కాని, తిరువాయ్ మొఴ్వియొక్క అర్థం కాని– వీటిలో భేదం లేనందువల్ల తిరువాయ్మొఴ్విని ప్రవర్తింపజేయ గోరి ముందుగా ప్రపత్త్యర్థాన్ని అనుగ్రహించిన తీరు చెప్పబడు తున్నది. **"ద్వయార్థం దీర్ఘశరణాగతి ఎన్ఱదు సారసంగ్రహత్తిలే"** (ద్వయార్థం దీర్ఘ శరణాగతి అనే తిరువాయ్ మొఴ్విలో తెలుపబడిందనే విషయం సారసంగ్రహమనే గ్రంథంలో వివరింపబడింది) (ముముక్షుప్పడి) అనికదా శ్రీపిళ్ళై లోకాచార్యులవారు అనుగ్రహించారు. **"ద్వయత్తైయుమ్, తిరువాయ్మొఴ్వియైయుమ్ యావన్ ఒరువనుక్కు ఉపదేశిక్కిఱాన్, అవనుక్కిఱే ఆచార్యత్వపూర్తి యుళ్ళదు"** (ద్వయాన్ని, తిరువాయ్మొఴ్విని ఎవరు ఉపదేశించారో వారికే ఆచార్యత్వ పూర్తి ఉన్నది) అని చెబుతారు. నాథమునులకు **"సమంత్రరాజద్వయ మాహ యస్య"** అని ద్వయంపూర్వకంగా కదా ఆఴ్వార్లు తిరువాయ్మొఴ్విమొదలైన ప్రబంధాలను ప్రసాదించి అనుగ్రహించారు. ఆ విధంగానే రెండిటినీ వర్ధిల్లజేసేవారు కదా! భగవద్రామానుజులు. అందువల్లనే దీనిని– (ప్రపత్తిని) ముందుగా ప్రవర్తింపజేస్తున్నారు. ద్వయాధికారులైన తరువాతకదా తిరువాయ్మొఴ్విని అధికరించడం.

(ఓరాణ్ వఴ్వియాయ్) – ఒక్కొక్క మహాపురుషులకు ఉపదేశించిన రీతిలో పూర్వులు ఈ మార్గాన్ని నిర్వహించారు. **(మున్నోర్)** – వారు (ఎవరంటే), – ఎమ్బెరుమానార్‌కు ముందున్న **"అరుళ్ పెఱ్ఱ నాదముని"** (ఆఴ్వార్ల కృపను పొందిన నాదమునులు)

మొదలైన ఆచార్యులు. వారు అర్థగౌరవాన్ని చూచికదా దాచి ఉపదేశించి, రక్షిస్తూ వచ్చారు. తిరుక్కోట్టియూర్ నమ్బికూడా ప్రమాణాన్ని చేయించుకొనికదా వీరికి ఈ అర్థాన్ని (ప్రపత్తిని) ఉపదేశించారు.

(ఏరార్ ఎతిరాశర్ ఇన్నరుళాల్) – ఆవిధంగా కాకుండా, యతులకు నాథులైఉండే ఎమ్బెరుమానార్ (ప్రపత్తి) అర్థంయొక్క గౌరవాన్ని చూడకుండా, వీరి (చేతనుల) అనర్థాన్నే చూచి, అనుగ్రహైకశీలం అయిన (తమ) దయతో ఈ విధంగా వ్యక్తంచేశారు.

(ఏరార్ ఎతిరాశార్)–అనగా – **"రూప మేవాస్యైతన్మహిమానం వ్యాచష్టే"** (అశ్వమేధే) (ఇతని రూపమే ఇతని మహిమను వివరిస్తున్నది) అని, **"ఏరారుమ్ శెయ్య వడివు"** (అందం నిండిన సుందరరూపం) అని చెప్పే రీతిలో తమ దివ్యమంగళ విగ్రహంలో ప్రకాశించే సౌందర్యపూర్తితో, అందఱినీ వశీకరించే ఎమ్బెరుమానార్ సంసారుల దుర్గతిని చూచి, సహించలేక, తమ నిర్హేతుకకృపతో ఈవిధంగా ఉపదేశించారు. వీరు రూపగుణాలతోను, ఆత్మగుణాలతోను జగత్తును రక్షిస్తూ వచ్చారు. ఈవిధంగా చేయడం ఎవరు అధికారులు కావడం కోసం? అని అంటే,

(పారులకిల్ ఆశైయుడైయోర్క్కెల్లామ్) ఈ భూమిలో ఉన్న వారందఱిలో ఆశాలేశం ఉన్నవారికి అందఱికీ. **(ఆశై యుడైయోర్)** – **"నిధిని కలవారు"** అన్నట్లు, **"పత్తుడై అడియవర్"** (తిరువాయ్–1–3–1) (భక్తిని కల దాసులు) అని అనదగినదికదా. భూలోకవాసులలో ఆశను కలవారు అరుదుగాకదా ఉంటారు! అందువల్ల వారి జన్మ–వృత్త – జ్ఞానాలవల్ల కలిగే ఉత్కర్ష – అపకర్షలను చూడకుండా, ఆభిముఖ్యసూచకం అయిన వారి అభిరుచినినే చూచి, నేను మీకు చెప్పిన పరమార్థాన్ని మీరు మీరు వారికి చెప్పండి. **''మన్ఱోర్ నిఱ్ఱలై శురుఙ్గ చ్చొన్నోమ్ మానిలత్తెవ్వుయిర్క్కుమ్''** (తిరువాయ్–9–1–7) (వేఱొక ఉపాయం ఏమీలేదు. ఈ లోకంలోని అందరికి సంగ్రహం చెప్పాము) అని పలికే వారి (ఆఴ్వార్ల) పాదాలను సేవించిన ఆకారంతో **"పారులకిల్ ఆశైయుడైయోర్క్కెల్లామ్"** (లోకంలో ఆశను కలవారికి అందఱికి) అని అనుగ్రహించారు.

(అరియర్కాళ్) – **"కార్యం కరుణ మార్యేణ"** (రామా–యుద్ధ–116–44) (సత్పురుషులు దయను చూపాలి) అన్నట్లు మీరుకూడా కేవలకృపతో ఉపదేశించండి. తాము **"ఇన్నరుళాల్"** (ఇంపైన కృపతో) కదా పల్కి అవధిని చేదించారు. ఆ విధంగానే వారికి కూడా ఉపదేశించండి – అని (రామానుజులు) అంటున్నారు.

(అరియర్కాళ్) – "అరియర్కాళ్" అని అంటూ అపుడు తమ సన్నిధిలో తెఱ్ఱాఴ్వాన్ ముందు తమ ఉపదేశాన్ని పొందినవారిని అందఱినీ చూచి – "మావలె

మీరుకూడా ఆశాలేశాన్నిమాత్రం ఆలంబనంగా చేసికొని, అందఱికీ ఉపదేశించండి"– అని అడ్డు తొలగిస్తున్నారు అనిభావం లేక, **"ఆరియర్కాళ్"** అని ఆచార్యపదంలో ఉన్నవారుగా తాము అభిమానించిన **"ఆళ్వాన్"** (కూరేశులు) మొదలైన దెబ్బైనాల్గుమంది పెద్దలను– అని కూడా కావచ్చు. దీనివల్ల ఒక గొప్ప గౌరవాన్ని కల ఆచార్యునివద్ద విన్నవారు అందఱూ ఉపదేష్టలు గాను, శ్రద్ధను కలవారు ఉపదేశింపతగినవారుగాను కాదగినవారనే అర్థం చెప్పబడింది.

(ఆరియర్కాళ్ కూఱు మెన్ఱు పేశి వరమ్బుఱుత్తార్పిన్) – పూర్వులు (రామానుజులకు ముందువారు) దీనిని **"ఇదం తే నాతపస్కాయ"** (గీత–18–67) (దీనిని తపస్సు చేయని వానికి నీవు ఉపదేశింపవద్దు) ఇత్యాదిగా ఎవరికీ ఉపదేశించకుండా మీవరకే అనుసంధిస్తూ ఉండండి– అని మఱుగుపఱచి ఉంచారు. తర్వాత వీరు (రామానుజులు) పర (భగవానుని) సమృద్ధిమాత్రమే ప్రధానంగా కలవారు కాబట్టి దీనిని ప్రసిద్ధం అయేటట్లు చెప్పండి – అని ముక్తకంఠంగా అనుగ్రహిస్తున్నారు.

(మున్నోర్ వరమ్బుఱుత్తార్ పిన్) – ముందు (పూర్వం) వానరులచేత చేతకట్టబడ్డ వారధిని శ్రీరాముడు వింటితో కూలగొట్టినట్లే, వీరుకూడా వారిచే కట్టిన మర్యాదను కూడా అమర్యాదగా చేశారు. మర్యాదాస్థాపకులుకదా (రామానుజులు) ఈవిధంగా చేస్తారు. **"రామానుజస్య కరుణావరుణాలయస్య"** (ఉపదేశరత్నమాల సంస్కృత వివరం) (కరుణాసముద్రులైన రామానుజులయొక్క) అనేటట్లుగా కృపాసముద్రం తీరం కూలే విధంగా ప్రవహించింది. అంటే – ఒక పాదానికి సరిపోయే చోటు గల్గినదిగా (సంకుచితంగా) ఉండే మార్గాలను విశాలమైన వీథులుగా చేసి నడిపించే ప్రభువులవలె **("ఓరాణ్ వళియాయ్")** నడచిన దారిని యతిరాజులైన వీరు కూడా తమ రమ్యమైన కృపతో "ఆశను కలవారికి అందఱికీ ఉపదేశించండి" అని పెద్ద దారిగాచేసి, అడ్డుతొలగేటట్లు చేసి నడపించారు. **"శ్రీమాన్ రాజపథం చకార దయయా రామానుజార్యో మునిః"** (కైంకర్య లక్ష్మిని కల రామానుజులు ప్రపత్తిమార్గాన్ని రాజమార్గం చేశారు) అని చెప్పబడుతున్నది కదా? తాము **"రామానుజప్పెరు వళి వెట్టి"** అనే రీతిలో నిర్వహించినట్లే అయినది ఇదికూడా. వీరుకూడా **"శ్రీవిష్ణులోకమణిమంటపమార్గదాయి"** (శ్రీ విష్ణులోకం లోని తిరుమామణి మంటపానికి దారిచూపేవారు) (రామానుజ స్తుతిముక్తకం) కదా!

38. ఎమ్బెరుమానార్ దరిశనమెన్ఱే యిదుక్కు
నమ్బెరుమాళ్ పేరిట్టు నాట్టివైత్తార్– అమ్బువియోర్
ఇన్ద త్తిరిశనత్తై ఎమ్బెరుమానార్ వళర్త్త
అన్ద చ్చెయలతికైక్కా

ఇన్ద త్తిరిశనత్తై = ఈ సిద్ధాంతాన్ని, ఎమ్బెరుమానార్ వళర్త్త= ఎమ్బెరుమానార్ వృద్ధి చేస్తూ వచ్చిన, అన్ద చ్చెయలై = ఆ కృత్యాన్ని, అమ్ = (భగవద్రామానుజుల కృపకు విషయమై) అందంగా ఉండే, పువియోర్ = భూమిలో ఉన్నవారు, అఱికైక్కా = తెలిసికోవడం కోసం, నమ్బెరుమాళ్ = శ్రీరంగనాథుడు, ఇదుక్కు = ఈ సిద్ధాంతానికి, ఎమ్బెరుమానార్ తరిశన మెన్ఱే = భగవద్రామానుజుల సిద్ధాంతం అనే, పేరిట్టు = తిరునామాన్ని పెట్టి, నాట్టివైత్తార్ = స్థాపించారు.

అస్యోచితాం పరమవైదికదర్శనస్య రామానుజార్యరచితోపకృతిం కృతజ్ఞః ।
రఙ్గేశ్వరః ప్రథయితుం రచయాఞ్చకార రామానుజస్య మత మిత్యభిధాన మస్య॥ 38

ముప్పత్తెట్టామ్ పాట్టు :– ప్రపత్తిమార్గత్తై ప్రవర్తిప్పిత్తరుళియుమ్, తద్రక్షణార్థమాక శ్రీభాష్యాదికళై ప్పణ్ణియరుళియుమ్, అత్తలే నిరపాయమాన ఇద్దర్శనత్తై ఎమ్బెరుమానార్ వర్ధిప్పిత్తమైయుమ్ సర్వరుమ్ అఱియుమ్బడి నమ్బెరుమాళ్ అవరుడైయ దరిశన మెన్ఱభిధాన మాక్కి స్థాపిత్తపడియై అరుళిచ్చెయ్కిఱార్.

(ఎమ్బెరుమానార్ దరిశనమ్) ఎన్ఱు తొడఙ్గి. నాథయామునర్కళుమ్ దర్శనప్రవర్తక రాయిరుక్క, ఇవరుడైయ పరస మృద్ధ్యైక ప్రయోజనత్తైయే ప్పార్త్తు "ఎమ్బెరుమానార్ దరిశన మెన్ఱా"య్త్తు నమ్బెరుమాళ్ నామనిర్దేశమ్పణ్ణి స్థాపిత్తరుళినపడి. "మర్యాదానాం చ లోకస్య కర్తా కారయితా చ సః" ఎన్నుక్కుడవతిఱే. అతావతు – తిరుక్కోట్టియూర్ నమ్బిపాడే పలకాల్ నడన్దు, పెత్త పరమార్థత్తై తమ్మై అళియమాఱి భూరిదానమ్పణ్ణి మీణ్డెళున్దరుళిన అనన్తరమ్, "నమక్కావారై నామే తేడిక్కొట్లవోమ్" ఎన్ఱు అతుక్కు విషయమాన ఇవరై నమ్బెరుమాళ్ మికవుమ్ విశేషాభిధానమ్పణ్ణి యరుళి, "ఇన్ఱు తొడఙ్గి ఎమ్బెరుమానార్ దరిశనమ్ ఎన్ఱుజ్గోళ్" ఎన్ఱు జగత్తిలే ప్రతిష్ఠిప్పిత్తరుళినార్– ఎన్నై. అన్దిక్కే, "నాట్టివిత్తార్" ఎన్ఱు పాశమానపోతు, ఇవర్ ఆజ్ఞాతిలఙ్ఘనమ్పణ్ణి అమర్యాదమాక ప్రపత్తిప్రదానమ్ పణ్ణిన ప్రభావత్తై క్కణ్డు తిరుక్కోట్టియూర్ నమ్బియుమ్ అప్పడియే "ఎమ్బెరుమానార్" ఎన్ఱు తిరునామమ్ శాత్తి, "ఇన్ఱు ముదల్ ఎమ్బెరుమానార్ దరిశనమ్ ఎన్ఱుజ్గోళ్" ఎన్ఱరుళిచ్చెయ్తు ఆదరిత్తుప్పోరుకైయాలే, అన్ద నమ్బియుడనే ఇత్తై వెళియుడుమ్బడి అరుళిచ్చెయ్త నమ్బెరుమాళ్ తామే తద్వారా ఇత్తై స్థాపిత్తరుళినార్– ఎన్నవుమామ్. ఇవర్తామ్. "ఆళు మాళార్" ఎన్గిఱవనుడైయ తనిమైయై తీర్క్కిక్కుమ్, సంసారికళ్ తనిమైయై తీర్క్కిక్కుమిఱే ఇప్పడి ఉపదేశిత్తుప్పోన్దతు. ఇప్పడి నమ్బెరుమాళ్ దర్శనస్థాపనమ్ పణ్ణుకైక్కడి ఎన్? ఎన్నిల్.

(అమ్బువియోర్ ఇన్ద్దరిశనత్తై ఎమ్బెరుమానార్ వళర్త్త అన్దచ్చెయలతికైక్కా) ఎన్గిఱార్. ఎమ్బెరుమానార్ అభిమానవిశేషత్తాలే అళకియాతా యిరుక్కిఱ భూమి యిలుణ్డానవర్కళెల్లామ్ పరమవైదికముమాయ్, అతఏవ నిరవద్యముమాన ఇన్ద ద్దర్శనత్తై.

(ఎమ్బెరుమానార్ వళర్త్త) తమ్ముపదేశముఖత్తాలే వర్ధిప్పిత్తుకొండు పోన్న అన్ద చ్చెయల్ అఱిక్కైక్కాక. అన్ద చ్చెయలై అమ్బువియోరఱిన్దు ఉజ్జీవిక్కైక్కాక. అతావతు – అవర్ జగదుపకారమాక చ్చెయ్‌త అన్ద కృత్యత్తై జగత్తిలుణ్డానవర్‌కళెల్లారుమ్, అఱిన్దు ఉజ్జీవిక్కుమ్బుడి. నమ్బెరుమాళ్ పేరిట్టు నాట్టివైత్తార్ ఎన్గై. ఇత్తాల్– ఇవరువైయ దర్శనప్రవర్తకత్వమ్ ప్రపత్తిశాస్త్రముఖేన – ఎన్నుమతు ప్రసిద్ధమాక స్థాపిక్కప్పట్టతాయ్‌త్తు.

ముప్పై ఎనిమిదవ పాశురం : ప్రపత్తిమార్గాన్ని ప్రవర్తింపజేసి, దాని రక్షణకోసం శ్రీభాష్యాదులను రచించి, దానివల్ల నిరపాయం అయిన ఈ దర్శనాన్ని శ్రీరామానుజులు దర్శింపజేయడాన్ని అందఱూ తెలిసేటట్లుగా శ్రీరంగనాథుడు రామానుజదర్శనమని పేరు పెట్టి స్థాపించిన ప్రకారాన్ని (ఇందులో వరవరమునులు) అనుగ్రహిస్తున్నారు–

(ఎమ్బెరుమానార్ దరిశనమ్) – అని ప్రారంభించి. నాథయామునులుకూడా దర్శనప్రవర్తకులై ఉండగా, వీరి పరసమృద్ధ్యైకప్రయోజనాన్నే చూచి, **"ఎమ్బెరుమానార్ దరిశనమ్"** అనే శ్రీరంగనాథుడు నామనిర్దేశాన్ని చేసి స్థాపించాడు. **"మర్యాదానాం చ కర్తా కారయితా చ సః"** (రామా–సుందర–35–11) (మర్యాదల– కట్టడుల కర్త, వాటిని అనుసరింపజేసేవాడు ఆ శ్రీరాముడే) అని చెప్పబడుతున్నదికదా! అంటే తిరుక్కోట్టియూర్ నమ్బి దగ్గరకు పలు మార్లు పోయి, తాము పొందిన పరమార్థాన్ని తమకు హాని కల్గినా సిద్ధపడి, భూరిదానాన్ని చేసి, తిరిగి వచ్చిన తరువాత, **"మాకు కావలసినవారిని మేమే వెదకికొంటాము"** అని, దానికి తగిన వీరికి (రామానుజులకు) నమ్బెరుమాళ్, మిక్కిలి విశిష్టమైన **"ఎమ్బెరుమానార్"** అనే పేరును పెట్టి, "ఈనాటినుండి **"ఎమ్బెరుమానార్ దరిశనమ్"** అని అనండి" అని లోకంలో స్థాపించాడని భావం. లేక, **"నాట్టివిత్తార్"** అనే పాఠం అయినపుడు – వీరు (శ్రీరామానుజులు) తమ ఆజ్ఞను మీరి, అమర్యాదంగా (ఏ అవధిలేకుండా) ప్రపత్తి ప్రదానాన్ని చేసిన ప్రభావాన్ని చూచి తిరుక్కోట్టియూర్‌నమ్బికూడా ఆ రీతిలోనే **"ఎమ్బెరుమానార్"** అనే తిరునామాన్ని పెట్టి, ఇకనుండి **"ఎమ్బెరుమానార్ దరిశనమ్"** అని అనండి అని పల్కి, ఆదరించినందువల్ల ఆ నంబిద్వారా ఇది వ్యక్తం అయేటట్లు చేసిన శ్రీరంగనాథుడే తాను ఈవిధంగా దీనిని స్థాపించారనికూడా కావచ్చు. వీరుకూడా **"ఆళు మాళార్"** అనే వానియొక్క (భగవానునియొక్క) ఒంటరితనాన్ని తీర్చడం కోసమూ, సంసారుల ఒంటరితనాన్ని తీర్చడం కోసమూకదా ఈవిధంగా ఉపదేశించారు. ఈవిధంగా శ్రీరంగనాథుడు దర్శనస్థాపనాన్ని చేయడానికి కారణ మేమి? అని అంటే,

(అమ్బువియోర్ ఇన్న ద్దరిశనత్తై ఎమ్బెరుమానార్ వళర్త్త అన్ద చ్చెయల్ అఱిక్కైక్కా)– అని అంటున్నారు. ఎమ్బెరుమానార్ అభిమాన విశేషంచేత అందంగా ఉండే భూమిలోని ఉన్నవారందఱూ పరమవైదికమై, అందువల్లనే నిరవద్యమైన ఈ దర్శనాన్ని –

(ఎమ్బెరుమానార్ వళర్త్త) (రామానుజులు) – తమ ఉపదేశంలో వర్ధిల్లజేస్తూ పోయిన ఆ సంగతిని తెలియడంకోసం. ఆ కార్యాన్ని అందమైన భూమిలో ఉన్నవారు తెలిసి ఉజ్జీవించడంకోసం. అంటే – వారు లోకోపకారకంగా చేస్తూ వచ్చిన కృత్యాన్ని లోకంలో ఉన్నవారు అందఱూ తెలిసి ఉజ్జీవించడంకోసం.

(నమ్బెరుమాళ్ పేరిట్టు నాట్టివైత్తార్) – అని భావం. ఇందువల్ల వీరి (శ్రీరామానుజులు) దర్శన ప్రవర్తకత్వం ప్రపత్తిశాస్త్రంద్వారా – అనే విషయం ప్రసిద్ధంగా స్థాపింపబడినది అయింది.

39. పిళ్ళాన్ నఞ్జీయర్ పెరియవాచ్చాన్‌పిళ్ళై
తెళ్ళార్ వడక్కుత్తిరువీది – ప్పిళ్ళై
మణవాళయోకి తిరువాయ్‌మొ॒ళియై క్కాత్త
కుణవాళరెన్ఱు నెఞ్జే! కూఱు

పిళ్ళాన్ = తిరుక్కురుకైప్పిరాన్ పిళ్ళాన్, నఞ్జీయర్ = నఞ్జీయర్, పెరియవాచ్చాన్ పిళ్ళై = అభయప్రదరాజులనబడే పెరియవాచ్చాన్ పిళ్ళై (శ్రీకృష్ణసూరి), తెళ్ ఆర్= జ్ఞానాధికులైన, వడక్కు త్తిరువీది ప్పిళ్ళై = శ్రీకృష్ణపాదులు, మణవాళ యోకి= అ॒ళకియ మణవాళచ్చీయర్, (అనే వీరు), తిరువాయ్‌మొ॒ళియై = తిరువాయ్‌మొ॒ళి అనే దివ్యప్రబంధాన్ని, కాత్త = (వ్యాఖ్యానించి), రక్షించిన, కుణవాళర్ ఎన్ఱు = గుణవంతులు అని, నెఞ్జే = ఓ మనసా!, కూఱు= చెప్పు.

చన్ద్రో యతీన్ద్రజలధేః కురుకాధిపార్యః శ్రీమాధవో ముని రుభా వపి కృష్ణసూరీ।
యోగీన్ద్రసున్దరవరో హి సహస్రగాథావ్యాఖ్యాం వ్యధు ర్హృదయ! తా ననిశం భజేథాఃll 39

ముప్పత్తొన్ఱతామ్ పాట్టు:– ఇని, ద్వయార్థమాన తిరువాయ్‌మొ॒ళియై "ఈట్ట ముతల్ తాయ్ శడకోపన్ మొయ్‌మ్బాల్ వళర్త్త ఇతత్తాయ్ ఇరామానుశన్" ఎన్ఱుమ్బడి ఇత్తై వర్ధిప్పిత్తు క్కొణ్డు పోన్దవరాకైయాలే తత్ప్రసాదమడియాక తదభిప్రాయమాన అర్థఙ్గళాలే అరుళిచ్చెయలిల్ సారమాన తిరువాయ్‌మొ॒ళియై వ్యాఖ్యాననిర్మాణముఖేన రక్షిత్తుప్పోన్దవర్ కళ్ పిళ్ళాన్ ముతలాన ఆచార్యర్‌కళ్ ఎన్గిఱార్.

(పిళ్ళాన్) ఎన్ఱ తొడఙ్గి. "పిళ్ళానాకిఱార్– తిరుక్కోట్టియూర్‌నమ్బి శెయ్‌తరుళిన మహోపకారత్తై అనుసన్ధిత్తు, అతిల్ కృతజ్ఞరా యిరుక్కుమ్ ఎమ్బెరుమానారాలే పుత్రాభిమానమ్ పణ్ణప్పట్టు, తిరుక్కురుకైప్పిరాన్ పిళ్ళా నెన్ఱ తిరునామమ్ శాత్త, ఇప్పడి నమ్బి తన్నామమాన ఏ॒న్ఱత్తై యుడైయరాయ్, అత్తాలే అల్లాతార్‌క్కు అవరోపాతి

ఇద్దేశ్యరాయ్, అవరిదత్తిలే అఖిలవేదాన్తతాత్పర్యజ్ఞళైయుమ్ అధికరిత్తు సకలశాస్త్రవిత్తమరాయ్, సంస్కృత – ద్రావిదరూపమాన ఉభయవేదాన్తత్తుక్కుమ్ ప్రవర్తకరాయిరుప్పారొరువర్.

(నఞ్జీయర్) అవరాకిరార్ – సర్వజ్ఞరాన కూరత్తాళ్వాన్ కుమారరాయ్, సకలశాస్త్రవిత్తమరాన భట్టరాలే "నమ్ముడైయ జీయర్" ఎన్నభిమానిక్కప్పట్టు, అవర్ సన్నిధియిలే సకలార్థజ్ఞళైయుమ్ సంశయవిపర్యయ మఱ క్కేట్టు, పిన్బు నూఱుఱు తిరువాయ్మొళి నిర్వహిత్తు, అత్తాలే శతాభిషేకమ్ పణ్ణప్పెఱ్ఱవరాయ్త్తు. (పెరియవాచ్చాన్‌పిళ్ళై) అవరాకిఱార్ – ఆళ్వారుడైయ తిరువవతారత్తోపాతియాన నమ్బిళ్ళై తిరువడికళిలే ఆశ్రయిత్తు, తత్సేవైక్కు విరుద్ధజ్ఞాన తదితరపురుషార్థజ్ఞళై ఎల్లామ్ సవాసనమాక పరిత్యజిత్తు, సకలార్థజ్ఞళైయు మవర్ సన్నిధియిలే నన్నాక క్కఱ్ఱు క్కేట్టు అవరుక్కు అత్యన్తమభిమతరాయిరుక్కుమవర్.

(తెళ్ళార్ వడక్కు త్తిరువీదిప్పిళ్ళై) తిరువాయ్ మొళియిల్ అర్థజ్ఞళెల్లామ్ ప్రకాశిక్కుమ్బడియాన మిక్క తెళివై యుడైయరాయ్, అత్తాలే "సకృష్ణద్వయో" ఎన్నుమ్బడి పెరియవాచ్చాన్ పిళ్ళైయోడు ఒరు కోవైయాయ్, నమ్బిళ్ళై తిరువడికళుక్కు అత్యన్తమన్తరజ్ఞరాయ్, అధికృతపరమార్థరాయ్, అభిమాననిష్ఠాగ్రగణ్యరా యిరుక్కుమవర్.

(మణవాళయోకి) అవరాకిఱార్– "అభయప్రదరాజపుత్రర్" ఎన్నుమ్బడి పెరియవాచ్చాన్ పిళ్ళైక్కు కుమారరాన నైనారాచ్చాన్ పిళ్ళైతిరువడికళై, "సదా సేవైశ్వర్యాత్" ఎన్నుమ్బడి పళ్ళుక్క సేవిత్తు, దర్శనరహస్యతాత్పర్యార్థజ్ఞళైయుమ్, దివ్యప్రబంధ తాత్పర్యార్థజ్ఞ ళైయుమ్ అవరుపదేశముఖత్తాలే లభిత్తు, మఱ్ఱుమ్ సకలశాస్త్రజ్ఞళైయుమ్ అవర్ సన్నిధియిలే సాఙ్గమాక అధికరిత్తు, ఇతరదర్శననిరసనత్తుక్కు ఉఱుప్పాక "వాదికేసరి" ఎన్నుమ్బడి వాగ్వైఖరియై యుడైయరాయరాయిరుక్కుమవర్. ఏవంవిధరాన ఇవర్కళ్.

(తిరువాయ్మొళియై క్కాత్త) అతావతు – ప్రమాణశ్రేష్ఠమాన తిరువాయ్ మొళియై అల్పమతికళాల్ అవిచార్యమామ్బడి స్వస్వవ్యాఖ్యానజ్ఞళాలే సురక్షితమాక రక్షిత్త మహాగుణత్తై యుడైయవర్కళ్ – ఎన్ఱపడి. అవర్కళ్తాన్ ఆఱాయిరప్పడి తొడఙ్గి పన్నీరాయిరప్పడి అఱుదియాక వ్యాఖ్యానమ్బణ్ణి అరుళినపడియై మేలే ఇవర్ తామే వ్యక్తమాక అరుళిచ్చెయ్ కిఱార్. (కాత్త కుణవాళ రెన్ఱు నెఞ్జే! కూఱు) ఇప్పడి వ్యాఖ్యానవిశేషజ్ఞళాలే రక్షిత్తు పోన్ద గుణత్తై యుడైయవర్కళెన్ఱు అగ్గుణజ్ఞళిలే వణఙ్గి ఇరుక్కిఱ నెఞ్జే! అగ్గుణజ్ఞళడియాక ఉణ్డాన అవర్కళ్ వైభవత్తై ఉన్ హర్షత్తుక్కు పోక్కువీదాక "తద్వాచా వదతి" ఎన్నుమ్బడి శొల్లు. మనస్సుక్కు ద్వారమాయిత్తే మఱ్ఱ కరణజ్గళ్ తానిరుప్పతు. అన్ద ఉణ్మైయై ప్పఱ్ఱ "కూఱు" ఎన్గిఱార్.

ప్రసాదాచ్ఛ్రీశస్య ప్రథమశఠకోపాచార్యకృపయా
యతీంద్రాంగీకారా దభయదనిజాచార్యవరణాత్ ।
సదా సేవైశ్వర్యాత్ రుచిరవరరాజస్య చ గురోః
అకార్షీత్ సర్వాత్మోచితనిగమవృత్తిం వరమునిః ॥ ఎన్నక్కడవదిఱే.

ముప్పై తొమ్మిదవ పాశురం :– ఇక, ద్వయార్థం అయిన తిరువాయ్మొళిని **"ఈన్ఱ ముదల్ తాయ్ శడకోపన్ మొయ్మ్బాల్ వళర్త్త ఇదత్తాయిరామానుశన్"** (తిరువాయ్ మొళితనియన్) (ద్రావిడవేదం వేయి పాశురాలకు కన్నతల్లి శఠకోపులు, తమ సామర్థ్యంతో పెంచిన తల్లి శ్రీరామానుజులు) అనే రీతిలో దీనిని పెంపొందిస్తూ ఉన్నవారు కావడంచేత, వారి అనుగ్రహంమూలంగా, వారి అభిప్రాయాలైన అర్థాలద్వారా ఆళ్వార్ల శ్రీసూక్తుల సారం అయిన తిరువాయ్మొళిని వ్యాఖ్యాననిర్మాణంద్వారా రక్షించినవారు పిళ్ళాన్ మొదలైన ఆచార్యులు – అని అంటున్నారు –

(పిళ్ళాన్) అని ప్రారంభించి. **"పిళ్ళాన్"** అనేవారు – తిరుక్కోట్టియూర్‌నమ్బి అనుగ్రహించిన మహోపకారాన్ని అనుసంధించి, అందులో కృతజ్ఞులై ఉండే ఎమ్బెరుమానార్ చేత పుత్రులుగా అభిమానించబడి, **"తిరుక్కురుకైప్పిరాన్ పిళ్ళాన్"** అనే పేరును పెట్టగా, ఈ విధంగా నమ్బియొక్క నామాన్ని కల్గిన గౌరవాన్ని కలవారై, అందువల్ల మిగిలినవారందఱికీ వారివలె (రామానుజులవలె) గౌరవనీయులై, వారి సన్నిధిలో సకల వేదాంతతాత్పర్యాలను గ్రహించి, సకలశాస్త్రాలలో గొప్ప పండితులై సంస్కృత – ద్రావిడ రూపాలైన ఉభయవేదాంతాలకు ప్రవర్తకులై ఉండే అద్వితీయులు.

(నఞ్జీయర్) – అనేవారు సర్వజ్ఞులైన కూరేశుల కుమారులై, సకలశాస్త్ర విద్వద్ధురిష్ఠులైన భట్టర్‌చేత **"మన జీయర్"** అని అభిమానించబడి, వారి సన్నిధిలో సకలార్థాలను సంశయ – విపర్యయాది దోషాలు లేకుండా విని, తరువాత నూఱు మార్లు తిరువాయ్మొళి కాలక్షేపాన్ని నిర్వహించి, అందువల్ల శతాభిషేకం చేయబడిన వారు.

(పెరియవాచ్చాన్‌పిళ్ళై) – అనేవారు ఆళ్వార్ల అవతారాలతో సమానులైన నమ్బిళ్ళై శ్రీపాదాలను ఆశ్రయించి, వారి సేవకు విరుద్ధం అయిన తదితరపురుషార్థాలను అన్నిటినీ సవాసనగా విడచి, వారికి చాలా అభిమానులై ఉండేవారు.

(తెళ్ళార్ వడక్కు త్తిరువీదిప్పిళ్ళై) – అనే వారు తిరువాయ్మొళిలోని అర్థ విశేషాలు అన్నీ ప్రకాశించేటట్లున్న చాలా తెలివిని కలవారై, అందుచేత **"సకృష్ణద్వయో"** (భగవద్విషయం తనియన్) అనేటట్లు పెరియవాచ్చాన్ పిళ్ళైతో సమానులై, నమ్బిళ్ళై

శ్రీపాదాలో అత్యంతం అంతరంగశిష్యులై, పరమార్థాన్ని అధికరించినవారై, ఆచార్యాభిమాననిష్ఠాగ్రగణ్యులై ఉండేవారు.

(మణవాళయోగి) అనేవారు – **"అభయప్రదరాజపుత్రర్"** అనేటట్లు పెరియవాచ్చాన్ పిళ్ళైకు కుమారులై నాయనారాచ్చాన్‌పిళ్ళై శ్రీపాదాలను **"సదా సేవైశ్వర్యాత్"** అనే రీతిలో ఫలించేటట్లుగా సేవించి, వేదాంతదర్శనరహస్యతాత్పర్యార్థాలను, దివ్యప్రబంధ తాత్పర్యార్థాలను వారి ఉపదేశాలద్వారా పొంది, మిగిలిన సకలశాస్త్రాలను వారి సన్నిధిలో సాంగంగా గ్రహించి, ఇతరదర్శననిరాకరణానికి తగినట్లు **"వాదికేసరి"** అని కీర్తించేటట్లుగా ఉండే వాగ్వైఖరిని కలవారు. ఇటువంటివారైన వీరు (అందఱు),

(తిరువాయ్‌మొళియై క్కాత్త) – అంటే ప్రమాణశ్రేష్ఠం అయిన తిరువాయ్‌మొళిని అల్పబుద్ధులకు అవిచార్యంగా (విపరీతార్థాలను చెప్పడానికి వీలులేనట్లుగా) అయేటట్లు తమ తమ వ్యాఖ్యానాలతో సురక్షితంగా కాపాడిన మహాగుణాన్ని కల్గినవారని భావం. వారు ఆఱాయిరప్పడి మొదలుకొని, పన్నీరాయిరప్పడివరకు వ్యాఖ్యానాలను అనుగ్రహించిన తీరును ఇకపై వీరే సుస్పష్టంగా అనుగ్రహిస్తున్నారు.

(కుణవాళరెన్ఱు నెఞ్జే! కూఱు) ఈవిధంగా (తమ) వ్యాఖ్యానవిశేషాలతో రక్షించిన గుణాన్ని కలవారు అని, ఆ గుణాలకు నమస్కరించి ఉండే మనసా! ఆ గుణాల మూలంగా కల్గిన వారి వైభవాన్ని నీ హర్షానికి పరీవాహరూపంగా **"తద్వాచా వదతి"** (మనసులో ధ్యానించిన విషయాన్ని మాటతో పల్కుతాడు) అనే రీతిలో చెప్పు. మనస్సుకు ద్వారాలుగాకదా మిగిలిన ఇంద్రియాలు ఉంటాయి. ఆ నిజాన్నిబట్టి **"కూఱు"** (చెప్పు) అని అంటున్నారు.

40. మున్దువే పిళ్ళాన్ ముదలానోర్ శెయ్‌దరుళుమ్
అన్ద వియాక్కియైకళన్దాకిల్–అన్దో!
తిరువాయ్‌మొళిప్పొరుళై త్తేర్న్దురైక్కవల్ల
క్కురువారిక్కాలమ్ నెఞ్జే! కూఱు

నెఞ్జే=మనసా!, ముస్దువే = ముందుగానే, పిళ్ళాన్ ముదలానోర్ = తిరుక్కురుకైప్పిరాన్ పిళ్ళాన్ మొదలైన అయిదుగురు ఆచార్యులు, శెయ్‌దు అరుళుమ్ = అనుగ్రహించిన, అన్ద వియాక్కియైకళ్ = ఆ వ్యాఖ్యానాలు, అన్దాకిల్ = లేకపోతే, ఇక్కాలమ్= ఈకాలంలో, తిరువాయ్‌మొళి ప్పొరుళై = తిరువాయ్‌మొళియొక్క అర్థాన్ని, తేర్న్దు = విచారించి, ఉరైక్క వల్ల = చెప్పదగిన, కురు ఆర్ = ఆచార్యులు ఎవరు ఉన్నారు? కూఱు = చెప్పు, అన్దో =అయ్యో!

ఏతా శ్చతారికృతగీతిసహస్రటీకాः క్లేప్తా న చేద్గురువరైः కురుకేశముఖ్యైः ।
తస్య ప్రబన్ధతిలకస్య హి హన్త! భావం జానన్తి కేఽద్య హృదయ! త్వ ముదీరయేథాः॥ 40

నాఱ్పదామ్ పాట్టు :– ముఱ్కాలత్తిలే అవర్‌కళ్ శెయ్‌త వ్యాఖ్యానఙ్గళిన్ అరుమైయై వ్యతిరేకముఖత్తాలే తమ్ తిరువుళ్ళత్తై క్కుఱిత్తు అరుళిచ్చెయ్‌కిఱార్.

(మున్దువే పిళ్ళాన్ ముతలానోర్ శెయ్‌తరుళుమ్) ఎన్ఱు. అతావతు– "జ్ఞానాన్యల్పీ భవిష్యన్తి" ఎన్ఱు సమ్ప్రదాయఙ్గళ్ సఙ్గుచితమావుతఱ్కు మున్నే ఏఱ్కనవే ముఱ్పోలి పిళ్ళాన్ ముదలాక జీయరళవాక ఉణ్డాన ఐన్దు ఆచార్యర్‌కళుఞ్జెయ్‌తరుళుమ్.

(అన్ద వియాక్కియై కళ్) అన్ద విలక్షణమాన వ్యాఖ్యానఙ్గళానవైకళ్. **(అన్దాకిల్)** అప్పడి అవర్‌కళాలే శెయ్య పెఱావిడిల్. అన్ఱు ఎన్ఱతు అల్లతెన్ఱపడి. అక్కాలత్తిలే దీర్ఘదర్శికళాన అవర్‌కళాలే వ్యాఖ్యానమ్‌పణ్ణాతొళి యిల్ ఇన్ఱు నామిరున్దు ఎన్‌పడక్కడవో! మెన్ఱు విషణ్ణరాకిఱార్. **(అన్దో)** "న చేద్రామానుజేత్యేషా చతురా చతురక్షరీ, కామవస్థాం ప్రపద్యన్తే జన్తవో హన్త! మాదృశాः" ఎన్నుమాపోలే.

(తిరువాయ్‌మొళిప్పొరుళై త్తేర్న్దురైక్కవల్ల కురువారి క్కాలమ్ నెఞ్జే! కూఱు) తిరువాయ్‌మొళి ప్పొరుళై త్తేర్న్దుత్తైక్కుమ్పోదు తెళ్ళార్ ఞాన ముదైయరాకవేణ్డావో! ఇత్తై ఇప్పోతు నిరూపిత్తుచ్చొల్లవల్ల వెళిచ్చెత్తిప్పె యుదైయార్ ఆర్! అవర్‌కళై ఎఞ్జే కాణ్బతు? ఏతత్కాలత్తిల్ ఆవర్‌కళుదైయ జ్ఞానమాన్ద్యత్తైయుమ్, "ద్రావిడ వేదసాగర" మెన్నుమ్బడి "అళవియన్ద అన్దాతి"యాన ఇతినుడైయ అర్థగామ్భీర్యత్తైయు జ్ఞణ్డు ఇత్తై యఱిన్దు ఇతుక్కను గుణమాక వ్యాఖ్యానమ్పణ్ణవల్ల శక్తియైయుడైయార్ ఆర్ ఎన్గిఱార్.

(తేర్న్దురైక్కవల్ల కురువార్) ఇవర్‌కళ్ శెయ్‌త వ్యాఖ్యానఙ్గళిన్ శీర్‌మై అఱిన్దు "అఱియ క్కూర్ఱవల్లార్" ఎన్నుమాప్పోలే అత్తై ప్రవర్తిప్పిత్తు ప్పోరువార్‌తామ్ ఒరొరుత్త రెన్నుమ్బడి అపూర్వరాయిరుక్క, ఆళ్వార్ తిరువుళ్ళత్తై అడి యొఱ్ఱి అతుక్కు అనుగుణమాక వ్యాఖ్యానమ్పణ్ణువార్ అరితాయిఱే యిరుప్పతు. "ఉరైక్క వల్ల" ఎన్నైయాలే శబ్దార్థసన్దర్భకరణత్తి లరుమై యిరుక్కిఱపడి.

(ఉరైక్కవల్ల కురువారిక్కాలమ్) అర్థాపహారమ్ పణ్ణుకిఱ కాలత్తిలే అర్థప్రకాశకరైక్కిట్టుమో? ఉణ్డాకిలుమ్, "తన్ కైప్పొరుళ్ కొణ్డు తప్పియోడు" జ్కాలమితే? "పిఱర్ నన్బొరుళై" యితే అపహరిత్తు ప్పోరుకిఱతు. "కడలళవాయ్ త్తిశై ఎట్టినుళ్ళు జ్కలియిరుళే మిడైతరు కాలత్తు" ఎన్నుమ్బడి క్రూరమాన కాలత్తిలే కూరియ మెయ్ జ్ఞానత్తాలే తిరువాయ్‌మొళిప్పొరుళై ఓర్న్దు ఉణర్న్దురైప్పార్ ఒరువరై క్కిట్టుమో!

(నెఞ్జే! కూఱు) భాష్యకారర్ కాలమ్ తొడఙ్గి యుణ్డాన తిరువాయ్మొళి ఆచార్యర్కళిడఙ్గళిలే భవ్యమాయ్ పోరుకిఱ నెఞ్జే? ఇవర్కళైప్పోలే ఏతదర్థదర్శికళాయ్ పోరుమవర్కళై ఇక్కాలత్తిలే ఇన్నార్ ఎన్ఱు ఒరువరై యాకిలు ఇన్ఱిల్లిక్కాణ్. ఆకైయాల్, అవర్కళ్ అలభ్యరాయితే ఇరుప్పతు.

నలఖైయవ పాశురం:– ముందుకాలంలోవారు చేసిన వ్యాఖ్యానాలు అమూల్యాలు అనే విషయాన్ని వ్యతిరేకముఖంగా తమ మనస్సును ఉద్దేశించి అనుగ్రహిస్తున్నారు–

(మున్దువే పిళ్ళాన్ ముదలానోర్ శెయ్దరుళుమ్) – అని అంటూ. అంటే – **"జ్ఞానాన్యల్పీభవిష్యంతి"** (జ్ఞానం అల్పం కాగలదు) అనే రీతిలో సంప్రదాయాలు సంకోచం పొందడానికి ముందే అప్పటికీ పిళ్ళాన్ మొదలుగా నంజీయర్‌వరకు గల అయిదుగురు ఆచార్యులు అనుగ్రహించిన –

(అన్ద వియాక్కియైకళ్) – ఆ విలక్షణాలు అయిన వ్యాఖ్యానాలు అనేవి – **(అన్నాకిల్)** ఆవిధంగా వారిచే రచించబడి ఉండకపోతే. **"అన్ఱు"** – అంటే– లేకపోతే అని భావం. ఆ కాలంలో దీర్ఘదర్శులు (ముందు చూపును కలవారు) అయిన వారిచే వాఖ్యానం చేయబడి ఉండకపోతే ఈనాడు మనం ఏపాట్లు పడేవాళ్ళమో! అని (వరవరమునులు) విషణ్ణులవుతున్నారు.

(అన్రో) – **"న చేద్రామానుజేత్యేషా చతురా చతురక్షరీ, కా మవస్థాం ప్రపద్యంతే జంతవో హంత! మాదృశాః"** (రామానుజ స్తుతిముక్తకం) (రామానుజులనే ఈ చతురక్షరి లేకపోతే, మనవంటి అజ్ఞులు ఏగతిని పొందేవారో కదా!) అనే రీతిలో,

(తిరువాయ్మొళి పొరుళై త్తేర్న్దురైక్కవల్ల కురు ఆర్ ఇక్కాలమ్ నెఞ్జే! కూఱు)– తిరువాయ్మొళి అర్థాన్ని స్పష్టంగా పలికేటపుడు (స్పష్టమైన) స్వచ్ఛమైన జ్ఞానాన్ని కలవారు కావద్దా! దీనిని ఇపుడు నిరూపించి చెప్పగల ప్రకాశాన్ని (స్పష్టతను) కలవారెవరు? అటువంటివారిని ఎక్కడ చూడగలం? ఈకాలంలోనివారి జ్ఞానమాంద్యాన్ని, **"ద్రావిడవేద సాగరమ్"** (తిరువాయ్–తనియన్) (ద్రావిడవేదం అనే సముద్రం) అనేటట్లు **"అళవియన్ట అన్దాది"** (తిరువాయ్– 1-4-11) (గొప్పగుణాలలో పరిమితి లేని అన్దాది) అయిన దీని అర్థ గాంభీర్యాన్ని చూచి, దీన్ని తెలిసి, దీనికి తగినట్లు వ్యాఖ్యానం చేయగల శక్తిని కలవారెవరు? అని అంటున్నారు.

(తేర్న్దురైక్కవల్ల కురు ఆర్) వీరు చేసిన వ్యాఖ్యానాల గొప్పతనాన్ని తెలిసి, **"అతియక్కూర్ర్నవల్లార్"** (తిరువాయ్–5–5–11) (తెలిసేటట్లు అభ్యసించగల వారు) అనే రీతిలో దానిని ప్రవర్తింపజేసేవారు అయితే ఎవరో ఒకరు అనేటట్లు అపూర్వులై ఉండగా,

ఆళ్వార్ల మనస్సును అనుసరించి, దానికి అనుగుణంగా వ్యాఖ్యానించేవారు అరుదుగాకదా ఉంటారు. **(ఉరైక్కవల్ల)** – అని అనడంవల్ల శబ్దార్థాలను దర్శించడంలోని వైరల్యం స్ఫురింప జేయబడింది.

(ఉరైక్కవల్ల కురు ఆర్ ఇక్కాలమ్) – అర్థాపహారాన్ని చేసే కాలంలో అర్థాన్ని ప్రకాశింపజేసేవారిని పొందగలమా? ఉన్నా గాని, "తన చేతిలోని వస్తువును తీసికొని తప్పి పారిపోయే" కాలంకదా! **"పిఱర్ నన్పొరుళ్"** (కణ్ణినుణ్–5) (ఇతరుల – అంటే– భగవానుని గొప్ప సొత్తు అయిన ఆత్మను) ను (ఆత్మను) కదా అపహరిస్తున్నది. **"కడలళవాయ్ తిశై యెట్టినుళ్ళుమ్ కలియిరుళే మిడై తరు కాలత్తై"** (ఇరామానుశ–59) (నాల్గు సముద్రాల పర్యంతం ఎనిమిది దిక్కులలో కలిదోషమే అతిశయించి ఉండే కాలంలో) అనే రీతిలో క్రూరం అయిన కాలంలో నిశితమైన యథార్థజ్ఞానంతో తిరువాయ్మొళి అర్థాన్ని పరిశీలించి తెలిసికొని, తెలిపేవారిని ఒకరిని పొందగలమా!

(నెఞ్జే! కూఱు) – శ్రీరామానుజుల కాలంనుండి ప్రవర్తిల్లిన తిరువాయ్మొళి ఆచార్యుల విషయంలో చక్కగా ప్రవర్తించే మనస్సా! వీరివలె దీని అర్థాన్ని దర్శించిన వారిని ఈ కాలంలో **"వీరు"** అని ఒక్కరిని అయినా చెప్పి చూడు. అందువల్ల వారు అలభ్యులైకదా ఉంటారు.

41. తెళ్ళారుమ్ ఞాన త్తిరుక్కురుకై ప్పిరాన్
పిళ్ళాన్ ఎతిరాశర్ పేరరుళాల్–ఉళ్ళారుమ్
అన్బుడనే మాఱన్ మఱైప్పొరుళై యన్ఱురైత్తతు
ఇన్బమికు మాఱాయిరమ్

తెళ్ ఆరుమ్ = వివేకపూర్ణం అయిన, ఞానమ్ = జ్ఞానాన్ని కల, తిరుక్కురుకై ప్పిరాన్ పిళ్ళాన్ = తిరుక్కురుకైప్పిరాన్ పిళ్ళాన్ అనేవారు, ఎతిరాశర్ = భగవద్రామానుజుల, పేర్ అరుళాల్ = గొప్ప కృపతో, ఉళ్ ఆరుమ్ = అనన్యప్రయోజనమై, నిరవధికం అయిన, అన్బుడనే = ప్రీతితో, మాఱన్ = ఆళ్వార్ల, మఱై = వేదరూపం అయిన తిరువాయ్మొళియొక్క, పొరుళై = అర్థాన్ని, అన్ఱు = ఉడైయవర్ కాలంలో, ఉరైత్తదు= అనుగ్రహించినది, ఇన్బమ్ మికుమ్ = రసఘనం అయిన, ఆఱాయిరమ్ = ఆఱాయిర వ్యాఖ్యానగ్రంథం.

నిస్సీమనిర్మలధియా కురుకాధిపేన లబ్ధ్వా ప్రసాదలహరీం యతిపుఙ్గవస్య।
గాథాసహస్రవిషయా విహితా హి టీకా సఙ్గృహ్ణతీ సకల మాత్మని షట్సహస్రీ॥ 41

నాఱ్పత్తొన్ఱామ్ పాట్టు :- **కీழ్**, **"పిళ్ళాన్ నఞ్జీయర్"** ఎన్ఱ తొడఙ్గి **"తిరువాయ్మొழிయై క్కాత్త కుణవాళర్"** ఎత్తొన్ఱామ్‌వర్‌కళ్ అరుళిచ్చెయ్‌త వ్యాఖ్యానపఞ్చకసఙ్గ్రహమై యుమ్ తనిత్తనియే అరుళిచ్చెయ్‌వారాయ్, అతిల్, ఇప్పాట్టిల్ **"కురుకైప్పిరాఱ్ఱున్బా మెతిరాశర్"** ఎన్ఱుమ్బది ప్రపన్నజనకూటస్థరాన ఎమ్బెరుమానారుడైయ నిరవధికకృపైయాలే తిరుక్కురుకై ప్పిరాన్ పిళ్ళాన్ తిరువాయ్మొழிక్కు ప్పణ్ణియరుళిన వ్యాఖ్యానసంఖ్యై షట్సహ మెన్గిఱార్.

(తెళ్ళారుమ్ ఞాన తిరుక్కురుకై ప్పిరాన్ పిళ్ళాన్) తిరువాయ్మొழிక్కు ప్రథమవ్యాఖ్యానమ్ పణ్ణుకైక్కు అనుగుణమాక వివేకపరిపూర్ణమాన వెళిచ్చెఱిప్పై యుడైయరాన తిరుక్కురుకైప్పిరాన్‌పిళ్ళాన్. అన్ఱిక్కే, తెళివు మిక్కిరున్దుళ్ళ జ్ఞానత్తై యుడైయవరెన్నవుమామ్. **(ఎతిరాశర్ పేరరుళాల్)** "ఉన్బెరుఙ్కరుణైతన్నై" ఎన్ఱుమ్బడి యాన ఎమ్బెరు మానారుడైయ నిరవధికకృపైయాలే. ఇతు వాయ్‌త్తు ఇవర్ వ్యాఖ్యానమ్ పణ్ణుకైక్కుడి.

(ఉళ్ళారు మన్బుడనే) ఖ్యాతిలాభాదికళాలన్ఱిక్కే **తిరువాయ్మొழி** విషయమాక ఉణ్డాన నిరవధికప్రేమత్తాలే– ఎన్ఱుతల్. చేతనర్‌పక్కల్ నిరవధికస్నేహత్తాలే–ఎన్ఱుతల్.

అఱవైయవ పాశురం:– ఈ విధంగా పూర్వం శ్రీపిళ్ళైలోకాచార్యులవారిచేత రచింపబడ్డ గ్రంథాలలో శ్రీవచనభూషణానికి గల అసమానవైభవాన్ని, దానికి శ్రీవచనభూషణం అనే పేరు రావడానికి గల కారణాన్ని, దీని అర్థాన్ని తెలిసినవారు, ఆచరించేవారు ఎవరో ఒక్కరే అనే విషయాన్ని, దీని అర్థగ్రహణవిషయంగా పరోపదేశాన్ని చేసి, దీని అర్థాన్ని ఆదరంతో అధికరించకపోవడానికి గల హేతువును విచారించడాన్ని, దీని విషయంగా విశిష్టమైన వ్యాఖ్యానం ఉంటే, అది అంగీకరించదగినది అనే విషయాన్ని ఇది స్వపర విభాగం లేకుండా నిరతిశయభోగ్యంగా ఉంటుందనే విషయాన్ని తెలియజేశారు. ఇక, శ్రీవచనభూషణం అనే ఈదివ్యప్రబంధంలో **"వేదార్థ మఱుది యిడువదు"** అని ప్రారంభించి, **"అత్తాలే అదు ముఱ్ఱుట్టదు"** అన్నంతవరకు ప్రతిపాదింపబడ్డ అర్థాలకు అన్నిటికీ ప్రమాణాలను చూపించి, **"ఇతిహాసశ్రేష్ఠమ్"** అని ప్రారంభించి, **"స్వతంత్రనై ఉపాయమాక తాన్ పన్ర్ణినపోతిఱే ఇప్రసజ్గమ్ తానుళ్ళదు"** (స్వతంత్రుడైన భగవానుని ఆశ్రయించినపుడు కదా ఈ ప్రసంగం ఉన్నది) అని అంటూ

చెప్పిన విషయాన్ని ఇంతకుముందు సమాప్తి చేసి, **"అవర్కళై చ్చిరిత్తిరుప్పారొరువరుణ్డితే, అవర్ పాశురమ్ కొణ్డు ఇవ్వర్థ మఱుది యిడక్కడవోమ్"** (వారిని గేలిచేసే వారొకరున్నారు కదా. వారి సూక్తిని పురస్కరించుకొని ఈ అర్థాన్ని నిశ్చయిస్తాము) అని చరమప్రమేయానికి చరమప్రమాణాన్ని చూపించినట్లే, వీరుకూడా ఆళ్వార్ల శ్రీసూక్తులయొక్క, వాటి వ్యాఖ్యానాలయొక్క తాత్పర్యరూపమై, చరమప్రకరణం వరకు గల ఆ శ్రీవచనభూషణాన్ని పూర్వం అంతా అనుగ్రహించిన అర్థాలకు, పైన చెప్పబోయే చరమపర్వనిష్క్రమాలకు ఆప్తతమం అయిన ప్రమాణంగా అంగీకరించినట్లే, అందులో (శ్రీవచన భూషణంలో) తాత్పర్యరూపం అయిన చరమపర్వ నిష్క్రమాలను చివరగా ఈపాశురంనుండి ప్రారంభించి పైన అంతా తెలుపుతున్నారు. ఇందులోని మొదటి పాశురంలో– తమకు అసాధారణశేషి అయిన ఆచార్యుని విషయంలో కొంచెంకూడా భక్తి లేకుండా ఉండేవారు సాధారణశేషి అయిన సర్వేశ్వరుని విషయంలో భక్తిని కల్గి ఉన్నా, భక్తిక్రీతుడైన అతడుకూడా వారికి ప్రాప్యలాభాన్ని కల్గించాలని కోరడు. అందువల్ల వారు ప్రాప్యాన్ని పొందలేరు– అని అంటున్నారు.

(తన్ కురువిన్ తాళిణైకళ్తన్నిల్)– "మరుళా మిరుళోడు అమైత్తకత్తు త్తన్ఞాళరుళాలే వైత్తవరాయ్" (అజ్ఞానం అనే చీకటిని కల మనస్సులో ఆచార్యుల శ్రీపాదాలను, వారి కృపవల్ల నిలుపుకొన్నవారై) అన్నట్లు తనకు ప్రాప్యవిషయం అయిన ఆచార్యుని పాదపద్మాలలో ప్రపత్తి చేయడం తగినది. **"అవన్ తాళైయే యుస్తువదే శాల వుఱుమ్"** (అతని శ్రీచరణాలను ఆశ్రయించడమే చాలా తగినది) అని కదా వస్తుస్థితి. అందువల్ల **"తస్మాద్భక్తిః గురౌ కార్యా"** (అందువల్ల ఆచార్యునిపట్ల భక్తిని కల్గి ఉండాలి) అనే రీతిలో అతని విషయంలో గొప్ప భక్తిని కల్గి ఉండవలసి ఉండగా, ఆ భక్తిని లేకుండా–

(అన్బు ఒన్ఱిల్లాదార్)– భక్తిని ఒక పాలుకూడా లేని వారు **'అన్దామత్తన్బు శెయ్దు"** (తిరువాయ్–2–5–1) (ఆ పరమపదంలో తనకుండే ఆదరాన్ని కల్గిఉంది) అని అన్నట్లు భగవానుడుకూడ చాలా ప్రేమను కల్గి ఉండే విషయంలో కదా వీరు అభినివేశం కొంచెంకూడా లేకుండా ఉన్నారు. అది (ఆచార్యభక్తి) లేకపోతే ఏమి? భగవద్భక్తి ఉంటే చాలదా? అని అంటే,

(అన్బుతన్బాల్ చ్చెయ్దాలుమ్)– తన విషయంలో భక్తిని కల్గినవాని విషయంలో స్నేహాన్ని కల్గి ఉన్నా. **"పెఱఱ్కరియ పాతకత్తి యెన్దుమ్ అరుమ్ పెఱలన్బు"** (పొందడానికి అరుదైన, అపూర్వమైన భక్తి) అని చెప్పే రీతిలో పొందడానికి అరుదైన భక్తిని చరమపర్వవిషయంలో కాకుండా, ప్రథమపర్వం అయిన తన విషయంలో పరిపూర్ణంగా కల్గి ఉన్నా, అటువంటివారు తన అనుగ్రహానికి పాత్రుల కానందువల్ల–

(అమ్బుయిక్కోన్ ఇన్ప మికు విణ్ణుడు తా నళిక్కవేణ్డి యిరాన్)– ఆచార్యానుగ్రహం మూలంగా ఏర్పడిన పిరాట్టి పురుషకారబలంచేత **"ఞానమ్ కనిన్ద నలమ్ కొణ్డు నాడొఱుమ్ నైబవర్క్కు వానట్కొడుక్కుమ్"** (ఇరామానుశ–66) (భక్తిరూపాపన్నజ్ఞానంతో నిత్యం కొలిచేవారికి పరమపదాన్ని ఇచ్చే) మాధవుడు ఆచార్యవిషయంలో ఆదరం తక్కువగా ఉన్నవారికి ప్రాప్యాన్ని ప్రదానం చేయడానికి ఇష్టపడడు.

(ఆదలాల్ నణ్ణార్ అవర్కళ్ తిరునాడు)– ఈ విధంగా ఇచ్చేవాడు ఇవ్వక పోయినట్లయితే, **"తెళి విశుమ్బు తిరునాడు"** (తిరువాయ్–9–7–5) (యథార్థ జ్ఞానాన్ని కల పరమపదం) అయిన ప్రాప్యదేశాన్ని (పరమపదాన్ని) పొందలేరు. **"ప్రాప్యలాభమ్ ప్రాపకత్తాలే"** (ప్రాప్యలాభం ప్రాపకునివల్ల) అని చెప్పబడుతున్నదికదా!

(ఇన్బమికు విణ్ణుడు) – "అన్దమిల్ పేరిన్బమ్" (తిరువాయ్–10–9–11) (అంతంలేని గొప్ప ఆనందం) అని, **"నలమిన్ద మిలైదోర్ నాడు"** (తిరువాయ్–2–8–4) (అంతులేని ఆనందం ఉండే సాటిలేని లోకం) అని చెప్పే రీతిలో నిరతిశయా నందరూపం అయిన శ్రీవైకుంఠాన్ని తన విషయంలో గల స్వల్పమైన అభిముఖ్యాన్నే చూచి, మోక్షప్రదానం చేయాలనే దీక్ష కలవాడుకూడా వారి విషయంలో ఔదార్యాన్ని చూపించడానికి ఇష్టపడడు.

(విణ్ణుడు తానళిక్కవేణ్డియిరాన్)– తాను **"విణ్ణట్టిల్ శాల విరుమ్బుమ్"** (పరమపదం కంటే ఎక్కువగా కోరతాడు) విషయంలో అభినివేశాన్ని లేకుండా ఉంటే, పరమవ్యోమశబ్దంచేత చెప్పబడే పరమపదాన్ని అనుగ్రహించాలని కోరడు. అందువల్ల **"ఉలకిడన్ద ఊழிయాన్ పాదమ్ మరువాతార్క్కుణ్డామో వాన్?"** (ముదల్ తిరు–91) (లోకాన్ని కొలిచిన, జగత్కారణభూతుడైనవాని పాదాన్ని కొలువనివారికి పరమపదం లభిస్తుందా?) అనే రీతిలో వారికి తిరునాడు సిద్ధించడం అరుదు అవుతుంది. **"వానవర్ నాట్టైయుమ్ నీ కణ్డుకొళ్"** (తిరువాయ్–3–9–9) (పరమపదాన్ని కూడా నీవు పొందు) అని అనుగ్రహించే ఉదారుడైనవాడుకూడా (భగవానుడు కూడా) ఇవ్వాలని అనుకోకపోతే, వీరికి ప్రాప్యాన్ని పొందే ఉపాయం ఏది? **"ఇழన్దేపోమ్ ఇత్తనై ఎన్ను మనత్తుయిర్క్కుమ్"** (నశించిపోతారు, అంతే అనే మనోవేదనకు) ఇత్యాదులు అనుసంధేయాలు. ఇందువల్ల **"ఆచార్యసంబన్ధమ్ కులైయాదే కిడన్దాల్"** (ఆచార్య సంబంధం పోకుండా ఉంటే) అని ప్రారంభించి, **"ఇత్తై యొழிయ భగవత్సంబంధమ్ దుర్లభమ్"** (శ్రీవచనభూషణమ్) (ఇది లేకపోతే భగవత్సంబంధం దుర్లభం) అన్నంతవరకు అనుగ్రహించిన అర్థం ఇందులో ప్రతిపాదింపబడింది.

61. ఞాన మనుట్టాన మివై నన్టాకవే యుడైయ
నాన కురువై యడైన్దక్కాల్– మానిలత్తీర్
తేనార్ కమల త్తిరుమామకళ్ కొழுనన్
తానే వైకున్టన్తరుమ్

ఞానమ్= ఉపాయోపేయవిషయం అయిన జ్ఞానం, అనుట్టానమ్ = తెలిసిన అర్థాల అనుష్ఠానం, ఇవై = అనే వీటిని, నన్టాకవే= పరిపూర్ణంగానే, ఉడైయనాన= కల్గి ఉన్న, కురువై =ఆచార్యుని, అడైన్దక్కాల్ = ఆశ్రయిస్తే, మా=విశాలం అయిన, నిలత్తీర్= భూమిలో పుట్టినవారలారా!, తేన్ ఆర్= తేనె నిండుగా ఉన్న, కమలమ్=తామరపూవులో అవతరించిన, తిరు మా మకళ్ = లక్ష్మీదేవికి, కొழுనన్= వల్లభుడైన సర్వేశ్వరుడు, తానే =తనపట్ల భక్తినికూడ అపేక్షించని తానే, వైకున్టమ్ తరుమ్ = మోక్షాన్ని ఇస్తాడు.

జ్ఞానం పరం తదుచితాచరణఞ్చ యస్య తస్మిన్గురౌ పరమభక్తిజుషే జనాయ ।
భౌమా స్స్వయం మధురసావిలపద్మజాయాः కాన్త శ్రియాः కరుణయా నిజ ధామ దత్తే॥ 61

అఱుపత్తొన్టామ్ పాట్టు :– ఇని, కేవలసదాచార్యసమ్బన్ధమాత్రత్తాలే శ్రియఃపతియాన సర్వేశ్వరన్దానే శ్రీవైకుణ్ఠత్తై త్తన్దరుళు మెన్గిఱార్.

(ఞాన మనుట్టానమ్) ఇత్యాదియాల్. ఞాన మావతు– ఉపాయాధ్యవసాయరూప మాయుమ్ ఉపేయత్వారావిషయమాయు ముణ్డాన అఱివు. అనుట్టాన మావతు – తదనుగుణమాక "అలర్మేల్ మఙ్గై యుత్తైమార్పా! ఉన్నడి క్కీழ్ అమర్న్దు పుకున్దేనే" ఎన్టుమ్, "వழுవిలా అడిమై శెయ్య వేణ్డు" మెన్టుమ్, "నాయేన్ వన్దడైన్దేన్ నల్కి యాళెన్నై క్కొణ్డరుళే" ఎన్టుమ్ శొల్లప్పడుకిఱ ఉపాయోపేయానుష్ఠాన మెనై. ఇతితే వాక్యద్వయత్తిల్ ప్రతిపాదిక్కిఱతు. ఆకైయాల్, షట్పదనిష్ఠనాన సదాచార్యనైయిఱే ఇఙ్గు సమాశ్రయణీయనాక అరుళిచ్చెయ్కిఱతు. ఇవనుక్కాక త్తానుపాయానుష్ఠానమ్పణ్ణి రక్షిక్కవల్ల మహాభాగవతనాక వేణుమిఱే. అన్టిక్కే,

(ఇవై) "ఇవై యన్టే నల్ల ఇవై యన్టే తీయ ఇవై యెన్నివై అఱియనేలుమ్" ఎన్గిఱపడియే సదసద్వివేకపరికరమాన జ్ఞానమెన్టత్తాలే విడుమవత్తై విట్టు, పర్ణ్రుమవర్ణ్రై ప్పర్ణ్రీయు మ్బోరుకిఱ త్యాజ్యోపాదేయరూపమాయిరుక్కిఱ అనుష్ఠానజ్ఞళెన్గిఱ – ఇవై ఆకవుమామ్. "ఆచార్యనుక్కు అడైయాళ మఱివు, మనుష్ఠానముమ్" ఎన్టుమ్, "విలక్షణరుడైయ జ్ఞానానుష్ఠానజ్ఞళిల్ వాఙ్గెయు" మెన్గిఱే ఆచార్యర్కళరుళిచ్చెయ్తతు. "స్వజ్ఞానం ప్రాపకజ్ఞానం ప్రాప్యజ్ఞానం ముముక్షుభిः, జ్ఞానత్రయ ముపాదేయమ్" ఎన్నుమ్బడి

స్వరూపానురూపమాన ఉపాయోపేయవిషయజ్ఞానమ్. ఇప్పుడి ద్వయార్థప్రతిపాదకమాన శ్రీవచనభూషణత్తినుడైయ జ్ఞానానుష్ఠానజ్ఞరై.

(నన్దాకవే ఉడైయనాన కురువై) ఇవర్ *నిర్ణాల్*. పరిపూర్ణనా యిరుప్పానొరు పరమసత్త్వ నిష్ఠనై ఆశ్రయిత్తాలాయ్త్తు క్కార్యకరమావతు. – ఇవర్ *నీ*లొన్ను కుఱైయిలు మాశ్రయిక్కు మవక్కు అన్ద ఆశ్రయణఫలమ్ తలైక్కట్టాతు. కాట్టుత్తీ శూ*ళ్*న్ద విడత్తు అన్ధనుమ్, పఙ్గువుఙ్కుడి యిరున్దాల్ అప్రయోజకమాయిత్తే ఇరుప్పతు. చక్షుష్మానుమాయ్, చరణవాను మాయిరుప్పానొరువనాలేయిత్తే అత్తై త్తప్పి ప్పి*ళ్*ైక్కలావతు. ఆకైయాల్, అనుష్ఠాన హీనమాన జ్ఞానముమ్, జ్ఞానహీనమాన అనుష్ఠానము మకిఞ్చిత్కరమిత్తే. "జ్ఞానహీనం గురుం ప్రాప్య" ఎన్ఱు తొడఙ్గి, "యథా పారం న గచ్ఛతి" ఎన్నుక్కడవతిత్తే. కణ్ణుమ్ కాలు ముణ్డానాలిత్తే ఒరువనై క్కురై యే*ర్ణ*లావతు. "అన్ధోఽన్ధగ్రహణవశగ" ఇత్యాది. "తన్నై అక్కురై ఏ*ర్ణ*వల్ల జ్ఞానాదిపరిపూర్ణనాయిరుప్పానొరువన్" ఎన్ఱిత్తే అచ్చాన్బిళ్ళై అరుళిచ్చెయ్తతుమ్. అకైయాలే, అసఙ్కుచితజ్ఞానానుష్ఠానజ్ఞరై యుడైయవర్కళై యాయ్త్తు ఆచార్యర్కళాక ఆశ్రయిప్పతు.

(కురువై యడైన్దక్కాల్) అజ్ఞాననివర్తకనాయ్, ఆచారప్రవర్తకనాయిరుక్కిఱ ఆచార్యనై. "ఉపాయోపేయభావేన త మేవ శరణం వ్రజేత్" ఎన్ఱిఱపడియే తనక్కు ప్రాప్యనాకవుమ్, ప్రాపకనాకమ్ అధ్యవసిత్తు ఆశ్రయిత్తక్కాల్.

(అడైన్దక్కాల్) కెడు మరక్కలమ్ కరై శేర్న్దాప్పోలే, "అఞ్జినాన్ముకలిడ" మాన ఆచార్యాభిమానత్తై అవన్ ప్రసాదత్తాలే ప్రాపిక్కప్పె*ర్ణ*ా. తఙ్గళుక్కాక శరణవరణమ్ పణ్ణ రక్షిక్కుమవనై త్తాఙ్గళ్ శరణమాక అడైన్దక్కాల్.

(కురువై అడైన్ద క్కాల్) "గురు రేవ పరం బ్రహ్మ", "పీతకవాడై పిరానార్ పిరమకురువాకి వన్ద" ఎన్నుఞ్ఞొల్లుకిఱపడియే గురుతరనాన కురువై ఆశ్రయిత్తక్కాల్. ఇప్పుడి అలభ్యలాభమానతు లభిక్కప్పె*ర్ణ*ాల్ అన్ద ఆశ్రయణ రాజకులమాహాత్మ్యత్తాలే శ్రియఃపతియానవన్ స్వప్రాప్తియై పణ్ణికొడుక్కుమ్.

(అడైన్దక్కాల్ మానిలత్తీర్) "యే చ వైష్ణవసంశ్రయాః" ఎన్ఱిఱపడియే అవనుడైయ అభిమానత్తిలే అన్తర్భావత్తైయుడైయరానక్కాల్. (మానిలత్తీర్) మహీపృథివియిలుళ్ళవర్కళే. "ఞాలత్తార్ తమక్కుమ్ వానత్తవర్క్కు మ్బెరుమాన్" ఎన్ఱిఱపడియే అవనోడుణ్డాన అవర్జనీయ సమ్బన్ధముడైయవర్కళాకైయాలే ఉఙ్గళై విడమాట్టుకిఱిలన్. "ఞాలత్తార్ మన్దబుద్ధియుమ్" ఎన్ఱిత్తే అరుళిచ్చెయ్తతు. ఇప్పుడి ప్రపత్తియిలు మతిసులభమాన ఉపాయత్తైయిత్తే నా ముఙ్గళుక్కు విధిక్కిఱతు. ఆనాల్, నీర్ శొన్నపడి అడైన్దాల్ ఆవతెన్? ఎన్నిల్.

(తేనార్ కమల త్తిరుమామకళ్ కొ*ళ్*ునన్దానే వైకున్దమ్ తరుమ్) "తేనార్ కమల త్తిరుమామకళ్ కొ*ళ్*ునన్దా"నే కురువాకైయాలే తదాశ్రయణత్తుక్కు, "తేనైవ తే ప్రయాస్యన్తి తద్విష్ణోఃపరమం పదమ్" ఎన్ఱిఱపడియే, అన్ద "త్తిరుమామకళ్ కొ*ళ్*ునన్దానే వైకున్దమ్ తరుమ్" ఎన్ఱిఱార్. "తిరుమాల్ వన్దెన్నెఞ్ఞు నిఱైయ ప్పుకున్దాన్" ఎన్నుమ్, "అరవిన్ద ప్పావైయుమ్ తాను మకమ్బుడి వన్దు పుకున్దు" ఎన్నుమ్ శొల్లుకిఱపడియే ఇవనిడత్తిలే "ఎన్నుళ్ళమ్ మాలుక్కిడమ్" ఎన్నుమ్బుడి విశిష్టాధిష్ఠానమాక ఎ*ళ్*ుున్దరుళి ఇరుక్కైయాలే అవన్తానే ఎన్న శొల్లలామిత్తే! "ఆచార్యనై ప*ర్ణ*ుకై క్కాలై ప్పిడిత్తు కార్యఞ్ఞొళ్ళుమోపాతి" ఎన్ఱిత్తే అరుళిచ్చెయ్తతు. ఇప్పుడి అవినాభావమాయ్, అనతిక్రమణహేతువు మాయిరుక్కిఱ ఉవ్వుపాయత్తాలే, "తేనార్ మలర్మేల్ తిరుమఙ్గై" ఎన్నుమ్బుడియాన పెరియపిరాట్టి యార్క్కు వల్లభనానవన్ అవళ్ శార్వాన ఆచార్యాభిమాననిష్ఠర్క్కు ఫలఞ్ఞొడుప్పతు అవళుక్కుకప్పా కైయాలే. "యస్యా వీక్ష్య ముఖ" మెన్ను అవళ్ ముఖమలర్త్తిక్కాక కేవలమ్ సమ్బన్ధ మాత్రమే ప*ర్ణ*ుశాక క్కొణ్డు తానే మేల్ విళున్దు శ్రీవైకుణ్ఠత్తై త్తన్దరుళుమ్. "స్వయ మేవ పరన్ధామ స్వయం నయతి మాధవః" ఎన్నుమాపోలే.

(తేనార్ కమల త్తిరుమామకళ్ కొ*ళ్*ునన్) తన్నోట్టైచ్చేర్త్తియాలే మధుసమృద్ధియై యుడైత్తాన తామరైప్పూవై తనక్కు వాసస్థాన మాకవుడైయళాయ్, శ్రీయొన్ను తిరునామత్తైయుడైయళాన పెరియపిరాట్టియార్ తనక్కు వల్లభనానవనై వశీకరిత్తు, స్వసమ్బన్ధ మడియాక ఉణ్డాన ఘటకత్వత్తైయుడైయ ఆచార్యనై ఆశ్రయిత్తవర్కళుక్కు ఫలసిద్ధియై ప్పణ్ణివిక్కుమవళాకైయాలే, అవళుడైయ ప్రీతిక్కాక త్తానేఱిట్టుక్కొణ్డు ఉభయనిరపేక్షనాయ్, "అహం మోక్షయిష్యామి" ఎన్ఱిఱపడియే.

(తిరుమామకళ్ కొ*ళ్*ునన్దానే) "తిరుమాల్ వైకున్ద' మెన్ను శొల్లప్పడుకిఱ తన్నతాన "వైకున్ద వాన్ పోకత్తై" త్తన్దరుళుమ్.

(వైకున్దమ్ తరుమ్) "వీడుమ్ తరు" మెన్ఱిఱపడియే ఇరువరుమాన శేర్త్తియిలే నిత్యకైఙ్కర్యనిరతనాయ్ వా*ళ్*ుమ్బుడియాన పే*ర్ణ*ై ప్పణ్ణిక్కొడుత్తరుళుమ్. ఇతిల్ సంశయ మిల్లై. ఇప్పాట్టుత్తాన్ ఇప్రబన్ధత్తుక్కెల్లా ముయిర్ పాట్టిత్తే. "ఆక, ఇత్తాల్ ఆచార్యాభిమానమే ఉత్తారక" మెన్ను మర్ధ ఞ్ఞొల్లిత్తాయ్త్తు.

అఱివై ఒకటవ పాశురం :- ఇక, సదాచార్యసంబంధమాత్రంచేత శ్రియఃపతి అయిన సర్వేశ్వరుడే స్వయంగా శ్రీవైకుంఠాన్ని అనుగ్రహిస్తాడు– అని అంటున్నారు–

(ఞాన మనుట్టానమ్)– ఇత్యాదిగా. జ్ఞానం అంటే– ఉపాయం విషయంలో అధ్యవసాయ (నమ్మిక) రూపంగాను, ఉపేయంలో త్వరరూపంగాను ఉండే జ్ఞానం.

అనుష్ఠానం అంటే- వానికి అనుగుణంగా **"అలర్మేల్‌మఙ్గైయుత్తై మార్బా! ఉన్నడిక్కీళ్ అమర్న్దు పుకున్దేనే"** (తిరువాయ్-6-10-10) (పద్మావతిని వక్షఃస్థలంలో కలవాడా, నీ శ్రీచరణాల కింద నిలచి ఆశ్రయించాను) అని, **"వళువిలా అడిమై శెయ్యవేణ్డుమ్"** (తిరువాయ్-3-3-1) (నిరవధ్యంగా కైంకర్యాన్ని చేయాలి) అని, **"నాయేన్ వన్దడైన్దేన్ నల్‌కి యాళైన్ని క్కొణ్డరుళే"** (పెరియతిరు-1-9-1) (అధముణ్ణి వచ్చి ఆశ్రయించాను దయచూపి నన్ను సేవకునిగా చేసికో) అని చెప్పబడే ఉపాయో పేయానుష్ఠానం - అని భావం. ఇదేకదా (ద్వయంలోని) వాక్యద్వయంలో ప్రతిపాదింప బడింది. అందువల్ల షట్పదనిష్ఠుడైన ఆచార్యునికదా ఇచట సమాశ్రయణీయునిగా చెప్పినది. ఇతని కోసం (శిష్యునికోసం) తాను ఉపాయాన్ని (ప్రపత్తిని) అనుష్ఠించి, రక్షించగల మహాభాగవతుడుగా కావాలికదా! లేక,

(ఇవై)- "ఇవై యన్ఱే నల్ల ఇవై యన్ఱే తీయ ఇవై ఎన్ఱివై యఱివనేలుమ్" (పెరియతిరువ-3) (ఇవేకదా మంచివి, ఇవేకదా చెడ్డవి. ఇవి ఇవి అని వీటి స్వభావాలను వివేకించి) అనే రీతిలో మంచిచెడ్డలను వివేకించడానికి సాధనం అయిన జ్ఞానం అనే దానితో విడువవలసిన దానిని విడచి, పరిగ్రహించతగిన దానిని పరిగ్రహించే త్యాజ్యోపాదేయ రూపంగా ఉండే అనుష్ఠానాలు అనే ఇవి- అని కూడా చెప్పవచ్చు. **"ఆచార్యనుక్కు అడైయాళమ్ అఱివుమ్, అనుష్ఠానమ్"** (ఆచార్యునకు లక్షణం జ్ఞానం, అనుష్ఠానం) అని, **"విలక్షణరుడైయ జ్ఞానానుష్ఠానఙ్గళిల్ వాంఛైయుమ్"** (శ్రీవచన భూషణమ్) (గొప్పవారి అనుష్ఠానం, జ్ఞానులలో కోరిక) అని కదా ఆచార్యులు అనుగ్రహించినది. **"స్వజ్ఞానం ప్రాపకజ్ఞానం ప్రాప్యజ్ఞానం ముముక్షుభిఃజ్ఞానత్రయ ముపాదేయమ్"** (ఆత్మజ్ఞానం, ఉపాయజ్ఞానం, ఉపేయజ్ఞానం- అనే మూడిటిని ముముక్షువు తెలియాలి) అనే రీతిలో స్వరూపానురూపం అయిన ఉపాయోపేయ విషయజ్ఞానం. ఈవిధంగా ద్వయార్థాన్ని ప్రతిపాదించే శ్రీవచనభూషణంయొక్క జ్ఞానానుష్ఠానాలను-

(నన్దాకవే యుడైయనాన కురువై)- ఇందువల్ల పరిపూర్ణుడై ఉండే ఒక పరమసాత్త్వికుని ఆశ్రయిస్తే కార్యం తప్పక సఫలం అవుతుంది. వీటిలో ఏది కొఱత ఉన్నా ఆశ్రయించేవానికి ఆ ఆశ్రయణఫలం కలుగదు. కారుచిచ్చు చుట్టుముట్టినచోట గుడ్డివాడు, కుంటివాడు కలసి ఉంటే నిష్ప్రయోజనంకదా! కళ్ళను కలవాడుగా, కాళ్ళను కలవాడుగా ఉండేవాడేకదా దానిని తప్పించుకొని, బ్రతికే వీలుంది. అందువల్ల అనుష్ఠానహీనం అయిన జ్ఞానం, జ్ఞానం లేని అనుష్ఠానం-రెండూ ఎందుకూ పనికిరావుకదా! **"జ్ఞానహీనం గురుం ప్రాప్య"** (జ్ఞానంలేని గురువును ఆశ్రయించి) అని ప్రారంభించి,

"యథా పారం న గచ్ఛతి" (సంసారసముద్రతీరాన్ని ఏవిధంగా చేరలేడో) అని చెప్పబడిందికదా! కళ్ళు, కాళ్ళు ఉంటే కదా ఎవరినైనా గట్టును ఎక్కించగలిగేది! **"అన్ధోఽ నన్ధగ్రహణవశగఃఽ"** (వ్యాస తిలకం) ఇత్యాదులు అనుసంధేయాలు. **"తన్నై యక్కరై ఏఱ్ఱవల్ల జ్ఞానాది పరిపూర్ణనాయిరుప్పానొరువన్"** (తనను దరిచేర్చగల్గిన, జ్ఞానాదులతో పరిపూర్ణుడై ఉండే వాడొకడు) అని కదా ఆచ్చాన్‌పిళ్ళై అనుగ్రహించారు. అందువల్ల ఏమాత్రం సంకోచం లేని జ్ఞానానుష్ఠానాలను కలవారిని ఆచార్యులుగా ఆశ్రయించాలి.

(కురువై యడైన్దక్కాల్)- అజ్ఞానాన్ని పోగొట్టేవాడై, ఆచారాన్ని ప్రవర్తింపజేసేవాడై ఉన్న ఆచార్యుని. **"ఉపాయోపేయభావేన తమేవ శరణం వ్రజేత్"** (ఉపాయంగా, ఉపేయంగా అతనినే - ఆచార్యుణ్ణే ఆశ్రయించాలి) అనే రీతిలో తనకు ప్రాప్యంగాను, ప్రాపకంగాను నమ్మి, ఆశ్రయించగలిగితే, **(అడైన్దక్కాల్)-** చెడిన ఓడ తీరం చేరినట్లుగా **"అఞ్జి నాన్ పుకలిడమ్"** (భయపడి నేను శరణంగా) అయిన ఆచార్యాభిమానాన్ని అతని అనుగ్రహంవల్ల పొందగలిగితే. తమకోసం శరణవరణం చేసి, రక్షించేవానిని తాము శరణంగా పొందగలిగితే-

(కురువై యడైన్దక్కాల్)- "గురు రేవ పరం బ్రహ్మ" (ద్వయోపనిషత్) (గురువే గొప్పతత్త్వం) **"పీతకవాడైపిరానార్ పిరమకురువాకి వన్దు"** (పెరియా-5-2-8) (పీతాంబరధారి పరమగురువుగా వచ్చి) అని చెప్పే రీతిలో గురుతరుడైన (గొప్పవాడైన) గురువును ఆశ్రయించగలిగితే - ఈవిధంగా అలభ్యలాభం అనేది లభించగలిగితే- ఆ ఆశ్రయణరాజకులమాహాత్మ్యంచేత శ్రియఃపతి అనేవాడు తన ప్రాప్తిని కలిగిస్తాడు.

(అడైన్దక్కాల్ మానిలత్తీర్)- "యే చ వైష్ణవసంశ్రయాఃఽ" (విష్ణుభక్తులను ఆశ్రయించిన వారు పరమపదాన్ని పొందుతారు) (**"నణ్ణాద"** వ్యాఖ్య ప్రవేశం) అనే రీతిలో అతని అభిమానంలో అంతర్భూతులు అయిన వారయితే - **(మానిలత్తీర్)-** మహాపృథివిలో ఉన్నవారలారా! **"ఞాలత్తార్ తమక్కుమ్ వానత్తవర్క్కుమ్ పెరుమాన్"** (తిరువాయ్-4-5-8) (భూలోకవాసులకు, నిత్యసూరులకు నాథుడు) అనే రీతిలో అతనితో ఉన్న, విడువడానికి వీలుకాని సంబంధాన్ని కలవారు కాబట్టి మిమ్ములను విడువలేడు. **"ఞాలత్తార్ మన్దబుద్ధియుమ్"** (భూలోకవాసుల మందబుద్ధిని) అనికదా అనుగ్రహింపబడింది. ఈవిధంగా ప్రపత్తికంటేకూడా అతిసులభం అయిన ఉపాయాన్నికదా నేను మీకు విధించేది. అయితే, మీరు చెప్పినట్లు ఆశ్రయిస్తే జరిగేది ఏమి? అని అంటే,

(తేనార్ కమల త్తిరుమామగళ్‌కొళునన్ తానే వైకున్దమ్ తరుమ్)- 'తేనార్ కమల త్తిరుమామగళ్ కొళునన్" (తేనె నిండిన కమలంలో నివసించే లక్ష్మీదేవికి వల్లభుడు)

తానే గురువు అయినందున, ఆ సదాచార్యశ్రయణానికి (ఫలంగా) **"తేనైవ తే ప్రయాస్యంతి తద్విష్ణోః పరమం పదమ్"** (శ్రీవైష్ణవసంబంధంవల్ల వారు విష్ణువుయొక్క పరమపదాన్ని పొందుతారు) అనే రీతిలో స్వయంగానే **"ఆ తిరుమామకళ్ కొళ్ళునన్ తానే వైకుందమ్ తరుమ్"** అని అంటున్నారు. **"తిరుమాల్ వన్దు ఎన్ నెఞ్ఞు నిఱైయ పుకున్దాన్"** (తిరువాయ్-10-8-1) (శ్రియఃపతి వచ్చి నా మనస్సులో నిండుగా ప్రవేశించాడు) అని, **"అరవిన్దప్పావైయిమ్ తానుమ్ అకమ్బుడి వన్దు పుకున్దు"** (పెరియ-5-2-10) (లక్ష్మీదేవి తాను మనస్సులోకి వచ్చి ప్రవేశించి) అని, చెప్పేరీతిలో, ఈ చేతనుని పట్ల **"ఎన్నుళ్ళమ్ మాలుక్కిడమ్"** (నామనస్సు ఆశ్రితవ్యాముగ్ధుడైన భగవానునకు నివాసం) అనేరీతిలో విశిష్టమైన స్థానంగా వేంచేసి ఉండడంవల్ల అతడే ఇస్తాడని చెప్పవచ్చు. **"ఆచార్యనైప్పర్రు కై కాలైప్పిడిత్తు కార్యమ్ కొళ్ళుమోపాతి"** (ఆచార్యుని ఆశ్రయించడం భగవానుని కాళ్ళను పట్టుకొని కార్యాన్ని సఫలం చేసికొన్నట్లు) అనికదా చెప్పబడింది. ఈ రీతిలో అవినాభావంగా, అతిక్రమించడానికి వీలుకాకుండా ఉండే ఈ ఉపాయంతో **"తేనార్మలర్మేల్ తిరుమఙ్గై"** (తేనె నిండుగా ఉండే తామరపూవుపై ఉండే లక్ష్మీదేవి) అనేటట్లుండే లక్ష్మీదేవికి వల్లభుడైనవాడు ఆచార్యాభిమాననిష్ఠలకు ఫలాన్ని ఇవ్వడం ఆమె సంతోషంకోసం కనుక, **"యస్యా వీక్ష్య ముఖమ్"** (శ్రీస్తవం) (ఏ లక్ష్మీదేవి ముఖాన్ని చూచి, తత్ప్రకారం భగవానుడు సృష్ట్యాది లీలలను చేస్తాడో) అని అన్నట్లు లక్ష్మీదేవి ముఖవికాసంకోసం కేవలం సంబంధాన్నిమాత్రమే ఆధారంగా చేసికొని తానే అభిముఖ్యాన్నిచూపి శ్రీవైకుంఠాన్ని అనుగ్రహిస్తాడు. **"స్వయ మేవ పరం ధామ స్వయం నయతి మాధవః"** (స్వయంగానే మాధవుడు తన వైకుంఠానికి తీసికొనిపోతాడు) అని అన్నట్లు.

(తేనార్ కమల తిరుమామకళ్ కొళ్ళునన్) – తనతో గల సంబంధంచేత మధు సమృద్ధిని కల తామరపూవును తనకు నివాసస్థానంగా కల్గినదై, శ్రీః అనే తిరునామాన్ని కల్గినదైన లక్ష్మీదేవికి వల్లభుని వశీకరించుకుని, తమ సంబంధం మూలంగా ఏర్పడే ఘటకత్వాన్ని కల ఆచార్యుని ఆశ్రయించినవారికి ఫలసిద్ధిని కల్గిస్తుందికనుక, ఆమె ప్రీతికోసంగా తాను ఆరోపించుకొని, ఉభయనిరపేక్షుడై, **"అహం మోక్షయిష్యామి"** (నేను నిన్ను కర్మలనుండి విముక్తుని చేస్తాను) అనే రీతిలో

(తిరుమామకళ్ కొళ్ళుననానే) "తిరుమాల్ వైకుందమ్" (తిరువాయ్-107-8) (లక్ష్మీవల్లభుని వైకుంఠం) అని చెప్పబడే తనదైన **"వైకున్ద వాన్ పోకమ్"** (వైకుంఠమనే గొప్ప భోగాన్ని)ను అనుగ్రహిస్తాడు.

(వైకున్దమ్ తరుమ్)- "వీడుమ్ తరుమ్" (తిరువాయ్-3-10-11) (శ్రీవైకుంఠమనే గొప్ప భోగాన్ని కూడా అనుగ్రహిస్తాడు) అనే రీతిలో ఇద్దఱి చేరికలో నిత్యకైంకర్యంలోని రతిని కలవాడై, ఉజ్జీవించే రీతిలోని ప్రాప్యాన్ని అనుగ్రహిస్తాడు. ఇందులో సందేహం లేదు. ఈ పాశురమే ఈప్రబంధానికి అంతటికీ ప్రాణస్థానీయమైన పాశురంకదా! అందువల్ల దీనిద్వారా **"ఆచార్యాభిమానమే ఉత్తారకమ్"** అనే అర్థం చెప్పబడింది.

62. ఉయ్య నినైవుణ్డాకిలు ఙ్కురుక్కళ్ తమ్పదత్తే
వైయు మన్బుతన్నై యిన్ద మానిలత్తీర్-మెయ్యురైక్కేన్
పైయరవిల్ మాయన్ పరమపద ముఙ్గళుక్కామ్
కైయిలఙ్గు నెల్లిక్కని

ఇన్ద మా నిలత్తీర్= ఈ విశాలం అయిన భూమిలో పుట్టిన జనులారా!, ఉయ్య నినైవు ఉణ్డాకిల్= ఉజ్జీవించే అభిప్రాయం ఉన్నట్లయితే, అన్బుతన్నై = భక్తిని, ఉమ్ కురుక్కళ్ తమ్ పదత్తే= మీ ఆచార్యుల శ్రీపాదాలలో, వైయుమ్ =కల్గి ఉండండి, మెయ్ ఉరైక్కేన్ = నిజంగా చెబుతున్నాను, పై = (విశాలమైన) పడగలను, అరవిల్= ఆదిశేషుని పడుకగా కల, మాయన్= ఆశ్చర్యభూతుడైన సర్వేశ్వరుని, పరమపదమ్= పరమపదం, ఉఙ్గళుక్కు = ఆచార్యనిష్ఠులైన మీకు, కై ఇలఙ్గు = చేతిలో వెలిగే, నెల్లి క్కని = ఉసిరిక పండు, ఆమ్= కాగలదు.

ఉజ్జీవనాయ యది మానస ముత్సుకం వో నిష్ఠీయతాం నిజగురో శ్చరణారవిన్దే ।
సత్యం బ్రవీమి మనుజాः! ఫణిశాయిన స్త ద్దివ్యం పదం కరతలామలకం భవేద్వः ॥62

అఱుపత్తిరణ్డామ్ పాట్టు:- ఆక, క్కీళ్ ఇరణ్డుపాట్టాలుమ్ ఆచార్యసమ్బన్ధత్తాలుమ్, మసమ్బన్ధత్తాలుమ్ ఫలిక్కుమతాన లాభాలాభఙ్గళై దర్శిప్పిత్తరుళి, అర్థస్థితి ఇతువాన పిన్బు ఉఙ్గళుక్కు ఉజ్జీవనేచ్ఛై ఉణ్డాకిల్ కీళ్ చ్చొన్నపడియే ద్వయనిష్ఠరాయ్, స్తనన్ధయప్రజైక్కు వ్యాధియుణ్డానాల్ తఙ్గళైయాక నినైత్తు త్తాన్ ఔషధసేవై ప్పణ్ణి ప్రజైయినుడైయ నోయై పోక్కుమ్ వత్సలైయాన తాయైప్పోలే, తన్నై యశ్రీయమాఱి రక్షిక్కుమ్ సదాచార్యపరతన్త్రరాన తన్దామాచార్యర్కళ్ తిరువడికళిలే నిరతిశయప్రేమత్తై ప్పణ్ణుఙ్గోళ్. ముక్తభోగ్యనానవనుడైయ దేశ ముఙ్గళుక్కు అతిసులభమాక కిట్టు మెన్గిఱార్.

(ఉయ్య నినైవుణ్డాకిల్) "స్వోజ్జీవనేచ్ఛా యది తే" ఎన్గిఱపడియే ఉజ్జీవిక్కవేణు మెన్గిఱ ఇచ్ఛామాత్రముణ్డాకిల్. మనస్సహకారరూపమాన సమ్పత్తు సమ్పన్నమాయ్త్తాకిల్. ఇని అవర్కళుక్కు అరుమై పెరుమై ఎన్గిఱ దృష్టదారిద్ర్యప్రసఙ్గ మిల్లైయిఱే. ఇవర్కళై

ప్పార్త్తాల్ ఇతుతాన్ పరమభక్తయోపాతి అరితాయిత్తే. ఇప్పడి పెరుతళ్ళరితాన ఇచ్చైయైయుయిన నాఙ్గళ్ శెయ్యవేణ్డువతెన్? ఎన్న. (ఉఙ్గురుక్కళ్తమ్బదత్తే వైయు మన్బుతన్నై) ఉన్దమాచార్యర్తిరువడికళిలే. "ఉన్దాళిణై క్కీழ్ అన్బుతాన్ మికవు జ్కూర్న్దతు" ఎన్గిఱపడియే అతిస్నేహత్తై ప్పణ్ణివైక్కుమ్బడి ప్పారుఙ్గోళ్.

(వైయు మన్బుతన్నై) నిధియై అడియిలే ఇట్టువైక్కుమాప్పోలే అన్నైయు మడియిలే ఇట్టు వైయుఙ్కోళ్. పాదమూలత్తై ప్పற்றி యిరుక్కైయిత్తే ప్రాప్తమ్.

(ఉఙ్గురుక్కళ్) నానేతేను మెఙ్గురుక్కళ్ తన్బదత్తేయోప అన్నై వైక్క చ్చొల్లుకిఱతు. ఉఙ్గళుయిన అజ్ఞానాన్ధకారత్తై ప్పోక్కి, 'జ్ఞానదీపప్రదే గురౌ' ఎన్నుమ్బడి విజ్ఞాన ప్రదానాదికళైప్పణ్ణి రక్షిత్తుకొణ్డుపోరుమ్ మహోపకారకరానవర్కళుయిన విమలచరమ విగ్రహైకదేశమాయ్, పావనత్వ – భోగ్యత్వఙ్గళైయుయిత్తాన తిరువడికళిలే పరివై యుయిరాఙ్కోళ్ ఎన్టన్టో శొల్లుకిఱతు.

(తమ్పతత్తే అన్బుతన్నై వైయ్యుమ్) "కురుకూర్నమ్బి ముయల్కిన్ఱేన్ ఉన్టన్మొయ్కழల్ కన్నైయే" ఎన్టుమ్, "అన్బరడిక్కన్బర్" ఎన్ట జ్ఞొల్లుకిఱపడియే అన్బుక్కు అడియానతిలే అన్నై వైయుఙ్గోళ్. "అన్బవర్కణ్ణే వైత్తు" ఎన్గిఱ భగవద్భజన ముఙ్గళుక్కు అరితాయిత్తే ఇరుప్పతు. ఆకైయాలే సులభమాన విషయత్తైయే పற்றప్పారుఙ్గోళ్.

(ఇన్ద మానిత్తిర్) ఆచార్యన్ వన్దుఙ్గళై రక్షిక్కైక్కు ఎదిర్శూழల్ పుక్కు అవతరిత్తు త్తిరికిఱ ఇన్ద మహా పృధివియిలే జనిత్తు, అదిలే వసిక్కప్పெற்ఱ భాగ్యత్తైయుయైయవర్కళే! "ఇరున్ద ఊరిలిరుక్కుమ్ మానిదర్ ఎత్తవఙ్గళ్ శెయ్తార్కొలో" ఎన్టుమ్, "కోవిన్దన్ కుణమ్ పాడువారుళ్ళ నాడు ఎన్టుమ్, "పాతతూళి పడుతా లివ్వులకమ్ పాక్కియఙ్జెయ్తతే" ఎన్టజ్ఞొల్లుకిఱపడియే "ఊరుమ్ నాడు ముళకముమ్" తఙ్గళైప్పోలే ఆక్కుమ్ తన్మైయై యుయైయరాయితే ఉఙ్గురుక్కళిరుప్పతు.

(ఇన్ద మానిలత్తిర్ ఉఙ్గురుక్కళ్ తమ్బుతత్తై వైయు మన్బుతన్నై) "మానిదర్క్కాయిన్నిలత్తే తోற்றుతలాల్ యార్క్కు మవన్తాళిణైయే యున్నువతే శాల వుఱుమ్" ఎన్గిఱపడియే ఉఙ్గళై రక్షిక్కైక్కాకవే అవన్ ఇజ్జగత్తిలే అవతరిత్తు చ్చరరూపియాయ్, "చచార వసుధాతలే" ఎన్నుమ్బడి సఞ్చరిత్తుకొణ్డు పోరుకిఱ జగత్తిలే వర్త్తిక్కిఱ నీఙ్గళ్. "ఇతెల్లామ్ మదర్థమాక వన్తో" ఎన్ట విచారిత్తు, అచ్చరణయుగఙ్గళిలే సంగత్తై పణ్ణుఙ్గోళ్. "ఎఙ్గుమ్ తిరిన్దు అరఙ్గనెమ్మానుక్కే కాతల్ శెయ్ తొణ్డర్" ఎన్నుమ్బడి సఙ్గత్తై యుణ్డాక్కుమ్బడియాయితే అవర్కళిరుప్పతు. అన్టిక్కే, "మానిలత్తిర్" ఎన్ట ఇరున్దతే కుడియాక ఎల్లార్క్కుమ్ ఉపదేశిత్తాల్, "యది కశ్చి న్ముముక్షు స్యాత్" ఎన్ట ఓరొరుత్తర్తానుణ్డాకాతో! ఎన్ట

సర్వాధికారమాక సమ్బోధిత్తరుళుకిఱారాకవుమామ్. నీరిప్పడి ఉపదేశియాన్నీర్, ఎఙ్గళుదైయ అల్పమాన అనుకూల్యత్తుక్కు అధికమాన ఫలమ్ సిద్ధిక్క ప్పుకుకిఱతో? ఎన్న,

(మెయ్యురైక్కేన్) ఇవ్వర్థత్తిల్ సంశయ మిలై ఎన్ను మిడత్తుక్కు నాన్ సత్యపూర్వకమాక చ్చొల్లుకితేన్– "సత్యపూర్వ మిదం వచః" ఎన్నుమాపోలే. ఇప్పడి యాప్తనాన నాఞ్జొల్లుకైయాలే ఫలసిద్ధియిల్ కణ్ణழிవిలై. "పొయ్యిలాత మణవాళమాముని" యాన ఇవరిప్పడి 'మెయ్యురైక్కేన్' ఎన్నైయాలే అమోఘుమాయిరుక్కిఱ ఇవర్ ప్రత్యయమడియాక ఎల్లార్క్కుమ్ పేఱు తప్పాతెన్ట తుణిన్దిరుక్కలామితే.

(మానిలత్తిర్ మెయ్యురైక్కేన్) ఎన్నైయాలే, "రామేణ హి ప్రతిజ్ఞాతం హర్యృక్షగణ సన్నిధౌ'' ఎన్ట అన్ద మహాపరిషత్తిలే సత్యవాక్యరాన పెరుమాళ్ శపథమ్ కూఱినాఱ్పోలేయాయ్తు ఇవరు మివర్కళ్నడువే శపథమ్ కూఱినపడి. ఇని, ఇవర్కళ్ పెఱ ప్పుకుకిఱ ఫలవేష మిరుక్కుమ్బడియై అరుళిచ్చెయ్కిఱార్. అతుతాన్ ఫలపర్యన్త మాయితే ఇరుప్పతు.

(పైయరవిల్ మాయ నిత్యాది). "పైత్త పామ్బణైయాన్ తిరువేఙ్కడమ్" ఎన్గిఱపడియే అస్పృష్టసంసారగన్ధరాన నిత్యసూరికళుక్కు అనుభావ్యనా యిరుక్కిఱవనుదైయ శ్రీవైకుణ్ఠమ్ నిత్యసంసారికళాయిరుక్కిఱ ఉఙ్గళుక్కడియిలే అన్బుణ్డాకైయాలే "ఆకైత్తణైప్పార్ కుణైవరే యాయిరవాయ్ నాకత్తణైయాన్ నకర్" ఎన్టుమతు అతిసులభమాయ్, అమోఘుమాక సిద్ధిక్కుమ్. (మానిలత్తిర్ పైయరవిల్ మాయన్ పరమపద ముఙ్గళుక్కామ్) "అణైవతు అరవణైమేల్ ప్పూమ్ పావైయాక్కమ్ పుణర్వతు" ఎన్టుమ్, "తయా సహాసీన మనంతభోగిని" ఎన్టుమ్, "శేషభోగే శ్రియా సహాసీనమ్" ఎన్టుమ్, "అనన్తఫణామణికళ్ తన్టిలొళిమణ్డలత్తినిదైయిల్ వడివారుమ్ మామలరాళ్ వలవరుకుమ్ మற்ఱ నిలమకళు మాయ్మకళు మిడవరుకు మిరుక్క నడువాక వీற்றిరుక్కుమ్ నారణనై" ఎన్టజ్ఞొల్లు కిఱపడియే పత్నీపరిజనాది పరివృతమాయిరుక్కిఱ ఉఙ్గళుక్కు "బ్రహ్మణః సాయుజ్యం సలోకతా మాప్నోతి" ఎన్గిఱపడియే సిద్ధిక్కుమ్. ఇతుతాన్, "ఏవంవిత్పాదేనాధ్యారోహతి" ఎన్గిఱపడియే పాదపీఠత్తిలే అడియిట్టు ఏఱి మడియిలే యిరుక్కుమ్బడియాక లభిక్కుమ్. పరమభోగికళోడే సమానభోగికళామ్బడి యాయితే ఇరుప్పతు.

(పైయరవిల్ మాయన్ పరమపద ముఙ్గళుక్కామ్) స్వసంస్పర్శత్తాలే వికసిత ఫణత్తైయుయైయనాయ్, శైత్యమార్దవసౌరభ్యాదికళై ప్రకృతియాక ఉడైయనాన తిరువనన్దాழ్వాన్ దివ్యసింహాసనమాక వుడైయనాయ్, దివ్యమహిషీపరివృతనాయ్,

అపరిచ్ఛిన్నస్వరూపరూపగుణవిభూతికళాల్ ఆశ్చర్యభూతనానవనుడైయ "తన్నుడైచ్చోతి" ఎన్నుమ్బడియాన పరన్ధామమానతు ఉజ్జీవనాపేక్షైయుడైయ ఉజ్గళుక్కు అయత్నమాక క్కైక్కూడుమ్. ఏవంవిధమహోఫలమానతు లభిక్కుమతుక్కు ఒరు ఫలత్తై దృష్టాన్తమాక చ్చొల్లుకిఱతు మేల్.

(క్రియిలబ్ధ నెల్లిక్కని) ఎన్ఱు. అతావతు – "క్రియిల్ క్కని ఎన్ఱ కణ్ణై క్కాట్టిత్తరిలుమ్", "వైకున్దమానకర్ మఱ్ఱతు కైయతువే" ఎన్గిఱపడియే ఇవర్కళుక్కు క్కరతలామలకమ్బోలే కైవశమాక సిద్ధిక్కు మెన్గై. "కైయుఱు నెల్లిక్కనియై క్కాట్టి" ఎన్నక్కడవతిఱే.

(క్రియిలబ్ధ నెల్లిక్కని) ఉళ్ళఙ్గైయిలే విళఙ్గా నిఱ్ఱిఱ కరునెల్లిప్పழమ్బోలే కైవశమామ్. అతు కార్యసిద్ధియై ప్పణ్ణికొడుక్కుమ్. ఇతు స్వరూపసిద్ధియై ప్పణ్ణికొడుక్కుమ్. (పరమపదమ్). "తద్విష్ణోः పరమం పదం సదా పశ్యన్తి సూరయः" ఎన్గిఱపడియే నిత్యసూరికళాలే నిత్యానుభావ్యమాయిరుక్కుమ్బడి ఉజ్గళుక్కు సర్వకాలముమ్ కణ్ణార క్కణ్డనుభవిక్కుమ్బడియా యిరుక్కుమ్బడి. "కణ్డఱితియే" ఎన్నక్కడవతిఱే. అతుతాన్ "నీలాఞ్జనాద్రినిభ" మెన్నుమ్బడియాన "మైప్పడిమేని"యిఱే.

(పైయరవిల్ మాయన్ పరమపదమ్) తన్నై ఆశ్రయిత్తవర్కళై అశేషశేషవృత్తియిలు మన్వితరైయాక్కి యడిమైక్కొళ్ళుమవనుడైయతాయ్, అవ్వడిమైక్కు వర్ధకమాయిరుప్పతాన పరమపదమానతు.

(ఉజ్గళుక్కామ్) ఉయ్య నినైవుడైయ ఉజ్గళుక్కామ్. నీజ్గళిచ్చిక్కవుమ్ వేణ్డా; అవన్దానే తరవుమ్ వేణ్డా. నీజ్గళుజ్గళుక్కు వకుత్తపదత్తిలే పఱ్ఱాణ్డాయిరుక్క "వానవర్ నాట్టియుమ్ నీ కణ్డుకొళ్" ఎన్ఱ అవర్కళుక్కుక్కైయడై పార్క్కి క్కొడుత్త అన్ద ప్పదమ్ కోల్ విழుక్కాట్టాలే ఉజ్గళతాయే యిరుక్కుమ్. "భుఙ్క్ష్వ భోగా నవిదితనృప స్సేవకస్యార్ఘకాదిः" ఎన్ఱుమ్, "నఱ్ఱాతైచ్చెమ్ముతల్వర్ తమ్ముతన్ఱో తాయ ముతైతాన్" ఎన్ఱ ఞ్ఞొల్లక్కడవతిఱే.

(ఉజ్గళుక్కామ్) ఎతేనుమ్ జన్మవృత్తజ్ఞానత్తైయుడైయరా యిరున్దికోళేయాకిలుమ్, ఉజ్జీవనేచ్ఛక్కళాయ్, ఆచార్యవిగ్రహత్తిలే విరుప్పత్తైయుడైయరాయ్ ఇరుక్కిఱ ఉజ్గళుక్కు ఉయరత్తియిలే ఇరుక్కిఱ మహోఫలమానతు అడియిలే యిరుక్క మడియిలే విழుమ్బడి కైకణ్ట ఫలమాయిరుక్కుమ్.

(పరమపద ముజ్గళుక్కామ్) అతిలొరు సన్దేహ మిల్లై. "సిద్ధి ర్భవతి", "నిస్సంశయస్తు తద్భక్తపరిచర్యారతాత్మనామ్". "వేఱొక వేఱ్ఱియిరుప్పారై వెల్లుమే మఱ్ఱవరై చ్చాఱ్ఱి యిరుప్పార్ తవ" మెన్ఱుమ్, "మధురకవి శొన్న శొల్ నమ్బువార్ పతి వైకున్ద" మెన్ఱుఞ్ఞొల్లక్కడవతిఱే.

అఱువై రెండవ పాశురం :- ఈ విధంగా గత రెండు పాశురాలతో ఆచార్య సంబంధం ఉండడంవల్ల, ఆ సంబంధం లేనందువల్ల ఫలించే లాభాలాభాలను తెలియజేసి, వాస్తవస్థితి ఇది అయిన తరువాత మీకు ఉజ్జీవించే కోరిక ఉన్నట్లయితే పూర్వం చెప్పిన రీతిలో ద్వయంలో నిష్ఠను కలవారై, చంటి బిడ్డకు వ్యాధి కలిగితే తన లోపంగా తలచి, తాను ఔషధసేవను చేసి, బిడ్డకు ఆ బాధను పోగొట్టే వత్సల అయిన తల్లివలె, తమను తాను బాధపడి అయినా రక్షించే సదాచార్యపరతంత్రులైన మీ మీ ఆచార్యుల శ్రీపాదాలలో గొప్పదైన ప్రేమను కల్గి ఉండండి. (అపుడు) ముక్తభోగ్యుడైనవాని దేశం మీకు అతిసులభంగా సమీపిస్తుంది– అని అంటున్నారు.

(ఉయ్య నినైవుణ్డాకిల్)– "సోజ్జీవనేచ్ఛా యది తే" (తత్త్వత్రయ వ్యాఖ్య–40 సూ) (మీ ఉజ్జీవనంలో మీకు ఆశఉంటే) అనే రీతిలో ఉజ్జీవించాలనే ఇచ్ఛఅయినా ఉంటే. మనస్సు సహకరించడమనే సంపద చక్కగా ప్రాప్తిస్తే, ఇకవారికి **"అరుమై పెరుమై"** అనే దృష్టదారిద్ర్యప్రసక్తిలేదు. వీరిని గమనిస్తే, ఇది (ఉజ్జీవనేచ్ఛ) పరభక్తివలె అరుదుగా కదా ఉంటుంది. ఈవిధంగా పొందడానికి అరుదైన ఇచ్ఛను కల మేము చేయవలసినది ఏమి? అని అంటే,

(ఉమ్ కురుక్కళ్ తమ్పదత్తై వైయు మన్బుతన్నై)– మీ మీ ఆచార్యుల శ్రీపాదాలలో **"ఉన్ తాళిణై క్కీழ్ అన్బుతాన్ మికవుమ్ కూర్న్దదు"** (నీ శ్రీచరణాలలో లోపభక్తిని కల్గియున్నది) అనే రీతిలో అతిస్నేహాన్ని (భక్తిని) కల్గి ఉండేటట్లు ప్రయత్నించండి.

(వైయు మన్బుతన్నై)– నిధిని అడిలో (మూలంలో)లో ఉంచినట్లు, ప్రేమను కూడా ఆడిలో (పాదంలో) ఉంచండి. పాదమూలాన్ని ఆశ్రయించి ఉండడమేకదా తగినది.

(ఉమ్ కురుక్కళ్)– నేను ఏదయినా మా గురువుల పాదాలలోనా భక్తిని కల్గి ఉండమని అంటున్నాను! మీ అజ్ఞానాంధకారాన్ని పోగొట్టి, **"జ్ఞానప్రదీపే గురౌ"** (జ్ఞానానికి గొప్ప దీపంవంటి గురువు) అనేరీతిలో విజ్ఞానప్రదానాదులను చేసి, రక్షిస్తూ ఉండే మహోపకారకులైనవారియొక్క విమలమైన చరమవిగ్రహంలో ఒక భాగమై, పావనత్వ–భోగ్యత్వాలను కల శ్రీపాదాలలో అభినివేశాన్ని కలవారుగా ఉండండి– అని కదా చెబుతున్నాను.

(తమ్పదత్తై అన్బుతన్నై వైయుమ్)– "కురుకూర్ నమ్బి ముయల్కిన్ఱేన్ ఉన్దన్ మొయ్కழల్ క్కన్బు" (కణ్ణినుణ్–10) (కురుకూర్‌కు ప్రభువైన మీ పాదాలలో భక్తిని యాచిస్తున్నాను) అని, **"అన్బరడిక్కన్బర్"** అని చెప్పే రీతిలో **"అన్బు"**కు (భక్తికి) మూలమైనదానిలో భక్తిని కల్గి ఉండండి. **"అన్బవర్‌కణ్ణే వైత్తు"** (భక్తిని వారిపట్ల కలిగి)

అనే భగవద్భక్తి మీకు అలభ్యంగాకదా ఉంటుంది. అందువల్ల సులభం అయిన విషయాన్ని ఆశ్రయించడానికి ప్రయత్నించండి.

(ఇన్ద మా నిలత్తిర్)– ఆచార్యుడు వచ్చి మిమ్ములను రక్షించడంకోసం ఎదురు **"ఎదిర్శూళ్‌ల్"** (పన్నాగం) పన్ని, (తిరువాయ్–2–76) అవతరించి తిరిగే ఈ మహాపృథివిలో పుట్టి, అందులో నివసించగల్గిన భాగ్యాన్ని కలవారలారా! **"ఇరున్ద ఊరిలిరుక్కుమ్ మానిడర్ ఎత్తవఙ్గళ్ శెయ్‌దార్‌కొల్లో"** (పెరియా 4–4–7) (భగవత్ భక్తులు ఉండే ఊరిలో నివసించే మానవులు ఏ గొప్ప తపస్సును చేసారో కదా!) అని, **"కోవిన్దన్ కుణమ్ పాడువారుళ్ళ నాడు"** (గోవిందుని గుణాలను కీర్తించేవారు ఉండేదేశం) అని, **"పాతతూళి పడుదలాల్ ఇవ్వులకమ్ పాక్కియమ్ శెయ్‌దదే"** (పెరియా–4–4–8) (భక్తుల పాదదూళి పడడంవల్ల ఈలోకం అదృష్టానికి నోచుకొన్నది) అని చెప్పే రీతిలో **"ఊరుమ్ నాడుమ్ ఉలకముమ్"** (తిరువాయ్–6–7–2) (పల్లెలు, నగరాలు, లోకం అంతటినీ) తమవలె మార్చే స్వభావాన్ని కలవారైకదా మీ గురువులు ఉంటారు.

(ఇన్ద మా నిలత్తిర్ ఉమ్‌కురుక్కళ్‌తమ్ పదత్తై వైయు మున్బుత్తన్నై" – "మానిడర్‌క్కాయ్ ఇన్నిలత్తే తోన్ర్‌ుదలాల్ ఆర్‌క్కు మవన్తాళిణైయే యున్నువదే శాల పుఱుమ్" (మానవులకోసం ఈలోకంలో అవతరించినందు వల్ల అందరు అతని పాదాలను ఆశ్రయించడమే తగినది) అనే రీతిలో మిమ్ములను రక్షించడంకోసమే అతడు ఈ లోకంలో అవతరించి, చరరూపియై, **"చచార వసుధాతలే"** అనే రీతిలో సంచరిస్తూ ఉంటే, లోకంలో వర్తించే మీరు. ఇది అంతా నాకోసం కదా! అని విచారించి, శ్రీపాదద్వంద్వంలో సంబంధాన్ని కల్గి ఉండండి. **"ఎఙ్గుమ్ తిరిన్దు అరఙ్గనెమ్మానుక్కే కాతల్ శెయ్ తొణ్డర్"** (పెరుమాళ్–2–6) (లోకంలో అంతట తిరిగి, శ్రీరంగనాథుని విషయంలో భక్తిని కలిగి ఉండే దాసులు) అనే రీతిలో తమ సంబంధం కల్గించేటట్లుగా కదా వారు ఉంటారు. లేక, **"మా నిలత్తిర్"** అని అంటూ అందరికీ ఉపదేశిస్తే **"యది కశ్చి న్ముముక్షుః స్యాత్"** (ఎవడో ఒకడైనా ముముక్షువు కాడా!) అన్నట్లు ఎవరో ఒకరు ఉండరా ! అని సర్వాధికారంగా సంబోధిస్తున్నారు– అని కూడా కావచ్చు. మీరు ఈవిధంగా ఉపదేశిస్తున్నారు. మా అల్పమైన అనుకూల్యానికి అధికమైన ఫలం సిద్ధిస్తుందా మఱి ! అని అంటే–

(మెయ్యుఱైక్కేన్)– ఈ అర్థంలో సందేహం లేదు" అనే విషయానికి నేను సత్యపూర్వకంగా చెబుతున్నాను. **"సత్యపూర్వ మిదం వచః"** (ప్రమాణపూర్వకంగా ఈమాటను) అన్నట్లు. ఈవిధంగా ఆప్తుణ్ణి అయిన నేను చెప్పినందువల్ల ఫలం కలగడంలో లోపం లేదు. **"పొయ్యిలాద మణవాళ మామునులు"**. (అసత్యం ఏమాత్రం లేని

వరవరమునులు) (మణవాళమహాముని వాగ్గిత్తిరు నామం) ఈవిధంగా **"మెయ్యుఱైక్కేన్"** అని అనడంచేత అమోఘంగా ఉండే వీరి (జ్ఞానం) నమ్మకం మూలంగా అందఱికీ ఫలం తప్పదు– అనే నిశ్చయంతో ఉండవచ్చుకదా !

(మానిలత్తిర్ ! మెయ్యుఱైక్కేన్)– "రామేణ హి ప్రతిజ్ఞాతం హర్యృక్షగణసన్నిధౌ" (వానరుల సమక్షంలో శ్రీరాముడు ప్రతిజ్ఞ చేశాడు కదా) (రామా –సుందర–51–33) అని ఆ మహాసభలో సత్యాన్ని పలికే శ్రీరామచంద్రుడు శపథం చేసినట్లే అయినది– వీరుకూడా వీరి మధ్యలో శపథం చేసిన తీరు. ఇక, వీరు పొందబోయే ఫలం స్వరూపం ఎటువంటిదో తెలుపుతున్నారు. అది ఫలపర్యంతంగాకదా ఉంటుంది.

(పైయరవిల్ మాయన్)– ఇత్యాది **"పైత్త పామ్బణైయాన్ తిరువేఙ్గడమ్"** (తిరువాయ్–3–3–11) (వికసించిన పడగలను గల ఆదిశేషుని పడుకగా కలిగిన వాని తిరుమల) అనే రీతిలో సంసారగంధస్పర్శను ఏమాత్రం లేని నిత్యసూరులకు అనుభవించదగినవాడై ఉండే వాని శ్రీవైకుంఠం నిత్యసంసారులై ఉండే మీకు ప్రారంభంలోనే భక్తి ఉండడంవల్ల **"ఆక త్తుణైప్పార్ అణైవరే ఆయిరవాయ్ నాకత్తణైయాన్ నకర్"** (ముదల్ తిరు–32) (పంచేంద్రియాలను నియంత్రించి, మనస్సులో భగవానుని ధ్యానించేవారే వేయిపడగలను కల ఆదిశేషుని పడుకగా కల్గినవాని వైకుంఠాన్ని చేరుతారు) అన్నది అతిసులభంగా, అమోఘంగా సిద్ధిస్తుంది.

(మానిలత్తిర్ పైయరవిల్ మాయన్ పరమపద ముఙ్గళుక్కామ్)– "అణైవదర వణమేల్ పూమ్‌పావైయాకమ్ పుణర్‌వదు" (తిరువాయ్–2–8–1) (శయనించడం ఆదిశేషునిపై, ఆలింగనం చేసుకోవడం లక్ష్మీవక్షస్సును) అని, **"తయా సహాసీన మనంతభోగిని"** (స్తోత్రరత్నం) (లక్ష్మీదేవితో ఆదిశేషునిపై ఆసీనుడైనవానిని) అని **"శేషభోగే శ్రియా సహాఽసీనమ్"** (వైకుంఠగద్యమ్) (ఆదిశేషునిపై లక్ష్మీదేవితో కలసి కూర్చొన్న వానిని) అని, **"అనన్తన్ పణామణి కళికళ్ తన్నిలాళిమణ్డలత్తినిడైయిల్ వడి వారుమ్ మామలరాళ్ వల వరుకుమ్ మన్ర్‌ై నిలమకళుమాయ్‌మకళు మిడవరుకు మిరుక్క నడువాక వీన్ర్‌ిరుక్కుమ్ నారణనై"** (అనంతుని పడగల మీద ఉన్న మణుల కాంతి మండలంమధ్యలో రూపసంపన్న అయిన లక్ష్మీదేవి కుడివైపు, మిగిలిన భూదేవి, నీళాదేవి ఎడమవైపు ఉండగా మధ్యలో వేంచేసి ఉన్ననారాయణుని) అని చెప్పే రీతిలో పత్నీజనాదులతో కలసి పరివేష్ఠితుండేవాని నిత్యవిభూతి, **"ఇరుళ్ తరు మాఞాలమ్"** (తిరువాయ్–10–6–1) (అజ్ఞానాన్ని కలిగించే విశాలమైన భూమి) లో బద్ధులై ఉండే మీకు **"బ్రహ్మణః సాయుజ్యం సలోకతా మాప్నోతి"** (పరమాత్మ యొక్క సాయుజ్యాన్ని, సాలోక్యాన్ని పొందుతాడు) అన్నట్లు సిద్ధిస్తుంది. ఇది **"ఏవంవిత్ పాదేనాధ్యారోహతి"**

(క్రౌషీతకి) (ఈ విధమైన బ్రహ్మజ్ఞానాన్ని కలవాడు తనపాదంతో ఆదిశేషుని అధిరోహించి) పరమాత్మ దగ్గరకు చేరతాడు. అనే రీతిలో పాదపీఠంలో కాలు పెట్టి ఎక్కి, ఒడిలో కూర్చుండేటట్లుగా లభిస్తుంది. పరమభోగులతో సమానమైన భోగం కలవారు అయేటట్లుగాకదా ఉంటుంది.

(పైయరవిల్ మాయన్ పరమపద ముఙ్గళుక్కామ్)– తన స్పర్శచేత వికసించిన పడగలను కలవాడై, శైత్య–మార్దవ– సౌభ్యాదులను సహజంగా కల తిరువనన్దాళ్వాన్‌ను దివ్యసింహాసనంగా కలవాడై, దివ్యమహిషీపరివృతుడై, అంతు లేని స్వరూప–రూప–గుణ–విభూతులచేత ఆశ్చర్యకరుడైయున్నవానియొక్క **"తన్నుడై చ్చోది"** (తిరువాయ్–3–10–6) (తన దివ్య జ్యోతిర్మయరూపం) అనే రీతిలోని పరమపదం ఉజ్జీవించాలనే ఆశను కల మీకు అయత్నంగానే లభిస్తుంది. ఇటువంటి మహాఫలం అనేది లభిస్తుంది అనే విషయానికి ఒక ఫలాన్ని దృష్టాంతంగా ఇకపై చెబుతున్నారు.

(కై యిలఙ్గు నెల్లిక్కని)– అని. అంటే **"కైయిల్ కని ఎన్న కణ్ణినై క్కాట్టిత్తరిలుమ్"** (ఇరామానుశ–104) (చేతిలోని ఉసిరికవలె ప్రత్యక్షంగా శ్రీకృష్ణుని దర్శింపజేస్తుంది) **"వైకున్దమానకర్ మన్ఱదు కైయదువే"** (తిరువాయ్–4–10–11) (వైకుంఠ మహానగరం, ఇంకా అన్నీ హస్తగతం అవుతాయి) అనే రీతిలో వీరికి కరతలామలకంవలె హస్తగతం అవుతుంది– అని భావం. **"కైయురు నెల్లిక్కనియై క్కాట్టి"** (చేతిలోని ఉసిరికపండునువలె చూపించి) అని అనదగినదికదా!

(కై యిలఙ్గు నెల్లి క్కని)– మీ చేతిలో ప్రకాశిస్తూ ఉండే ఆమలకఫలంవలె (ఉసిరిక) చేతికి వశమౌతుంది. అది (ఉసిరిక) కార్యసిద్ధిని కలుగజేస్తుంది– ఇది (పరమపదం) స్వరూపసిద్ధిని కలిగిస్తుంది.

(పరమపదమ్)– "తద్విష్ణోః పరమం పదగ్ం సదా పశ్యంతి సూరయః", (విష్ణుసూక్తం) (ఆ విష్ణువుయొక్క పరమపదాన్ని నిత్యసూరులు సదా దర్శిస్తారు) అనే రీతిలో నిత్యసూరులచేత నిత్యానుభావ్యంగా ఉంటుంది. **"కణ్డఱితియే"** (ముదల్ తిరు–85) (పరమాత్మ రూపాన్ని దర్శించి తెలిసికొన్నావా?) అని అనబడుతున్నది కదా. అది **"నీలాంజనాద్రినిభమ్"** (సుందరబాహుస్తవం) (నల్లని కాటుక కొండవంటివాడు) అనే రీతిలోని **"మైప్పడి మేని"** (తిరువిరు–94) (కాటుకవంటి నల్లని మేని) కదా!

(పైయరవిల్ మాయన్ పరమపదమ్)– తనను ఆశ్రయించినవారిని సమస్త కైంకర్యాలలోను అన్వయించేటట్లు చేసి, కైంకర్యాన్ని స్వీకరించేవానికి సంబంధించినదై, ఆ కైంకర్యాన్ని వృద్ధిచేసేదియై ఉండే పరమపదం.

(ఉఙ్గళుక్కామ్)– ఉజ్జీవించాలనే ఆలోచనను కల మీకు కలుగుతుంది. మీరు ఆశపడ నక్కఱలేదు. అతడు ఇవ్వనూ అక్కఱలేదు. మీరు మీకు తగినచోట పదంలో సంబంధంకలవారైతే, **"వానవర్ నాట్టైయుమ్ నీ కణ్డుకొళ్"** (తిరువాయ్–3–9–9) (పరమపదాన్ని కూడా నీవు పొందు) అని వారికి స్వాధీనం చేసిన ఆ పదం యాదృచ్ఛికంగా అయత్నంగా మీదే అవుతుంది. **"భుంక్తే భోగా నవిదితనృపః సేవకస్యార్థకాదిః"** (న్యాసతిలకం) (రాజును గూర్చి తెలియని అతని భృత్యుని సంతానం సైతం ఆ రాజు ఇచ్చిన సంపదను అనుభవిస్తారు) అని, **"నన్ఱాత్తై చ్చెమ్ముదల్వర్ తమ్మదన్నో తాయముత్తైతాన్"** (ఆర్తి) (60–) (నిరుపాధికుడైన తండ్రి సొత్తు దాయాదిక్రమంలో పుత్రులకే కదా చెందుతుంది) అని చెప్పదగినదికదా!

(ఉఙ్గళుక్కామ్)– ఏదయినా జన్మ–వృత్తజ్ఞానాన్ని కలవారుగా ఉన్నా, ఉజ్జీవనేచ్ఛను కలవారై, ఆచార్యుని దివ్యమంగళవిగ్రహంలో అభినివేశాన్ని కలవారై ఉండే మీకు – అనిభావం. చెట్టుపై ఉన్నతస్థలంలో ఉండే గొప్ప ఫలం అడి(మూలం) దగ్గఱ ఉంటే ఒడిలో పడినట్లు ప్రత్యక్షఫలంగా ఉంటుంది.

(పరమపద ముఙ్గళుక్కామ్)– అందులో ఏ సందేహం లేదు. **"సిద్ధి ర్భవతి... నిస్సంశయ స్తు తద్భక్తపరిచర్యారతాత్మనామ్",** (భగవానుని సేవించేవారి కార్యసిద్ధి కల్గుతుందా కలుగదా? అనే సందేహం కలుగవచ్చు. కాని, భగవద్భక్తుల సేవలో ఆసక్తిని కలవారి కార్యసిద్ధ కల్గడం నిశ్చయం) **"వేఱొక ఏన్ఱిరియిరుప్పారై వెల్లుమే మన్ఱవరై చ్చార్త్తియిరుప్పార్ తవమ్"** (నాన్ముకన్ తిరు–18) (నృసింహమూర్తిని అద్వితీయునిగా తలచేవారి తపస్సును, ఆస్వామి భక్తులను సేవించే వారి తపస్సు జయిస్తుంది కదా) అని, **"మదురకవి శొన్న శొల్ నమ్బువార్ పతి వైకున్దమ్"** (కణ్ణినుణ్–10) (మధుర కవుల సూక్తులను నమ్మేవారి స్థానం వైకుంఠం) అని చెప్పదగినదికదా!

63. అశారియన్ శెయ్‌ద వుపకారమానవదు
తూయ్‌తాక నెఞ్ఞుతన్నిల్ తోన్ఱుమేల్– దేశా
తరత్తిలిరుక్క మనన్దాన్ పొరున్దమాట్టాదు
ఇరుత్తలిని యేదఱియోమ్ యామ్

అశారియన్ శెయ్‌ద = ఆచార్యుడు చేసిన, అదు ఉపకారమాన అదు = ఆ ఉపకారం అన్నది, తూయ్ తాక = నిర్మలంగా, నెఞ్ఞు తన్నిల్ =మనస్సులో, తోన్ఱుమేల్= స్ఫురించినట్లయితే, దేశాన్తరత్తిల్ ఇరుక్క=ఆచార్యకైంకర్యంలేని దేశాంతరంలో ఉండడానికి, మనన్దాన్ = మనస్సు అయితే, పొరున్ద మాట్టాదు = ఆసక్తిని కల్గి ఉండదు, ఇని= ఈ

రీతిలో ఉన్న తరువాత, ఇరుత్తల్ = ఆచార్యకైంకర్యాన్ని విడిచి ఉండడానికి, ఏదు = ఏమి కారణమో!, యామ్= మేము, అఱియోమ్ = తెలియలేము.

ఉజ్జీవనాయ విహితా గురుణోపకారా శ్చిత్తే లగన్తి విమలా యది చేతనానామ్ ।
దేశాన్తరే నివసనం న మనోఽపి మృష్యే ద్వాసః కథం ను భవితేతి వయం న విద్మః ॥63

అఱుపత్తు మూన్రామ్ పాట్టు :- కీళ్, మూన్ఱు పాట్టాలుమ్ ఆచార్యనుడైయ ఉత్తారకత్వత్తై అరుళిచ్చెయ్తార్. ఇప్పాట్టిల్, అవన్ పణ్ణిన ఉపకారత్తై అరుళిచ్చెయ్కిఱార్-

(ఆశారియఱ్ఱైయ్త ఉపకారమ్) ఎన్ఱ తొడఙ్గి. జ్ఞానప్రదానాద్యుపకారఙ్గళాలే రక్షిత్తు ప్పోన్ద అన్ద ఆచార్యన్ శెయ్త మహోపకారమానతు తన్దామ్ మనస్సిలే విశదమాక ప్రకాశిత్తతాకిల్. ఇప్పడి కృతజ్ఞనాన శిష్యనుడైయ మనస్సుతాన్ అవన్ సన్నిధిక్కు అశలాన దేశాన్తరత్తిల్ సక్తమాయ్ వర్త్తిక్క క్షమమాకాతు- ఎన్గిఱార్.

(ఆశారియన్ శెయ్త ఉపకారమానవతు) ఇవనుజ్జీవనత్తుక్కుడలాక సదాచార్యన్ శెయ్త సదృశప్రత్యుపకారరహితమాన అన్ద మహోపకారమానతు. అతుతాన్ వాచామగోచరమా కాయాలే. "అతు" ఎన్ను మత్తనై. అప్పడిప్పట్ట అతుతాన్. (తూయ్తాక నెఞ్ఞుతన్నిల్ తోన్ఱుమేల్) జ్ఞానప్రదానమ్ తొడఙ్గి మోక్షలాభపర్యన్తమ్ నడత్తిప్పోరు ముపకారపరమ్పరైకళ్.

(ఉపకారమానవతు) "ఆత్మనో హ్యతినీచస్య యోగిధ్యేయపదార్వ తామ్, కృపయైవోపకర్తార మాచార్యం సంస్మరే త్సదా" ఎన్ఱుమ్, "అత్తా నీ శెయ్తన అడియేనతియేనే" ఎన్ఱుమ్, "ఎన్నై త్తీమనమ్ కెడుత్తాయ్, మరువిత్తొఴుమ్ మనమేతన్దాయ్", "ఉనక్కెన్ శెయ్కేన్" – ఎన్ఱిప్పడి ఈడుపడుమ్బడి పెరునల్లుతవియాన అన్ద మహోపకార మానతు మనస్సిలే నిర్మలమాక ప్రకాశిత్తతాకిల్. సఙ్కోచమఱ విశాలమాక ప్రకాశిత్తతాకిల్. "ఆకిల్- ఎన్గిఱ ఇత్తాలే కృతజ్ఞత్తైయిలుణ్డాన అరుమై తోన్ఱుకిఱతు. కృతఘ్న రాయిరుప్పారొఴిన్ను కృతజ్ఞరాయిరుక్కుమవర్కళ్ తేట్టమాయిఱే ఇరుప్పతు. ఇప్పడి ఇరుక్కిఱ ఇస్సంసారత్తిలే. "గుర్వర్థ స్త్యాత్మనః పుంసః కృతజ్ఞస్య మహాత్మనః" ఎన్గిఱపడియే కృతజ్ఞరాయిరుప్పార్ ఇవరొరువరుమేయిఱే యుళ్ళతు. "తేశన్దికఴన్తిరువాయ్మొఴిప్పిళ్ళై తీవినైయేన్తమ్మై క్కురువాకి వన్దుయ్ర్కొణ్డు"ఎన్ఱుమ్, "తిరుమలైయాఴ్వార్ తిరువాయ్మొఴిప్పిళ్ళై శీరరుళాల్ త్తరుమతి కొణ్డవర్ తమ్మై ఉత్తారకరాక ఎణ్ణియిరు మనమే" ఎన్ఱుమ్, "శీరారు మాశారియనాలే యెన్నో నా ముయ్న్దతెన్ఱుమ్, కూశామల్ ఎప్పొఴుతుమ్ కూఱు" ఎన్ఱ మిప్పడి బహుజ్ఞరాయిరుక్కిఱ ఇవరుడైయ కృతజ్ఞతై యిరుక్కిఱపడి ఇతు వాయ్త్తు. ఇని, ఇప్పడి దేశికోపకారదర్శియాయిరుక్కిఱ ఇవర్కళుడైయ మనస్సుతాన్ వస్తవ్యస్థలత్తై విట్టు దేశాన్తరత్తిల్ సఞ్చరిత్తై యుడైయతాక మాట్టాతు ఎన్గిఱార్.

(తేశాన్తరత్తిల్ ఇరుక్క మనన్దాన్పొరున్దమాట్టాతు) ఎన్ఱ. అతావతు- ఆచార్యసేవైక్కు అశలాన దేశాన్తరత్తిల్ అర్థాదికళిల్ అపేక్షైయాలేయాతల్, దేశవాసాదికళాలే యాతల్, అజ్ఞే వసిక్క కృతజ్ఞతాఫల ప్రత్యుపకారసాపేక్షమాన మనస్సు త్తా న్బొరుత్తముడైయతాక మాట్టాతు. ఇవర్కళిరుక్క ఇచ్ఛిత్తాలు మివర్కళుడైయ మనస్సానతు, "నిన్నిడైయే నల్లే నెన్ఱు నీఙ్గి" ఎన్గిఱ పడియే ఇవర్కళై విట్టు "మున్దుర్ఱ నెఞ్ఞాయ్", "పోన్దదెన్నెఞ్ఞు" ఎన్నుమ్బడి పొరుత్తముడైయతా యిరుక్కిఱ ఇతు ఓరిడత్తిలుమ్ పొరుత్తముడైయ తాకమాట్టాతు. ఆకైయాల్, "ఉపకారస్మృతియాలే సహవాసమ్ సిద్ధిక్కుమ్" ఎన్గిఱపడియే సహవసితరాయ్ అవన్ కణ్వట్టమ్ విడాతే వర్త్తిత్తు ప్పోరువర్కళుడైయ నెఞ్ఞు విశ్లేషిత్తు ధరిత్తిరుక్క మాట్టాతిఱే. అప్పడిప్పట్ట తిరువుళ్ళక్కరుత్తై యుడైయవర్కళ్ -తెయ్వవారి యాణ్డాన్, నఞ్జీయర్పోల్వార్. ఇని, విశ్లేషిత్తిరుక్క మనన్దాన్ పొరున్దమాట్టాతు ఎన్బానెన్? విశ్లేషిత్తిరుక్కుమవర్కళ్ ఉణ్డాయిరుక్కిఱతే? ఎన్న.

(ఇరుత్తలిని యేతఱియోమ్ యామ్) "ఆచార్యన్ పణ్ణిన ఉపకారత్తై అనుసన్ధిత్తిలనాకిల్ జ్ఞానాంశమడైయ మత్తైన్దు అజ్ఞానాంశమే మేలిడుమ్" ఎన్గిఱపడియే "నిష్కృతి ఇల్లాత పాప" మెన్నుమ్బడియాలే కృతఘ్నత్తైయాలే అత్తై అఱియమాట్టామల్ విశ్లేషిత్తు, "వీదాడి వీర్ర్ర్రిరుక్కిఱ" ఇతుక్కు హేతువేతో అఱియోమ్. పిఱిన్దిరుక్కిఱవర్కళ్ మనస్సే అఱియుమత్తనై.

(ఇని యేతఱియోమ్) అర్థస్థితి ఇతువాన పిన్బు ఇతుక్కునిదానమ్ ఇన్నతెన్ఱు అఱిన్దు శొల్లువార్ ఆర్? పరదోషఙ్గళిల్ అజ్ఞరాయిరుక్కుమవరాకైయాలే ఇతుక్కు హేత్వన్తరఙ్గళై త్తామరుళిచ్చెయ్య క్కూశి "ఇని యేతఱియోమ్" ఎన్గిఱార్, "నిత్యం గురు ముపాసీత" ఎన్గిఱ శాస్త్రవచనత్తు క్కనుగుణముమన్గిక్కే. "సదాచార్యన్ కణ్వట్టమ్ విట్టాల్ నిత్యసంసారి యాయే పోమిత్తనై" ఎన్గిఱ ఆచార్యవచనత్తుక్కు అనుగుణముమన్గిక్కే ఇరుక్కిఱ ఇవర్కళనుష్ఠాన మఱివుడైయార్క్కు మఱియ ప్పోకాతాయిఱే ఇరుప్పతు. అన్గిక్కే,

(యా మేతఱియోమ్) ఆచార్యపదచ్ఛాయైయిలే ఇరున్ద "పల్లవితాది" కళామ్బడి యాన స్వరూప వికాసత్తైయుడైయ నామ్, తద్విపరీతానుష్ఠానయుక్తరుడైయ హృదయస్థితిక్కు హేతు ఇన్నతెన్ఱఱిన్దు అత్తై చ్చొల్లువతొన్ఱుమ్ తెరికిఱతిలై- ఎన్ఱపడి. నా మెత్తై యఱివో మెన్ఱపడి. ఆకైయాల్, ఇతు సర్వజ్ఞర్క్కుమ్ దుర్జ్ఞేయమాయిరుక్కిఱతాయ్త్తు. ఇవ్విడత్తిలే నఞ్జీయర్ తిరువడికళై యాశ్రయిత్తు, దేశాన్తరత్తిలే అకన్ఱపోక ఉద్యోగిత్త వైష్ణవనై క్కుఱిత్తు జ్ఞానాధికరా యిరుప్పారొరువర్ "ఉమక్కు జీయర్ తిరువడికళై అకన్ఱపోక వేణ్డిర్ర్ర్రే" ఎన్ఱ వెఱుక్క, "ఎజ్ఞే ఇరున్దాలుమ్ జీయరభిమానముణ్డే" ఎన్ఱ తేఱి వార్త్తై చ్చొల్ల, ఇత్తై జీయర్ తిరువడికళుక్కు అన్తరజ్ఞైయాయిరుప్పాళొరు సాత్వికైయమ్మైయార్ కేట్ట,

ఆచార్యవిశ్లేషత్తిల్ నెఞ్జిళైయామల్ పోకిఱవరై పార్త్తు, "ఎఞ్ఞాన్నాయ్ పిళ్ళాయ్ ! "ఏనత్తురువా యులకిడన్ద ఊழ்ియాన్బాతమ్ నాళుమ్ మరువాతార్ క్కుణ్డామో వాన్" ఎన్గిఱ ప్పాట్టిన్ వ్యాఖ్యానత్తిలే అరుళిచ్చెయ్త కథైయై ఇవ్విడత్తిలే అనుసన్ధిప్పతు" ఎన్తారెన్ను అస్మదాచార్యర్ అన్తిమోపాయ నిష్ఠైయిలే అరుళిచ్చెయ్తారిఱే.

అఱువై మూడవ పాశురం:- పూర్వం మూడు పాశురాలలోను ఆచార్యుని ఉత్తారకత్వాన్నిగూర్చి అనుగ్రహించారు. ఈ పాశురంలో అతడు చేసే ఉపకారాన్ని గూర్చి పల్కుతున్నారు- **(ఆశారియన్ శెయ్ద ఉపకారమ్) -** అని ప్రారంభించి. జ్ఞానాన్ని ప్రసాదించడం మొదలైన ఉపకారాలతో రక్షిస్తున్న ఆ ఆచార్యులు చేసిన మహోపకారం అనేది తమ తమ మనస్సులలో ప్రకాశించినట్లయితే, ఈవిధంగా కృతజ్ఞుడైన శిష్యుని మనస్సు అతని సన్నిధికి దూరం అయిన వేఱొక చోటలో ఆసక్తిని కల్గి వర్తించడంలో శక్తిని. కల్గినది కాదు- అని అంటున్నారు.

(ఆశారియన్ శెయ్ద ఉపకారమాన వదు)- ఇతని ఉజ్జీవనానికి తగినట్లు సదాచార్యుడుచేసిన, తగిన ప్రత్యుపకారం లేని ఆ మహోపకారం- అని భావం. అది వాచామగోచరం కాబట్టి **"అతు"** (అది) అని చెప్పాలి అంతే. అటువంటిది- **(తూయదాక నెఞ్ఞదన్నిల్ తోన్ఱువేల్)-** జ్ఞానప్రదానం నుండి, మోక్షలాభం వరకు చేసిన ఉపకారపరంపరలు.

(ఉపకారమాన వదు)- "అత్మనో హ్యతినీచస్య యోగిధ్యేయపదార్హతామ్; కృపయైవోపకర్తార మాచార్యం సంస్మరేత్ సదా" (చాలా నీచుడైన తనను యోగులు ధ్యానించే దశకు కృపతో చేర్చి సహాయపడే ఆచార్యుని సదా స్మరించాలి) అని, **"అత్తా నీ శెయ్దన వడియే నఱియేనే"** (తిరువాయ్ 2-3-3) (స్వామీ! నీవుచేసిన సహాయాలను దాసుణ్ణి అయిన నేను తెలియలేను) అని, **"ఎన్నై త్తీమనమ్ కెడుత్తాయ్"** (తిరువాయ్-2-7-8) (నా చెడ్డమనస్సును పోగొట్టావు), **"మరువి త్తొழுమ్ మనమే తన్దాయ్"** (ఆదరించి నమస్కరించే మనస్సును ఇచ్చావు), **"ఉనక్కెన్ శెయ్కేన్"** (తిరువాయ్ 2-7-7) (నీకేమి ప్రత్యుపకారాన్ని చేయగలను) అని ఈ రీతిలో అభినివేశాన్ని పొందేటట్లు **"పెరునల్లుదవి"** (గొప్ప మంచి ఉపకారం) అయిన ఆ మహోపకారం అనేది మనస్సులో నిర్మలంగా ప్రకాశిస్తే. 'సంకోచం లేకుండా విశాలంగా ప్రకాశిస్తే - అనిభావం. **"ఆకిల్"** (అయితే) అనే పదంద్వారా కృతజ్ఞతను కల్గి ఉండడం చాలా అరుదు అని స్ఫురింపజేయ బడింది. కృతఘ్నులై ఉండేవారు తప్ప, కృతజ్ఞులై ఉండేవారు తక్కువగా కదా ఉంటారు. ఈవిధంగా ఉండే ఈ సంసారంలో **"గుర్వర్థః స్వాత్మనః పుంసః కృతజ్ఞస్య మహాత్మనః"** (గురువు విషయంలో కృతజ్ఞుడై ఉండే మహాత్మునియొక్క) అనే రీతిలో కృతజ్ఞులై ఉండేవారు

ఒక్కరే ఉంటారు. **"తేశన్దిక్గూ న్తిరువాయ్మొழிప్పిళ్ళై త్తీవినైయేన్దమ్మై క్కురువాకి వన్దయ్క్కొణ్డు"** (ఆర్తి-12) (తేజస్సు ప్రకాశించే తిరువాయ్ మొழிప్పిళ్ళై దుష్కృతిని కల మనకు ఆచార్యులైవచ్చి, ఉద్ధరించి) అని, **"తిరుమలైయాழ்వార్ తిరువాయ్మొழிప్పిళ్ళై శీరరుళాల్ త్తరుమతి కొణ్డవర్తమ్మై యుత్తారకరాక ఎణ్ణియిరు మనమే"** (ఆర్తి-21) (తిరువాయ్ మొழிప్పిళ్ళై, నిర్హేతుక కృపచేత ప్రసాదించే జ్ఞానాన్ని సాధనంగా చేసికొని, అటువంటి ఆ ఆచార్యులను ఉత్తారకులని ఓమనసా! భావించు) అని, **"శీరారు మశారియనాలే ఎన్తో నా ముయ్న్దదు"** (గొప్ప కల్యాణ గుణాలు నిండుగా ఉంటే ఆచార్యుని వల్లకదా మనం ఉజ్జీవించినది) అని, **"కూశామల్ ఎప్పొழுదుమ్ కూఱు"** (ఆర్తి-45) (సందేహించకుండా సదా ఆచార్యులను గూర్చి అనుసంధించు) అని ఈవిధంగా బహుజ్ఞులై ఉండే వీరి కృతజ్ఞత ఉన్న తీరు ఇది. ఇక, ఈవిధంగా దేశికుల ఉపకారాన్ని దర్శిస్తున్న వీరి మనస్సు నివసించ తగిన చోటును విడచి, దేశాంతరంలో సంబంధాన్ని కల్గినది కాదు- అని అంటున్నారు.

(తేశాన్తరత్తిలిరుక్క మనన్దాన్ పొరున్ద మాట్టాదు)- అని. అనగా ఆచార్యసేవకు దూరం అయిన దేశాంతరంలో అర్థాదులలోని కోరిక వలనకాని, దేశవాసాదులవల్లకాని, అచట నివసించడానికి ఆచార్యునకు కృతజ్ఞతను, ఫలానికి ప్రత్యుపకారం చేయాలని కోరే మనస్సు (పొందికను) అంగీకారాన్ని కల్గినది కాదు. వీరు ఉండాలని కోరుకున్నా వీరి మనస్సు అనేది **"నిన్నిడైయే నల్లే నెన్ను నీఙ్గి"** (నీనుండి నేను దూరం కాలేను) అనే రీతిలో వీరిని విడిచి, **"మున్దుఱ్ఱనెఞ్జే"** (పెరియతిరు-1), (ముందడుగు వేసే మనసా!) **'పోన్దదెన్నెఞ్జమ్"** (ఇరామానుశ-100) (నామనస్సు పొందికగా వచ్చి చేరినది) అనేరీతిలో పొందికను కల్గిన ఇది ఇక ఎక్కడకూడా పొందికను కల్గినది కాలేదు. అందువల్ల **"ఉపకారస్మృతియాలే సహవాసమ్ సిద్ధిక్కుమ్"** (ఉపకారస్మృతివల్ల సహవాసం ఏర్పడుతుంది) అనేటట్లు కలసి నివసించేవారై, అతని కంటి పరిధిని విడువకుండా ప్రవర్తిస్తూ ఉండేవారి మనస్సు వారిని విడిచి, ధరించలేదుకదా! ఆవిధంగా మనస్సులోని అభిప్రాయాన్ని కలవారు ఎవరంటే, **దెయ్వవారి ఆణ్డాన్, నఞ్జీయర్** వంటివారు. ఇక, విడచి ఉండడానికి మనస్సు అంగీకరించదు- అని అనడం ఎందుకు? ఆచార్యుని విశ్లేషించి, ఉండేవారు ఉన్నారు కదా! అని అంటే -

(ఇరుత్తలిని యేదతియోమ్ యామ్)- "ఆచార్యన్ పణ్ణిన ఉపకారత్తై అనుసన్ధిత్తిల నాకిల్ జ్ఞానాంశ మడైయ మత్తైన్దు అజ్ఞానాంశమే మేలిదుమ్" (ఆచార్యుడు చేసిన ఉపకారాన్ని స్మరించకపోతే, జ్ఞానం పూర్తిగా పోయి, అజ్ఞానమే తల ఎత్తుతుంది) అనే రీతిలో **"నిష్కృతి లేని పాపం'** అనేటట్లుండే కృతఘ్నుతచేత దానిని తెలియలేక విశ్లేషించి,

"వీడాడి వీళ్ర్నిరుక్కై" (తిరువాయ్-1-4-9) (విశ్లేషించి బాధపడడం) అనే దీనికి హేతువు ఏదో తెలియలేము. విశ్లేషించినవారి మనస్సే తెలియగలదు. అంతే.

(ఇని యేదఱియోమ్)- అర్థస్థితి ఇటువంటిది అయిన తరువాత దీనికి మూలకారణం ఇది అని తెలిసి చెప్పేవారు ఎవరు? (వరవరమునులు) ఇతరుల దోషాల విషయంలో అజ్ఞులై ఉండేవారు కాబట్టి దీనికి వేఱే కారణాలను తాము చెప్పబడానికి సంకోచించి, **"ఇని యేదఱియోమ్"** (ఇక ఏదో తెలియము) అని అంటున్నారు. **"నిత్యం గురు ముపాసీత"** (నిత్యం గురువును ఉపాసించాలి) అనే శాస్త్రవచనానికి అనుగుణంగా కాకుండా, **"సదాచార్యన్ కణ్వట్టమ్ విట్టాల్ నిత్యసంసారియాయే పోమిత్తనై"** (ఆచార్యుని సన్నిధి విడిస్తే నిత్యసంసారి అవుతాడు అంతే) అనే ఆచార్యవచనానికి అనుగుణంకాకుండా ఉండే వీరి అనుష్ఠానం జ్ఞానులకు తెలియ సాధ్యం కాకుండా ఉంటుంది కదా (అని భావం) లేక, **(యా మేతఱియోమ్)-** ఆచార్యుని పదచ్ఛాయలో ఉండి, చిగురించేటట్లున్న స్వరూపవికాసాన్ని కల మనం, దానికి విరుద్ధమైన అనుష్ఠానాన్ని కలవారి హృదయస్థితికి హేతువు ఇది అని తెలిసి, దానిని చెప్పడానికి ఏమీ తెలియడం లేదు. మేము ఏమి తెలియగలం- అని అర్థం.

అందువల్ల ఇది అందఱికి దుర్జ్ఞేయంగా ఉన్నది. ఈ సందర్భంలో నంజీయర్ శ్రీపాదాలను ఆశ్రయించి దేశాంతరంలో దూరంగా పోవాలని ప్రయత్నించిన వైష్ణవులను ఉద్దేశించి జ్ఞానాధికులైనవారొకరు- "మీకు జీయర్ శ్రీపాదాలను విడిచి దూరంగా పోవలసివచ్చిందే" అని గర్హించగా, "మేము ఎక్కడ ఉన్నా జీయర్ అభిమానం మాకు ఉన్నది కదా !" అని వారు తేరుకొని పలుకగా, దీనిని జీయర్ శ్రీపాదాలలో అంతరంగకైంకర్యాన్ని చేసే సాత్త్వికురాలు ఒకరు విని. ఆచార్యవిశ్లేషంవల్ల మనస్సు శిథిలంకాకుండా ఉండే వారిని చూచి- ఏమని అన్నావు కుఱ్ఱవాడా! **"ఏనత్తురువాయ్ ఉలకిడన్ద వూழியాన్ పాదమ్ నాళుమ్ మరువాతార్క్కుణ్డామో వాన్"** (ముదల్ తిరు-91) (వరాహరూపియై, భూమిని ఉద్ధరించిన జగత్కారణుని పాదాలను సదా ఆశ్రయించని వారికి పరమపదం లభిస్తుందా) అనే పాశురవ్యాఖ్యానంలో అనుగ్రహించినకథను ఈసందర్భంలో అనుసంధించు" అని అన్నారని మా ఆచార్యులు (పట్టర్ పిరాన్ జీయర్ అంతిమోపాయనిష్ఠలో అనుగ్రహించారుకదా!

64. తన్నారియనుక్కు త్తా నడిమై శెయ్వదు అవన్
ఇన్నాడుతన్ని లిరుక్కు నాళ్-అన్నేర్
అఱిన్దు మదిలాశై యిన్ఱి యాశారియనై
ప్పిరిన్దిరుప్పారార్ మనమే ! పేశు

తాన్=శిష్యుడైనతాను, తన్ ఆరియనుక్కు= తన ఆచార్యునకు, అడిమై శెయ్వదు= కైంకర్యాన్ని చేసేది, అవన్= ఆ ఆచార్యుడు, ఇన్నాడు = ఈ లోకంలో, ఇరుక్కుమ్ నాళ్= నివసించే దినాలలోనే సాధ్యం అవుతుంది, అన్నేర్ అరిన్దుమ్ = ఆ పద్ధతిని తెలిసికూడా, అదిల్ ఆశై ఇన్ఱి = ఆ ఆచార్యకైంకర్యంలో అభినివేశం లేకుండా, ఆశారియనై ప్పిరిన్దు = ఆచార్యుని విశ్లేషించి, ఇరుప్పార్ ఆర్ = ఉండగల్గినవారు ఎవరు?, మనమే = మనసా!, పేశు =ఉంటే చెప్పు.

అత్రైవ కేవల మనన్యపరా లభేరన్ శుశ్రూషణాం నిజగురో రుపసేదివాంసః ।
ఏనాం ప్రమేయసరణిం ప్రతిపద్యమానాః కే వా త్యజన్తి నిజదేశికపాదమూలమ్ ॥64

అఱుపత్తు నాలామ్ పాట్టు :- కీழ్, ఆచార్యన్ పణ్ణిన ఉపకారత్తై అనుసన్ధిత్తాల్ అవనై ప్పిరియ ప్రసఙ్గ మిల్లైఎన్ఱార్. ఇతిల్, ప్రాప్యమాన అవన్ విషయత్తిల్ కైఙ్కర్యత్తై ఉణర్న్దాలుమ్ పిరియ ప్రసఙ్గ మిల్లై -ఎన్గిఱార్.

